
భీషణంగా కొనసాగింది. పాతను జయించి నూతనాంశం దాని స్థానంలోకి రావడం అనేది తేలికగా జరిగేది కాదు. నూతనమైనది పాతదాని నుంచి బలమైన-తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుంది. పాతదానికి వ్యతిరేకంగా భీకరమైన పోరాటాల ద్వారానే నూతనాంశం వృద్ధి చెందుతూ అంతిమంగా ప్రాబల్య స్థానాన్ని సంపాదించుకుంటుంది. వర్గ పోరాట క్రమంలోనే స్వయంగా పార్టీ సైతం నిరంతరాయంగా విప్లవానికి ప్రతిబంధకమైన, నిరుపయోగంగా మారిన పాత అంశాలను వదిలించుకుంటూ పలు నూతన అంశాలను అభివృద్ధి చేసుకోవడానికి తనను తాను తీర్చిదిద్దుకునేందుకు తీవ్రంగా కృషి చేసింది. అభివృద్ధి అనేది ఏ విషయంలోనైనా కింది నుంచి పై స్థాయికి సూటిగా ఉండదనీ, అది శంఖావర్త వృద్ధిగా ఉంటుందనీ మన ఆచరణలో కూడా స్పష్టమైంది.

ఇదే కాలంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ముందుకు వచ్చిన సోవియట్ రివిజనిజానికి, డెంగ్ ఆధునిక రివిజనిజానికి, నేపాల్‌లో ప్రచండ-భట్టారాయ్‌ల ఆధునిక రివిజనిజానికి, అవాకియనిజం (ఆర్‌సీపీ)కు వ్యతిరేకంగా మన పార్టీ దృఢంగా పోరాడింది. మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని, దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను బహుళ ప్రాచుర్యంలోకి తెచ్చింది. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలను చుట్టుముట్టే వ్యూహంతో సాయుధ వ్యవసాయ విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేసే దిశగా మన పార్టీ దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి నాయకత్వం వహిస్తున్నది. సామ్రాజ్యవాదుల మద్దతుతో ప్రతీఘాతుక పాలకవర్గాలు నిరంతరాయంగా అమలు చేస్తున్న చుట్టివేత-నిర్మూలనా దాడులను, పలు అణచివేత క్యాంపెయిన్‌లను తీవ్రంగా ప్రతిఘటిస్తూ తిప్పికొట్టడం ద్వారా ప్రజాయుద్ధం పెంపొందించుతున్నది. పార్టీ ఎత్తుగడలలో సుసంపన్నమైన అనుభవాలు పొందింది. ప్రజాసంఘాలు-ప్రజా ఉద్యమాలు, గెరిల్లా యుద్ధం, ప్రజాసైన్యం, ప్రజల రాజకీయాధికారం, గెరిల్లాజోన్లు, గెరిల్లాబేసులు-విముక్తి ప్రాంతాల గురించి పార్టీ ఆచరణాత్మక, సూత్రబద్ధ అవగాహన పెరిగింది.

గత 50 సంవత్సరాలుగా అంతర్జాతీయంగా, దేశీయంగా జరిగిన ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిణామాలను వివిధ సందర్భాలలో ఉల్లేఖిస్తూ భారతదేశం పెట్టుబడిదారీగా మారిపోయిందనీ, దీర్ఘకాల ప్రజాయుద్ధ వ్యూహం ఇక ఎంతమాత్రమూ ఇక్కడ వర్తించదనీ పార్టీకి బయటా, పార్టీ లోపలా వచ్చిన పలు వాదనల్ని పార్టీ తిప్పికొడుతూ వచ్చింది. భారత సామాజిక వ్యవస్థ అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థేననీ, దేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చినా అవి పరిమాణాత్మకమైనవేననీ, ఇందులో గుణాత్మకమైన మార్పు జరగలేదనీ, నేటికీ ఇక్కడ నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడమే తక్షణ రాజకీయ లక్ష్యంగా ఉంటుందనీ, దీనిని విజయవంతం చేయడానికి అనుసరిస్తున్న మౌలిక రాజకీయ సైనిక వ్యూహాల్లో మార్పు ఉండదనీ తేల్చిచెప్పింది. పరిమాణాత్మకంగా వచ్చిన/వస్తున్న మార్పులను





# పీపుల్స్‌వార్

కేంద్రకమిటీ సిద్ధాంత పత్రిక

మన పార్టీ 50వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

జూన్ 2019

**15**

## కేంద్రకమిటీ

## భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

సంపాదకీయం

## మన మహత్తర పార్టీ 50వ వార్షికోత్సవాలకు విప్లవ జేజేలు!

1960 దశకపు కల్లోల పరిస్థితుల నుంచి ముఖ్యంగా మహత్తర నక్సల్బరీ ప్రజ్వలన నుంచి ఆవిర్భవించిన రెండు కార్మికవర్గ విప్లవ పార్టీలు - 1969 ఏప్రిల్ 22న సీపీఐ (ఎం-ఎల్), 1969 అక్టోబర్ 20న మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసీసీ) - భారత కమ్యూనిస్టు ఉద్యమపు సుదీర్ఘ చరిత్రలోని విప్లవాత్మక అంశాలన్నింటికీ వారసత్వంగా నిలిచాయి. ఈ రెండు పార్టీలు భారత విప్లవాన్ని విజయవంతం చేయాలనే ఒకే లక్ష్యంతో 35 సంవత్సరాల పాటు రెండు విప్లవ స్రవంతులుగా విడి విడిగానే అనేక అడ్డంకులను అధిగమిస్తూ ముందుకు సాగాయి. వాటి చరిత్రలలో కొన్ని పోలికలూ, వ్యత్యాసాలు ఉన్నాయి. ఆ తర్వాత ఈ రెండు విప్లవ స్రవంతులు విలీనమై ఒకే మహా స్రవంతి ఏర్పడింది. అదే 2004 సెప్టెంబర్ 21న ఆవిర్భవించిన సీపీఐ (మావోయిస్టు). ఆ తర్వాత దీనితో 2013 చివర్లో సీపీఐ (ఎం-ఎల్) నక్సల్బరీ ఐక్యమైంది. ఈ రెండు పార్టీలూ సరైన మౌలిక పంథా అనుసరిస్తూ సరైన పంథా కోసం అవకాశవాదానికీ, తప్పుడు సైద్ధాంతిక ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించడం వల్ల దాదాపు యావత్తు ఎంఎల్ గ్రూపుల్లోని నిజమైన విప్లవ శక్తుల్ని/వ్యక్తుల్ని ఈ రెండు విప్లవ స్రవంతుల్లోకి సమీకరిస్తూ తమతో విలీనం చేసుకుంటూ వచ్చాయి. ఇలా రెండు స్రవంతులు పుట్టి 50 సంవత్సరాలు కాగా, సీపీఐ (మావోయిస్టు) పుట్టి 15 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. అందుచేత పార్టీ 50వ వార్షికోత్సవాలను, కొత్త పార్టీ 15వ వార్షికోత్సవాలతో జోడించి నిర్వహించాల్సిందిగా సీసీ కోరుతున్నది.

మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగులో ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా గత 50 సంవత్సరాలలో దేశంలోని వివిధ ప్రాంతాలలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధం పెంపొందే సుదీర్ఘ క్రమంలో వివిధ వర్గ పోరాటాలు; సాయుధ పోరాటం; రకరకాల రివిజనిస్టులతో, మితవాద, అతివాద పెడ ధోరణులతో మన పార్టీ చేసిన రెండు పంథాల మధ్య పోరాటాలు; ఉద్యమ ఆటుపోట్లు, వెనకడుగులు, ముందడుగులు, మెలికలు, మలుపుల అనుభవాల సంశ్లేషణతో మన పంథా అభివృద్ధి చెంది సుసంపన్నమైంది. విప్లవంలో మూడు అద్భుత ఆయుధాలైన కార్మికవర్గ పార్టీ, ప్రజాసైన్యం, విప్లవకర ఐక్యసంఘటనలను మలచడంతో ఇదీ ముడిపడి ఉంది.

భారత విప్లవం నిరంతరం పలు రకాల ఆటంకాలను అధిగమిస్తూ జిగ్‌జాగ్ మార్గంలో పురోగమిస్తున్నది. మన పార్టీ చేసిన కఠినమైన శ్రమ ద్వారానే విప్లవం అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఈ కాలమంతటా విప్లవ శక్తులకు, విప్లవ ప్రతీఘాతుక శక్తులకూ మధ్య పోరాటం

ధారపోసారు. మాడ్ డివిజన్ తాడిబల్ల గ్రామంలో మావోయిస్టులంటూ పది మంది సాధారణ ప్రజలను శత్రు కిరాయి సాయుధ బలగాలు ఊచకోత కోసాయి. వీరిలో అధికులు 18 సంవత్సరాల లోపు బాలలు, స్కూలు విద్యార్థులు. దర్భ డివిజన్‌లో పీఎల్‌జీఏ బలగాలు భాజపా శాసనసభ్యుడిని, మరో ఐదుగురు పోలీసులనూ మట్టుపెట్టినందుకు ప్రతీకారంగా ఆ తరువాత రెండు నెలల కాలంలో కొందరు సాధారణ ప్రజలను, పార్టీ కార్యకర్తలనూ బూటకపు ఎదురుకాల్పులలో చంపివేశారు. ఒక ఆర్‌పిసి అధ్యక్షుడు జాండీస్ వ్యాధితో అశువులు బాసాడు. ఒక జనతన సర్కార్ స్కూలు విద్యార్థి సెరబ్రల్ మలేరియా వల్ల ప్రాణాలు కోల్పోయాడు. అమరులయిన కామ్రేడ్స్‌లో పీఎల్‌జీఏ సభ్యులు, ఎల్‌ఓఎస్, ప్లాటూన్ సభ్యులు, సీఎన్ఎమ్ కార్యకర్తలు, మెడికల్ టీం సభ్యులు, మిలీషియా సభ్యులూ ఉన్నారు.

రెండోసారి అధికారంలోకి వచ్చిన బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు పాలకులు సాధారణ ప్రజలపై, ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులపై మరింత దుకుడుగా దాడులు చేస్తున్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించడం కోసం మరింత క్రూరంగా, అమానవీయంగా నిర్బంధం అమలు చేస్తున్నారు. ఈ నిర్బంధంలో ప్రజల కోసం పని చేస్తూ అమరులయిన కామ్రేడ్స్ అందరికీ విప్లవ జోహార్లు తెలుపుదాం. వారి ఆశయసాధనకై ప్రతినబూనుదాం.

***

- ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన అమరవీరులకు ఎర్రెర్రదండాలు!
- పార్టీ 50వ వార్షికోత్సవాలను విప్లవ స్ఫూర్తితో జరుపుకుందాం!
- చైనా విప్లవ 70వ వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకుందాం!
- మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!
- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!



# పీపుల్స్‌వార్

కేంద్రకమిటీ సిద్ధాంత పత్రిక

మన పార్టీ 50వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

జూన్ 2019

15

కేంద్రకమిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## విషయసూచిక

1. అమరులకు జోహార్లు 5
2. సంపాదకీయం 7
3. మన పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా సీసీ సందేశం 18
4. చైనా విప్లవ 70వ వార్షికోత్సవాల సందర్భంగా వ్యాసం 34
5. సిద్ధాంత వ్యాసాలు
సమిష్టి నాయకత్వానికీ వ్యక్తిగత బాధ్యతకూ మధ్య సంబంధం
– 'సీపీసీ మౌలిక అవగాహన' నుండి 61
చరిత్ర శంఖావర్తంగా అభివృద్ధి చెందుతుంది
– పెకింగ్‌ రివ్యూ, అక్టోబర్‌ 1974 65
6. బోల్షివీకరణపై ఈఆర్‌బి సర్క్యులర్‌ 77
7. పార్టీ ఎడ్యుకేషన్‌పై సీసీ సర్క్యులర్‌ 93
8. సుధాకర్‌, మాధవిలపై సీసీ సర్క్యులర్‌ 125
9. ఎన్నికల తదనంతర పరిస్థితిపై సీసీ సర్క్యులర్‌ 137

***



# అమరులకు జోహార్లు

తీవ్రతరమవుతున్న శత్రు వ్యూహాత్మక 'సమాధాన్‌' దాడిని ఎదుర్కొంటూ భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా సోషలిజాన్నీ కమ్యూనిజాన్నీ విజయవంతం చేసే మార్గంలో ప్రయాణిస్తూ, గడచిన ఆరు నెలల కాలంలో దేశవ్యాప్తంగా 66 మంది కామ్రేడ్స్‌ ప్రజల కోసం తమ విలువైన ప్రాణాలు అర్పించారు. వారందరికీ పేరు పేరునా వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిద్దాం.

2019 జనవరి నుంచి జూన్‌ వరకు ఆరు నెలల కాలంలో తూర్పు బీహార్‌–ఈశాన్య జార్ఖండ్‌లో పది మంది, దండకారణ్యం (డీకే)లో 40 మంది, మహారాష్ట్ర–మధ్యప్రదేశ్‌–ఛత్తీస్‌గఢ్‌ ప్రాంతంలో ఐదుగురు, ఆంధ్ర–ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో ఏడుగురు, ఒడిశాలో నలుగురూ మొత్తం కలిపి 66 మంది కామ్రేడ్స్‌ అమూల్యమైన తమ ప్రాణాలను అర్పించారు. వీరిలో 22 మంది మహిళా కామ్రేడ్స్‌ ఉన్నారు. డివిసి సభ్యులు కా. రాంకో (కమల నురోటి), కా. సాగెన్‌ (జమున), కా. సీమా, కా. స్వరూప, పిపిసి సభ్యులు డీకేలో కా. జగదీష్‌, కా. మాడవి వర్గేశ్‌, కా. పూనెం కమ్లు, కా. రోషన్‌, కా. కోవాసి గంగి, మరో ఎసిఎం, బీజేలో కా. సహదేవ రాయ్‌, ఏఓబీలో కా. దాసు, కా. క్రాంతి ఉన్నారు.

దండకారణ్యం స్పెషల్‌ గెరిల్లా జోన్‌ దక్షిణ గఢ్‌చిరోలి డివిజన్‌ గొంద్రువాహిలో తమ కర్తవ్య నిర్వహణలో భాగంగా వెళ్లిన డివిసి సభ్యురాలు కా. రాంకోను, చేతనా నాట్య మంచ్‌ కార్యకర్త కా. శిల్పనూ పోలీసులు పట్టుకుని చిత్రహింసలు పెట్టి క్రూరంగా హత్య చేశారు. మధ్యప్రదేశ్‌–మహారాష్ట్ర–ఛత్తీస్‌గఢ్‌ ప్రాంతం బాలాఘాట్‌లో మలాజ్‌ఖండ్‌ ప్రాంత డివిసి సభ్యురాలు కా. సాగెన్‌ (జమున) శత్రు దాడిలో అమరురాలయింది. ఒడిశా రాష్ట్ర మైన్‌పూర్‌ డివిజనల్‌ కమిటీ సభ్యురాలు కా. సీమా మండావి పోలీసు ఎన్‌కౌంటర్‌లో అమరురాలయింది. పూర్వీ బీహార్‌–ఈశాన్య జార్ఖండ్‌లో కమాండర్‌ కా. సహదేవ రాయ్‌ ఎదురుకాల్పులలో అమరుడయ్యాడు. దండకారణ్యం జోన్‌లో దక్షిణ బస్తర్‌ డివిజన్‌ గొమ్ముగూడెం–భీమారం గ్రామాల మధ్య ప్రాంతంలో పోలీసులతో జరిగిన సమరంలో కా. కల్మా జగదీష్‌, మరో ముగ్గురు ప్రధాన బలగం కామ్రేడ్స్‌ నాయకత్వ రక్షణ కోసం తమ నులివెచ్చని నెత్తురు

ఆయా రాష్ట్రాలలోనూ, దేశవ్యాప్తంగానూ పార్టీ దిద్దుబాటు కార్యక్రమాలను కొనసాగించింది. 2013-2018 మధ్య నిర్వహించిన పార్టీని బోల్షివీకరించే కార్యక్రమం ఉద్యమాభివృద్ధికి తోడ్పడింది.

ఈ విధంగా సుదీర్ఘ విప్లవ ఆచరణ క్రమంలో పలు ఆటుపోట్లు, వెనుకపట్లు, మెలికలు, మలుపులను అధిగమిస్తూనే/అధిగమించేందుకు కృషి చేస్తూనే విప్లవోద్యమాన్ని అలలు అలలుగా పురోగమింపజేయడం ద్వారా మన పంథా సరైందని పార్టీ రుజువు చేస్తూ వచ్చింది. ఇలా గత 50 యేండ్ల కాలంలో మన పార్టీ భారత విప్లవానికి నాయకత్వం వహిస్తూ అనేక అత్యంత అమూల్యమైన అనుభవాలను గడించింది. వీటిని మన పార్టీలో పై నుంచి కింది వరకూ గల కమిటీలు, వివిధ యూనిట్లు అన్నీ లోతుగా అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. 50వ వార్షికోత్సవాల సందర్భంగా పార్టీ చేపడుతున్న నిర్మాణ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయడానికి, గత ఏడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా విప్లవోద్యమం ఎదుర్కొంటున్న గడ్డు స్థితిని అధిగమించేందుకు ఈ అనుభవాలు ఎంతగానో తోడ్పడతాయి.

గత 50 యేండ్ల మన పార్టీ అనుభవాన్ని సంశ్లేషించుకున్నప్పుడు పార్టీని సైద్ధాంతికంగా, నిర్మాణపరంగా బలోపేతం చేసుకోవడానికి కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్నీ, సమిష్టి నాయకత్వం-వ్యక్తిగత బాధ్యత పద్ధతిని సరిగా అమలు చేయాల్సిన; మౌలిక పంథాకు దృఢంగా అంటిపెట్టుకొని వుండాల్సిన; సైద్ధాంతిక అధ్యయనాన్ని పెంపొందించుకోవాల్సిన; పార్టీ కమిటీ పద్ధతులను మెరుగుపరచుకోవాల్సిన; మావోయిస్టు పని శైలిని దాని నిజమైన స్పిరిట్‌లో అమలు చేయాల్సిన; పోరాట శైలిని మెరుగుపరచుకోవాల్సిన; తప్పులను-లోపాలను సకాలంలో సరిదిద్దుకోవాల్సిన; అతివాద, మితవాద అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగా సకాలంలో పోరాడాల్సిన; భారత విప్లవ అసమాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విప్లవ ప్రధాన, కేంద్ర కర్తవ్యానికీ, ఇతర మౌలిక కర్తవ్యాలకు మధ్య, వీటికీ వివిధ సమయాల్లో రూపొందించుకునే కర్తవ్యాలకూ మధ్య గల సంబంధాన్ని లోతుగా గ్రహించాల్సిన; సాయుధ-సాయుధేతర, లీగల్-ఇల్లీగల్, బహిరంగ-రహస్య పోరాట, నిర్మాణ రూపాలను సమన్వయించి పని చేయడంలో మెరుగుదల సాధించాల్సిన; భౌతిక-ఉద్యమ పరిస్థితులలోని మార్పులకు అనుగుణంగా సకాలంలో ఎత్తుగడలను మార్చుకోవాల్సిన; కన్సాలిడేషన్‌కూ, విస్తరణకూ మధ్య గల గతితార్కిక సంబంధాన్ని లోతుగా గ్రహించాల్సిన; అనుకూల పరిస్థితులలోనే గాకుండా ప్రతికూల పరిస్థితులలోను దృఢంగా పోరాడి ఉద్యమాన్ని నిర్మించడంలో మెరుగుదల సాధించాల్సిన; ప్రతి పనిలోనూ పాలసీకి కట్టుబడి ఉండాల్సిన; ప్రతి పనిలోనూ రాజకీయాలను ముందుంచాల్సిన; వర్గ పోరాటాన్ని లోతుగా గ్రహించి ప్రతి పనిని నిర్వహించాల్సిన; స్వార్థాన్ని విడనాడడంలో - స్వార్థానికి వ్యతిరేకంగా పోరాడడంలో ముందువరసలో నిలవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టమవుతుంది.



విశ్లేషిస్తూ తదనుగుణంగా ఎప్పటికప్పుడు తగిన ఎత్తుగడలను సవరించుకున్నది, సవరించుకోవలసి ఉంటుందని చెబుతున్నది, ఇందులో జరిగిన లోపాలను గుర్తిస్తున్నది. ఈ సుదీర్ఘ విప్లవ ఆచరణపై ఆధారపడే మన పార్టీ మౌలిక పంథా సరైందని బలంగా చెబుతున్నది. ప్రస్తుతం మన ఈ 50 సంవత్సరాల మహత్తర విప్లవ చరిత్ర క్రోడీకరణలను పై నేపథ్యం నుంచే చూడాలి.

1960 కల్లోల దశకం నేపథ్యంలో సీపీఐ, సీపీఐ (ఎం) పార్టీల రివిజనిస్టు, నయా రివిజనిస్టు పంథాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విప్లవ పంథాను ప్రతిపాదిస్తూ కా. సీఎం, కా. కేసీ వంటి మొదటి శ్రేణి గొప్ప నాయకులతో సహా పెద్ద సంఖ్యలో మావోయిస్టు శక్తులు రెండు పంథాల మధ్య పోరాటం సాగించి పాత రివిజనిస్టు పంథాతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవడంతో మొట్టమొదట మన పార్టీ నూతన విప్లవ పంథా ఆవిష్కరించబడింది. దీని ఫలితమే 1967లో కా. సీఎం నాయకత్వంలో మహత్తర నక్సల్బరీ తిరుగుబాటు. అది భారత రాజకీయ రంగంలో వసంత మేఘగర్జన అయ్యింది. రివిజనిజానికి వ్యతిరేకంగా ఒక నూతన వెల్లువ ముందుకు వచ్చింది. రాజకీయంగా దేశవ్యాప్తంగా ఉత్సాహకరమైన పరిస్థితి ఏర్పడింది. అలా నక్సల్బరీ పోరాటం భారత విప్లవంలో ఒక గెంతు, గొప్ప మూలమలుపు. ఈ పోరాటం అనతి కాలంలోనే శ్రీకాకుళం, ముషాహరి, దేబ్రా-గోపీవల్లభపూర్, లఖీంపూర్-ఖేరీ, బీర్‌భూం, సోనార్‌పూర్, బుద్‌బుద్, కాంక్సా వంటి పలు ప్రాంతాలకు వ్యాపించింది. ఈ పోరాటాలలో వేలాది మంది కామ్రేడ్స్ తమ ప్రాణాలు అర్పించారు.

1970 మేలో సీపీఐ (ఎం-ఎల్) 8వ కాంగ్రెస్ జరిగింది. అది దేశంలో ఒక కొత్త విప్లవ పంథాను వ్యవస్థీకృతం చేసింది. అయితే 1972 నాటికి భారతదేశంలో విప్లవోద్యమం దెబ్బతిని తాత్కాలిక వెనుకంజకు గురైంది. ఎత్తుగడలపరంగా చేసిన తప్పులతో పాటు రాజకీయ, నిర్మాణ బలహీనతలు, అనుభవరాహిత్యం వల్ల, దేశవ్యాప్తంగా శత్రు తీవ్ర దమనకాండతో కలిగిన భారీ నష్టాల వల్ల, అంతర్గతంగా మితవాద అవకాశవాదులు తలపెట్టిన విచ్ఛిన్నకర చర్యల ఫలితంగా పార్టీ చీలికలు, పేలికలు కావడం వల్ల ఉద్యమం తాత్కాలికంగా దెబ్బతింది. పార్టీ 8వ కాంగ్రెస్ ఎన్నుకున్న కేంద్రకమిటీ విచ్ఛిన్నమైంది. వెనుకంజ తర్వాత దీర్ఘకాలం పాటు పార్టీకి నాయకత్వ కొనసాగింపు లేదు. రష్యా, చైనా విప్లవాల చరిత్రలో ఎన్నడూ కానరానటువంటి ఒక ప్రత్యేక పరిస్థితి మనకు ఏర్పడింది.

గత 50 సంవత్సరాలలో మన పార్టీ రెండు పంథాల మధ్య ఈ కింది ప్రధాన పోరాటాలను చవి చూసింది :

1972 జులైలో కామ్రేడ్ చారుమజుందార్ అమరుడైన తర్వాత సిపిఐ (ఎం-ఎల్) శిబిరంలో రెండు పంథాల మధ్య పోరాటం (రాజకీయ వాదోపవాదాలు) తీవ్రస్థాయిలో జరిగింది. 8వ కాంగ్రెస్ చేపట్టిన మౌలిక పంథాపైనా, కా. సీఎంపైనా తమ దాడిని ఎక్కుపెట్టిన ఎస్ఎన్ఎస్,

కానూ సాన్యాల్, అషిమ్ చటర్జీ, నాగభూషణ్ పట్నాయక్ తదితరుల మితవాద అవకాశవాద విచ్ఛిన్నకర వాదనలకు వ్యతిరేకంగా నిజమైన విప్లవ శక్తులు సైద్ధాంతికంగా పోరాడాయి. అతివాద ఒంటెత్తు పంథాకు గురైన మహదేవ్ ముఖర్జీ తదితర లిన్‌పియావో గ్రూపులకు వ్యతిరేకంగా కూడా నిజమైన విప్లవ శక్తులు సైద్ధాంతికంగా పోరాడాయి. వినోద్ మిశ్రా (లిబరేషన్) గ్రూపు మొదట అతివాద ఒంటెత్తు పోకడకు గురై, 80వ దశకం తొలి రోజుల నాటికి పార్లమెంటరీ పంథాను చేపట్టి అంతకు ముందటి స్థితికి పూర్తిగా విరుద్ధ స్థితికి చేరుకుంది. విప్లవ శక్తులు వీరి మితవాద అవకాశవాద రివిజనిస్టు పంథాను ఎండగట్టాయి. సీపీఐ (ఎం-ఎల్) ఆంధ్ర రాష్ట్ర కమిటీ మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం వెలుగులో, స్వీయ పాఠాల వెలుగులో ఒక వైపు 'గతాన్ని సమీక్షించుకుందాం, సాయుధ పోరాటబాటలో విజయవంతంగా ముందుకు సాగుదాం' అనే ఆత్మవిమర్శనా రిపోర్టు తయారు చేసుకుని నూతన ఎత్తుగడలతో విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేస్తూనే మరో వైపు టీఎన్-డీవీ, సీపీ గ్రూపుల మితవాద అవకాశవాద పంథాకు వ్యతిరేకంగా నిశితమైన సైద్ధాంతిక పోరాటం కొనసాగించింది. ఇలా మితవాద, అతివాద ధోరణులతో, ప్రధానంగా మితవాద అవకాశవాద ధోరణులతో పోరాడుతూ, వీటిని విప్లవ శిబిరంలో, ప్రజలలో ఎండగడుతూ, తప్పులను సరిదిద్దుకుంటూ, ఆచరణ నుండి నేర్చుకుంటూ సరైన ఎత్తుగడలను రూపొందించుకొని ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తూ పార్టీ పంథాను సుసంపన్నం చేసింది. సీపీఐ (ఎం-ఎల్) స్రవంతిలోని ఈ అవకాశవాద గ్రూపుల్లో చాలా గ్రూపులు మితవాద అవకాశవాదానికి గురై సంస్కరణవాదంలో కూరుకుపోయి పార్లమెంటరీ పార్టీలుగా దిగజారిపోయాయి.

మునుపటి సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) రెండు ప్రధాన అంతర్గత సంక్షోభాలను చవిచూసింది. ఒకటి 1985-86 సంక్షోభం, రెండవది 1991-92 సంక్షోభం. రెండు సందర్భాలలోనూ అన్ని స్థాయిల్లో గల నాయకత్వంతో పాటు పార్టీ శ్రేణులు ఒక వైపు తీవ్ర శత్రు దమనకాండను ఎదుర్కొంటూనే మరోవైపు అప్పటి అత్యున్నత నాయకత్వంలోని అతివాద/మితవాద అవకాశవాద, విచ్ఛిన్నకర ముఠాలకు వ్యతిరేకంగా పోరాడారు. 1985లో సత్యమూర్తి-వీరాస్వామి ముఠా అతివాద పదజాలం ముసుగులో మితవాద సారాంశం ఉన్న ప్రత్యామ్నాయ పంథాను ప్రవేశపెట్టింది. 1991లో కెఎస్-బండయ్య ముఠా కొన్ని ఉద్యమ-రాజకీయ సమస్యలపై తమ స్వీయాత్మక అంచనాను, మితవాద అవకాశవాద ఎత్తుగడలను పార్టీపై రుద్దడానికి అరాచకవాద, విచ్ఛిన్నకర లిక్విడేషనిస్టు పద్ధతులకు దిగింది. పార్టీని చీల్చడానికి శాయశక్తులా ప్రయత్నించింది. పార్టీ మౌలిక పంథాను, ప్రజలను అంటిపెట్టుకొని వున్న నాయకత్వం, కార్యకర్తలు సంఘటితంగా నిలిచి ఈ తప్పుడు పంథాలను మాత్రమే కాకుండా శత్రు దాడిని సైతం ఓడించారు. పార్టీ, ఉద్యమం మునుపటి కంటే మరింత బలం పుంజుకున్నాయి.

మునుపటి సీపీఐ (ఎం-ఎల్) పార్టీ యూనిటీ చరిత్రలో రెండు ప్రధాన అంతర్గత పోరాటాలు



గెరిల్లాజోన్లను, గెరిల్లా బేస్‌లను అభివృద్ధి చేసింది. ఉద్యమాన్ని నూతన ప్రాంతాలకు విస్తరింపజేసింది.

ప్రజా ఉద్యమాలను నడపడంతో పాటు ఈ ఉద్యమాలలో ముందుకు వచ్చిన విప్లవ శక్తులను ప్రజాసంఘాలలో, ప్రజా మిలీషియాలో, విప్లవ ప్రజా కమిటీలలో సంఘటితపరిచింది. వీటిలోని పురోగామి శక్తులను రిక్రూట్ చేసుకుని పార్టీని, పీఎల్‌జీఏను విస్తరింపజేసింది. పార్టీ నిర్మాణంలో మునుపటి కంటే బలమైన ఫుల్‌టైం, పార్ట్‌టైం వ్యవస్థను ఏర్పాటు చేసింది. కేంద్ర రాష్ట్ర కమిటీలలో వివిధ బ్యూరోలను, విభాగాలను నిర్మించింది. బలమైన కొన్ని ప్రాంతాలలో రీజియన్ నుండి ఏరియా కమిటీల వరకు అవసరమైన విభాగాలను ఏర్పరచుకున్నాయి. పార్టీ నాయకత్వం పై నుంచి కింది వరకూ సాపేక్షికంగా బలోపేతమైంది. పీఎల్‌జీఏలో కమీషన్లను, కమాండ్లను ఏర్పరచి, మూడు బలగాలను వివిధ స్థాయిలలో అభివృద్ధి చేసింది. ఎప్పటికప్పుడు కమిటీ సమావేశాలూ, ప్రత్యేక సమావేశాలూ, వివిధ మహాసభలూ, ప్లీనాలతో పాటు చారిత్రాత్మక ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఉద్యమ అనుభవాలను క్రోడీకరించి పార్టీ పంథాను, ఎత్తుగడలను సమృద్ధం చేసుకోవడం సాధ్యమైంది. ఇది ఉద్యమ పురోగమనానికి ఎంతగానో తోడ్పడింది. మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్ చేపట్టిన కేంద్ర కర్తవ్యాన్ని – డీకే, బీజేలను విముక్తి ప్రాంతాలుగా మార్చే లక్ష్యంతో పీఎల్‌జీఏను పీఎల్‌ఏగా, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేసే కర్తవ్యాన్ని పరిపూర్తి చేసేందుకు కృషి చేయడం ద్వారా ఉద్యమం మరింత పురోగమించింది.

2013 నుంచి దేశవ్యాప్తంగా విప్లవోద్యమం గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నదని కేంద్రకమిటీ అంచనా వేసింది. ఈ స్థితిని అధిగమించి తిరిగి ఉద్యమాన్ని పురోగమింపజేసే లక్ష్యంతో సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ ఎత్తుగడలను రూపొందించుకుంది. మన మౌలిక పంథాపై ఆధారపడి ఐక్యతా కాంగ్రెస్ రూపొందించిన కేంద్ర కర్తవ్య సాధనలో భాగంగా తన కృషిని కొనసాగించింది. మన దేశంలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన ప్రజాసైన్యం లేకపోవడం వల్ల, భారత రాజ్యం కేంద్రీకృతమై ఎన్నో రెట్లు బలాధిక్యతను కలిగి ఉండడం వల్ల విముక్తి ప్రాంతాలను స్థాపించడానికి ఎక్కువ సమయం తీసుకుంటుందనీ, ఆటుపోట్లను ఎదుర్కొంటూనే గెరిల్లాజోన్లు, ప్రజా ఉద్యమాలు ఎక్కువ కాలం పాటు కొనసాగుతాయని సంశ్లేషించింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న తీవ్రమైన శత్రు దాడిలోనూ, మన సైద్ధాంతిక, రాజకీయ బలహీనతల వల్లనూ మన పార్టీ నాయకత్వంతో పాటు పార్టీ, ఉద్యమం తీవ్రమైన నష్టాలకు గురయ్యాయి. ఉద్యమం దెబ్బతిన్న ప్రాంతాల్లో తిరిగి అనుకూల పరిస్థితులను సృష్టించుకొని వాటి పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నది. పార్టీ పలు ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ల ద్వారా పార్టీ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక స్థాయిని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నది. పార్టీలో తలెత్తిన కార్మికవర్గేతర తప్పుడు ధోరణులను సరిదిద్ది పార్టీ కార్మికవర్గ స్వభావాన్ని పరిరక్షించడానికి

ఆధారపడి కొనసాగించిన ఆచరణ నుండి నేర్చుకుంటూనే పలు దఫాలుగా చేపట్టిన అధ్యయనం ఫలితంగా పార్టీ రాజకీయ, సైనిక వ్యూహం, ఎత్తుగడలను అభివృద్ధిపరచుకోవడం సాధ్యమైంది. ఇది నూతన ప్రజాస్వామిక విప్లవంలో పీడిత వర్గాలను, పీడిత సెక్షన్లను ప్రజాయుద్ధంలో రాజకీయంగా సమీకరించేందుకు నిర్దిష్ట ఎత్తుగడలు చేపట్టడానికి, పీడిత జాతులతో, ఉద్యమ సంస్థలతో మైత్రి నేర్పరచుకోవడానికి దోహదం చేసింది.

నిర్దిష్ట పరిస్థితికి అనుగుణంగా నిర్దిష్ట ఎత్తుగడలను చేపట్టిన ఫలితంగా గత 50 యేండ్ల కాలంలో మన పార్టీ పలు చెప్పుకోదగిన గెంతులు సాధించగలిగింది. అది సరైన ఎత్తుగడలు చేపట్టినప్పుడు ఉద్యమం వెల్లువలా ముందుకు సాగింది. వస్తుగత, స్వీయాత్మక పరిస్థితికి అనుగుణంగా సకాలంలో సరైన ఎత్తుగడలు చేపట్టడంలో విఫలమైనప్పుడు అది పలు వెనుకపట్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. రెండు సందర్భాలలోనూ పార్టీ తన పంథాకు అంటిపెట్టుకొని దృఢంగా నిలబడింది.

మన పార్టీ దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను అమలు చేయడంలో భాగంగా వ్యూహాత్మక ప్రాంతాలపై కేంద్రీకరించి రైతాంగం మధ్య పని చేయాలనీ, అక్కడ ప్రజాయుద్ధాన్ని, ప్రజా సైన్యాన్ని అభివృద్ధి చేస్తూ విముక్తి ప్రాంతాలను స్థాపించాలనీ, విప్లవోద్యమ కృషి అంతా ఈ కర్తవ్య సాధన కోసమే కొనసాగించాలనీ పథకం రూపొందించుకుంది. ఈ లక్ష్యసాధన కోసం ఈ కాలంలో పార్టీ కార్మికవర్గం, విద్యార్థులు, యువజనులు, మహిళలు, దళితులు, ఆదివాసులు, కవులు, కళాకారులు, మేధావులలో కూడా తన పనిని విస్తరింపజేసింది. వారిని లక్షలాదిగా పలు విప్లవ ప్రజా సంఘాలలో సంఘటితం చేస్తూ, వర్గపంథా-ప్రజాపంథాకు కట్టుబడి వివిధ విప్లవ పోరాటాలను నడిపింది, ప్రజా ఉద్యమ వెల్లువలను సృష్టించింది. పార్టీ తన రహస్య నిర్మాణాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తూనే ప్రజల మధ్య బహిరంగ, రహస్య పోరాట, నిర్మాణ రూపాలను సమన్వయిస్తూ నడపడానికి కృషి చేసింది. పార్టీ ప్రచారం, ఆందోళన, పోరాటాల ద్వారా దేశంలో భూస్వామ్య వ్యతిరేక రైతాంగ సాయుధ పోరాటంలో, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంలో కొత్త మలుపును తీసుకువచ్చింది. తద్వారా ప్రజాపునాది చెప్పుకోతగినంత అభివృద్ధి చెందింది. ఈ క్రమంలో విప్లవ కేంద్ర కర్తవ్యాన్ని నెరవేర్చడంలో భాగంగా విముక్తి ప్రాంతాలను స్థాపించే లక్ష్యంతో ప్రధాన నిర్మాణ రూపంగా ప్రజాసైన్యాన్ని, ప్రధాన పోరాట రూపంగా సాయుధ పోరాటాన్ని సాపేక్షికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేసింది. అంటే ఎంపిక చేసుకున్న కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రజా గెరిల్లా బలగాలను, గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేస్తూ ఒక క్రమంలో పీఎల్‌జీఏనూ, బీజరూపంలో గ్రామ స్థాయి నుంచి, ఏరియా, డివిజన్ స్థాయి వరకూ ప్రజా విప్లవ రాజకీయాధికారాన్ని స్థాపించడంతో పాటు డీకే, బీజేలలో మొబైల్ యుద్ధ లక్షణాలు కలిగిన పలు గెరిల్లా చర్యలను కూడా నిర్వహించింది. విముక్తి ప్రాంతాలను స్థాపించే లక్ష్యంతో పలు ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలను,



1987, 1997లలో జరిగాయి. 1987లో ముందుకు వచ్చిన ప్రత్యామ్నాయ పంథా సీపీఐ (ఎం-ఎల్) మౌలిక పంథానే సవాలు చేసింది. ఈ పంథా ప్రవేశపెట్టినవాళ్లు స్వీయాత్మక అంచనాలతో వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందిన కారణంగా అర్ధభూస్వామ్య సంబంధాలలో మౌలిక మార్పులు వచ్చాయనీ, వ్యవసాయిక విప్లవానికి కాలం చెల్లిందనీ వాదించారు. దాని తార్కిక నిర్ధారణ సార్వత్రిక తిరుగుబాటే అయి ఉండేది. ఈ వాదనను పీయూ 1987 సెంట్రల్ కాన్ఫరెన్స్‌లో ఓడించారు. తద్వారా పార్టీ మరింత ఉన్నత ప్రాతిపదికన సమైక్యమైంది. సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్)తో ఐక్యతా క్రమంలో భాగంగా 1997 సెంట్రల్ కాన్ఫరెన్స్‌లో 18 సంవత్సరాల సమీక్షను చేపట్టినప్పుడు ఒక పూర్తి స్థాయి అంతర్గత పోరాటం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన క్రిటిక్ డాక్యుమెంట్ చేసిన కొన్ని విలువైన, సరైన ప్రతిపాదనలను సెంట్రల్ కాన్ఫరెన్స్ తన రాజకీయ నిర్మాణ సమీక్షలో చేర్చింది. ఈ అంతర్గత పోరాటం పార్టీ పంథా సుసంపన్నం కావడానికి ఉపయోగపడింది. ఈ కాన్ఫరెన్స్ సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్), పార్టీ యూనిటీ మధ్య ఐక్యతకు బలమైన ప్రాతిపదిక ఏర్పరచింది.

రెండు పంథాల మధ్య పోరాటం మునుపటి ఎంసీసీఐ అభివృద్ధికి మౌలిక అంశంగా నిలిచింది. ఇందులో ఆరు పోరాటాలు ముఖ్యమైనవి. 1. సీపీఐ (ఎం)తో సంబంధాలు తెంచుకునే ముందు దాని రివిజనిజానికి వ్యతిరేకంగా రెండు పంథాల మధ్య తీవ్ర పోరాటం; 2. సీపీఐ (ఎం)తో సంబంధాలు తెంచుకున్న తర్వాత కమ్యూనిస్టు విప్లవకారుల మధ్య వివిధ విషయాలపై ఏది సరైందీ, ఏదీ కాదు అనే చర్చ; 3. పార్టీ నిర్మాణ క్రమానికీ పద్ధతికీ సంబంధించిన చర్చ, వాదం; 4. 1970-72 మధ్య తెల్ల బీభత్సాన్ని ఎదుర్కొనే క్రమంలో 'ఇప్పుడు నగరంలోనూ, పరిసర గ్రామీణ ప్రాంతంలోనూ, మారుమూల గ్రామీణ ప్రాంతంలోనూ సాయుధ పోరాటం చేయడం సరైంది కాదు' అంటూ ముందుకు వచ్చిన తప్పుడు పంథాకు వ్యతిరేకంగా చర్చ; పార్టీ అతివాద పంథాను అవలంబిస్తుందంటూ పశ్చిమ బెంగాల్‌లో 24 పరగణాలు, కాంక్సా, హుగ్లీలలో పోరాట రంగాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయిన కొద్దిమంది నాయకత్వ కామ్రేడ్స్‌కు వ్యతిరేకంగా రెండు పంథాల మధ్య పోరాటం; 5. 1971-72లలో అసోం-త్రిపురలో ఒక నాయకత్వ కామ్రేడ్ లేవనెత్తిన ప్రస్తుత పరిస్థితిలో వర్గ శత్రువుల మీదనూ, ప్రభుత్వ బలగాల మీదనూ నిరంతరం సాయుధ దాడులు చేయడం ద్వారా మాత్రమే పురోగమించగలం అన్న విషయం మీద రెండు పంథాల మధ్య చర్చ; 6. 1977-78 కాలంలో ఆనాటి సీసీఎం బాదల్ పార్టీ పంథా విషయంలో వివిధ రూపాలలో లేవనెత్తిన చర్చ. ఇది 1982లో కామ్రేడ్ కే.సీ. అమరత్వం నాటి నుంచీ 1994-95 మధ్యకాలం వరకూ కొనసాగింది; 1999-2001 మధ్య కాలంలో రెండు పంథాల మధ్య పోరాటం తీవ్రరూపంలో జరిగింది. ఈ పోరాటం ఎంసీసీఐని కుదిపివేసి గుణాత్మక గెంతు తీసుకోవడంలో ప్రతీ అంశంలోనూ తోడ్పడింది.

మావో ఆలోచనా విధానాన్నీ, మావోయిజాన్నీ ఒకటిగా పరిగణించాలనే ఆలోచన రాజకీయంగా తప్పు అనే బాదల్ వైఖరిని 1996లో ఎంసీసీ రెండో కేంద్ర మహాసభ తిరస్కరించింది. మావో ఆలోచనా విధానాన్ని మావోయిజంగా ఎత్తిపట్టింది. బాదల్, భరత్‌లు ఈ కింది అంశాలను కూడా రెండు పంథాల మధ్య చర్చగా ముందుకు తీసుకువచ్చారు. 1. కామ్రేడ్ స్టాలిన్‌ను బృహత్తర వాదోపవాదాల ప్రకారం అంచనా వేయకూడదు. సరికొత్తగా అంచనా వేయాలి; 2. రిమ్‌తో ఎటువంటి సంబంధం ఉండరాదు; 3. పీపుల్స్‌వార్‌తో ఏకపక్ష కాల్పుల విరమణ తప్పు. ఈ అంశాలన్నింటి మీద పార్టీలో రెండు పంథాల మధ్య పోరాటం నిర్వహించారు. కేంద్ర ప్లీనం లేదా కేంద్ర మహాసభలో దీనిపై అంతిమ నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, బాదల్, భరత్‌లు అవలంబించిన తప్పుడు నిర్మాణ పద్ధతుల వల్ల ఇది సాధ్యం కాలేదు.

ఈ రెండు పంథాల మధ్య పోరాటం ఎంసీసీ తన బలహీనతలనూ, చెడునూ వదిలించుకోవడానికి తోడ్పడింది. ఎంసీసీ, పీపుల్స్‌వార్‌ల మధ్య పరస్పర ఘర్షణల చీకటి అధ్యాయానికి సంబంధించిన తీవ్ర లోపాలను అర్థం చేసుకోవడానికి, స్వయంవిమర్శ చేసుకోవడానికీ ప్రేరేపించింది. పిడివాద, ఒంటెత్తుపోకడ ధోరణులను విడనాడడానికి తోడ్పడింది. సైన్యం, బేస్ ఏరియాల నిర్మాణ కర్తవ్యాన్ని వేగవంతం చేయడానికి తోడ్పడింది. నిజమైన మావోయిస్టు విప్లవకారులతో ఐక్యం కావడానికీ, అఖిల భారత ఐక్య పార్టీని నిర్మించడానికి తోడ్పడింది.

రెండు స్రవంతులు భారత విప్లవాన్ని విజయవంతం చేయాలనే ఒకే లక్ష్యానికి కట్టుబడి విడివిడిగా పని చేస్తూనే ఈ రెండింటి మధ్య గల పలు సైద్ధాంతిక, రాజకీయ విభేదాలను పరిష్కరించుకోవడానికి సైద్ధాంతిక చర్చ కొనసాగించాయి. సౌహార్ద సంబంధాలు కొనసాగించడంతో పాటు ఐక్యతకు సుదీర్ఘకాలం కృషి చేసాయి. అయితే రెండు పార్టీలలో బలంగా నెలకొని ఉన్న కొన్ని కార్మికవర్గేతర తప్పుడు ధోరణుల వల్ల వీటి మధ్య గల విబేధాలు భౌతిక ఘర్షణల రూపం తీసుకుని భారత విప్లవోద్యమంలో చీకటి అధ్యాయం చోటు చేసుకోవడానికి దారితీసింది. ఇది భారత విప్లవ శిబిరాన్ని, విప్లవ శ్రేయోభిలాషులను తీవ్రంగా కలవరపరిచింది. ఈ రెండు పార్టీలు పునరాలోచించుకొని తాము చేసిన తీవ్రమైన తప్పిదాన్ని లోతుగా ఆత్మవిమర్శ చేసుకున్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా విప్లవ శక్తులు ఇందుకు తోడ్పడినాయి. ఈ రెండు పార్టీలు తమ మధ్య విభేదాలను పరిష్కరించుకోవడంలో అనుసరించిన తప్పుడు వైఖరి భారత విప్లవాన్ని విజయవంతం చేసే గురుతర కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడానికి ఎంత మాత్రమూ తోడ్పడదని, తీవ్రమైన నష్టం కలిగిస్తుందని గుర్తించి విప్లవ శ్రేణుల ముందు, ప్రజల ముందు తమ ఆత్మవిమర్శను ఉంచి చీకటి అధ్యాయానికి స్వస్తి చెప్పాయి. ఇది భారత విప్లవంలో రెండు ప్రధాన విప్లవ స్రవంతుల ఐక్యతకు, నిజమైన విప్లవకారుల ఏకైక కేంద్రంగా



అఖిల భారత పార్టీ సీపీఐ (మావోయిస్టు) ఆవిర్భావానికి తోడ్పడడమే కాకుండా విప్లవోద్యమంలో పెద్ద గెంతుకు దారితీసింది.

సీపీఐ (మావోయిస్టు) ఏర్పడిన తర్వాత దేశవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతుండిన తీక్షణమైన వర్గ పోరాటానికి వెరచిన పార్టీలో దాగివున్న పూగిసలాడే వ్యక్తులు, కొన్ని శక్తులు కర్నాటక, తమిళనాడు, ఒడిశా, ఏఓబీల్లో మితవాద అవకాశవాద చర్చలు ముందుకు తేవడంతో పాటు అరాచకవాద విచ్ఛిన్నకర నిర్మాణ పద్ధతులకు పాల్పడినారు. వీరిని సీసీతో పాటు సంబంధిత రాష్ట్రాల్లోని అత్యధిక కామ్రేడ్స్ సైద్ధాంతికంగా వ్యతిరేకించడంతో వీరు పార్టీ నుండి వెళ్లిపోయారు లేదా శత్రువుకు లొంగిపోయారు. పంజాబ్ రాష్ట్రంలో ఒక మితవాద అవకాశవాద ముఠా అక్కడి ఉద్యమానికి ఎనలేని నష్టం చేసింది. తీక్షణమైన వర్గ పోరాట పరీక్షలో పూర్తిగా విఫలమై శత్రువుకు లొంగిపోయిన ముగ్గురు కేంద్రకమిటీ సభ్యులు శత్రువుతో గొంతు కలిపి పార్టీ పంథాపై, పార్టీ నాయకత్వంపై దాడి చేస్తున్నారు. ఈ విషయంలో మన 50 యేండ్ల పార్టీ చరిత్ర స్పష్టం చేసేదేమంటే సరైన పంథా సరసనే తప్పుడు పంథా ఉంటూ విప్లవానికి నష్టం కలిగిస్తుంది. పార్టీలో అంతర్గతంగా సిద్ధాంత పోరాటం పార్టీ ఉన్నంత వరకూ ఉంటుంది. నిరంతరం యావత్తు పార్టీ తప్పుడు పంథా పట్ల ఏమరుపాటుతో ఉండరాదు – జాగరూకతతో ఉండాలి. పార్టీలో ఏ రూపంలో సిద్ధాంత విభేదాలు తలెత్తినప్పటికీ వీలున్నంత వరకు అందరినీ సరైన పంథాకు అనుగుణంగా ఒప్పించి పార్టీ ఐక్యతను దృఢతరం చేయడంతో పాటు కరడుగట్టిన అవకాశవాదులను పార్టీ నుండి వేరుచేసి తొలగించాలి. నిరంతరాయంగా పార్టీ సైద్ధాంతిక స్థాయిని పెంపొందించాలి. నిజమైన విప్లవ పార్టీలు/గ్రూపులు/వ్యక్తులు ఐక్యమైన తర్వాత భావసమైక్యతతో పాటు (యూనిటీ ఆఫ్ థాట్ మాత్రమే కాకుండా) కార్యాచరణలో సమైక్యత (యూనిటీ ఆఫ్ యాక్షన్) కలిగిన ఒక నిజమైన మావోయిస్టు పార్టీగా కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి కట్టుబడి పనిచేయడానికి సీసీ, ఎస్ఏసీ/ఎస్‌జడ్‌సీ/ఎస్‌సీలు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సి ఉంటుంది. దీనిని గమనంలో ఉంచుకొని కార్యాచరణలో కూడా సమైక్యత సాధించడానికి పార్టీ కృషి చేసింది. ఈ విషయంలో ఐక్య పార్టీలో తలెత్తిన సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేసినప్పటికీ ఇందులో జరిగిన లోపాల వల్ల కొన్ని ప్రాంతాల్లో కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా పనిచేయడంలో పార్టీ కొన్ని సమస్యల్ని ఎదుర్కొంది.

విప్లవ క్రమంలో పలు సందర్భాలలో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ మన పార్టీ తన మౌలిక పంథాకు అంటిపెట్టుకొని ఉద్యమాన్ని పురోగమింపజేయడానికి కృషి చేసింది. భారతదేశ విప్లవ యుద్ధ ప్రత్యేక లక్షణాలూ, విప్లవ పూర్వ చైనా పరిస్థితులతో దానికి ఉన్న పోలికలూ, తేడాలూ గురించి అధ్యయనం చేసింది. భారతదేశంలో కుల సమస్య, ఇందులో భాగంగా దళితుల సమస్య, జాతుల సమస్య, ఆదివాసీ సమస్య, మహిళా సమస్య, మతపరమైన మైనారిటీల సమస్య మొదలైనవాటిపై అధ్యయనం చేసింది. ఎంఎల్ఎం వెలుగులో పార్టీ మౌలిక పంథాపై

నిర్మాణం మొదలైన వాటిపై మన పనిని రెగ్యులర్‌గా సమీక్షించి పాజిటివ్, నెగటివ్ అనుభవాల నుంచి గుణపాఠాలు తీసుకోవాలి.

దేశవ్యాప్తంగా మన ఉద్యమం వివిధ ప్రాంతాల్లో వివిధ స్థాయిల్లో అసమానాభివృద్ధితో కొనసాగుతున్నది. అందువల్ల ఆయా ప్రాంతాల్లోని నిర్దిష్ట పరిస్థితులను దృష్టి పెట్టుకొని అందుకు అనుగుణంగా పార్టీ అత్యధిక ప్రజలతో సన్నిహిత సంబంధాలలోకి వెళ్లి అన్ని రకాల ఆర్థిక, రాజకీయ, సామాజిక ఉద్యమాలను నిర్మించాలి. ఈ పోరాటాలలో కదిలే ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించి పార్టీని నిర్మాణపరంగా క్రమబద్ధంగా సంఘటితం చేయాలి. రహస్య, బహిరంగ ప్రజాసంఘాలను నిర్మించి, వీటిల్లో పురోగామి శక్తులను పార్టీలోకి భర్తీ చేసుకోవాలి.

ప్రజలలో నిర్మాణ పని చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ప్రజలలో తగిన నిర్మాణాలు లేకుండా పని చేయడం స్పాంటేనిటీ అవుతుంది. దీనివల్ల ఆశించిన ఫలితాలు కూడా సాధించడం సాధ్యం కాదు. పార్టీ నిర్మాణాన్ని విస్తరించడం కూడా సాధ్యం కాదు. తగిన నిర్మాణాలు ఉంటే ప్రణాళికాబద్ధంగా పని చేయడం సాధ్యమవుతుంది. అవి ప్రజల్లో మన పార్టీ ప్రభావాన్ని సంఘటితం చేస్తాయి.

ప్రజాసంఘాలలో నాలుగు వర్గాలను – కార్మికవర్గం, రైతాంగం, పెటీబూర్జువావర్గం, జాతీయ బూర్జువా వర్గం – సంఘటితం చేయాలి. అయితే మనం ప్రధానంగా పునాది వర్గాల మీద ఆధారపడాలి. మనం రహస్య విప్లవ ప్రజాసంఘాలను ఏర్పరచాలి. అదే సమయంలో బహిరంగ రాజకీయ ఉద్యమాలను, బహిరంగ ప్రజాసంఘాలను నిర్మించడానికి, అభివృద్ధి చేయడానికి కృషి చేయాలి.

కొత్త పార్టీ సెల్స్‌ను, పార్టీ బ్రాంచ్‌లను, గ్రామ/ఫాక్టరీ/కాలేజీ/బస్తీ పార్టీ కమిటీలను, మిలీషియా, పీఎల్‌జీఏ యూనిట్లను, వివిధ స్థాయిల ఆర్‌పీసీలను నిర్మాణం చేయడం; శత్రు నిర్బంధంలో దెబ్బతిన్న నిర్మాణాలను పునఃసంఘటితం చేయడం, పటిష్టం చేయడం; రహస్య పని పద్ధతులను మెరుగుపర్చడం, లోపాలను సరిదిద్దడం, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని, క్రమశిక్షణను, పార్టీ ఐక్యతను పటిష్టం చేయడం; పార్టీ రహస్య సమన్వయ యంత్రాంగాన్నీ, రక్షణను పటిష్టం చేయడం మొదలైనవాటిని సరిగా అమలు చేయడం ద్వారానే పార్టీ సంఘటిత శక్తి పెరుగుతుంది. అన్ని స్థాయిల్లోని పార్టీ నాయకత్వ కేడర్లు కార్మికవర్గ విప్లవ దృఢత్వంతో, ఐక్యతతో తమ విధులను నిర్వహించాలి. నిస్వార్థ త్యాగంతో, కమ్యూనిస్టు స్ఫూర్తితో కఠిన పరిస్థితులలో సైతం కర్తవ్యాలను నిర్వహించాలి.

మన పార్టీ మొదటి నుంచీ ఎంఎల్‌ఎంను అధ్యయనం చేస్తూ భారతదేశంలోని నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయిస్తున్నది. అయితే అది నిర్దిష్ట పరిస్థితులను, భారతదేశంలో ఉత్పత్తి విధానంలో తలెత్తుతున్న ధోరణులను, పరిణామాలను, వర్గ శక్తుల అమరికను, సంబంధాలను అర్థం చేసుకోవడానికి పీరియాడికల్‌గా సామాజిక అధ్యయనం, వర్గ పరిశీలన



ప్రజాయుద్ధాన్ని విజయవంతంగా పురోగమింపజేయడానికి అనుగుణంగా మూడు అద్భుత ఆయుధాలను తీర్చిదిద్దుకుంటూ బలమైనవిగా అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టమవుతుంది. అలాగే మన సుదీర్ఘ కార్యాచరణలో అనుకూలాంశాలను లోతుగా గ్రహించి ఆచరణలో అమలు చేయడం ద్వారా పార్టీని పటిష్టమైనదిగా సమర్థవంతమైనదిగా తీర్చిదిద్దేందుకు బోల్షివిక్ స్పిరిట్‌తో కృషి చేయాలని స్పష్టమవుతుంది. మూడు అద్భుత ఆయుధాలను పటిష్టం చేసుకుంటూ వేగంగా, విప్లవానికి అనుకూలంగా మారుతున్న భౌతిక పరిస్థితులకు, సంక్లిష్టంగా కష్టభరితంగా ఉండే వర్గ పోరాట పరిస్థితులకు అనుగుణంగా ఎంఎల్‌ఎం వెలుగులో మన మౌలిక పంథాను సృజనాత్మకంగా, గతిశీలంగా దృఢసంకల్పంతో అమలు చేయడం ద్వారా విప్లవోద్యమాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తూ వేనవేల అమరుల కలల్ని సఫలం చేద్దాం!

★

"సోషలిస్టు భావజాలాన్ని ఏ రకంగానైనా తక్కువ చేసి చూడడం, దాని నుంచి అత్యంత స్వల్పంగానైనా పక్కకు తొలగడం అంటే బూర్జువా భావజాలాన్ని బలపరచడమే అవుతుంది". – మావో

"మనం ప్రజల మీద నమ్మకం ఉంచాలి, పార్టీ మీద నమ్మకం ఉంచాలి. ఈ రెండూ ముఖ్యమైన సూత్రాలు. ఈ రెండు సూత్రాలనూ సందేహిస్తే మనం ఏమీ సాధించలేం". – మావో

"విధానం, ఎత్తుగడలూ పార్టీకి జీవం. అన్ని స్థాయిల నాయకత్వ కామ్రేడ్స్ కూడా వాటి పట్ల పూర్తిగా శ్రద్ధ వహించాలి. ఎట్టి పరిస్థితులలోనూ నిర్లక్ష్యం చేయరాదు". – మావో

సందేశం

## మన పార్టీ 50వ వార్షికోత్సవాలకు విప్లవ జేజేలు!

## దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని
## దేశవ్యాప్తంగా విస్తరింపజేసి తీవ్రతరం చేయడానికి

## పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా బలోపేతం చేయండి!

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

మన దేశంలో 1925లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. అది మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి విద్రోహం చేసి, పార్లమెంటరీ ఊబిలోకి దిగడంతో రివిజనిస్టు పార్టీగా మారిపోయింది. అయితే రివిజనిస్టు నాయకత్వాన్నీ, రివిజనిస్టు పంథాను ఎదిరించే ప్రత్యామ్నాయ విప్లవకర నాయకత్వం లేకపోవడం వల్ల విప్లవ శ్రేణులు ఇందులోనే కొనసాగాయి. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ రెండుగా – సీపీఐ, సీపీఐ (ఎం)గా – చీలిపోయింది. వీటి మధ్య సైద్ధాంతిక, రాజకీయ వ్యత్యాసం స్వల్పమే. 1964 నవంబర్‌లో జరిగిన సీపీఐ (ఎం) 7వ కాంగ్రెస్‌లో రెండు పంథాల మధ్య పోరాటంతో దీని నయా రివిజనిస్టు విధానాలు బట్టబయలు అయ్యాయి. ఈ విధంగా నక్సల్బరీ నాటికే సీపీఐ, సీపీఐ (ఎం)లు, వాటి పంథాలు పచ్చి రివిజనిస్టువిగా విప్లవ శ్రేణులచే గుర్తించబడుతూ వచ్చాయి.

ప్రపంచ సోషలిస్టు శిబిరంలో ముందుకు వచ్చిన కృశ్చేవ్ ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా మావో నాయకత్వాన చైనా కమ్యూనిస్టు పార్టీ మహత్తర చర్చ నిర్వహించిన; చైనాలో మహత్తర సాంస్కృతిక విప్లవం ఆరంభమైన; పలు దేశాలలో ప్రజా ఉద్యమాలు పెల్లుబికిన కల్లోలభరిత 1960వ దశకంలో రివిజనిజాన్నీ, నయా రివిజనిజాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయ విప్లవ పంథాను ప్రతిపాదిస్తూ కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీ వంటి మొదటి శ్రేణి గొప్ప నాయకులతో సహా పెద్ద సంఖ్యలో మావోయిస్టు శక్తులు రంగం మీదకు వచ్చాయి. దీని ఫలితంగానే మహత్తర నక్సల్బరీ సాయుధ రైతాంగ పోరాటం, దాన్ని వెన్నంటి దేశవ్యాప్తంగా సాయుధ రైతాంగ పోరాటాలు పెల్లుబికాయి. 1969 ఏప్రిల్ 22న మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ 100వ జయంతి నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు), 1969 అక్టోబర్ 20న మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసీసీ) ఆవిర్భవించాయి. ఆ తర్వాత క్రమంలో సీపీఐ (ఎం–ఎల్) స్రవంతిలోని నిజమైన విప్లవశక్తులతో 1980, ఏప్రిల్ 22న సీపీఐ (ఎం–ఎల్) (పీపుల్స్‌వార్) ఏర్పడగా, 1998లో పీపుల్స్‌వార్ పార్టీ, సీపీఐ (ఎం–ఎల్) పార్టీ యూనిటీ ఐక్యమై నూతన సీపీఐ (ఎం–ఎల్) [పీపుల్స్‌వార్]



అనుగుణంగా వారిని ఏసీ/పీపీసీ/టౌన్ కమిటీలలోకి ప్రమోట్ చేసి బలోపేతం చేయాలి. అన్ని స్థాయిల్లోనూ పార్టీ కమిటీలను సంఘటితపరుస్తూ, ప్రతి స్థాయిలోనూ నూతన నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి. శత్రు పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రక్షణను ఏర్పాటు చేసుకొని మన కేడర్ పాలసీకి అనుగుణంగా కింది నుంచి పై స్థాయి వరకూ సైద్ధాంతిక, రాజకీయ శిక్షణను మెరుగుపరచడానికి సీసీ రూపొందించిన సిలబస్‌ల ప్రకారం నిర్ణీత అవధిలో అధ్యయన తరగతులు జరపాలి. ఈ క్యాంపెయిన్ ద్వారా మన పార్టీనీ, పార్టీ నాయకత్వాన్ని, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనలను రాసిలోనూ, వాసిలోనూ అభివృద్ధి చేసుకోవాలి.

మన కేంద్రకమిటీ సాయుధ విప్లవానికి, మొత్తం పార్టీకి జనరల్ స్టాఫ్‌గా, ప్రజాపునాదిని విస్తరించి, బలోపేతం చేసేందుకు, ఉద్యమం దెబ్బతిన్న ప్రాంతాల్ని తిరిగి కోలుకునేటట్లు, నూతన ప్రాంతాలకు విస్తరింపజేసేందుకు నిర్ణయాత్మకంగా ఉండాలి. సాయుధ పోరాటం కొనసాగుతున్న గ్రామీణ ప్రాంతాలలో శత్రు పథకాలను, ఎత్తుగడలను, మోహరింపులను, ఆపరేషన్లను కింది నుంచి పై వరకూ పార్టీ కమిటీలు, పీఎల్‌జీఏ యూనిట్లు తప్పనిసరిగా సన్నిహితంగా అధ్యయనం చేయడం ద్వారా సరైన ఆత్మరక్షణ–దాడి పథకాలను రూపొందించుకోవాలి. పార్టీ, పీఎల్‌జీఏలో ఉన్న ప్రధాన బలగాలు, ద్వితీయ బలగాలు, పునాది బలగాలకు సంబంధించిన కర్తవ్యాలను, విధానాలను తప్పనిసరిగా అమలు జరిగేలా చూడాలి. మాస్‌వర్క్‌కూ, ఎత్తుగడల ఎదురుదాడులకు మధ్య సరైన బ్యాలెన్స్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

శత్రు పరిస్థితుల్లో, విప్లవోద్యమంలో వచ్చే మార్పులను, అనుకూల, అననుకూల పరిస్థితులను పార్టీ కమిటీలు పరిగణనలోకి తీసుకోవాలి. ఎటువంటి పరిస్థితులలోనైనా స్వంత కాళ్లపై ఆధారపడే సూత్రానికి అనుగుణంగా తమను తాము రక్షించుకుంటూ సాయుధ విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి.

కేంద్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకత్వ కమిటీలు పట్టణాలలో, మైదాన, అటవీ–గ్రామీణ ప్రాంతాలలో పార్టీ నిర్మాణం అభివృద్ధి అయ్యే విధంగా, నిరంతరం పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు, పీఎల్‌జీఏ (ప్రజాసైన్యం)లోకి యువ పార్టీ నాయకత్వం, పార్టీ సభ్యులు వచ్చే విధంగా, తద్వారా కొన్ని రాజకీయ, వృత్తిపరమైన, టెక్నికల్ సామర్థ్యాలు పెంపొందే విధంగా చూడాలి.

మనం నిరంతరం పథకం ప్రకారం సైద్ధాంతిక సంఘటితీకరణను నిర్వహించాలి. మనం వివిధ స్థాయిల్లో, వివిధ ప్రాంతాల్లో/రంగాలలో చేస్తున్న కృషిలోని మన అనుభవాలను రెగ్యులర్‌గా సంగ్రహించుకోవాలి. పార్టీ నాయకత్వ కమిటీలు సైన్య నిర్మాణం, శిక్షణ, యుద్ధచర్యల నిర్వహణ తదితర మిలటరీ కృషిపై, విప్లవ భూ సంస్కరణల అమలుపై, భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాల నిర్వహణ, ప్రజా నిర్మాణాల ఏర్పాటు, సంఘటితీకరణ తదితర మాస్‌వర్క్‌పై, ఎర్రప్రతిఘటనా ప్రాంతాల, గెరిల్లా జోన్‌ల, గెరిల్లాబేస్‌ల–స్థావర ప్రాంతాల

వినియోగించాల్సి ఉంటుంది.

మొదటి ఆయుధం సీపీఐ (మావోయిస్టు). అది కార్మికవర్గ అగ్రగామి దళం. ప్రజాసైన్యాన్ని-ప్రజాయుద్ధాన్ని, ఐక్యసంఘటన-విశాల ప్రజా ఉద్యమానికి, అన్ని రంగాలకు పార్టీ నాయకత్వం వహిస్తుంది. అది వివిధ నిర్మాణాలను, పోరాటాలను సమన్వయించాలి. రెండవ ఆయుధం ప్రజాసైన్యం-ప్రజాయుద్ధం (సాయుధ విప్లవోద్యమం). అవి ఉన్నత నిర్మాణ-పోరాట రూపాలు. అభివృద్ధి నిరోధక రాజ్యాన్ని కూలదోయడానికి, ప్రజల ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించేందుకు ఉద్దేశించినవి. మూడవ ఆయుధం ఐక్యసంఘటన. ఇది లక్షలాది, కోట్లాది ప్రజలను విప్లవంలో సమీకరించేందుకు, విప్లవ యుద్ధంలో లేదా సామ్రాజ్యవాదులు చేసే దురాక్రమణకు వ్యతిరేకంగా సాగే దేశభక్తయుత యుద్ధంలో శత్రువును ఒంటరి చేసి, బలహీనపరచి, నాశనం చేసేందుకు వివిధ రకాల ఐక్యసంఘటనా రూపాలను ఎంతో చాకచక్యంగా ముందుకు తెస్తుంది.

విప్లవోద్యమంలో గొప్ప విజయాలను సాధించేందుకు మన పార్టీని విస్తరింపజేయాలి, సంఘటితం చేయాలి. వివిధ స్థాయిల్లో పార్టీని విస్తరింపజేసే లక్ష్యంతో మనం రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన ఆచరణాత్మక పథకం రూపొందించుకోవాలి, పార్టీని కన్సాలిడేట్ చేసే లక్ష్యంతో సరైన శిక్షణా పథకం రూపొందించుకోవాలి. పార్టీలోకి కార్మికవర్గం నుండీ, వ్యవసాయ కూలీ, పేద రైతాంగం నుండీ, అర్ధశ్రామికుల నుండీ, ప్రధాన పీడిత వర్గాలుగా, సెక్షన్లుగా ఉన్న మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలలోని పురోగామి శక్తుల నుంచీ రిక్రూట్ చేసుకోవడంపై కేంద్రీకరించాలి. వారి నుంచి పార్టీ నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి. పార్టీని విస్తరించడం అంటే పట్టణాలలో, మైదాన, అటవీ-గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వివిధ విప్లవ ప్రజాసంఘాల (కార్మిక, రైతాంగ, విద్యార్థి, యువజన, మహిళా, మేధావి తదితర సంఘాలు) నుంచి, పీఎల్‌జీఏ (ప్రజాసైన్యం) నుంచి అర్హత కలిగిన వాళ్లను క్యాండిడేట్ సభ్యులుగా రిక్రూట్ చేసుకోవడం, పార్టీని సంఘటితం చేయడం అంటే సకాలంలో క్యాండిడేట్ సభ్యులను పూర్తి పార్టీ సభ్యులుగా ప్రమోట్ చేయడం. ఇందుకోసం క్యాండిడేట్స్‌గా ఉన్న కాలంలోనే పార్టీ (ప్రాథమిక పార్టీ యూనిట్లకు, గ్రామ/ఫ్యాక్టరీ, బస్తీ, కాలేజీ పార్టీ కమిటీలకు) ప్రాథమిక కోర్సును పూర్తి చేయడం, తద్వారా పార్టీ ప్రాథమిక యూనిట్లలో వారిని మరింత క్రియాశీలం చేయడం, బాధ్యతలను కేటాయించడం చేయాలి. పురోగామి ప్రజా కార్యకర్తలను సకాలంలో పార్టీలోకి పీఆర్‌లుగా రిక్రూట్ చేసుకోవాలి. పై నుండి సన్నిహితంగా గైడ్ చేస్తూ సైద్ధాంతిక విద్యను సరిగ్గా, సకాలంలో నిర్వహిస్తే పార్టీ నాయకత్వం, సభ్యులు మరింత జ్ఞానం కలిగినవారుగా, నిర్ణయాత్మకమైనవారుగా, అనుభవం కలిగినవారుగా ఎదుగుతారు. వారు తమ రాజకీయ, నిర్మాణపరమైన కృషిని మనస్ఫూర్తిగా, సమరశీలంగా, సమర్థవంతంగా నిర్వహిస్తారు. లేనిపక్షంలో అన్ని రకాల పని దెబ్బతింటుంది. సైద్ధాంతిక విద్య రోజువారీ పనులలో కొట్టుకొనిపోవడం వల్ల నిర్లక్ష్యం చేయబడుతోంది. సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ ఇచ్చి మన కేడర్ పాలసీకి



ఏర్పడింది. అలాగే ఎంసీసీ నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు గ్రూపులను - ఆర్‌సీసీఐ (ఎం), ఆర్‌సీసీఎం, సీపీఐ (ఎం-ఎల్) (సెకండ్ సీసీ) మరియు ఆర్‌సీసీఐ (ఎంఎల్‌ఎం) (ఆర్గనైజింగ్ కమిటీ)లను ఐక్యం చేసుకొని 2003లో ఎంసీసీఐగా ఎదిగింది. ఎంసీసీఐ, సీపీఐ (ఎం-ఎల్) [పీపుల్స్‌వార్] ఐక్యమై నూతన పార్టీ సీపీఐ (మావోయిస్టు) 2004 సెప్టెంబర్ 21న ఆవిర్భవించింది. ఇలా మన దేశంలోని రెండు ప్రధాన విప్లవ స్రవంతులు విలీనమై 1925 నుండి కొనసాగుతున్న భారత కమ్యూనిస్టు ఉద్యమపు సుదీర్ఘ చరిత్రలో విప్లవాత్మక అంశాలన్నింటికీ నిజమైన కొనసాగింపుగా నిజమైన విప్లవ కార్మికవర్గ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భవించింది. ఇలా మన దేశంలో ఒకే విప్లవకర పార్టీ, ఒకే కార్మికవర్గ ప్రజాసైన్యం (పీఎల్‌జీఏ), ఒకే రాజకీయ స్వభావం కలిగిన విప్లవ ప్రజా సంఘాలు, నూతన రాజకీయాధికార సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఆ తర్వాత అది నిజమైన కమ్యూనిస్టులను ఐక్యం చేసే ఈ క్రమాన్ని కొనసాగించి 2013 డిసెంబర్‌లో సీపీఐ (ఎం-ఎల్) నక్సల్బరీని ఐక్యం చేసుకుంది.

సీపీఐ నిర్వహించిన ఆరు కాంగ్రెస్‌లకూ, సీపీఐ (ఎం) నిర్వహించిన ఏడో కాంగ్రెస్‌కు కొనసాగింపుగా 1970 మేలో సీపీఐ (ఎం-ఎల్) ఎనిమిదవ కాంగ్రెస్, 2007 జనవరిలో సీపీఐ (మావోయిస్టు) చారిత్రాత్మకమైన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ జరిగాయి. ఈ కాంగ్రెస్ మౌలిక డాక్యుమెంట్లను ఆమోదించడం ద్వారా సైద్ధాంతిక, రాజకీయ, మిలటరీ, నిర్మాణ పంథాలను సుసంపన్నం చేసింది. ఎంఎల్‌ఎం వెలుగులో పార్టీ తన తప్పులను, బలహీనతలను గుర్తించి దిద్దుబాటు క్యాంపెయిన్ నిర్వహించింది.

ఇలా 50 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) ఏర్పడి, పలు ఆటు-పోట్లతో, ఒడిదుడుకులతో, తీవ్ర నష్టాలు, వెనుకంజలతో పెంపొందింది. అది అలలు, అలలుగా పురోగమిస్తూ దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగిస్తూ భారత కార్మిక, కర్షక, మధ్యతరగతి తదితర పీడిత ప్రజలకు, పీడిత సెక్షన్లకు నాయకత్వం వహించేందుకు నిరంతరంగా ప్రయత్నిస్తున్నది. ఒక్కొక్కసారి అది గొప్ప అంగలు వేస్తూ, ఉన్నతమైన, చెప్పుకోదగిన విజయాలు కూడా సాధించింది. భారత అభివృద్ధి నిరోధక దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య పాలకవర్గాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను, తమ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు సాగిస్తున్న నిరంతర, పూర్తి స్థాయి విప్లవ ప్రతీఘాతుక దాడులను మన పార్టీ ప్రజల మద్దతుతో ప్రజాయుద్ధం ద్వారా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నది.

అందుచేత సీపీఐ (మావోయిస్టు) 15వ స్థాపనా వారోత్సవాలను సీపీఐ (ఎం-ఎల్), ఎంసీసీల వారసత్వంగా ఆ పార్టీల 50వ స్థాపనా దినాలతో జత చేసి జరపాలి. ఈ వార్షికోత్సవాలకున్న ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకొని సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 8 వరకు నిర్వహించుకోవాలి. ఇదే సమయంలో అక్టోబర్ 1న జన చైనా విప్లవ 70వ వార్షికోత్సవాలను జరుపుకోవాలి.

మన పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా ఎంఎల్ఎం వెలుగులో ఉజ్వలమైన పార్టీ చరిత్ర అధ్యయనంలో మన పార్టీ పై నుంచి కింది వరకూ పార్టీ కమిటీలు, యూనిట్లన్నీ పాలుపంచుకోవాలనీ, ఎంతో రక్తం ధారపోసి సంపాదించిన సుసంపన్నమైన మన స్వీయ అనుభవాలతో సుశిక్షితం కావాలని మన కేంద్రకమిటీ పిలుపునిస్తున్నది. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే, తర్వాత సోషలిజం-కమ్యూనిజాన్ని స్థాపించే భవిష్యత్తు లక్ష్యంతో మన పార్టీ తన అనుభవం అందించిన అలుపెరుగని, వీరోచిత పోరాట స్ఫూర్తితో ఈ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా గత 50 సంవత్సరాలలో విప్లవోద్యమం సాధించిన విజయాలను గ్రామ స్థాయి నుంచి మొదలుకొని దేశవ్యాప్తంగా కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లు, బ్రోచర్లు, బుక్‌లెట్స్ ద్వారా, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రచారం చేయాల్సిందిగా, ర్యాలీలు, ప్రజా సభలు, సెమినార్లు, ఫోటో, కళా ప్రదర్శనలు పెద్దెత్తున నిర్వహించాల్సిందిగా, కమ్యూనిజం అజేయమైనదని చాటిచెప్పాల్సిందిగా కోరుతున్నది.

గత 50 సంవత్సరాలలో మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా ప్రపంచవ్యాప్తంగా సోషలిజాన్ని-కమ్యూనిజాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో వందలాది మంది నాయకత్వం, వేలాది మంది పార్టీ సభ్యులు, మరెన్నో వేల మంది విప్లవ ప్రజలు అమరులయ్యారు. ఈ ఒక్క సంవత్సరంలోనే 115 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఇందులో మహిళా కామ్రేడ్స్ 40 మంది. పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా భారత విప్లవ మహా నాయకులు, పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలతో సహా ప్రజల కోసం తమ సర్వస్వాన్నీ ధారపోసి, తమ చివరి ఊపిరి వరకూ పార్టీకీ, విప్లవానికీ సేవ చేసిన విప్లవ వీరులకు, వీరాంగనలకు, అమరులకు కోటి కోటి విప్లవ వందనాలు తెలుపుదాం. ఇదే సందర్భంగా ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో వివిధ దేశాలలో మావోయిస్టు పార్టీల, సంస్థల నాయకత్వంలో సాగుతున్న ఉద్యమాలలో నేలకొరిగిన వీరయోధులకు, వివిధ జాతివిముక్తి పోరాటాలలో, ప్రజాస్వామ్య, ప్రగతిశీల, దేశభక్త ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యోధులకు మన కేంద్రకమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తోంది. అమరుల అంకితభావం, త్యాగాల ఫలితంగానే భారత ప్రజల విప్లవ విజయాలు సాధ్యమయ్యాయి. వారి ఆదర్శాల నుంచి మనం స్ఫూర్తిని పొందుదాం, వారి నిస్వార్థ త్యాగ స్ఫూర్తిని అనుసరిద్దాం!

దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీ 50 సంవత్సరాల తర్వాత సైతం పూర్తి విజయాన్ని సాధించలేకపోయిందని అభివృద్ధి నిరోధకులు, విప్లవ ప్రతీఘాతకులు ప్రజలను, విప్లవశక్తులను నిష్క్రియపరచడానికి నిరంతరాయంగా విఫలయత్నం చేస్తున్నారు. భారతదేశంలో పాలక అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ నిరంతరం కుళ్లి కంపుగొట్టిపోతుందనే వాస్తవాన్ని వారు మరుగుపరచజూస్తున్నారు. కాలంచెల్లిన ఈ వ్యవస్థ నిజానికి మరణశయ్య మీద ఉంది, దాన్ని నూతన ప్రజాస్వామిక



విప్లవం ద్వారా సమూలంగా కూలదోసి నూతన వ్యవస్థను నిర్మించాలి.

ఈ సందర్భంగా మన పార్టీ ప్రస్తుతం తనకున్న శక్తినీ, సంపాదించుకున్న విజయాలను నిలబెట్టుకుంటూ అనుకూలమైన వస్తుగత అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను వినియోగించుకుంటూ రానున్న సంవత్సరాల్లో తన బలాన్ని పెంచుకునేందుకు, పెద్ద విజయాలను సాధించేందుకు తన పనిని తీర్చిదిద్దుకోవడానికి మరింత దీక్షతో పూనుకోవాలి.

అశేష పీడిత ప్రజానీకాన్ని సాయుధ వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాకు అనుగుణంగా మేల్కొల్పడం, సమీకరించడం, సంఘటితం చేయడం, సమరశీలంగా కదిలించడం ద్వారా మాత్రమే భారత విప్లవంలో పార్టీ నాయకత్వం నిజమైనదిగా, సమర్థవంతమైనదిగా నిరూపించుకోగలుగుతుంది. ఈ నాయకత్వ సామర్థ్యం విస్తృతంగా ప్రజలను రాజకీయ రంగంలోకి తేవడం, పీఎల్‌జీఏ నిర్వహించే ఎత్తుగడల ఎదురుదాడుల (ఆంబుష్‌లు, రెయిడ్లు మొదలైనవి), చట్టవ్యతిరేక, చట్టబద్ధ ప్రజాస్వామిక పోరాటాల ద్వారానే చాలా వరకు వ్యక్తమవుతుంది. ఇవి మన స్వీయాత్మక శక్తులను మరింత బలోపేతం చేస్తాయి, శత్రువును మరింత బలహీనపరుస్తాయి. అందుచేత విప్లవోద్యమం సాధించిన విజయాలను పార్టీని, ప్రజాసైన్యాన్ని (పీఎల్‌జీఏ), వివిధ విప్లవ ప్రజాసంఘాలను, రాజకీయ అధికార అంగాలను నిర్మించడం, విస్తరింపజేయడం, సంఘటితపర్చడంతో, ప్రజా ఉద్యమాలనూ, గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడంతో, ఉద్యమ ప్రాంతాలను విస్తరింపజేయడంతో బేరీజు వేసుకోవాలి. ప్రజాసైన్యం, ప్రజాయుద్ధం ప్రజల రాజకీయ లక్ష్యాన్ని నెరవేర్చే ప్రధాన సాధనాలు. చట్టబద్ధ, చట్టవ్యతిరేక పోరాట, నిర్మాణ రూపాలు సాయుధ విప్లవ పురోగమనానికి అనివార్యమైనవి. అవి విశిష్ట లక్షణాన్ని కలిగి ఉన్నాయి. విశిష్ట భూమికను పోషిస్తాయి. విప్లవోద్యమంలో భారీ సంఖ్యలో ప్రజలను సమీకరించడానికి, శత్రువుపై పోరాడి విజయం సాధించడానికి అవి తప్పనిసరి.

50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ సంఘటితీకరణ (కన్సాలిడేషన్) క్యాంపెయిన్‌ను పై నుంచి కింది వరకూ అన్ని స్థాయిల కమిటీలు చేపట్టాలి. తమ పరిధిల్లోని పార్టీ నిర్మాణాలపై లోతుగా చర్చించి వాటిని పటిష్టం చేయడానికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలి. పార్టీలో అన్యవర్గ ధోరణులు, తప్పులు కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీలో సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ స్థాయిని, కమ్యూనిస్టు విలువలను పెంపొందించి అన్యవర్గ ధోరణులను సరిదిద్దుకునే లక్ష్యంతో, నష్టాలను కనీస స్థాయికి తగ్గించే లక్ష్యంతో ఈ క్యాంపెయిన్‌ను కొనసాగించి జయప్రదం చేయాల్సిందిగా సీసీ కోరుతున్నది.

కాలంచెల్లిన భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా మన పార్టీ దీర్ఘకాల ప్రజాయుద్ధపు వ్యూహాత్మక పంథాను అమలు చేస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలంటే అది మూడు అద్భుత ఆయుధాలను ప్రజలను మేల్కొల్పేందుకు, సమీకరించేందుకు, సంఘటితం చేసేందుకు, శత్రువును ఓడించేందుకు ప్రతిభావంతంగా

డబ్బులతో కొనేస్తున్నది, నయాన-భయాన లొంగదీసుకుంటున్నది. ఈ హిందూ ఫాసిస్టు ముఠా సాగిస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటన రోజు రోజుకూ దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నది. దీన్ని సమైక్యంగా, మరింత మిలిటెంట్‌గా, నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

మన ఉద్యమ ప్రాంతాలలో ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు (రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ) సంయుక్తంగా కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను మరింత విస్తృతపరిచి బలోపేతం చేస్తూ 6 లక్షల పోలీసు, పారామిలటరీ, కమాండో బలగాలను మోహరించాయి. ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు చేయడం, చంపడం, ఆర్టిలరీతో బాంబులు కురిపించడం, వూచకోత దాడులు చేయడం, పెద్దెత్తున అరెస్టు చేయడం, చిత్రహింసలు పెట్టడం, బూటకపు ఎన్‌కౌంటర్‌లలో హత్యలు చేయడం, మహిళలను అత్యాచారాలకు, అవమానాలకు గురిచేయడం-చంపడం చేస్తున్నాయి. గెరిల్లాబేస్‌లను ధ్వంసం చేయడం, పీఎల్‌జీఏకి బలమైన, ఆధారపడదగిన ప్రాంతాలలో భారీయెత్తున సర్చ్ అండ్ డిస్ట్రాయ్ ఆపరేషన్లు చేపట్టి ప్రజలను బలవంతంగా విస్థాపితం చేయడం చేస్తున్నాయి. ఇవి భారతదేశవ్యాప్తంగా విప్లవ శక్తులను, పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను నిర్మూలించి విచ్ఛిన్నం చేసే లక్ష్యంతో సంపూర్ణ బహుముఖ దాడుల యుద్ధ విధానంతో అణచివేత-నిర్మూలనా (వూచకోత) క్యాంపెయిన్లను (ఆపరేషన్స్)ను నిర్వహిస్తున్నాయి. దీంట్లో భాగంగా పూర్తి స్థాయి మానసిక యుద్ధ ఎత్తుగడలను రూపొందించి అమలు చేస్తున్నాయి. అంటే నక్సలైట్లు హింసావాదులనీ, అభివృద్ధి నిరోధకులు, దేశద్రోహులు, ప్రజా వ్యతిరేకులనీ, ఆదివాసులను, దళితులను చంపుతున్నారనీ పెద్దెత్తున ప్రచారం చేయడం, సరెండర్ పాలసీని అమలు చేయడం, లొంగిపోయినవారిని విప్లవ ద్రోహులుగా మార్చడం, పునరావాస సంస్కరణలు అమలు చేయడం, ద్రోహులను పోలీసు, పారామిలటరీ, కమాండో ప్రత్యేక బలగాలలో చేర్చుకోవడం ద్వారా వాటిని ప్రజలకు వ్యతిరేకంగా నేరపూరితంగా మార్చడం మొదలైనవి. శత్రు భారీ స్థాయి మిలటరీ క్యాంపెయిన్ల వలన ప్రజలు చెప్పనలవికాని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇవి శత్రువు దూకుడుగా అమలు చేస్తున్న దాడిపూర్వక ఎత్తుగడలనే కాక వాడిలో పెరుగుతున్న నిస్పృహకు కూడా సంకేతం. ఈ శత్రు ఎత్తుగడల పట్ల మరింత జాగరూకతతో ఉండి, వాటిని ధైర్యంగా తిప్పికొట్టేందుకు సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ, సాంస్కృతికపరంగా మరింత సంఘటిత చైతన్యంతో, సమైక్యతతో మన పార్టీ, పీఎల్‌జీఏ, వివిధ ప్రజాసంఘాలు, విప్లవ ప్రజా అధికార సంస్థలు, విప్లవ ప్రజలు సన్నద్ధం కావాలి.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

మన 50 యేండ్ల పార్టీ చరిత్రను పరిశీలిస్తే మన పంథా సరైందని రుజువైంది. ఈ సుదీర్ఘకాలంలో పార్టీ అనేక ఎగుడు-దిగుళ్లను, మెలికలను, మలుపులను ఎదుర్కొంటూ విలువైన



తప్పనిసరిగా కొనసాగించాలి. ఈ విషయంలో కొనసాగుతున్న మన లోపాన్ని సరిదిద్దుకోవాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా నిరంతరం ఎత్తుగడలను మెరుగుపరుచుకోవాలి.

పార్టీలో కార్మికవర్గ భావజాలానికీ, తీర్చిదిద్దబడని పెటీబూర్జువా భావజాలానికీ మధ్య పోరాటం ఎల్లప్పుడూ కొనసాగుతుంది. పార్టీలో ఏదో ఒక విధంగా బయటి సామాజిక వాస్తవికత ప్రతిబింబిస్తుంది. పార్టీ సభ్యత్వంలో అసమాన చైతన్యం ఉంటుంది. పురోగామి, మధ్యరకం, వెనుకబడిన సెక్షన్లు ఉంటాయి. ఫలితంగా తీర్చిదిద్దబడని కొద్ది మంది పెటీబూర్జువా శక్తులు తమ సంకుచిత స్వార్థపర, వ్యక్తివాద భావాలను అలాగే పట్టుకొని ఉంటాయి. ఇవి కార్మికవర్గ పార్టీలో కార్మికవర్గ వ్యతిరేక భావాలను ఆయా స్థాయిల్లో పెంపొందింపజూస్తాయి. అందువల్ల ఇటువంటి కార్మికవర్గేతర భావజాలానికీ, ధోరణులకు వ్యతిరేకంగా మనం నిరంతరం సవ్యమైన పద్ధతుల్లో పోరాటం కొనసాగించాలి.

పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏలోని వివిధ ఫార్మేషన్లు గెరిల్లా అఫెన్సివ్ ఆపరేషన్లను నిర్వహిస్తాయి. అవి కార్యరూపం దాల్చేటప్పుడు, వివిధ పరిస్థితులలో శత్రువుతో పోరాడే క్రమంలో, వివిధ సమరాలను విజయవంతం చేసే తన ప్రధాన విధిని నిర్వహించడంలో పీఎల్‌జీఏను నిరోధిస్తున్నది ఏమిటి అనేది మన పార్టీ కమిటీలు, పీఎల్‌జీఏ కమాండ్లు సరిగా విశ్లేషించి లోపాలను, బలహీనతలను గుర్తించి, తగిన గుణపాఠాలతో అవసరమైన సైద్ధాంతిక, రాజకీయ, మిలటరీ, నిర్మాణపరమైన కృషిని చేసి మళ్లీ ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించాలి.

మనం వ్యూహాత్మక ఆత్మరక్షణా దశలో గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్నాం. అందుచేత గెరిల్లా యుద్ధ ఎత్తుగడలకు, నియమాలకు దృఢంగా అంటిపెట్టుకొని ఉండాలి. టెర్రయిన్‌పై పట్టు సాధించడం, కేంద్రీకరణ-వికేంద్రీకరణ, స్థల మార్పిడి ఎత్తుగడలను, ఎల్లప్పుడూ శత్రు బలహీనతలను పసిగట్టి, విజయం సాధించే లక్ష్యంతో ఆ బలహీనతలపై సర్‌ప్రైజుగా దాడి చేయాలి. ప్రజల మద్దతుతో చిన్న శత్రు యూనిట్లను నిర్మూలించి, ఆయుధాలను ఇతర యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకోవాలి.

పీఎల్‌జీఏ యూనిట్లు శత్రువు కొనసాగిస్తున్న సమాచార ఆధారిత దాడులతో, చుట్టివేత-నిర్మూలనా దాడులలో రక్షణ లేకుండా పోయే విధంగా చిన్న యూనిట్లను అతిగా వికేంద్రీకరించడాన్ని నివారించాలి. పీఎల్‌జీఏ ఖచ్చితంగా చురుకైన ఆత్మరక్షణా విధానాలను పాటించాలి. అనవసరంగా మన గెరిల్లా యూనిట్లు, పార్టీ కేడర్లు బహిర్గతం కారాదు, కీలకమైన సమాచారాన్నంతా తప్పనిసరిగా రహస్యంగా ఉంచాలి. ప్రజలను, మిలీషియాను గెరిల్లా యుద్ధంలో వివిధ కర్తవ్యాలను నిర్వహించే విధంగా, ఆంబుష్, రెయిడ్లలో ఇంటెలిజెన్స్ సేకరణ చేసే విధంగా, శత్రు వెనుకతట్టున ఆపరేషన్లు నిర్వహించడంలో గెరిల్లా యూనిట్లకు చురుకైన మద్దతునందించే విధంగా వారికి రాజకీయ, మిలటరీ శిక్షణను ఇచ్చి సమీకరించాలి.

పీఎల్‌జీఏ బలగాలు బలాధిక్యత గలిగిన శత్రు బలగాలచే చుట్టివేయబడినప్పుడు వెంటనే ఆ చుట్టివేత నుంచి బయటపడాలి. శత్రు అంతర్వలయంలో కాకుండా బాహ్య వలయంలో పోరాడాలి.

వివిధ గెరిల్లా యూనిట్ల మధ్య కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, సమన్వయాన్ని బలోపేతం చేయాలి. రాజకీయ, సైనిక చొరవను చేతిలో ఉంచుకోవాలి. శత్రు కదలికలను సన్నిహితంగా పరిశీలించాలి, గెరిల్లా యుద్ధంలో, సహకారంలో ప్రతి ఏరియా, యూనిట్ పాత్రను అందరూ గుర్తించాలి. వివిధ స్థాయిలలోని కామ్రేడ్స్ సైనిక పరిజ్ఞానాన్ని, కమాండర్ల సామర్థ్యాన్ని, రాజకీయ, మిలటరీ శిక్షణను పెంపొందించాలి, అంచనాలను వేసుకునే పద్ధతుల పట్ల, రాజకీయ, సైనిక సంశ్లేషణలు చేసే పద్ధతుల పట్ల స్పష్టత కలిగించాలి. ప్రజల రోజువారీ పోరాటాలను ప్రజాయుద్ధానికి మద్దతుగా బలోపేతం చేసేందుకు సమన్వయించాలి.

వ్యూహాత్మక, ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనలకు నాయకత్వం వహిస్తున్న పార్టీ కమిటీలను సంఘటితం చేసుకోవడంపై మనం అత్యధిక శ్రద్ధ వహించాలి. వూహాత్మక ఐక్యసంఘటనకు పార్టీయే ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తుంది గనుక దానిని తప్పనిసరిగా రహస్యంగా నిర్మించాలి. ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనలలో చొరవను మన చేతిలో నిలుపుకుంటూ పని చేసే స్పష్టత కల్పించాలి.

ప్రజాపునాది ఉండి శత్రుదాడి తీవ్రంగా ఉన్న చోట పార్టీ నాయకత్వంలో వివిధ స్థాయి పీఎల్‌జీఏ కమాండ్లు, యూనిట్లు నిర్మించి వాటి ఆధ్వర్యంలో ప్రధానంగా రహస్య పద్ధతులపై ఆధారపడి గెరిల్లా యుద్ధాన్ని, ప్రజా పోరాటాలను తీవ్రతరం చేయాలి. జల్-జంగల్-జమీన్ వంటి ప్రజల మౌలిక సమస్యలపై, రాజ్య నిర్బంధానికి వ్యతిరేకంగా, పలు ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్యలపై ప్రజా ఆందోళనలను నిర్మించాలి. ఇవి ఆర్థికవాదానికీ, సంస్కరణవాదానికీ గురికాకుండా మొట్టమొదటి నుంచి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే రాజకీయాలతో ప్రజలను చైతన్యవంతం చేయాలి. ప్రజలను సాయుధం చేస్తూ వారిని విస్తృతంగా మిలీషియాలో సంఘటితం చేయాలి. శత్రు రాజ్యాధికారాన్ని దెబ్బతీసిన చోట, వీలైనంత త్వరగా విప్లవ రాజ్యాధికార సంస్థలను-విప్లవ ప్రజా కమిటీలను నిర్మించి సంఘటితం చేయడంపై కేంద్రీకరించాలి.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావాన్ని వేస్తున్నది. దీని నుంచి బయటపడేందుకు సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ విధానాలను, రాజకీయ, సైనిక రంగాలలో ప్రత్యక్ష-పరోక్ష జోక్యందారీ విధానాలను అనుసరిస్తున్నారు, దురాక్రమణ యుద్ధాలు సాగిస్తున్నారు. సామ్రాజ్యవాద దోపిడీ విధానాల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ప్రపంచంలో 62 మంది కుబేరుల సంపద ఎంతగా



ప్రయోజనాలను ఈడేర్చడమూ, ఇందుకోసం దేశంలో 'బ్రాహ్మణీయ హిందూ రాజ్యాన్ని' అంటే ఫాసిస్టు రాజ్యాన్ని స్థాపించడమే. ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్, నయా భారత్ నిర్మాణం పేరుతో అది నిర్మించ తలపెట్టిన 'హిందూ రాజ్యం' దేశంలోని పీడిత వర్గాలకు, పీడిత సెక్షన్లకు, పీడిత జాతులకు సంపూర్ణంగా వ్యతిరేకమైంది. అది అధికారం చేపట్టి రెండు నెలలు గడవక ముందే దేశవ్యాప్తంగా మన ఉద్యమ ప్రాంతాలపై ప్రభుత్వ సాయుధ బలగాల క్రూరమైన దాడులు, ముస్లిములు, దళితులు, మహిళలు, ఆదివాసులపై, కశ్మీర్, ఈశాన్య పీడిత జాతులపై బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడులు తీవ్రతరమయ్యాయి. పార్లమెంటులోనూ 'జై శ్రీరాం' నినాదం మారుమోగుతున్నది. ముస్లిములు కనపడితేనే అవమానపరుస్తున్నారు, 'జై శ్రీరాం', 'భారత్ మాతాకీ జై' అనమంటూ చావమోదుతున్నారు, మోబ్ లించింగ్ చేస్తున్నారు. 'గో రక్షణ' పేరుతో ముస్లిములను, దళితులను, ఆదివాసులను హత్యలు చేయడం, దళితులను, ఆదివాసులను కులం పేరుతో దూషించి అవమానించడం, సజీవ దహనం చేయడం, ఆత్మహత్యలకు గురి చేయడం, తమ హుకుంను అమలు చేయని, తమకు సహకరించని ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం 'నయా మను' పాలనలో సాధారణమయిపోయింది. కశ్మీర్, ఈశాన్య జాతుల ప్రజలపై ప్రభుత్వ సాయుధ బలగాలు యుద్ధాన్నే సాగిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం తీసుకువచ్చి అసోంలో ఇప్పటికే లక్షలాది మంది ప్రజలను అనిశ్చిత, అభద్రతా స్థితిలోకి నెట్టడం, వేలాది మందిని జైళ్లలాంటి నిర్బంధ శిబిరాల్లోకి తోలడంతో పాటు 50 మంది ప్రజలు ఆత్మ'హత్యలు' చేసుకునే స్థితికి నెట్టింది. ప్రభుత్వ సాయుధ బలగాల అండతో ఈశాన్య ప్రాంతంలో హిందూ ఫాసిస్టు శక్తులు రోజు రోజుకూ పెచ్చరిల్లుతున్నాయి. ఉపా, అఫ్స్పా వంటి ఫాసిస్టు చట్టాలను టాడాను మించి నిరంకుశంగా మార్చింది. వీటికీ, రాజ్యహింసకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలను, విప్లవ, ప్రజాస్వామిక, జాతుల విముక్తి ఉద్యమాలకు లభిస్తున్న అంతర్జాతీయ మద్దతును క్రూరంగా కాలరాచే లక్ష్యంతో ఇటీవల మోదీ ప్రభుత్వం దేశంలో టెర్రరిజాన్ని నిర్మూలించే పేరుతో 'ఎన్ఐఏ సవరణ బిల్లు-2019'ను, 'ఉపా సవరణ బిల్లు-2019'ను తీసుకొచ్చింది. కేంద్ర, రాష్ట్ర మానవహక్కుల కమీషన్లను బ్రాహ్మణీయ హిందూ మతదురహంకార శక్తులతో నింపివేసే, దేశంలోని పీడిత వర్గాలు, సెక్షన్లు, జాతులకు నామమాత్ర మానవహక్కులు సైతం కాలరాచివేసే కుట్రతో 'మానవహక్కుల పరిరక్షణ సవరణ బిల్లు-2019'ను తీసుకొచ్చింది. ప్రజాస్వామికవాదులు, ప్రజలు పోరాడి సాధించుకున్న 'సమాచార హక్కు చట్టం-2005'ను నీరుగారుస్తూ 'సమాచార హక్కు సవరణ బిల్లు-2019'ను తీసుకొచ్చింది. ఇలాంటి పలు నిరంకుశ బిల్లులను ఆమోదిస్తూ రాజ్యాన్ని బాహాటంగా ఫాసిస్టీకరిస్తూ అది దేశవ్యాప్తంగా పెద్ద ఫాసిస్టు దాడికి రంగం సిద్ధం చేసుకుంటున్నది. అధికార బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు ముఠా దేశంలో ప్రతిపక్షం కూడా లేకుండా తుడిచిపెట్టే పెద్ద కుట్రతో 'పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని' కాలరాస్తూ పలు రాష్ట్రాలలోని ఎంఎల్ఏలను, లోక్‌సభ-రాజ్యసభలలో ఎంపీలను సైతం

మారుస్తానని కేవలం వాగాడంబరాన్ని ప్రదర్శించింది. ఇందుకోసం 8 శాతం జీడీపీ వృద్ధి రేటును సాధిస్తాననడం ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదు. ఈ బడ్జెట్ ప్రజలపై పన్నుల భారాన్ని పెంచి, దేశ ఆర్థిక వ్యవస్థను 'మేక్ ఇన్ ఇండియా' పేరుతో పూర్తిగా బహుళజాతి కంపెనీల, దేశంలోని బడా పెట్టుబడిదారుల మదుపులకు, దోపిడీకి నెలవుగా మారుస్తుంది తప్ప అది ప్రజలను దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం, ఆత్మహత్యలు, ప్రాణాంతక వ్యాధుల నుంచి ఏమాత్రం బయటపడేయలేదు. ఉదాహరణకు, వ్యాధుల బారినపడి వందలాది పిల్లల మరణానికి కారణమయిన పోషకాహార లోపాన్ని పూరించేందుకు బడ్జెట్‌లో ఎటువంటి పథకమూ లేదు. కిసాన్ బడ్జెట్ పేరుతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనడం, ఇందుకోసం వ్యవసాయంలో మౌలిక సదుపాయాలపై కేంద్రీకరిస్తామనడం వాగాడంబరంగా మోదీ-1 పాలనలోనే రుజువైంది. కిసాన్ సమ్మాన్ యోజన అన్నదాతలను ముష్టివాళ్లుగా మార్చేసింది. మహిళలు, దళితులు, ఆదివాసులు, ముస్లిములు వంటి పీడిత సెక్షన్ల సమస్యలకు ఈ బడ్జెట్ ఎటువంటి ఉపశమనాన్నైనా కలిగించలేదు. ధనికులపై పన్నులు వేసే పేరుతో మోదీ ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ఆస్తి ఉన్నవారిపై రూపాయికి 2 పైసలు, 1000 కోట్ల రూపాయలు ఆస్తి ఉన్న వారిపై రూపాయికి 3 పైసలు పన్ను మాత్రమే విధించింది. ఇదీ మోదీ బడ్జెట్ తీరు.

కేంద్ర ప్రభుత్వం మరో వైపు విప్లవోద్యమాలను, జాతి విముక్తి ఉద్యమాలను, ప్రజాస్వామిక ఉద్యమాలను నిర్మూలించడం కోసం, విస్తరణవాద ప్రయోజనాల కోసం మిలటరీ బడ్జెట్లను బాగా పెంచేసింది. విద్య, వైద్యం తదితర ప్రజా సంక్షేమ పథకాలకు, సేవలకు నిధులు తగ్గించింది, నామమాత్రం చేసింది. కేంద్రం నుంచి గ్రామ స్థాయి వరకు నిరంకుశ అధికార యంత్రాంగంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. అర్ధ-ఉద్యోగులుగా పరిగణించబడేవారిలో అధికులు నిజానికి నిరుద్యోగులే. నిరుద్యోగం అత్యధిక స్థాయికి చేరుకుంది.

కార్మికుల, రైతుల, మధ్యతరగతి ప్రజల నిజ ఆదాయపు విలువ పడిపోతున్నది. అదే సమయంలో, ఉత్పత్తి మాంద్యం కారణంగా సరుకులకు, సర్వీసులకు కొరతగా ఉంది. విస్తృతంగా వ్యాపించిన పేదరికం, తరుచుగా వ్యాపించే అంటువ్యాధులు, ఆరోగ్యసేవల లేమి, ప్రభుత్వ స్కూళ్ల వ్యవస్థ క్షీణించిపోవడం, పర్యావరణ విధ్వంసం, నీటి కొరత, నిరంతర కరెంటు కోతతో సహా పట్టణ మౌలిక సదుపాయాలు దెబ్బతినడం వల్ల ప్రజల జీవనస్థాయి పడిపోతోంది. సామ్రాజ్యవాదులు, వారి బడా దళారీ-భూస్వామ్య ఏజెంట్లు పలు విధాలుగా పర్యావరణాన్ని నిరంతరం నాశనం చేస్తున్నారు. అడవుల విధ్వంసపు రేటు పెరుగుతున్నది. తరచు వరదలు, కరువులు, భూమి కోత, భూగర్భ జలాల విధ్వంసం, జీవ వైవిధ్యం దెబ్బతినడం, నదులు ఎండిపోవడం, చేపల వేట బాగా తగ్గిపోవడం ఇప్పటికే ప్రజల జీవితాలలో భారీ బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి.

రెండవసారి అధికారం చేపట్టిన బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు మోదీ ప్రభుత్వ ప్రధాన ఎజెండా సామ్రాజ్యవాద ఎంఎన్‌సీల, దేశంలోని దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, భూస్వాముల



పెరిగిపోయిందంటే ప్రపంచంలోని సగం జనాభా వద్ద ఉన్న సంపదతో అది సమానం. అన్ని ప్రభుత్వాలు దివాలాకోరు లోటు బడ్జెట్ విధానాలను అనుసరిస్తూ, ప్రజా సంక్షేమ పథకాలలో, సేవలలో తీవ్రమైన కోత విధించిన ఫలితంగా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భరంగా మారాయి. కార్మికుల, మధ్యతరగతి ప్రజల నిజవేతనాలు పడిపోతున్నాయి. నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఫలితంగా పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దేశాలలో ప్రత్యేకించి యూరప్‌లో కార్మిక, మధ్యతరగతి ఉద్యమాలు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి.

సామ్రాజ్యవాద జోక్యందారీ యుద్ధాల ఫలితంగా పశ్చిమాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో కోట్లాది మంది ప్రజలు శరణార్థులుగా మారి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అత్యంత ప్రమాదకర పరిస్థితులలో హృదయవిదారకంగా మృత్యువాత పడుతున్నారు. ఇందుకు ప్రధాన కారణమైన సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా నిరసన ఉద్యమాలు, ప్రతిఘటనా పోరాటాలు వెల్లువెత్తుతున్నాయి. జాతుల స్వయంనిర్ణయాధికారం కోసం కుర్దు ప్రజలు సాయుధ విప్లవం సాగిస్తున్నారు. పాలస్తీనా జాతి విముక్తి పోరాటం మిలిటెంటుగా కొనసాగుతూనే ఉంది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల సాయుధ పోరాటం రెండు దశాబ్దాలుగా కొనసాగుతూ అమెరికా సామ్రాజ్యవాదుల మెడలు వంచుతున్నది. నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాకు అనుగుణంగా సాయుధ విప్లవోద్యమాలకు ఫిలిప్పైన్స్, భారతదేశం, టర్కీ, పెరూ తదితర దేశాలలో మావోయిస్టు పార్టీలు నేతృత్వం వహిస్తున్నాయి. ఇలాంటి పలు ఉద్యమాలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో విశాల గ్రామీణ ప్రాంతాలలో తమ స్వంత ప్రజాయుద్ధాలను ప్రారంభించేలా ప్రజలను ఉత్సాహపరుసున్నాయి.

ప్రపంచ మార్కెట్‌ను పునర్విభజించుకోవడం కోసం, ప్రకృతి వనరులను కొల్లగొట్టడం కోసం సామ్రాజ్యవాదుల మధ్య కుక్కలకాట్లాట వ్యాపార, సైనిక రంగాలలో తీవ్రతరమవుతున్నాయి. బ్రెగ్జిట్ పరిణామాలు సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాల తీవ్రతను ప్రతిబింబిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రంగంలో ముందుకు తెస్తున్న రక్షణ విధానాలను మిగతా సామ్రాజ్యవాద దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అమెరికా చైనాల మధ్య వ్యాపార యుద్ధం అత్యంత తీవ్రంగా సాగుతున్నది. పశ్చిమాసియా, హిందూ-పసిఫిక్ ప్రాంతాలు సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలకు కేంద్రంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఇరాన్‌ను, తూర్పు ఆసియాలో ఉత్తర కొరియాను వీటికి దన్నుగా నిలిచిన రష్యా, చైనా సామ్రాజ్యవాదులను ఎదుర్కొంటూ ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తుండడంతో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ప్రత్యేకించి పశ్చిమాసియాలో అమెరికాకు లోబడని, స్వతంత్ర విధానాలను అనుసరిస్తున్న ఇరాన్‌ను లక్ష్యం చేసుకొని దానిపై పలు ఆర్థిక ఆంక్షలు విధించింది. స్వయంప్రతిపత్తి కలిగిన హాంగ్‌కాంగ్ ప్రజా ఆకాంక్షలను కాలరాస్తూ చైనా ప్రభుత్వం ముందుకు తెచ్చిన 'నేరస్తుల అప్పగింత చట్టానికి' వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం బద్దలైనప్పటికీ, ఇది మరో విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలను ప్రతిబింబిస్తున్నది. ఈ విధంగా మొత్తంగా చూసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా

మూడు మౌలిక వైరుధ్యాలు తీవ్రతరమవుతున్నాయి.

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజ్వరిల్లుతున్న పోరాటాలు విప్లవ శక్తుల ఆవిర్భావానికీ, పెరుగుదలకు అనుకూలంగా ఉన్నాయి. సామ్రాజ్యవాద నయావలసవాద దోపిడీలో భాగంగా పిడికెడు బహుళజాతి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో తమ ఉత్పత్తి యూనిట్లను విభజించి కార్మికవర్గాన్ని తీవ్రంగా దోపిడీ చేస్తూ సూపర్ లాభాలు గడించడమే కాకుండా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల కార్మికవర్గం మధ్య పోటీని పెంచుతున్నాయి. ఈ పరిణామాలు మరింతగా ప్రపంచవ్యాప్త కార్మికవర్గ ఐక్యత, ఐక్య పోరాటాల ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. రానున్న కాలంలో కార్మికవర్గం నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు విప్లవాల పునరుత్థానానికి నాయకత్వం వహించే స్థితి పెరుగుతోంది. ఈ అనుకూల స్థితిని వినియోగించుకొని అన్ని దేశాలలో కార్మికవర్గ విప్లవ శక్తులు సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా బలోపేతం అవుతూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి నాయకత్వాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఉంది. అవి ఎంఎల్ఎం విశ్వజనీన సిద్ధాంతాన్ని విరామమెరుగక అధ్యయనం చేయాలి. తమ దేశాలలో విప్లవోద్యమ విశిష్ట లక్షణాలను విశ్లేషించుకోవడం, గుర్తించడం ద్వారా నిర్దిష్ట పరిస్థితులకు ఎంఎల్ఎంను సృజనాత్మకంగా అన్వయించాలి.

ప్రపంచ పెట్టుబడిదారీ సంక్షోభం మన దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు మోదీ ప్రభుత్వం సామ్రాజ్యవాద ప్రాయోజిత, దేశ పాలకవర్గాల అనుకూల ఎజెండాతో దూకుడుగా సాగుతున్నది. విదేశీ అప్పుల కోసం, విదేశీ పెట్టుబడిని ఆకర్షించడానికి దేశ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా సరళీకరించే దిశగా అది పని చేస్తున్నది. అది అనుసరించే విధానాల ఫలితంగా మన దేశం సామ్రాజ్యవాదులకు మరింత పరాధీనంగా మారిపోతున్నది. దేశ ప్రజల భవిష్యత్తు రోజు రోజుకూ ప్రమాదంలో పడిపోతున్నది. వ్యాపార లోటు పెరిగిపోతున్నది, అది అప్పులపై అమితంగా ఆధారపడుతున్నది, అనుత్పాదక ఖర్చులు పెరుగుతున్నాయి, దేశ ప్రాకృతిక వనరులను సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు కారుచౌకగా దోచుకుపోవడం పెరుగుతున్నది, అవినీతి పెచ్చరిల్లుతున్నది, ఫలితంగా దేశంలో ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. దేశంలో 9 మంది కుబేరుల వద్ద సంపద దేశంలో కింద స్థాయిలోని సగం జనాభాకు గల సంపదతో సమానం. మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు ధనికుల్ని మరింత ధనికులుగా, పేదల్ని మరింత పేదలుగా మార్చే దుష్ట వలయంలోకి నెడుతున్నాయి.

భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలో వ్యవసాయ కూలీ, పేద రైతాంగంలో ఎక్కువ మందికి భూమి లేకపోవడం, నిరుద్యోగం పెచ్చరిల్లడం, నిజ వేతనాలు పడిపోవడం, జీవన వ్యయం పెరిగిపోవడం, పేదరికం, ఆకలి, రోగాలు పెద్దెత్తున విస్తరించడం, మొత్తంగా సామాజిక,



ఆర్థిక పరిస్థితులు క్షీణించడం వల్ల ప్రజలు కటిక దారిద్ర్యంతో సతమతమవుతున్నారు. ప్రపంచీకరణ మన దేశ గ్రామీణ-వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నది. రైతు నాశనమవుతున్నాడు. రైతు ఆత్మహత్యలు ఆగడం లేదు. వ్యవసాయ మార్కెట్‌పై గుత్తాధిపత్యం కలిగి ఉన్న బహుళజాతి కంపెనీలు, వారి దళారులు 'కార్పొరేట్ వ్యవసాయం', 'కాంట్రాక్టు వ్యవసాయం' విస్తృతం చేస్తున్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం లక్షలాది మంది ఆదివాసీ-గైరాదివాసీ రైతాంగాన్ని విస్థాపితం చేస్తున్నారు. ఇదే మోదీ ప్రభుత్వ నూతన వ్యవసాయ విధాన సారం. వ్యవసాయాన్ని కోలుకోలేని సంక్షోభంలోకి నెడుతున్న ఈ 'కార్పొరేట్ అభివృద్ధి నమూనా' విధానాలను బహిర్గతం చేస్తూ భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద-కార్పొరేట్ వ్యతిరేక పోరాటాలను తీవ్రతరం చేయాల్సిందిగా, ఇందులో భాగంగా దున్నేవానికి భూమిని ఉచితంగా పంపిణీ చేయాలనే డిమాండ్‌ను ప్రముఖంగా లేవనెత్తాల్సిందిగా రైతాంగానికి, విప్లవ, ప్రజాస్వామిక రైతు సంఘాలకు, రైతు శ్రేయోభిలాషులకు మన పార్టీ పిలుపునిస్తోంది.

మన దేశంపై సామ్రాజ్యవాదుల ద్రవ్యపరమైన దాడి రెండు విధాలుగా జరుగుతున్నది. మొదటిది, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా విదేశీ పెట్టుబడి నేరుగా చేసే దాడి. రెండవది, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలతో మిలాఖతై దేశంలోని దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు పరోక్షంగా చేసే దాడి. రెండు విషయాల్లోనూ భారత దళారీ పాలకవర్గాల్లో విడదీయరాని భాగంగా, ఏజెంట్లుగా ఉన్న ప్రధాన మంత్రులు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయ, మేధావి, ఇతర రంగాల ఏజెంట్లు మార్గాన్ని సుగమం చేస్తున్నారు.

ప్రపంచీకరణ యుగంలో ఫాసిస్టు ప్రభుత్వాలన్నీ ప్రజలపై తమ దోపిడీ పీడనలను మరింత తీవ్రతరం చేయడానికి ముట్టుకోని, సరళీకరించని చట్టం అంటూ ఏమీ లేదు. ఈ క్రమం నిరవధికంగా కొనసాగుతున్నది. లోక్‌సభ, శాసనసభల సభ్యులు ఎవరైనా ఏ పార్టీల వారైనా అర్థంలేని చిన్న చిన్న విషయాలపై మాత్రమే అదే పనిగా రొద చేస్తున్నారు. తమ దేశద్రోహపూరిత చర్యలను కప్పిపుచ్చుకునేందుకు వారిలా చేస్తున్నారు. కానీ సామ్రాజ్యవాదుల, దళారీ దోపిడీ పాలకవర్గాల ప్రయోజనాలను నెరవేర్చే బిల్లులను వారి ఆదేశాల మేరకు ఎటువంటి చర్చ లేకుండా, ఎవరికీ అర్థం కాకుండా వేగంగా ఆమోదిస్తున్నారు. ఇదే విధంగా న్యాయవ్యవస్థ కూడా విదేశీ, దళారీ ద్రవ్య పెట్టుబడికి పనిముట్టుగా తోడ్పడుతూ కార్మికులు, రైతులు, చిన్న పారిశ్రామికవేత్తలు, మహిళలు, దళితులు, ఆదివాసులు, ఇంకా మానవహక్కులు, ప్రజా సంక్షేమంపై సైతం అభివృద్ధి నిరోధక తీర్పులను వెలువరిస్తున్నది. అంటే చట్టసభలు, పరిపాలనా వ్యవస్థ, న్యాయవ్యవస్థ - మూడూ సామ్రాజ్యవాదుల, దళారీ పాలకవర్గాల ప్రయోజనాల కోసం దూకుడుగా పని చేస్తున్నాయి.

మోదీ ప్రభుత్వం రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత తొలి బడ్జెట్‌లో దేశాన్ని 2025 నాటికి 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

కమ్యూనికేషన్ కట్‌చేసి, కమ్యూనిస్టు అనుకూల కార్యాలయాలను దిగ్బంధించి, కమ్యూనిస్టు నాయకత్వాన్ని అరెస్టు చేసి, కమ్యూనిస్టులను ఆర్మీ నుండి తొలగించి పూర్తి కమాండ్ సంపాదించాడు. దీంతో కమ్యూనిస్టు పార్టీ - కొమింగ్‌టాంగ్ మధ్య ఐక్యత విచ్ఛిన్నమైంది. యుద్ధ ప్రభువులకు వ్యతిరేకంగా సంయుక్తంగా కొనసాగించిన యుద్ధం, దేశంలో మొదటి అంతర్యుద్ధం ముగిసింది. ఉత్తరాది దండయాత్ర సైన్యానికి చెందిన ఆరవసైన్యం, రెండవసైన్యం, ఇతర తిరుగుబాటు సైన్యాలూ కలసి 1927 మార్చి 24న నాన్‌కింగ్‌ను విముక్తి చేశాయి. చాంగ్ కై షేక్ నాయకత్వంలోని విప్లవ ప్రతీఘాతుక సైన్యాలు పథకం ప్రకారం కార్మికులను నిరాయుధులను చేశాయి. అన్ని సమ్మెలను నిషేధించారు. వీటికి నిరసనగా షాంఘై కార్మికులు ధైర్యంగా ఎదురుదాడి సాగించారు. తెల్ల బీభత్సం మధ్యనే 2 లక్షల మంది కార్మికులు వీటిలో పాల్గొన్నారు. నాన్ షి బహిరంగ సభలో 5 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు. ప్రజా ప్రదర్శనకు వెళ్తున్న కార్మికులపై అభివృద్ధి నిరోధక సైన్యాలు కాల్పులు జరిపి 100 మందిని హత్య చేశాయి.

చైనా కమ్యూనిస్టు పార్టీలోని నాయకత్వ సంస్థలపై అజమాయిషీ సాగిస్తున్న చెన్ టూ-షి మితవాద అవకాశవాదం మూలంగానే చాంకై-షేక్ ఈ కుట్రలు చేయడానికి అవకాశం లభించింది. కామ్రేడ్ మావో చాంకై-షేక్ విశ్వాసఘాతుక కార్యకలాపాలపై ప్రతిదాడిని ప్రతిపాదించి వాదించాడు. కానీ చాంకై-షేక్ విప్లవానికి "వెన్నుపోటు పొడిచినా" 'చెన్ టు-షి అతడిని 'విప్లవకారుడి"గానే పరిగణించాడు. చాంకై-షేక్‌ని వ్యతిరేకించిన వారందరినీ "విప్లవ ప్రతీఘాతకులుగా" నిందించాడు. చాంకై-షేక్ విద్రోహంతో విప్లవం పాక్షికంగా ఓటమి పాలయింది.

కామ్రేడ్ మావో చైనాలో వర్గాలను ఇలా విశ్లేషించాడు.

"చైనా సమాజం వలస, అర్ధవలస అర్ధభూస్వామ్య సమాజం కనుకనూ విప్లవం యొక్క లక్ష్యాలు (టార్గెట్స్) ప్రధానంగా విదేశీ సామ్రాజ్యవాదం దేశంలోని భూస్వామ్య విధానం కనుకనూ, ఈ యిద్దరు పీడకులనూ కూలదోయడమే విప్లవం యొక్క కర్తవ్యం కనుకనూ చైనా సమాజంలోని ఏ యే వర్గాలు వీరితో పోరాడే సమర్థత గలవి? ప్రస్తుత దశలో చైనా విప్లవానికి చోదకశక్తులేవి అనే సమస్య యిది. చైనా విప్లవం యొక్క మౌలిక ఎత్తుగడల సమస్యను సరిగా పరిష్కరించడానికి, ఈ సమస్యను సరిగా పరిష్కరించడానికి, ఈ సమస్యను స్పష్టంగా అవగాహన చేసుకోవడం తప్పనిసరిగా అవసరం.

"నేటి చైనా సమాజంలో ఏ యే వర్గాలున్నాయి? భూస్వామ్య వర్గమూ, బూర్జువా వర్గమూ వున్నాయి. భూస్వామ్యవర్గమూ, బూర్జువావర్గంలోని పై అంతస్తువారూ కలిసి, చైనా సమాజంలో పాలకవర్గమూ, కార్మికవర్గం, రైతాంగం, తదితర పెటి బూర్జువాజీలోని విభిన్న సెక్షన్లు కూడా వున్నాయి. వీరంతా, చైనాలోని విశాల ప్రాంతాలలో, యిప్పటికీ పాలింపబడే వర్గాలుగానే వున్నారు.

"చైనా విప్లవంపట్ల యీ వర్గాలన్నిటి వైఖరీ సమాజంలో వారివారి ఆర్థిక ప్రతిపత్తిని బట్టి



అనుభవాన్ని గడిస్తూ పార్టీ పంథాను మరింత సంపద్వంతం చేసింది. పార్టీ ఎంతో రాటుదేలింది. ఈ కాలంలో శత్రు దాడి వల్ల, పార్టీలో అనుభవరాహిత్యం, పొరపాట్లు, మితవాద, అతివాద ధోరణుల వల్ల ఉద్యమానికి పార్టీకి జరిగిన తీవ్రమైన నష్టాలు, సెట్‌బ్యాక్‌లు అన్నీ తాత్కాలికమైనవే. మనం మన పార్టీ పంథాకు దృఢంగా అంటిపెట్టుకుని, పార్టీపై, ప్రజలపై విశ్వాసం ఉంచడం ద్వారా ప్రస్తుతం విప్లవోద్యమం ఎదుర్కొంటున్న గడ్డు స్థితిని అధిగమింపజేసి, ఉద్యమాన్ని పురోగమింపజేయగలం. ఇందుకు ఈ అపారమైన అనుభవం మనకు ఎంతగానో తోడ్పడుతుంది. రండి! మనం ఈ అపార విప్లవానుభవంపై ఆధారపడి మూడు అద్భుత ఆయుధాలను బలోపేతం చేసేందుకు దృఢసంకల్పంతో కృషి చేద్దాం! అంతర్జాతీయంగా, దేశీయంగా విప్లవానికి అనుకూలంగా ఉన్న పరిస్థితులను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు చొరవ చేద్దాం! ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులను, ప్రతీఘాతకులందరినీ అంతం చేయడానికి కార్మికవర్గ విప్లవ శక్తుల, పీడిత జాతుల, పీడిత ప్రజల సమీకరణనూ, సమైక్య పోరాటాలను వేగవంతం చేయడంలో మన వంతు పాత్రను సఫలీకృతంగా నిర్వహిద్దాం! మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా సోషలిజాన్ని-కమ్యూనిజం స్థాపించడం కోసం పీడిత వర్గాల, పీడిత సెక్షన్ల, జాతుల ప్రజలను విముక్తి మార్గంలో నడిపిద్దాం! మన పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న దీర్ఘకాల ప్రజాయుద్ధంలోకి లక్షలాది-కోట్లాది పీడిత తాడిత ప్రజలను సమీకరిస్తూ ప్రజాయుద్ధాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేద్దాం! ఈ లక్ష్యసాధన కోసం నేడు మన పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా బలోపేతం చేద్దాం! మన పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా రానున్న సంవత్సరాల్లో మన బలాన్ని పెంచుకుంటూ పెద్ద విజయాలను సాధించేందుకు ముందడుగు వేద్దాం! మన దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టులతో సహా ప్రపంచవ్యాప్తంగా ఫాసిస్టులు, ప్రతిఘాతకులందరూ కాగితపు పులులేననీ, అంతిమంగా వారి పతనం తప్పదనీ, అంతిమ విజయం పీడిత ప్రజలదేనని నిరూపిద్దాం!

- ☆ కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి ఐక్యత వర్ధిల్లాలి!
- ☆ పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటన వర్ధిల్లాలి!
- ☆ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!
- ☆ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!
- ☆ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!
- ☆ ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి!

**విప్లవాభినందనలతో**

**కేంద్ర కమిటీ**

**తేదీ : జులై 24, 2019** **భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

***

వ్యాసం

## చైనా నూతన ప్రజాస్వామిక విప్లవ 70వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించండి!

## ఎంఎల్ఎం వెలుగులో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను సృజనాత్మకంగా అన్వయిస్తూ భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికి దృఢసంకల్పంతో ముందుకు సాగండి!

**– కేంద్రకమిటీ, సీపీఐ (మావోయిస్టు),**

**ఆగస్టు 5, 2019**

చైనా మహత్తర నూతన ప్రజాస్వామిక విప్లవ 70వ వార్షికోత్సవాలు సమీపించబోతున్నాయి. మన యావత్తు పార్టీ ఈ ఉత్సవాలను విప్లవోత్సాహంతో ఘనంగా జరపాలి. ఈ వార్షికోత్సవాల సందర్భంగా ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా మావో నాయకత్వాన కొనసాగిన చైనా విప్లవ చరిత్రలోని ప్రధాన ఘట్టాలను సంక్షిప్తంగా ఈ వ్యాస రూపంలో ప్రచురిస్తున్నాం. ఈ వార్షికోత్సవాల సందర్భంగా మన కామ్రేడ్స్‌ంతా మావో మార్గదర్శకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన విజయవంతమైన నూతన ప్రజాస్వామిక విప్లవం గురించి – ఆనాటి చైనాతో పాటు అంతర్జాతీయ పరిస్థితులలో మార్క్సిజం–లెనినిజాన్ని చైనా విప్లవ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించిన పద్ధతి, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం, మూడు అద్భుత ఆయుధాలు, అంతర్గత సిద్ధాంత పోరాటాలు, నూతన ప్రజాస్వామిక రాజ్యం గురించి లోతుగా అధ్యయనం చేయాలి. అలాగే ఈ విప్లవ విజయానంతరం నూతన ప్రజాస్వామిక రాజ్యంలో సోషలిస్టు పరివర్తన, సోషలిస్టు సమాజ నిర్మాణం, బృహత్తర చర్చ (గ్రేట్ డిబేట్), మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం గురించీ, వీటన్నింటి ద్వారా మార్క్సిజం–లెనినిజం దాని నూతన ఉన్నత దశ అయిన మార్క్సిజం–లెనినిజం–మావోయిజంగా అంతర్జాతీయ విప్లవ కార్మికవర్గ సార్వత్రిక సిద్ధాంతంగా అభివృద్ధి చెందిన చరిత్రను తులనాత్మకంగా, లోతుగా అధ్యయనం చేయాలి. ఈ అధ్యయన లక్ష్యం నేటి మన దేశ, ప్రపంచ విప్లవ నిర్దిష్ట పరిస్థితులకు ఎంఎల్ఎంను, ప్రత్యేకంగా చైనా నూతన ప్రజాస్వామిక విప్లవ–దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సూత్రాలను, చైనా అనుభవాలను సృజనాత్మకంగా అన్వయిస్తూ భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, తద్వారా ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయవంతంగా పురోగమింపజేసే విషయంలో మరింత స్పష్టత ఏర్పరచుకోవడానికి తోడ్పడేలా ఉండాలి.

**చారిత్రక నేపథ్యం**

భారతదేశం మాదిరిగానే చైనా కూడా ఒకప్పుడు భూస్వామ్య దేశం. యుద్ధ ప్రభువుల



1924 మే 31న సోవియట్–చైనా స్నేహ ఒడంబడిక కుదిరింది. దాని ఫలితమే విప్లవ సైన్యాన్ని ఏర్పరచడం. సోవియట్ యూనియన్ సన్–యెట్–సేన్‌కు సహకరించి కాంటన్‌లో (అదే సమయంలో) "వాంపోవా మిలటరీ అకాడమీ" ఏర్పాటు చేశారు. ప్రధాన పోరాట శక్తి అయిన జాతీయ విప్లవ సైన్యం ఆ తరువాత యావత్తు క్వాంగ్‌టుంగ్‌ను విప్లవ ప్రభుత్వం ఆధీనం కిందకు తెచ్చింది. ఉత్తరాది దండయాత్రను సాగించింది. 1925 మార్చి 12న డాక్టర్ సన్–యెట్–సేన్ చనిపోయాడు. ఆయన గొప్ప దేశ భక్తుడు, జాతీయ ఉద్యమకారుడు, సోవియట్ రష్యా మిత్రుడు. ఆ తరువాత కాలంలో బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహించిన సామ్రాజ్యవాదులకు దళారీగా మారిన చాంకై–షేక్ ముఠా కొమింగ్‌టాంగ్ పార్టీ నాయకత్వాన్ని స్వాధీనం చేసుకుంది.

1925 మే 1న పార్టీ నాయకత్వాన 166 ట్రేడ్ యూనియన్ల నుండి 5 లక్షల 40 వేల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తూ 281 మంది ప్రతినిధులు కాంగ్రెస్‌కు హాజరయ్యారు. మే 31న 2 లక్షల మంది సంఘటిత కార్మికులు సభ్యులుగా షాంఘై ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ ఏర్పడింది. జూన్ 1న గొప్ప సమ్మె ఉద్యమం ప్రారంభం అయ్యింది. 2 లక్షల మంది కార్మికులు పని బందు పెట్టారు. 50 వేల మంది విద్యార్థులు చదువులు బందు పెట్టారు. వ్యాపారులు దుకాణాలు మూసివేశారు. చివరికి పోలీసులు సమ్మెకు దిగారు. చైనాలో సామ్రాజ్యవాదుల ప్రత్యేక హక్కులను రద్దుచేయడం అనే రాజకీయ నినాదాన్ని, విదేశీ సైన్యాలన్నింటినీ ఉపసంహరించడం, విదేశీ వాణిజ్య సంబంధిత అధికారాలను రద్దు చేయడం, అంతర్జాతీయ సెటిల్‌మెంట్‌లో ప్రజాహక్కుల పునరుద్ధరణ అనే డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఈ ఉద్యమానికి షాంఘై కార్మికులు అగ్రగామిగా ఉంటూ నాయకత్వ పాత్రను నిర్వహించారు. 1925 జూన్ నుండి 1926 అక్టోబరు వరకు 16 నెలల పాటు సాగిన కాన్‌టన్–హాంకాంగ్ కార్మిక సమ్మె చైనా విప్లవ చరిత్రలో ఒక మహత్తర సంఘటన. ప్రపంచ వ్యాప్త కార్మికుల సమ్మె చరిత్రలో కూడా ఇది ముఖ్యమైనది.

1925 మే 25 నుండి 1926 జులై వరకు యావత్తు దేశంలో రైతాంగ ఉద్యమం కూడా త్వరితగతిన ముందడుగు వేసింది. మే 30 ఉద్యమం దేశవ్యాప్త రైతాంగ ఉద్యమానికి బలమైన ఊపునిచ్చింది. 9 లక్షల 85 వేల మంది రైతాంగం దేశంలోని రైతు సంఘాలలో సంఘటితమై పని చేస్తుండినారు. అటు కార్మికులు, ఇటు రైతులు లక్షల సంఖ్యలో స్థానిక సమస్యల కోసం, రాజకీయ కోర్కెల సాధన కోసం ఉద్యమించారు. కార్మిక, కర్షక ప్రజానీకపు విప్లవోద్యమం నిలకడగా పెరుగుతున్న కొద్దీ ఆ ఉద్యమం కార్మికవర్గ నాయకత్వం కింద అభివృద్ధి అవుతుండడంతో బడా బూర్జువావర్గం యుద్ధ ప్రభువులు తమ ఉనికికి ప్రమాదాన్ని గుర్తించి సామ్రాజ్యవాదులతో కుమ్మక్కై విప్లవ నాయకత్వాన్ని చేజిక్కించుకోవడానికి, దాన్ని దెబ్బదీయడానికి సన్నాహాలు ప్రారంభించారు. 1926 మార్చి 18న చాంకై–షేక్ తన అనుచరులతో కుట్రపన్ని "కమ్యూనిస్టులు తిరుగుబాటుకు కుట్ర పన్నుతున్నారంటూ ప్రచారం చేసి" మార్షల్ లా ప్రకటించి,

"చైనా సమాజం వలస, అర్ధవలస, అర్ధభూస్వామ్య సమాజం కనుకనూ, చైనా విప్లవం యొక్క ప్రధాన శత్రువులు సామ్రాజ్యవాదమూ భూస్వామ్య విధానమూ కనుకనూ, కొన్ని సమయాలలో బూర్జువాజీ కూడా పాల్గొనే జాతీయ ప్రజాస్వామిక విప్లవం ద్వారా పై శత్రువులిద్దరినీ కూలదోయడమే యీ విప్లవం యొక్క కర్తవ్యం కనుకనూ, యీ విప్లవం సామ్రాజ్యవాదానికీ ఫ్యూడలిజానికీ వ్యతిరేకంగా మాత్రమే ఎక్కుపెట్టబడింది కనుకనూ, బడా బూర్జువాజీ ద్రోహం చేసి విప్లవానికి శత్రువుగా తయారయ్యే అవకాశం వుండినప్పటికీ యిది పెట్టుబడిదారీ విధానానికీ, పెట్టుబడిదారీ వ్యక్తిగత ఆస్థికి వ్యతిరేకంగా గురిపెట్టబడలేదు కనుకనూ–యిన్ని వాస్తవ కారణాల మూలంగా ప్రస్తుత దశలో చైనా విప్లవం స్వభావరీత్యా కార్మికవర్గ సోషలిస్టు విప్లవం కాక బూర్జువా ప్రజాస్వామిక విప్లవమే.

"అయితే యీనాటి చైనాలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవం యిక ఎంతమాత్రమూ పాత సాధారణ తరహాలోనిది కాదు. దానికి కాలం చెల్లిపోయింది ఇది నూతనమైనది, ప్రత్యేక తరహాకు చెందినది. మనం దీనిని నూతన ప్రజాస్వామిక విప్లవం అని పిలుస్తాం. ఇది చైనాలో లాగానే యితర వలస అర్ధవలస దేశాలన్నిటిలో కూడా అభివృద్ధి చెందుతోంది. నూతన ప్రజాస్వామిక విప్లవం ప్రపంచ కార్మికవర్గ సోషలిస్టు విప్లవంలో భాగమే. ఎందుకంటే, అది సామ్రాజ్యవాదాన్ని, అనగా అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానాన్ని కృతనిశ్చయంతో వ్యతిరేకిస్తుంది. రాజకీయంగా అది సామ్రాజ్యవాదులు, ద్రోహులు, అభివృద్ధినిరోధకులపై విప్లవకర వర్గాల సంయుక్త నియంతృత్వానికై పాటుపడుతూ, చైనా సమాజం బూర్జువా నియంతృత్వంగా రూపొందడాన్ని వ్యతిరేకిస్తుంది. ఆర్థికంగా ప్రైవేటు పెట్టుబడిదారీ సంస్థలను సర్వసాధారణంగా పరిరక్షిస్తూనే, ధనికరైతు ఆర్థిక వ్యవస్థను నిలిపి వుంచుతూనే అది సామ్రాజ్యవాదులకు, దేశద్రోహులకు, అభివృద్ధినిరోధకులకు చెందిన అన్ని పెద్ద సంస్థలను, పెట్టుబడిని జాతీయం చేయడానికీ, భూస్వాముల పట్టులో వున్న భూమిని రైతాంగంలో పంచిపెట్టడానికీ పాటుపడుతుంది. ఆ విధంగా ఈ కొత్తతరహా ప్రజాస్వామిక విప్లవం ఒక వంక పెట్టుబడిదారీ విధానానికి మార్గాన్ని సుగమం చేస్తూనే యింకొకవంక సోషలిజానికి అవసరమైన పరిస్థితులను ముందుగా తయారుచేసి పెడుతుంది. చైనా విప్లవంలో ప్రస్తుత దశ వలస, అర్ధవలస, అర్ధభూస్వామ్య సమాజాన్ని రద్దు చేయడానికీ సోషలిస్టు సమాజాన్ని స్థాపించడానికీ మధ్య వుండే ఒక పరివర్తన దశ అంటే అది నూతన ప్రజాస్వామిక విప్లవం యొక్క ఒక క్రమం. ఈ క్రమం మొదటి ప్రపంచయుద్ధం తర్వాత రష్యన్ అక్టోబర్ విప్లవం తర్వాత మాత్రమే ప్రారంభమైంది. చైనాలో అది 1919 మే 4 ఉద్యమంతో ప్రారంభమైంది." (మావో రచనలు, రెండవ సంపుటి–పేజీలు–407–408)

కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో డాక్టర్ సన్–యెట్–సేన్ 1923 మార్చిలో క్వాంగ్‌టుంగ్‌లో విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పరచాడు. సోవియట్ రష్యాతో సత్సంబంధాలు, కమ్యూనిస్టు పార్టీతో సహకారం, కార్మికుల, కర్షకులకు సహాయం అనే ఈ మూడు విధానాలను ప్రకటించాడు.



ఆధిపత్యంలో విడి రాజ్యాలుగా ఉండేది. చైనా ఒక విశాలమైన, అధిక జనాభా, సుసంపన్నమైన సంస్కృతి కలిగిన దేశం. చైనా దేశ జనాభాలో తొంభై శాతం పైగా హాన్ జాతి ప్రజలు ఉన్నారు. అల్పసంఖ్యాక జాతులలో మంగోల్, హుయి, టిబెటన్, యుఘుర్, మియావో, యి, చువాంగ్, చుంగ్‌చియా, కొరియా తదితర జాతుల ప్రజలు ఉన్నారు. చైనాలో వివిధ భాషలున్నప్పటికీ అత్యధిక ప్రజలు మాట్లాడేది చైనా భాష. చైనాలో వివిధ మతాల ప్రజలున్నప్పటికీ అత్యధిక మంది ప్రజలు బౌద్ధ మతం ఆచరిస్తారు. చైనాలో భూస్వామ్య విధానంతో పాటు చిన్న తరహా వ్యవసాయ, గృహ, చేతివృత్తుల సమ్మేళనం ప్రధాన ఉత్పత్తి విధానంగా స్వయం పోషక సహజ ఆర్థిక వ్యవస్థ ఉన్నది. ఇటువంటి చైనా దేశంపై సామ్రాజ్యవాద శక్తులు అనేక దురాక్రమణ యుద్ధాలు చేశాయి. 1840లో బ్రిటన్ నల్లమందు యుద్ధం చేసింది. ఆ తరువాత 1857లో బ్రిటన్–ఫ్రెంచి మిశ్రమ బలగాలు చొచ్చుకువచ్చాయి. ఈ రకంగా చైనాలోకి విదేశీ పెట్టుబడిదారీ విధానం చొచ్చుకురావడంతో ఆర్థికంగా అర్ధవలస–అర్ధభూస్వామ్య మార్గంలోకి మార్పులు ప్రారంభమయ్యాయి. 1894లో చైనా–జపాన్ యుద్ధం, ఆ తరువాత 1900లో 8 మిత్రదేశాల సైన్యం చైనాపై చేసిన యుద్ధం తరువాత చైనా ఇంక ఎంత మాత్రం గతంలో లాగా భూస్వామ్య వ్యవస్థగా లేదు. అది అర్ధభూస్వామ్య వ్యవస్థగా తయారయ్యింది. చైనా ఆర్థిక వ్యవస్థ తన స్వతంత్రతను కోల్పోయి ప్రపంచ సామ్రాజ్యవాద ఆర్థికవ్యవస్థలో ఒక భాగంగా మారిపోయింది. నామమాత్రపు సార్వభౌమత్వాన్ని, కొంతమేరకు స్వతంత్రాన్ని కాపాడుకుని అర్ధవలస స్థాయికి దిగజారిపోయింది. జాతీయ పెట్టుబడిదారీ విధానం కొంత మేరకు అభివృద్ధి చెంది చైనా రాజకీయ, సాంస్కృతిక జీవితంలో గణనీయమైన పాత్ర వహించినప్పటికీ చైనా సామాజిక ఆర్థిక వ్యవస్థలో అది ప్రధానంగా లేదు. వివిధ స్థాయిలలో విదేశీ సామ్రాజ్యవాదంతోను, దేశీయ భూస్వామ్యంతోనూ జతపడి ఉన్నది. ఈ క్రమంలో సామ్రాజ్యవాద పెట్టుబడితో ప్రధానంగా జపాన్ సామ్రాజ్యవాద పెట్టుబడితో, దేశీయ బూర్జువా పెట్టుబడితో నెలకొల్పబడిన పరిశ్రమలలో పని చేసే కార్మికవర్గం, సామ్రాజ్యవాద చొరబాటుతో ఏర్పడిన విద్యా, ఉపాధి అవకాశాల వల్ల పెటీ బూర్జువా వర్గం, ఈ ఆర్థిక అవకాశాలను అంది పుచ్చుకుని జాతీయ పెట్టుబడిదారీ వర్గం చైనాలో నూతనంగా రూపొందాయి. సామ్రాజ్యవాదానికి–చైనా ప్రజలకూ మధ్య, భూస్వామ్య విధానానికి–అశేష ప్రజానీకానికి మధ్య ఉన్న వైరుధ్యాలే చైనా అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలోని మౌలిక వైరుధ్యాలు.

చైనా గత చరిత్రలో రెండు విప్లవాలు ప్రముఖమైనవి. భూస్వామ్యానికి, సామ్రాజ్యవాదానికీ వ్యతిరేకంగా లెక్కలేనన్ని రైతాంగ పోరాటాలు జరిగాయి. అందులో తాయిపింగ్ విప్లవం ముఖ్యమైనది. ఈ విప్లవం 1851–64 మధ్య 14 సంవత్సరాల పాటు సాగింది. 17 రాష్ట్రాలకు విస్తరించింది. ఫ్యూడల్ భూవ్యవస్థను రద్దు చేసి సైనిక ప్రభుత్వపు వ్యవసాయ చట్టాన్ని అమలు చేశారు. అయినా ఆ విప్లవం ఓడిపోయింది. విప్లవ ప్రతీఘాతుక చింగ్ రాజ్యసైన్యము, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు దురాక్రమణదారులు సంయుక్తంగా చేసిన దాడికి ఈ ప్రభుత్వం

తట్టుకోలేకపోయింది. ఈ విప్లవం తరువాత చెప్పుకోదగినది 1911లో జరిగిన బూర్జువా విప్లవం. 1911 విప్లవంలో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. జపాన్ సామ్రాజ్యవాదం కారణంగా విద్యావంతులైన వారిలో కొందరు దేశభక్త భావనలతో ఈ విప్లవంలో పాల్గొన్నారు. ఈ విప్లవం చైనాలో వేల సంవత్సరాలకు పైగా రాజ్యమేలిన భూస్వామ్య నియంతృత్వాన్ని అంతం చేసింది. ఇది చైనా రిపబ్లిక్‌ను, నాన్‌కింగ్‌లో ఒక తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పరచింది. అయితే ఈ బూర్జువా విప్లవం చైనాలో అతి పెద్ద, అత్యంత బలమైన ప్రజాస్వామిక శక్తి అయిన రైతాంగాన్ని సమీకరించి పోరాటంలోకి దించలేదు. 1911 విప్లవానికి గట్టి సామాజిక పునాది ఏర్పడలేదు. బూర్జువా ప్రజాస్వామిక విప్లవంలో ఒక మౌలిక సమస్య అయిన భూ సమస్యను ఈ విప్లవం పరిష్కరించలేదు.

1916-1919ల మధ్య అధిక వేతనాల కోసం అనేక ప్రాంతాలలో జరిగిన సమ్మెలు, రోజురోజుకూ కార్మికవర్గం బలాన్ని పెంచాయి. అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమ ప్రభావంతో చైనా కార్మికవర్గ రాజకీయ చైతన్యం త్వరితగతిన పెరిగింది. దేశభక్తి పూరితమైన 1919 మే4 ఉద్యమం ఒక కొత్త విప్లవ తుఫాను బద్దలవ్వడానికి, చైనా విప్లవం ఒక నూతన దశకు పురోగమించడానికి నాంది పలికింది. "చైనా కార్మికవర్గంలో ఆధునిక పారిశ్రామిక కార్మికుల సంఖ్య 25 నుండి 30 లక్షల చిన్న తరహా పరిశ్రమలు, చేతి పరిశ్రమలు, పట్టణాలలో దుకాణాలలో పని చేసే వారు మొత్తం సుమారు ఒక కోటి ఇరవై లక్షలు ఉంటారు. వీరితో పాటు గ్రామీణ శ్రామికులు (వ్యవసాయ కూలీలు), పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో ఆస్తిలేని జనం చాలా ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. అత్యంత పురోభివృద్ధి చెందిన ఆర్థిక విధానంలో భాగమై ఉండటం, నిర్మాణయుతమై క్రమశిక్షణ కలిగి వుండటం, సొంత ఉత్పత్తి సాధనలేమీ లేకపోవటం మొదలైన ప్రధాన గుణాలన్నీ ప్రపంచంలో ప్రతి చోటా కార్మికవర్గానికి వుండినట్టే చైనాలో కార్మిక వర్గానికి ఉండటమే కాక వాటన్నిటితో పాటు చైనా కార్మికవర్గం ఇంకా అనేక ఇతర గొప్ప లక్షణాలను కలిగి వుంది.... చైనా కార్మికవర్గం అత్యున్నత రాజకీయ చైతన్యము నిర్మాణదక్షత కలిగినదే అయినప్పటికీ స్వయంగా తన బలంతో మాత్రమే అది విజయం సాధించజాలదని గ్రహించాలి. విజయసాధనకు అది విప్లవంలో పాల్గొనగలిగే అన్ని వర్గాలను, అన్ని అంతస్తుల ప్రజలతో ఆయా విభిన్న పరిస్థితులకు అనుగుణంగా తప్పనిసరిగా సమైక్యమవుతూ విప్లవకర ఐక్యసంఘటనను నిర్మించి తీరాలి." (మావో రచనలు, రెండవ సంపుటి-పేజీలు-404-405) సామ్రాజ్యవాద వ్యతిరేక మే4 ఉద్యమంలో వ్యక్తమయిన కార్మికశక్తి, రాజకీయ సమ్మెల ప్రభావం, పోరాట విజయాలు నాయకత్వం వహించే, సమన్వయించే రాజకీయ పార్టీ అవసరాన్ని ముందుకు తెచ్చాయి. చైనా కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు వర్గపునాది ఏర్పడింది.

**చైనా కమ్యూనిస్టు పార్టీ స్థాపన-కొమింగ్‌టాంగ్‌తో ఐక్యసంఘటన**

1917 రష్యా అక్టోబరు సోషలిస్టు విప్లవం చైనా చరిత్రలోను, ప్రపంచ చరిత్రలోను మౌలిక



మార్పును తెచ్చింది. చైనాలో బూర్జువా వర్గ అభివృద్ధినిరోధక తత్వశాస్త్రమైన ప్రాగ్మాటిజం, బూర్జువా సంస్కరణ వాదాలను ఓడించి మార్క్సిజం-లెనినిజం విస్తరించింది. చైనా కమ్యూనిస్టులు 1918లో షాంఘైలో, 1919లో పెకింగ్‌లో అధ్యయన బృందాలను స్థాపించారు. ఈ పునాదిపై దేశవ్యాప్తంగా అనేక చోట్ల కమ్యూనిస్టు, సోషలిస్టు యువజన సమితి బృందాలు ఏర్పడ్డాయి. ఇవన్నీ చైనా కార్మికవర్గాన్ని మేల్కొలిపి, చైనా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి సైద్ధాంతిక నిర్మాణ భూమికను తయారుచేసి క్యాడరుకు శిక్షణనిచ్చాయి.

1919 మార్చిలో లెనిన్ నాయకత్వంలో మూడవ ఇంటర్నేషనల్ ఏర్పడింది. జాతుల, వలసల సమస్యలపై థీసిస్‌ను (లెనిన్) ముందుకు తెచ్చింది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మౌలిక కర్తవ్యాలను లెనిన్ రూపొందించాడు. ఈ నేపథ్యం నుండి చైనాలో కమ్యూనిస్టు పార్టీ పుట్టుకను అర్థం చేసుకోవాలి.

1921 జులై 1వ తేదీన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సహకారంతో షాంఘైలో చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) మొదటి జాతీయ కాంగ్రెస్ జరిగింది. ఆనాటికి చైనాలో మొత్తం పార్టీ సభ్యుల సంఖ్య 57. కాంగ్రెస్ ప్రతినిధుల సంఖ్య 12. మావో సే టుంగ్ ఒక ప్రతినిధి. ఈ కాంగ్రెస్ పార్టీ నిబంధనావళిని ఆమోదించి, నాయకత్వ కమిటీని ఎన్నుకుంది. లెనిన్ మార్గదర్శకత్వం కింద 1922 జనవరిలో వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీల, జాతీయ విప్లవ కమిటీల మొదటి కాంగ్రెస్‌ను మాస్కోలో నిర్వహించింది. "సామ్రాజ్యవాద వ్యతిరేక", "ఫ్యూడల్ వ్యతిరేక, జాతీయ ప్రజాస్వామిక విప్లవం" కొనసాగించడమే చైనా, తదితర తూర్పు దేశాల ప్రజల కర్తవ్యమని కాంగ్రెస్ చెప్పింది. చైనా కమ్యూనిస్టు పార్టీకి విప్లవమార్గం, తక్షణ కర్తవ్యం పట్ల స్పష్టత ఏర్పడింది.

1922 జనవరి నుండి 1923 ఫిబ్రవరి వరకు కార్మికుల సమ్మెలో మొదటి అతిపెద్ద వెల్లువ వచ్చింది. ఇందులో 3 లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు. అత్యధిక సమ్మెలు సంపూర్ణ విజయం సాధించాయి. కార్మికవర్గ ఉద్యమం, కార్మిక సంస్థలు త్వరితగతిన విస్తరించాయి. 12 నగరాలలో ఉన్న వంద కార్మిక సంఘాలు జాతీయ లేబర్ కాంగ్రెస్ జరుపుకున్నాయి. కార్మికులు 1926 ఉత్తరాది దండయాత్ర క్రమంలో సైనికులకు గట్టి మద్దతును ఇచ్చారు. 1927 తిరుగుబాటు కాలంలో కార్మికులు సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారు. రైతాంగం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా చిన్నా, పెద్దా పోరాటాలు చేస్తున్నారు. పెటీ బూర్జువా వర్గంలో సామ్రాజ్యవాద వ్యతిరేక, దేశభక్త భావనలు పెంపొందాయి. సామ్రాజ్యవాదం ఒత్తిడితో జాతీయ బూర్జువా వర్గం స్వతంత్రత కోసం తపనపడసాగింది. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఈ వర్గాలు సంఘటితం కాసాగాయి.

కామ్రేడ్ మావో చైనా విప్లవ స్వభావంపై ఈ కింది విధంగా స్పష్టత ఇచ్చాడు.

"ప్రస్తుత దశలో చైనా విప్లవం యొక్క స్వభావం ఏమిటి? అది బూర్జువా ప్రజాస్వామిక విప్లవమా లేక కార్మికవర్గ సోషలిస్టు విప్లవమా? మొదటిదే తప్ప రెండవది కాదనేది సుస్పష్టమే.

పార్టీ యావత్తు అపూర్వమైన ఐక్యతను సాధించింది. ఇది పార్టీ రాజకీయ పంథాను అమలుపరిచేలా హామీ కల్పించింది. జపాన్ వ్యతిరేక యుద్ధంలో పార్టీ అత్యంత కష్టనష్టాలను అధిగమించగలిగేలా చేసింది. పార్టీ 7వ కాంగ్రెస్ జరిపేందుకు సైద్ధాంతిక పునాదిని రూపొందించింది.

జపాను వ్యతిరేక యుద్ధాన్ని విజయం వైపు అంటే ప్రజా విజయం వైపు కొనిపోవటానికి, ఐక్యసంఘటన లోపల కార్మికవర్గం తన స్వాతంత్ర్యాన్ని చొరవను నిలబెట్టుకునే మార్క్సిస్టు-లెనినిస్టు సూత్రానికి కట్టుబడి వుండి వుంటూనే దేశంలో పురోగామి శక్తులను అభివృద్ధిపరచటం, మధ్యేమార్గ శక్తులను గెలుచుకోవటం, మొండిఘటాలను ఏకాకులను చేయటం అనే సరైన విధానాన్ని పార్టీ ఆచరణలో పెట్టింది. ఈ సరైన విధానం వల్లనే యావత్తు పార్టీ, సైన్యం, విముక్తి ప్రాంతాలలోని ప్రజలు చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ రూపొందించిన సరైన రాజకీయ, మిలటరీ పంథాలను అనుసరించారు. ఈ విధానం వల్లనే అనేక కష్టాలు, ఓటములకు గురయినప్పటికీ ప్రతిఘటనా యుద్ధ కాలంలో చైనా ప్రజల జపాను వ్యతిరేక బలగాలు వృద్ధి చెందాయి. అవి "పెరుగుట, పడిపోవుట, మళ్ళీ పెరుగుట" అనే మూడు దశలను దాటాయి. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కింద కార్మిక వర్గం, రైతాంగం, పెటీ బూర్జువావర్గం, జాతీయ బూర్జువావర్గం, భూస్వాములు, దళారీ పెట్టుబడిదారులలోని ఒక సెక్షను ఐకమత్యం ద్వారా దురాక్రమణదారులపై అంతిమ విజయం గెలుచుకోబడింది.

రెండవ ప్రపంచయుద్ధంలో సోవియట్ యూనియన్ సాధించిన మహత్తర విజయం, మూడు ఫాసిస్టు దేశాలైన జర్మనీ, ఇటలీ, జపాన్ ఓటమి, బ్రిటన్, ఫ్రాన్సులు బలహీనపడడం, అమెరికా సామ్రాజ్యవాదం ఏకాకి కావడం, తూర్పు యూరప్‌లో జనతా ప్రజాస్వామ్యాలు అవతరించడం, వలస దేశాలలో జాతీయ విముక్తి ఉద్యమాలు విస్తరించడం – ఇవన్నీ చైనా విప్లవ విజయానికి దోహదపడిన అంతర్జాతీయ పరిస్థితిలోని ముఖ్యాంశాలు. అందువల్ల యుద్ధానంతర అంతర్జాతీయ పరిస్థితి, అమెరికా జోక్యందారులకు, చైనా అభివృద్ధి నిరోధకులకూ వ్యతిరేకంగా చైనా ప్రజలు సాగిస్తున్న పోరాటంలో వారికి అనుకూలంగా ఉంది.

**మూడవ అంతర్యుద్ధం**

చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించిన శాంతి, మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటు పిలుపును కొమింగ్‌టాంగ్ తిరస్కరించింది. 1946 మే చివరి వరకు కొమింగ్‌టాంగ్ అంతర్యుద్ధ సన్నాహాలలో భాగంగా తన బలగాలలో 13 లక్షల సైన్యాన్ని విముక్తి ప్రాంతాలను దిగ్బంధించే లక్ష్యంతో రక్షణ స్థావరాలు ఏర్పరచింది. వేల సంఖ్యలో దాడులు చేసి పట్టణాలను, గ్రామాలను దురాక్రమించి జూన్ 17న తాను విధించిన షరతులపై కమ్యూనిస్టు పార్టీ సంతకం పెట్టాలని చాంకై-షేక్ డిమాండ్ చేశాడు. మధ్యవర్తిత్వం వహించిన అమెరికా పథకం యుద్ధసన్నాహాలకు కాలాన్ని వినియోగించుకోవడం కోసమే. పైగా చైనా నుండి అమెరికా తన బలగాలను ఉ



మాత్రమే నిర్ణయింపబడుతుంది. ఆ విధంగా విప్లవం యొక్క చోదక శక్తులు, లక్ష్యాలు (టార్గెట్స్) కర్తవ్యాలు అన్నీ కూడా చైనా యొక్క సామాజిక ఆర్థిక వ్యవస్థ స్వభావం మూలంగానే నిర్ణయింపబడతాయి". (మావో రచనలు, రెండవ సంపుటి-పేజీలు-397)

**రెండవ అంతర్యుద్ధం-దీర్ఘకాలిక ప్రజాయుద్ధం**

1927 విప్లవం ఓడిపోయిన తరువాత మావో చొరవతో రైతుల, కార్మికుల సైన్యంతో చింకాంగ్ పర్వతాలకు వెళ్లి సాయుధ పోరాట సన్నాహాలను తీవ్రతరం చేసాడు. తర్వాత చౌ ఎన్‌లై, చూటే తదితరుల నాయకత్వాన గల ప్రజా సైనిక బలగాలు చింకాంగ్ పర్వతాలకు వెళ్లాయి. కార్మిక, కర్షక సైన్యాలు చింకాంగ్ కొండలకు జరిపిన యాత్ర విప్లవ పురోగమనానికి ఒక సరైన మార్గాన్ని తెరచింది. 1928 జులైలో చైనా కమ్యూనిస్టు పార్టీ ఆరవ కాంగ్రెస్ జరిగింది. చెన్ టు-షి మితవాద అవకాశవాద పంథాను క్షుణ్ణంగా విమర్శించింది, తిరస్కరించింది. కానీ చెన్ టు-షి విప్లవ వైఫల్యానికి చైనా కమ్యూనిస్టు పార్టీ, ఇంటర్నేషనల్ మాత్రమే బాధ్యులంటూ ఐక్యసంఘటన గురించి పార్టీ విధానాన్ని వక్రీకరించాడు. ట్రాట్స్కీయిస్టులతో కలిసి పార్టీ వ్యతిరేక ముఠా కట్టాడు. అందువల్ల పార్టీ 1929 నవంబర్‌లో చెన్ టు-షిని పార్టీ నుండి బహిష్కరించింది. ఎక్కడైతే కార్మిక, కర్షక ప్రజాబాహుళ్యం విప్లవ యుద్ధాల్లోను భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోను రాటుదేలి ఉన్నారో, కార్మిక, రైతుసంఘాలు ఏర్పడ్డాయో అక్కడ మొదట ఎర్ర ప్రభుత్వాన్ని స్థాపించాలని పార్టీ నిర్ణయించింది. ఎర్ర ప్రభుత్వం ఎంత కాలం మనగలుగుతుందనేది విప్లవ పరిస్థితి, మౌలిక వైరుధ్యాలు అభివృద్ధి చెందడంపై ఆధారపడి ఉంటుంది. ఎర్ర రాజ్యాధికారం మనగలగడానికి, అది అభివృద్ధి చెందుతూ విస్తరించి పురోగమించడానికి, విప్లవ విజయానికి గ్యారంటీనివ్వడానికి తగినంత సంఖ్యాబలంతో రెగ్యులర్ ఎర్రసైన్యం ఉండడం అనేది ఇందుకు ఒక అవసరమైన షరతు. అదీ, దాని అభివృద్ధికి కమ్యూనిస్టు పార్టీ అస్థిత్వం ఒక నిర్ణయాత్మకమైన షరతు అని కామ్రేడ్ మావో స్పష్టంగా చెప్పాడు.

"సామ్రాజ్యవాదం, దేశంలో భూస్వామ్య విధానాన్ని ఎదుర్కొంటున్నప్పుడూ, విప్లవకర స్థావరాల సమస్య తలయెత్తుతుంది. చైనాలోని కీలకమైన నగరాలు చాలా కాలంగా బలవంతులైన సామ్రాజ్యవాదులు, వారి అభివృద్ధి నిరోధక చైనా మిత్రుల చేత ఆక్రమింపబడి ఉన్నాయి. కనుక వెనుకబడిన గ్రామాలను సుసంఘటితమై అభివృద్ధి చెందిన స్థావర ప్రాంతాలుగాను సైనికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా విప్లవానికి గట్టి కోటలుగాను తయారుచేసుకోవటం విప్లవశ్రేణులకు తప్పనిసరి. గ్రామీణ ప్రాంతాలపై దాడి చేయడానికి నగరాలను ఉపయోగించుకుంటున్న దుష్టులైన శత్రువులతో అటువంటి స్థావరాలనుండి పోరాడుతూ, దీర్ఘకాల పోరాటం ద్వారా క్రమ క్రమంగా విప్లవంలో సంపూర్ణ విజయాన్ని సాధించడం తప్పనిసరి. విప్లవశ్రేణులు సామ్రాజ్యవాదంతోనూ దాని తొత్తులతోనూ రాజీపడకుండా కృతనిశ్చయంతో పోరాడాలనుకుంటే, తమ శక్తులను నిర్మించుకొని పదునుదేర్చాలని కోరుతున్నట్టయితే తమ శక్తి తగినంతగా లేనప్పుడు బలమైన శత్రువుతో అటోయిటో తేలిపోయే

యుద్ధాలకు తలపడకుండా తప్పించుకోవాలని కోరుకుంటున్నట్టయితే ఈ విధంగా చేయడం విప్లవ శ్రేణులకు తప్పనిసరి. పరిస్థితి యిలావుంది కనుక చైనా విప్లవంలో విజయం మొట్ట మొదట గ్రామీణ ప్రాంతాల్లోనే పొందగలం. చైనా ఆర్థిక అభివృద్ధి అసమానంగా వుంది కనుకనూ (దాని ఆర్థిక వ్యవస్థ ఏకీకృతమైన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ కాదు) దాని భూభాగం అతి విశాలమైనది గనుకనూ (దీని మూలంగా విప్లవశక్తులకు తమ సైన్యాలను తగినవిధంగా నడిపించడానికి కావలసినంత స్థలం దొరుకుతుంది), విప్లవ ప్రతీఘాత శిబిరం వైరుధ్యాలతో నిండి అనైక్యంగా వుంది కనుకనూ, విప్లవంలో ప్రధానశక్తియైన రైతాంగం యొక్క పోరాటం కార్మికవర్గ పార్టీయైన కమ్యూనిస్టు పార్టీచే నాయకత్వం వహించి నడుపబడుతోంది కనుకనూ చైనా విప్లవంలో మొట్ట మొదట గ్రామీణ ప్రాంతాలలో విజయం పొందడం సాధ్యమౌతుంది. అయితే యింకొకవంక ఈ పరిస్థితుల మూలంగానే విప్లవం హెచ్చు తగ్గులుగా అభివృద్ధిచెంది సంపూర్ణ విజయాన్ని సాధించడం దీర్ఘకాలికమైనదిగానూ, అతికష్టమైనదిగానూ కూడా తయారవుతుంది. అప్పుడు విప్లవకర స్థావరప్రాంతాలలో దీర్ఘకాల విప్లవకర పోరాటం ప్రధానంగా రైతాంగ గెరిల్లా యుద్ధంగానే వుంటూ చైనా కమ్యూనిస్టు పార్టీ చేత నడపబడుతుంది కనుక గ్రామీణ ప్రాంతాలను విప్లవకర స్థావర ప్రాంతాలుగా ఉపయోగించుకోవలసిన అవసరాన్ని నిర్లక్ష్యం చేయడమూ రైతాంగం మధ్య కష్టపడి పని చేయవలసిన అవసరాన్ని నిర్లక్ష్యం చేయడమూ, గెరిల్లా యుద్ధాన్ని నిర్లక్ష్యం చేయుడమూ తప్పవుతుంది.'' (మావో రచనలు, రెండవ సంపుటి-పేజీలు-394-395).

1930 జులై నెలలో దేశవ్యాప్తంగా పెద్ద నగరాలు అన్నింటిలో సాయుధ తిరుగుబాట్లు లేవదీయాలని, నగరాలపై దాడిచేసి వాటిని పట్టుకోవాలని లీలీసాన్ ఎర్రసైన్యాన్ని ఆజ్ఞాపించాడు. ఈ పంథా అనతికాలంలోనే ముగిసిపోయింది. ఈ విధంగా ఉద్యమ పురోగమన క్రమంలో చైనా కమ్యూనిస్టు పార్టీ మరో తప్పుడు పంథా అయిన లీలీసాన్ పంథాను ఎదుర్కొన్నది. చైనా విప్లవంలో అసమాన అభివృద్ధి ఉన్నది అన్న విషయాన్ని లీలీసాన్, అతని అనుచరులు గుర్తించ నిరాకరించారు. పెద్ద నగరాల్లో జరిగే తిరుగుబాట్లు దేశవ్యాప్తంగా విప్లవ వెల్లువను సృష్టిస్తాయని వాదించారు. రైతాంగ విప్లవ పోరాటాన్ని తక్కువ చూపు చూశారు. ప్రపంచ విప్లవంలో అసమాన అభివృద్ధిని వారు నిరాకరించారు. చైనాలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవం యొక్క దీర్ఘకాలిక స్వభావాన్ని వాళ్ళు దృష్టిలో పెట్టుకోలేదు. ప్రజాస్వామిక విప్లవానికి, సోషలిస్టు విప్లవానికి మధ్యగల విభజన రేఖను వారు విస్మరించారు. కామ్రేడ్ మావో ఈ అతివాద తప్పులను సరిదిద్ది కియాంగ్సీ విప్లవ స్థావరంలో ఎర్రసైన్యానికి నష్టం జరగకుండా చూశాడు.

ఎర్రసైన్య వ్యూహం-ఎత్తుగడలకు సంబంధించిన మౌలిక సూత్రాలు చైనా విప్లవ స్వాభావిక లక్షణాలపై ఆధారపడి మావో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను మరింతగా స్పష్టం చేసాడు. ఈ దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాపై ఆధారపడి మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టుపార్టీ చాంగ్‌కైషేక్ కొనసాగించిన చుట్టివేత దాడులను ఓడించింది. అది ఈ పంథాను



పరుచుకోవటాన్ని అశ్రద్ధ చేయరాదు. అక్కడున్న 10 కోట్ల ప్రజానీకంలోనూ, ఇతర ప్రాంతాలలో విముక్తి చెందుతున్న ప్రజలలో ఈ శీతాకాలంలో, వచ్చే వసంతంలో వడ్డీ రెట్ల తగ్గింపును అమలు చేయాలి. ఉత్పత్తిని పెంచాలి. ప్రజల రాజాధికారాన్ని, సాయుధ సైన్యాన్ని నిర్మించాలి. పౌరసైన్యం కార్యక్రమాన్ని ఉధృతం చేయాలి. సైనిక క్రమశిక్షణను పటిష్టం చేయాలి. అన్ని సెక్షన్ల ప్రజల ఐక్యసంఘటనను నిరంతరం అభివృద్ధి చేయాలి. మానవ శక్తి, భౌతిక వనరుల వృధా ఖర్చు పట్ల సదా అప్రమత్తంగా ఉండాలి. ఈ విధానం శత్రువుపై మన సైన్యం చేసే దాడికి మరింత బలం చేకూర్చడానికి ఉద్దేశించబడింది. దేశంలోని యావత్ ప్రజానీకం అంతర్యుద్ధ ప్రమాదాన్ని నివారించటానికి అప్రమత్తంగా వుండాలి. ప్రజాస్వామిక మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలి. చైనా జాతీయ విముక్తి యుద్ధంలో నూతన దశ ప్రవేశించింది. యావత్ దేశ ప్రజలు తమ ఐక్యతను దృఢపరుచుకుని అంతిమ విజయం కోసం పోరాడాలి.'' *(మావో రచనలు, 3 సంపుటి-పేజీలు 367-368).*

యావత్తు దేశాన్ని నూతన విప్లవోద్యమ వెల్లువ ముంచెత్తింది. 1945 ఆగష్టు 8న రష్యా జపాన్‌పై యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో చైనా ప్రజల ప్రతిఘటనా ఉత్సాహం పెరిగింది. అగష్టు 10న ఛూటే బలగాల పురోగమనానికి ఆదేశించాడు. అగస్టు 14న జపాన్ బేషరతుగా లొంగిపోయింది. 1945 సెప్టెంబరు 2న లొంగుబాటు పత్రంపై సంతకాలు చేసింది. దీంతో జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధం ముగిసింది. ఇదే సమయంలో రెండవ ప్రపంచయుద్ధం కూడా ముగిసింది. ఫాసిస్టు జపాన్ వ్యతిరేక చైనా ప్రజల ప్రతిఘటనా యుద్ధంలో విజయం సాధించడంలో రష్యాతో పాటు అంతర్జాతీయ విప్లవ శక్తుల గొప్ప సహాయం ఎంతో తోడ్పడింది. ఆగష్టు 11 నుండి అక్టోబరు 10 వరకు రెండు నెలల కాలంలో చైనా ప్రజా విముక్తి సైన్యం 2 కోట్ల ప్రజలున్న 3 లక్షల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని విముక్తి చేసింది. ఇందులో 190 నగరాలు కూడా ఉన్నాయి. శత్రు బలగాల్లో 2 లక్షల 30 వేల మందిని నిర్మూలించడం లేదా గాయపరచడం చేసింది. విముక్తి ప్రాంతాలు విస్తరించాయి. కేంద్రకమిటీ విముక్తి ప్రాంతాలలో ప్రజలకు, దళాలకు విస్తృత ఉత్పత్తి క్యాంపెయిన్‌ను చేపట్టమని పిలుపునిచ్చింది. ఇందుకు ప్రజలను అన్ని విధాలుగా సమీకరించింది.

జపాన్ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా భీషణ పోరాటం సాగుతున్న కాలంలో, పార్టీ పంథాను, విధానాలను అమలుపరచడాన్ని ఆటంకపరుస్తున్న కార్మికవర్గేతర భావాలను నిర్మూలించే లక్ష్యంతో 1942లో మావో నాయకత్వంలో సీసీ దిద్దుబాటు కాంపెయిన్‌గా ఖ్యాతిగాంచిన మార్క్సిస్టు-లెనినిస్టు బోధనా క్యాంపెయిన్‌ను నడిపింది. ఇది ప్రధానంగా అధ్యయన పద్ధతి పట్ల స్వీయాత్మక ధోరణికి, పనిశైలిలోని సెక్టేరియన్ ధోరణులకు, సాహిత్య కృషిలో మూసపద్ధతికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడింది. ఇది 1931 నుండి పార్టీలో ఉనికిలో ఉన్న సిద్ధాంత పిడివాద ప్రభావాలను తుడిచిపెట్టింది. కొత్త సభ్యులు తమ పెటీబూర్జువా వర్గ దృక్పథాన్ని వదిలించుకునేందుకు తోడ్పడింది. పార్టీ సైద్ధాంతిక స్థాయిని గొప్పగా పెంచింది.

శత్రు శ్రేణుల వెనుక భాగంలో గెరిల్లా యుద్ధం స్వతంత్రంగాను, స్వేచ్ఛగాను అభివృద్ధి పరచబడింది. ఈ జపాను వ్యతిరేక స్థావరాలలో కమ్యూనిస్టుల నాయకత్వంలోని జపాను వ్యతిరేక ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాల కోసం రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంస్కరణలను అమలుచేశాయి.

ఈ పంథాను అమలుపరచిన ఫలితంగా, వ్యూహాత్మక ఆత్మరక్షణా దశ (1937 జులై నుండి 1938 చలికాలం వరకు), వ్యూహాత్మక ప్రతిష్టంభన దశ (1938 చలికాలం నుండి)లను అధిగమిస్తూ పార్టీ 1937 నుండి 1940 వరకు విముక్తి ప్రాంతాలలో జపాన్ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా విశాల యుద్ధరంగాన్ని తెరచింది. ఆ విధంగా అది జపాను సేనల, కీలుబొమ్మ బలగాల, కొమింటాంగ్ బలగాల ముప్పేట దాడికి గురయిన 1941, 1942 సంవత్సరాల అత్యంత గడ్డు కాలాన్ని అధిగమించి స్థిరంగా కాలూనింది. 1943 జనవరి నుండి ఆరంభమైన వ్యూహాత్మక ఎదురుదాడిలో భాగంగా, శత్రు ఆక్రమిత ప్రాంతాలను క్రమంగా కుదించి వేస్తూ, విముక్తి ప్రాంతాలను అంతిమ దాడికి వ్యూహాత్మక స్థావరాలుగా మారుస్తూ పాక్షిక ఎదురుదాడులు సాగించింది.

కా. మావో 1945లో జపాన్ వ్యతిరేక యుద్ధం అంతిమ దశకు చేరిన సందర్భంగా ఇలా చెప్పారు.“సోవియట్ ప్రభుత్వం ఆగస్టు 8న జపాన్‌పై యుద్ధాన్ని ప్రకటించడాన్ని చైనా ప్రజలు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు. సోవియట్ యూనియన్ చర్య జపాన్ వ్యతిరేక యుద్ధాన్ని బాగా కుదిపివేసింది. యుద్ధం ఇప్పటికి చివరి దశకు చేరుకుంది. జపాన్ దురాక్రమణదారులు, వారి కావలికుక్కలందరిపైనా చివరి దెబ్బ తీసే సమయం ఆసన్నమైంది. ఈ పరిస్థితిలో సోవియట్ యూనియన్, తదితర మిత్ర దేశాల సైనిక కార్యకలపాలతో సమన్వయం నెలకొల్పుకుని, చైనా ప్రజల జపాన్ వ్యతిరేక శక్తులన్నీ దేశ వ్యాప్తంగా ఎదురు దాడి ప్రారంభించాలి. ఎనిమిదవ మార్గసైన్యం, నూతన నాలుగవ సైన్యం, ప్రజల ఇతర సైనిక శక్తులూ కలిసి, లొంగిపోవ నిరాకరించే దురాక్రమణదారులపైన, వారి కావలి కుక్కలందరి పైనా విస్తృతమైన దాడులు సాగించటానికి దొరికిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలి. వారి సైన్యాలను నాశనం చేయాలి. వారి ఆయుధాలను ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకోవాలి. విముక్తి ప్రాంతాలను అపారంగా పెంచాలి. శత్రు ఆక్రమిత భూభాగాల సంఖ్యను తగ్గించాలి. మనం ధైర్యంగా, సాయుధ వర్కింగ్ బృందాలను రూపొందించాలి. అవి వందల సంఖ్యలో శత్రు ఆక్రమిత ప్రాంతాలో వెనుకతట్టు దాకా బాగా చొచ్చుకుపోయి. శత్రువు యొక్క కమ్యూనికేషన్ లైన్లను చేధించటానికి గాను రెగ్యులర్ సైన్యం నెలకొల్పుకొని పోరాడటానికి గాను ప్రజలను పెద్ద ఎత్తున సంఘటితపరచాలి. శత్రు ఆక్రమిత ప్రాంతాలలో ప్రజలను వందల, వేల సంఖ్యలో ధైర్యంగా ఉత్తేజపరిచి, సాయుధ తిరుగుబాటుకు, బయట నుండి దాడి చేస్తున్న రెగ్యులర్ సైన్యాలతో సమన్వయం నెలకొల్పుకుని, శత్రువును నాశనం చేయటానికి రహస్య పోరాట శక్తులను తయారు చేయాలి. ఈ మధ్య కాలంలో విముక్తి ప్రాంతాలను సంఘటిత



అనుసరించకపోవడం వల్ల ఐదవ చుట్టివేత దాడులను ఓడించడంలో విఫలమైంది.

1930 డిశంబరు 27న చాంకై-షేక్ సైన్యాల ఎదురుదాడి ప్రారంభం అయ్యింది. ఎర్రసైన్య యావత్తు బలగాలనూ కేంద్రీకరింపజేసి ఆకస్మిక ప్రతిదాడి చేస్తే చుట్టివేత సైన్యాలలో ప్రధాన బలగమైన చాంగ్ సైన్య రెండు డివిజన్లు పూర్తిగా సంహరించబడ్డాయి. తరువాత టాన్ సైన్యాలను వెంటబడి తరిమారు. 1931 జనవరి 1న ఎదురుదాడి ముగిసింది. మొదటి చుట్టివేత అంతమైంది.

1931 ఏప్రిల్‌లో చాంకై-షేక్ మరో 2 లక్షల మంది సైన్యాన్ని ఎర్ర కేంద్ర ప్రాంతం పైకి పంపాడు. 15 రోజుల పాటు జరిగిన ఈ క్యాంపెయిన్‌లో ప్రజాసైన్యం 350 కిలోమీటర్ల దూరం నడిచి 5 యుద్ధాలు చేసి 30 వేలమంది శతృ సైన్యాన్ని నుగ్గు నుగ్గు చేసి నాలుగువందల కిలోమీటర్ల పొడవు గల యుద్ధరంగంలో వీరోచితంగా పోరాడి శత్రువును పూర్తిగా తుడిచిపెట్టింది. ఆ విధంగా రెండవ చుట్టివేత దాడి కూడా ఓడించబడింది.

చాంకై-షేక్ మూడవసారి ఎర్రసైన్యాన్ని చుట్టుముట్టి ఎర్రసైన్యాన్ని హతమార్చాలని పథకం వేసి 1931 జులైలో చాంకై-షేక్ మూడు లక్షల సైన్యంతో తనే కమాండింగ్ అధికారాన్ని నిర్వహిస్తూ దాడి చేసాడు. ఎర్రసైన్యం శతృవును వేధించడం, చికాకుపరచడం చేస్తూ ఆగస్టు ప్రారంభంలో మూడు యుద్ధాలలో 80వేల సైన్యాన్ని మట్టుబెట్టి విజయాన్ని సాధించింది. అలా మూడవ చుట్టివేత దాడి కూడా విఫలమై అంతమైంది.

1929 చివరలో పెట్టుబడిదారీ దేశాల్లో అంతకుముందెన్నడూ లేని స్థాయిలో ఒక వినాశకరమైన ప్రపంచ ఆర్థిక సంక్షోభం బద్దలైంది. మూడు సంవత్సరాలు కొనసాగి పారిశ్రామిక సంక్షోభం వ్యవసాయ సంక్షోభంతోను, ఉత్పత్తి సంక్షోభం వాణిజ్య ద్రవ్య సంక్షోభాలతోను పెనవేసుకుపోయి పెట్టుబడిదారీ దేశాల్లో ఆర్థిక పరిస్థితులను క్షీణింపచేసింది. 1931 సెప్టెంబరు 18వ తేదీ నుంచి జపాన్ సామ్రాజ్యవాదులు చైనాపై పెద్ద ఎత్తున దురాక్రమణకు పాల్పడింది.

కియాంగ్సీలోని జూయ్‌చియాన్ 1931 నవంబర్ 7న కార్మికుల, కర్షకుల, సైనికుల మొదటి జాతీయ కాంగ్రెస్ జరిగింది. అది కేంద్ర కార్మికుల, రైతుల ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనను ప్రకటించింది. కామ్రేడ్ మావో ఆ ప్రభుత్వానికి చైర్మన్‌గానూ, కామ్రేడ్ ఛూటే ఎర్రసైన్యపు కమాండర్ ఇన్ చీఫ్‌గాను ఎన్నికయ్యారు. ఈ కాంగ్రెస్ కార్మికుల, ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రాథమిక చట్టాన్ని, వ్యవసాయ చట్టాన్ని, ఆర్థిక విధానాలకు సంబంధించిన శాసనాలను ఆమోదించింది. మొదటి అంతర్యుద్ధంలో ఎర్రసైన్యాన్ని బలమైన ప్రజల సైన్యంగా మలచడం వల్లనే ఈ విజయం సాధ్యమయింది. ఎర్రసైన్యం ఎలా పని చేయాలో చెబుతూ మావో ఇలా అంటాడు –

“.....ఎర్రసైన్యం శత్రు మిలిటరీ శక్తిని ధ్వంసం చేయడానికి, ఒక వైపు యుద్ధం కొనసాగిస్తూనే, మరొక వైపు రాజకీయ కర్తవ్యాలను నిర్వహించవలసి ఉంది. ప్రజల్లో ప్రచారం, ప్రజలను ఆర్గనైజ్ చేయడం, ప్రజలను సాయుధం చేయడం, విప్లవ రాజకీయాధికారం స్థాపించేందుకు ప్రజలకు సహాయం చేయటం, పార్టీ నిర్మాణ సంస్థలనేర్పరిచేందుకు, ఇలాంటి ముఖ్యమయిన

రాజకీయ కర్తవ్యాలు నిర్వహించవలసి ఉంది. ఎర్రసైన్యం కేవలం పోరాటం కొరకు పోరాటం సాగించడం లేదు. ప్రజల్లో ప్రచారం, ప్రజలను ఆర్గనైజ్ చేయడం, ప్రజలను సాయుధం చేయడం, రాజకీయాధికారాన్ని స్థాపించేందుకు ప్రజలకు సహాయం చేయడం, ఇలాంటి కర్తవ్యాలు నిర్వహించేందుకు పోరాటం చేస్తుంది. ఈ లక్ష్యాలు లేకుండా, పోరాటానికి అర్థం లేదు. ఎర్రసైన్య అస్తిత్వానికి అర్థం లేదు....."

*– 'పార్టీలో తప్పులు సరిదిద్దటం', సంకలిత రచనలు, సంపుటి-1, పు.126-'7*

**జపాన్ వ్యతిరేక జాతీయ విముక్తి యుద్ధం-ఐక్య సంఘటన**

1932 ఏప్రిల్ 15న ఈ ప్రజాప్రభుత్వం జపాన్‌కు వ్యతిరేకంగా యుద్ధ ప్రకటన జారీ చేసింది. యావత్తు దేశ పరిస్థితి విప్లవానికి అనుకూలంగా మారింది. ప్రతీఘాతుక విప్లవానికి ప్రతికూలంగా ఉంది. ఒక వైపున కమ్యూనిస్టు పార్టీ మూడవ చుట్టివేత క్యాంపెయిన్లను ఓడించడం, మరో వైపున జపాన్ ఈశాన్య ప్రాంతాన్ని ఆక్రమించడంతో జాతీయ స్వతంత్రం కొరకు ఉద్యమాలు ఒక నూతన దశకు చేరుకున్నాయి. కానీ, 1931 జనవరిలో జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ 6వ కేంద్రకమిటీ, 4వ ప్లీనరీ సమావేశం నుండి పార్టీలో అతివాద పంథా ఆధిపత్యం వహించడం వల్ల సెక్టేరియనిజంతో జపాన్‌కు వ్యతిరేకంగా జాతీయ ఐక్యసంఘటనకు చొరవ చేయలేదు.

1932 వేసవిలో చాంకై-షేక్ 5 లక్షల సైన్యాన్ని సమీకరించి నాలుగవ చుట్టివేత క్యాంపెయిన్‌ను ప్రారంభించాడు. ఈ క్యాంపెయిన్ 1932 జూన్ నుండి 1933 ఫిబ్రవరి వరకు 8 నెలల పాటు సాగింది. ఎర్రసైన్యం శత్రు సైన్యంలోని ఒక డివిజన్ని మొత్తం తుడిచివేసి నాలుగవ చుట్టివేత క్యాంపెయిన్‌ను వీరోచితంగా ప్రతిఘటించి ఓడించింది.

1933 అక్టోబరులో చాంకై-షేక్ 5వ చుట్టివేత క్యాంపెయిన్ కోసం 10 లక్షల మంది సైన్యాన్ని సమీకరించాడు. అందులో సగం బలగాలను కేంద్ర ఎర్రప్రాంతంలో ప్రత్యక్ష దాడి కోసం నియమించాడు. దీనికి ప్రతిగా కమ్యూనిస్టు పార్టీ ఎర్రప్రాంతంలో ఎర్రసైన్యాన్ని విస్తృత పరచడం కోసం ఒక ఉద్యమం ప్రారంభించింది. అది జయప్రదం అయ్యి లక్షమంది కార్మికులు, రైతులు యుద్ధరంగానికి వెళ్ళారు. చైనా ప్రజలు జపాన్ వ్యతిరేక యుద్ధానికి ఒక మౌలిక కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ అనుకూల పరిస్థితుల్లో ఎర్రసైన్యం 5వ చుట్టివేత క్యాంపెయన్‌ను విచ్చిన్నం చేయగల పరిస్థితుల్లో ఉంది. కానీ అతివాద అవకాశవాద నాయకులు తప్పుడు ఎత్తుగడలను అనుసరించడం వల్ల ఈ అనుకూల పరిస్థితులను వినియోగించుకోవడంలో విఫలమయ్యారు. వీరు బలాబలాలతో గానీ పరిస్థితులతో గానీ సంబంధం లేని స్థావర యుద్ధతంత్రాన్ని అమలు చేశారు. దీనితో ఎర్రసైన్యం తీవ్రమైన నష్టాలు పొందింది. 9 నెలల పాటు నిలదొక్కుకుని పోరాడిన తరువాత చివరికి ఎర్రసైన్యం స్థావర ప్రాంతాలన్నీ వదులుకుని రిట్రీట్ అయ్యింది.

1934 అక్టోబరులో ఎర్రసైన్యం ప్రఖ్యాతి గాంచిన ప్రపంచాన్ని కుదిపివేసిన లాంగ్‌మార్చ్‌కు



పూనుకుంది. మార్గమధ్యంలో కొన్ని కౌంటీలను ఆక్రమించుకుంటూ కొమింటాంగ్ సైన్యాలను ఓడిస్తూ హుకీయాంగ్ నదిని దాటి 1935 జనవరి 6న ఉన్-ఇని ఆక్రమించింది. 1935 జనవరిలో సున్-ఇ కాన్ఫరెన్సు జరిగింది. ఈ కాన్ఫరెన్స్ అతివాద మిలటరీ పంథాను నిరాకరించి మావో ప్రతిపాదించిన సరైన పంథా ఆమోదించింది. కామ్రేడ్ మావో నాయకత్వంలో నూతన నాయకత్వం స్థాపించబడింది. 1934 అక్టోబరు నుండి 1935 అక్టోబరు మధ్య గల 12 నెలల కాలంలో మావో నాయకత్వంలో కేంద్ర ఎర్రసైన్యం 11 రాష్ట్రాల గుండా 12,500 కిలోమీటర్ల (25,000 లీలు) లాంగ్‌మార్చ్ నిర్వహించి ఉత్తర షెన్సీలోని స్థావరప్రాంతానికి చేరుకుంది. ఇందులో భాగంగా ఎర్రసైన్యం దారి పొడుగున విప్లవ బీజాలు నాటింది.

నాన్‌కింగ్‌లో ఫాసిస్టు నియంతృత్వాన్ని స్థాపించిన తరువాత కొమింటాంగ్ అభివృద్ధి నిరోధకులు, నిరంకుశ పెట్టుబడిదారులు ఆర్థిక గుత్తాధిపత్యాన్ని చేజిక్కించుకుని సంఘటితపడడం మొదలుపెట్టారు. నాలుగు పెద్ద కుటుంబాలు చాంగ్ కై షేక్, టీవి సుంగ్, హెచ్‌కుంగ్, చెన్ దీనికి ప్రాతినిధ్యం వహించాయి. వీరి గుత్తాధిపత్య కార్యకలాపాలు నాలుగు పెద్ద బ్యాంకుల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి. వ్యవసాయరంగంలో ఈ నాలుగు పెద్ద కుటుంబాలే దేశంలో పెద్ద భూస్వాములు. ద్రవ్యం, వాణిజ్యం, పరిశ్రమలు, వ్యవసాయాలపై తమ గుత్తాధికారంతో ప్రజలను లూటీచేసి దేశ సంపదను పీల్చి పిప్పి చేసిన ఈ కుటుంబాలు భయంకర రక్త పిపాసులుగా చైనా చరిత్రలో ప్రసిద్ధిచెందాయి. చాంకై-షేక్ పాలక ముఠా విదేశీ సహాయానికి మార్పిడిగా చైనా సార్వభౌమత్వాన్ని అమ్మివేయడం ద్వారా తన అభివృద్ధి నిరోధక ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. ఈ ముఠా సాగించిన అభివృద్ధి నిరోధక పాలనా కాలంలోనే సామ్రాజ్యవాదులు చైనాను ఒక వలస మార్కెట్‌గా మార్చడాన్ని పూర్తి చేశారు.

1935లో జపాన్ దురాక్రమణదారులు ఉత్తర చైనాపై ఒక కొత్తదాడిని ప్రారంభించి చైనాను తమ వలసగా మార్చుకున్నారు.

జాతీయ సంక్షోభం పదునెక్కడంతో చైనాలో జపాను వ్యతిరేక ఉద్యమం నూతన శిఖరాలకు ఎదిగింది. 1935 అగస్టు 1న చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, చైనా సర్వనాశనం అయిపోయే ప్రమాదం ఆసన్నమైన ఆ తరుణంలో, రాజకీయ అభిప్రాయాలలోనూ, ప్రయోజనాలలోనూ, గతంలోనూ, ప్రస్తుతంలోనూ ఎటువంటి విభేదాలున్నప్పటికీ ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఏకమవ్వమని పిలుపునిస్తూ "జపాన్‌ను ప్రతిఘటించి దేశాన్ని సంరక్షించటానికి సంబంధించి తోటి దేశస్తులకు విజ్ఞప్తి"ని విడుదల చేసింది. కార్మిక కర్షక ప్రజాస్వామిక ప్రభుత్వమూ, ఎర్రసైన్యమూ, ఇతర జపాను వ్యతిరేక బలగాలూ, జపాన్‌ను ప్రతిఘటించి చైనాను రక్షించాలని కోరుకుంటున్న ప్రజలందరూ కలిసి సంయుక్తంగా ఐక్య జాతీయ ఆత్మరక్షణా ప్రభుత్వాన్ని, జపాను వ్యతిరేక మిత్ర సైన్యాన్ని స్థాపించాలని ఆ ప్రకటన కోరింది.

జపాను వ్యతిరేక శక్తులు వృద్ధి చెంది జపాను వ్యతిరేక స్థావరాలు సృష్టింపబడే విధంగా

వక్రమార్గంలో పెట్టుబడిదారీ పునరుద్ధరణకు అనుగుణ్యంగా ప్రజలను భావజాలపరంగా మలుచుకున్నారు. డెంగ్ ముఠా సామ్రాజ్యవాదుల, సోవియట్ యూనియన్ సోషల్ సామ్రాజ్యవాదుల, దేశీయ, విదేశీయ అభివృద్ధి నిరోధకులను ఉపయోగించుకుంది. తమ పెట్టుబడిదారీ మార్గానికి ఏ అడ్డు లేకుండా చేసేందుకు మావో అనుచరులందరినీ, ప్రజా ప్రతిఘటనను నిర్దాక్షిణ్యంగా సాయుధంగా అణచివేసింది. మూడేళ్ల కాలంలో కమ్యూనిస్టు పార్టీని రివిజనిస్టు పార్టీగా, కార్మికవర్గ నియంతృత్వాన్ని బూర్జువా నియంతృత్వంగా, సోషలిస్టు దేశాన్ని పెట్టుబడిదారీ దేశంగా మార్చివేసింది. ప్రపంచ కార్మికవర్గం మరోసారి చారిత్రక ఓటమికి గురైంది.

ఆధునిక రివిజనిస్టులు అధికారాన్ని చేజిక్కించుకున్న వెనువెంటనే వారు దేశంలో దఫదఫాలుగా పెట్టుబడిదారీ సంస్కరణలను అమలు చేసారు. రివిజనిస్టు డెంగ్ నాయకత్వంలో చైనా ఆర్థిక వ్యవస్థ మొత్తంగా రాజ్య (ప్రభుత్వ) పెట్టుబడిదారీ విధానంగానే ఉండింది. ఆ తర్వాత చేపట్టిన 'సంస్కరణ'లలో భాగంగా చైనాలో రాజ్య గుత్త పెట్టుబడిదారీ విధానం పాక్షికంగా ప్రైవేటు గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానంగా రూపాంతరం చెందింది. క్రమంగా ప్రభుత్వ, ప్రైవేటు గుత్త పెట్టుబడిదారీ సంస్థలు ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం సంపాదించుకుని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనవిగా తయారయ్యాయి. అవి ఈ రోజు 'గ్లోబల్ ప్లేయర్స్' అయ్యాయి. వీటి అధిపతులు చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులే. వీరినే 'ఎర్ర పెట్టుబడిదారులు'గా ప్రపంచవ్యాప్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా నేడు చైనా ప్రపంచంలో రెండవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది.

గుత్త పారిశ్రామిక పెట్టుబడి, గుత్త బ్యాంకు పెట్టుబడి కలిసి పెద్ద మొత్తంలో ద్రవ్య పెట్టుబడి సంచయనం జరిగింది. దీనిపై ఆధిపత్యం వహించే పిడికెడు మంది ద్రవ్య పెట్టుబడిదారులు ఆవిర్భవించారు. ప్రపంచంలో పది అతిపెద్ద బ్యాంకులలో నాలుగు చైనావే. 2008 నుంచి ఒక వైపు ప్రపంచ సామ్రాజ్యవాదం ఆర్థిక సంక్షోభంలో కూరుకొనిపోయిన స్థితిలో చైనా సామ్రాజ్యవాదం ప్రపంచంలో ప్రముఖ పెట్టుబడి ఎగుమతిదారుగా ముందుకు వచ్చింది. అది పలు పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దేశాలకు రుణాలు ఇవ్వడమే కాకుండా, అమెరికాకు అప్పు ఇచ్చే అతి పెద్ద పెట్టుబడిదారులలో మూడవ స్థానానికి చేరుకుంది. అది ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు భారీగా పెట్టుబడి ఎగుమతి చేస్తున్నది. పెట్టుబడిదారీ దేశాలకే కాకుండా, వెనుకబడిన దేశాలకు యుద్ధ సామగ్రిని, పెట్టుబడిని ఎగుమతి చేయడం ద్వారా, అసమాన వ్యాపారం ద్వారా, వెనుకబడిన దేశాల ప్రకృతి వనరులను విస్తృతంగా దోచుకోవడం ద్వారా అది ప్రపంచ పీడిత ప్రజల, జాతుల శత్రువుగా మారింది.

అంతర్జాతీయంగా షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ), బ్రిక్స్ వంటి పలు ఆర్థిక,



పసంహరించుకోనని ప్రకటించింది. ఇంకా కవ్వింపు చర్యలు చేసింది. కొమింటాంగ్ సైన్యానికి పురోగామి గార్డుగా పని చేసింది. చైనా కమ్యూనిస్టు పార్టీ వీరి కుట్రలను బహిర్గతపరుస్తూ ప్రచార ఆందోళనలు చేపట్టింది. చైనా కమ్యూనిస్టు పార్టీకి 12 లక్షల సైన్యం ఉంది. విముక్తి ప్రాంతాలలో 13 కోట్ల జనాభా ఉంది. ఎర్రసైన్యాన్ని ఒక దెబ్బతో తుడిచివేయడానికి చాంకై-షేక్ భయంకర దాడి సాగించేందుకు 16 లక్షల రెగ్యులర్ సైన్యాన్ని ప్రయోగించాడు.

చైనా అభివృద్ధి నిరోధకులు, అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ బలాన్ని అధికంగా అంచనా వేసి ప్రజల బలాన్ని, ప్రజా విముక్తి సైన్య బలాన్ని తక్కువ అంచనా వేశారు. ప్రజా విముక్తి సైన్యం ఆత్మరక్షణా వ్యూహాన్ని అవలంబించి కొమింగ్‌టాంగ్ సైన్యం కొనసాగించిన పూర్తి స్థాయి కేంద్రీకృత దాడులను విఫలం చేసింది. 1946 జులై నుండి 1947 ఫిబ్రవరి వరకు 8 నెలల పాటు ప్రతిదాడి జరిపి శతృవుకు భారీ నష్టాన్ని కలిగించింది. దీంతో శత్రువు 1947 మార్చి నుండి కేంద్రీకృత ఎదురుదాడిని చేపట్టాల్సిన స్థితికి నెట్టబడ్డాడు. ఇది సీ-సా తరహా యుద్ధానికి దారితీసింది. 1947 ఏప్రిల్‌లో పీఎల్‌ఏ నిర్వహించిన మూడు అతి పెద్ద క్యాంపెయిన్లలో శత్రు ప్రధాన బలగాలను తుడిచిపెట్టింది. భీషణ పోరాటం తర్వాత అంతిమంగా శత్రు కేంద్రీకృత దాడులను అది ఓడించింది. 43 లక్షలుగా ఉన్న కొమింగ్‌టాంగ్ బలగాలు 1947 నాటికి 37 లక్షలకు పడిపోయాయి. ప్రజావిముక్తి సైన్యం సంఖ్య 12 లక్షల నుండి 20 లక్షలకు చేరుకుంది. కొమింటాంగ్ అభివృద్ధి నిరోధకులు వ్యూహాత్మక ఆత్మరక్షణ స్థితికి నెట్టబడ్డారు. కొమింటాంగ్ ఆధీన ప్రాంతాలలో దేశభక్తపూరిత ప్రజాస్వామిక ఉద్యమం రోజురోజుకు మరింతగా విజృంభిస్తూ, వెల్లువ కాసాగింది. ఈ ఉద్యమం, విముక్తి ప్రాంతాలలోని సాయుధ పోరాటాలు – ఈ రెండు విప్లవకర యుద్ధరంగాలుగా రూపొందాయి. అమెరికా సేన వెనుకకు వెళ్ళాలని, అమెరికా కొమింటాంగ్‌కు అన్ని రకాల సహాయాలూ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా విప్లవ శక్తులు 20 ఏళ్లకు పైగా ఆత్మరక్షణ స్థితిలో ఉండి, వ్యూహాత్మక ఎదురుదాడి దశలోకి మారడంతో యుద్ధ పరిస్థితుల్లో వ్యూహాత్మక మౌలిక మార్పు జరిగి ప్రజా విముక్తి సైన్యం బాహ్య భూభాగం నుండి కొమింటాంగ్ ఆధీన భూభాగంలోకి చొచ్చుకు వెళ్లింది. విముక్తి ప్రాంతాలు విస్తృతమయ్యాయి. వ్యవసాయ చట్టపు రూపురేఖలు రూపొందించిన ఒక సంవత్సర కాలానికే విముక్తి ప్రాంతాల్లోని 10 కోట్ల మంది రైతులు భూమిని పొందారు. భూమిని పొందడంతో రైతాంగం యుద్ధంలో ఉత్సాహంగా పాల్గొన్నది. విముక్తి యుద్ధానికి రైతాంగ ప్రజల క్రియాశీల మద్దతు దేశవ్యాప్త విజయం సాధించేందుకు రాజకీయ పునాది వేసింది. 1949 సెప్టెంబరులో చైనా ప్రజారాజకీయ సంప్రదింపుల సదస్సు మొదటిసారి సమావేశమై జనతా ప్రజాస్వామిక ఐక్యసంఘటనకు నిర్మాణరూపంగా మారింది. విప్లవకర ఐక్యసంఘటన మరింత విస్తృతపడి సంఘటితపడడంతో రాజకీయ రంగంలో చైనా ప్రజలు గొప్ప విజయాన్ని సాధించారు.

పార్టీ, ప్రజాసైన్యాలకు తోడు ఐక్యసంఘటన ప్రతిఘటనా విప్లవపు మహత్తర విజయానికి హామీనిచ్చింది. ప్రజావిముక్తి సైన్యం యావత్తు దేశాన్ని విముక్తి చేసేందుకుగాను 1949 ఏప్రిల్

21న యాంగ్సీనదిని దాటి, వాయువ్య దిశగా పురోగమించింది. నాన్‌కింగ్ విముక్తి, అభివృద్ధి నిరోధక పాలన అంతంతో యుద్ధం ముగిసింది. 1949 అంతానికి, ఒక్క టిబెట్‌లో మినహా చైనా ప్రధాన భూభాగం యావత్తు విముక్తి అయ్యింది. ఈ విజయం గురించి మావో మాటల్లో –

"…..మార్క్సిజం-లెనినిజం సిద్ధాంతంతో సాయుధమై, ప్రజలతో పెనవేసుకుపోయి, ఆత్మ విమర్శ అనే పద్ధతిని ఉపయోగిస్తూ, మంచి క్రమశిక్షణను కలిగిన ఒక పార్టీ, అటువంటి పార్టీ నాయకత్వం కింద ఉండే ఒక సైన్యం, అటువంటి పార్టీ నాయకత్వం కింద ఉండే అన్ని విప్లవకర వర్గాల విప్లవకర గ్రూపులతో కూడిన ఒక ఐక్య సంఘటన-ఈ మూడు ప్రధాన ఆయుధాలతోనే మనం శత్రువును ఓడించాము…"

– *'ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వాన్ని గురించి', సంకలిత రచనలు, సంపుటి-4, పు. 532.*

**నూతన ప్రజాస్వామిక రాజ్యం ఏర్పాటు**

1949 అక్టోబరు 1న నూతన ప్రభుత్వం ఏర్పడింది. ప్రజా రాజకీయ సంప్రదింపుల సదస్సు కామ్రేడ్ మావో ఛైర్మన్‌గా, ఛూటే, లీషావ్‌చీ, సూంగ్ చింగ్ లింగ్‌లను వైస్ ఛైర్మన్‌లుగా ఎన్నుకుంది. ఛైర్మన్ మావో చైనా జనతా ప్రజాస్వామిక రిపబ్లిక్ స్థాపనను, కేంద్ర ప్రజా ప్రభుత్వ స్థాపనను ఉద్వేగంగా ప్రకటించాడు. చైనా రిప్లబిక్ ఏర్పడిన వెంటనే మావో సోవియట్ రష్యాను సందర్శించాడు. ఆయన అక్కడ గడిపిన రెండు నెలల కాలంలో, స్టాలిన్‌తో జరిపిన చర్చల తదుపరి చారిత్రక ప్రాముఖ్యత గలిగిన వివిధ పత్రాలపై సంతకాలు జరిగాయి. వలస, అర్ధవలస దేశాలకు సంబంధించి చైనా విప్లవ మార్గపు ప్రాముఖ్యతను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం గుర్తించింది కూడా ఈ కాలంలోనే.

ఈ విధంగా మావో అభివృద్ధి చేసిన నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా మార్క్సిస్టు-లెనినిస్టు సార్వత్రిక సిద్ధాంతంగా గుర్తింపు పొందింది. ప్రపంచ వ్యాప్తంగా వలస, అర్ధవలస దేశాలలోని నిజమైన విప్లవకారులకు మార్గదర్శకత్వం కావటం ప్రారంభమైంది.

చైనా కమ్యూనిస్టు పార్టీ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతమైన వెనువెంటనే చైనా సమాజాన్ని నూతన ప్రజాస్వామిక నియంతృత్వం కింద సోషలిస్టు మార్గంలోకి మళ్లించడమనే బృహత్తర చారిత్రక కర్తవ్యాన్ని చేపట్టింది.

**సోషలిస్టు పరివర్తన-సోషలిస్టు సమాజ నిర్మాణం**

1949లో చైనాలో నూతన ప్రజాస్వామిక విప్లవం పూర్తయిన పిమ్మట, చైనా కమ్యూనిస్టు పార్టీ మావో మార్గదర్శకత్వాన నూతన ప్రజాస్వామిక నియంతృత్వం కింద "మూడేళ్ల సన్నాహం, పదేళ్ల ప్రణాళికాబద్ధమైన ఆర్థిక నిర్మాణం" అనే విధానాన్ని చేపట్టింది. ఫలితంగా 1956 నాటికి వ్యవసాయంలోనూ, చేతివృత్తులలోనూ, పెట్టుబడిదారీ పరిశ్రమలలోనూ, వర్తకంలోనూ, ఉత్పత్తి సాధనాలపై వ్యక్తి యాజమాన్యం మౌలికంగా పరివర్తన చెంది రద్దయ్యింది. దేశవ్యాప్తంగా వ్యవసాయంలో సమిష్టి పద్ధతి అమలులోకి వచ్చింది. దీంతో 1956 నాటికి చైనాలో ప్రాథమికంగా



ద్వారా చైనాలో మూడు దశాబ్దాల లోపే ప్రపంచంలోనే గణనీయమైన అంతరాలు లేని సమాజాన్ని నిర్మించింది. చైనా కార్మిక, కర్షక, సైనిక, మహిళ, విద్యార్థి, మేధావి, తదితర జాతుల, ప్రజలు, ప్రజారాశులు, వారికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీ కష్టించి పనిచేసి తమ మాతృదేశాన్ని ఆధునిక దేశంగా, సోషలిస్టు ప్రజాస్వామ్యం కలిగిన, ప్రతి ఒక్కరూ ఉచిత వైద్యం, ఉచిత విద్య పొందగలిగిన అత్యంత పురోగామి రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థగా పరివర్తన చెందించారు. దానిని ప్రపంచంలో 6వ అతిపెద్ద పారిశ్రామిక ఉత్పాదక శక్తిగా అభివృద్ధి చేసారు.

**చైనాలో పెట్టుబడిదారీ పునరుద్ధరణ-తదనంతర పరిస్థితి**

ఈ భూమండలంపై పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద వ్యవస్థ, దాని దళారీ అభివృద్ధి నిరోధక పాలకవర్గాలు ఉనికిలో ఉన్నంత వరకూ సోషలిస్టు సమాజంలో సైతం అటువంటి వారు తలెత్తేందుకు అవకాశాలు ఉంటాయి. ఇవి సోషలిజంలోనే నిరంతరం పెట్టుబడిదారీ విధానాన్నీ, బూర్జువా వర్గాన్ని ఉద్భవించేలా చేస్తాయి. ఉపరితలంలో సోషలిస్టు ఆర్థిక పునాదిని విచ్ఛిన్నం చేసే పాత సమాజపు దోపిడీ సంస్కృతి, సంప్రదాయాలు-అలవాట్లు ఉనికిలో ఉంటాయి. ఇలా పెట్టుబడిదారీ ఆర్థిక పునాది, పెట్టుబడిదారీ ఉపరితలం జమిలిగా అభివృద్ధి చెందుతాయి. భూమండలం నుంచి సామ్రాజ్యవాదాన్ని భూస్థాపితం చేసేంతవరకూ, ప్రపంచవ్యాప్తంగా సోషలిజం విజయం సాధించేంత వరకూ ఈ పరిస్థితులకు ప్రాతిపదిక ఉంటుంది. ఈ పరిస్థితులనే ఉపయోగించుకొని సీపీసీలో ఉన్నతాధికారాన్ని హస్తగతం చేసుకున్న పిడికెడు మంది పెట్టుబడిదారీ మార్గీయులు పెట్టుబడిదారీ పునరుద్ధరణకు పథకం ప్రకారం పూనుకున్నారు. 1966-76 మధ్య సాంస్కృతిక విప్లవం ద్వారా పది సంవత్సరాల పాటు మావో నాయకత్వంలో సీపీసీలోని విప్లవ పక్షం ఈ పథకాన్ని తిప్పికొడుతూ వచ్చింది. అయినప్పటికీ మావో, మావోకు కొద్దికాలం ముందూ వెనుకగా చౌఎన్‌లైతో పాటు మరో ముగ్గురు మావో సహచరులు, పార్టీలో సుప్రసిద్ధ సీనియర్ నాయకులు ఒకే సంవత్సరంలో 1976లో మరణించడం పెట్టుబడిదారీ మార్గీయులకు అనుకూలించింది. కామ్రేడ్ మావో బోధనకు అనుగుణంగా విప్లవాన్ని చివరి వరకూ అంటే కమ్యూనిజాన్ని స్థాపించేంతవరకూ మునుపటిలా విప్లవ శక్తులు కొనసాగించలేకపోయాయి. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పార్టీలోని ఆధునిక రివిజనిస్టు హువా-డెంగ్ విద్రోహకర ముఠా విప్లవ ప్రతీఘాతుక కుట్ర ద్వారా పార్టీలో, సైన్యంలో, ప్రభుత్వంలో అత్యున్నతాధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ విద్రోహకర ముఠా మావో ఆలోచన విధానం ఎర్రజెండాను ఊపుతూనే అత్యంత మోసపూరితంగా పార్టీలో తమ స్థితిని బలోపేతం చేసుకుంది. ఈ ఆధునిక రివిజనిస్టు విద్రోహకర ముఠా మొట్టమొదటగా ప్రజలను సైద్ధాంతికంగా, భావజాలపరంగా నిరాయుధం చేసేందుకు మావో పేరును వినియోగించుకుంటూ విప్లవ భావజాల ముసుగు వేసుకున్నారు.

నాశనం గావింపబడవచ్చు. పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించబడవచ్చు. ఇక ముందునుండి ఈ విషయాలను మనం ప్రతి సంవత్సరం, ప్రతి నెల, ప్రతిరోజూ గుర్తుంచుకోవడం ద్వారానే ఈ సమస్యల పట్ల ఒక స్థిరమైన అవగాహనను, మార్క్సిస్టు-లెనినిస్టు విధానాన్ని కలిగివుంటాము".

సాంస్కృతిక విప్లవం కాలంలో పలు నూతన పోరాట, నిర్మాణ రూపాల ముందుకు వచ్చాయి. వర్గ సంబంధాలలో విప్లవాత్మక సోషలిస్టు పరివర్తన జరిగింది. ఉపరితలాంశాలలో విప్లవకర మార్పులు జరిగాయి. గ్రామాలకు, పట్టణాలకు మధ్య, శారీరక శ్రమ, మానసిక శ్రమకు మధ్య, స్త్రీ, పురుషులకు మధ్య, పరిశ్రమల కార్యనిర్వహణ తదితర అంశాలలో కీలకమైన మార్పులు ముందుకు వచ్చాయి. విద్య, ప్రజాస్వామీకరణ, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలలో, పితృస్వామిక ఆధిపత్యాన్ని ఎదిరించడంలో, మహిళలు-పురుషుల మధ్య అసమానతలను తొలగించడంలో, ఆరోగ్య సంరక్షణ, సంస్కృతి, సైన్య రంగాలలో "నూతన సోషలిస్టు" అంశాలు ముందుకు వచ్చాయి. సాంస్కృతిక విప్లవం లీ షావ్-చీ నేతృత్వంలోని బూర్జువా హెడ్‌క్వార్టర్స్‌ను ధ్వంసం చేసింది.

ఇదే సమయంలో పార్టీ, సైన్యంలో ఉన్నతస్థాయిలో ఉన్న పలువురు 'అతివాద అవకాశవాదులు' బహిర్గతం కావడంతో పార్టీ 9వ కాంగ్రెస్ అతివాద ధోరణులకు, ఆధిపత్యవాదానికి (కమాండిజం), పెత్తందారీతనానికీ వ్యతిరేకంగా సాంస్కృతిక విప్లవాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. 1970 సెప్టెంబర్‌లో జరిగిన 9వ సిసి 2వ ప్లీనంలో లిన్ పియావోను చైనా రిపబ్లిక్ అధ్యక్ష పదవిలో నియమించేందుకు 'అతివాదులు' చేసిన కుట్రతో పాటు చెన్ పో-టా బహిర్గతం కావడంతో పార్టీ నుంచి తొలగించారు. సైన్యంలో కీలకమైన స్థానాల నుంచి కొంత మంది అతివాదుల్ని తొలగించడంతో లిన్ పియావో ప్రభావాన్ని అరికట్టారు. ఆ తర్వాత అతివాద వాగాడంబరానికి వ్యతిరేకంగా, శృతి మించిన మావో వ్యక్తి పూజకు వ్యతిరేకంగా, వ్యక్తి పూజను ప్రోత్సహించడంలో ప్రధాన పాత్ర పోషించిన, 'జీనియస్' సిద్ధాంతాన్ని రూపొందించిన లిన్ పియావోపై పోరాటం నడిచింది. అంతిమంగా, చైనా నాయకత్వాన్ని హస్తగతం చేసుకోవాలనే తన ఆకాంక్షలు నెరవేరేందుకు ఎటువంటి అవకాశం కనపడకపోవడంతో మావోను హత్య చేసేందుకు, సైనిక తిరుగుబాటు ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు లిన్ పియావో పథకం రూపొందించాడు. ఇది బహిర్గతమైంది. దీంతో సోషల్ సామ్రాజ్యవాద సోవియట్ యూనియన్‌కు పారిపోయే ప్రయత్నంలో భాగంగా అతడు మంగోలియాలో విమాన ప్రమాదంలో మరణించాడు. దీంతో 2వ బూర్జువా హెడ్‌క్వార్టర్స్ ధ్వంసం అయింది.

ఈ విధంగా 10 సంవత్సరాల పాటు పెట్టుబడిదారీ పునరుద్ధరణ జరగకుండా నివారించడంతో పాటు మానవాళి కమ్యూనిజం వైపు సాగేందుకు సోషలిస్టు నిర్మాణానికి సంబంధించిన మహత్తర అనుభవాలను ఎన్నింటినో అందించింది.

మార్క్సిస్టు మహోపాధ్యాయులు మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ సోషలిజం



సోషలిస్టు పరివర్తన పూర్తయి సోషలిస్టు సమాజం ఏర్పడింది. అంటే చైనా నూతన ప్రజాస్వామిక రాజ్యం సోషలిస్టు రాజ్యంగా మారింది.

మావో మార్గదర్శకత్వాన సోషలిస్టు చైనాలో "స్వావలంబన" విధానం మీద ఆధారపడి "పురోగమనానికి ఒక గొప్ప ముందంజ" (గ్రేట్ లీప్ ఫార్వార్డ్), "విప్లవాన్ని అర్థం చేసుకోండి, ఉత్పత్తిని పెంపొందించండి" అనే ఉద్యమాలు నడిపారు. వ్యవసాయం, పరిశ్రమల్లో పరిశ్రమలను లీడింగ్ స్థానంలో ఉంచి రెండు కాళ్లపై నడవడం అనే విధానాన్ని అవలంబించారు. వర్గ పోరాటం, ఉత్పత్తి కోసం పోరాటం, శాస్త్రీయ ప్రయోగాల ద్వారా దేశీయ వనరులపై, దేశ ప్రజలపై ఆధారపడి పురోగమించాలనే విధానాన్ని అది ముందుకు తెచ్చింది. ఈ విధానాల వల్ల వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో విప్లవకరమైన సోషలిస్టు మార్పులు జరిగాయి. ప్రజా కమ్యూన్లు ఏర్పడినాయి. కార్మికుల, రైతుల జీవన ప్రమాణాలు చెప్పుకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నిరుద్యోగాన్ని రూపుమాపారు. అందరికీ పనిని గ్యారంటీ చేశారు. కుటుంబ సంబంధాల్లో ప్రత్యేకంగా మహిళలు-పిల్లల జీవితాల్లో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుంది. జాతుల సమస్య పరిష్కారానికి సరైన మార్క్సిస్టు-లెనినిస్టు విధానాలను అవలంబించడం వల్ల వాటి సర్వతోముఖాభివృద్ధితో పాటు సోషలిజం నిర్మాణంలో అవి క్రియాశీల పాత్ర నిర్వహించాయి. సోషలిస్టు చైనా సరైన కార్మికవర్గ విదేశాంగ విధానాన్ని అనుసరించడంతో పాటు అంతర్జాతీయ కార్మికవర్గ విప్లవ స్థావరంగా సరైన భూమిక నిర్వహించింది.

ఇదే కాలంలో అంటే 1956లో సిపిఎస్‌యూ తన 20వ కాంగ్రెస్‌లో 'సోషలిజానికి శాంతియుత పరివర్తన', 'శాంతియుత పోటీ', 'శాంతియుత సహజీవనం' పేరుతో ముందుకు తెచ్చిన విషపూరిత రివిజనిస్టు సిద్ధాంతానికి వ్యతిరేకంగా మావో నేతృత్వంలో సీపీసీ ద్వైపాక్షిక పార్టీ వేదికలలోనూ, ప్రత్యేకించి 1957లో జరిగిన 60 సోదర పార్టీల సమావేశంలో, 1960లో జరిగిన 80 సోదర పార్టీల సమావేశంలోనూ అంతర్గతంగా ఏడేళ్ల పాటు సుదీర్ఘంగా సూత్రబద్ధ, సమగ్ర పోరాటం సాగించింది. ఈ పోరాటం 1963లో బహిరంగ రూపాన్ని తీసుకుని 1964 అంతా కొనసాగింది. ఆ బహిరంగ పోరాటమే గ్రేట్ డిబేట్‌గా సుప్రసిద్ధమైంది. ఇందులో భాగంగా సీపీసీ 'ఈ కార్మికవర్గ నియంతృత్వపు చారిత్రక అనుభవం' గురించి రాసిన వ్యాఖ్యానంలో స్టాలిన్‌ను గొప్ప మార్క్సిస్టు-లెనినిస్టు, నిజమైన విప్లవకారుడుగా అభివర్ణించింది. జూన్ 14 లేఖ' అనే వ్యాఖ్యానంలో ప్రపంచంలోని మౌలిక వైరుధ్యాలు, ఎవరు మిత్రులు ఎవరు శత్రువులు, ఉద్యమ లక్ష్యాలు, ప్రపంచ సోషలిస్టు విప్లవ విజయాన్ని సాధించే మార్గాలు లాంటి అనేక సమస్యలకు సమాధానాలను ఇచ్చింది. ఈ విధంగా అది నయావలసవాదం, యుద్ధమూ, శాంతి, శాంతియుత సహజీవనం, యూగోస్లావియా సమస్య, కృశ్చేవ్ రివిజనిజం, దాని నుండి నేర్చుకోవలసిన గుణపాఠాలు మొదలైన తొమ్మిది వ్యాఖ్యానాలను వెలువరించి మార్క్సిజం-లెనినిజం శాస్త్రాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధిపరిచింది. సీపీసీ గ్రేట్ డిబేట్ ద్వారా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి సాధారణ విప్లవ పంథాను అందించి ప్రపంచ వ్యాప్తంగా

ఉన్న విప్లవకారుల సమీకరణ కేంద్రంగా తన అంతర్జాతీయ కర్తవ్యాన్ని నిర్వహించింది.

రష్యాలో రివిజనిజం తలెత్తిన కాలంలోనే చైనాలో సీపీసీలో లీ షావ్-చీ నాయకత్వంలో 'ఉత్పత్తి శక్తుల సిద్ధాంతం' క్రమంగా బలపడింది. సీపీసీ 8వ కాంగ్రెస్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శి లీషావ్-చీ రివిజనిస్టు అవగాహన అధిపత్యం వహించింది. పార్టీ కాంగ్రెస్‌లో సమర్పించిన నివేదికలో సిపిఎస్‌యూ 20వ కాంగ్రెస్ ఆమోదించిన రివిజనిస్టు తీర్మానాన్ని కీర్తించింది. దీంతో మావో విప్లవకర విధానానికీ, లీ షావ్-చీ బూర్జువా అవకాశవాద విధానానికీ అడుగడుగునా పోరాటం జరిగింది.

1956లో మావో నాయకత్వంలో సీపీసీ ప్రారంభించిన 'పురోగమనానికి గొప్ప ముందంజ' ఉద్యమాన్ని నిందిస్తూ 'దూకుడుగా ముందుకు పోవడాన్ని వ్యతిరేకించండి', 'గొప్ప ముందంజ పెటీబూర్జువా ఉన్మాదం', 'ఒక్క అంగలో కమ్యూనిజంలోకి ప్రవేశించాలనే తాపత్రయం'గా విమర్శిస్తూ ఆర్థిక రంగంలో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించిన పెంగ్ టే హుయే పంథాకు వ్యతిరేకంగా, కావో కాంగ్, జావో షు-షిల పంథాలకు వ్యతిరేకంగా కొనసాగిన ఉద్యమాలు సోషలిజాన్ని సంఘటితం చేసాయి.

1957లో 8వ కేంద్రకమిటీ 3వ ప్లీనంలో లీ షావ్-చీ, డెంగ్‌ల 'ఉత్పత్తి శక్తుల సిద్ధాంతాన్ని' మావో సవాలు చేసాడు. సోషలిస్టు సమాజంలో బూర్జువా వర్గానికీ, కార్మికవర్గానికీ మధ్య వైరుధ్యం ప్రధాన వైరుధ్యంగా ఉంటుందని పేర్కొన్నాడు. 'ఉత్పత్తి శక్తుల' సిద్ధాంతానికి అర్థం వర్గ పోరాటానికి వ్యతిరేకంగా ఆధునికీకరణకు, లాభానికి ప్రాధాన్యత నిచ్చి, భౌతిక ప్రోత్సాహకాల ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడానికి ప్రాధాన్యం ఇవ్వటమే. ఇది కార్మికవర్గ విప్లవానికి, కార్మికవర్గ నియంతృత్వానికి, సోషలిస్టు నిర్మాణానికి వ్యతిరేకంగా ఆధునిక రివిజనిస్టులు ముందుకు తెచ్చిన సిద్ధాంతం. పార్టీలో, ప్రజా ప్రభుత్వంలో ఇటువంటి మితవాద అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు అంతర్గత సిద్ధాంత పోరాటాలు జరిగాయి. అయినప్పటికీ పత్రికాముఖంగా ఈ తప్పుడు ధోరణులను సమర్థించడం, మావోను విమర్శించడం, వ్యాసాలు, నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా దాడి, సీసీలో తీసుకున్న కీలకమైన నిర్ణయాల అమలును నిలిపివేయడం లేదా పక్కదారి పట్టించడం (ఉదాహరణకు 1962 సీసీ 10వ ప్లీనంలో సాంస్కృతిక విప్లవం నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని నీరుగార్చడం) నిరంతరం కొనసాగాయి. దీంతో చైనాలో పెట్టుబడిదారీ పునరుద్ధరణ ప్రమాదాన్ని గ్రహించి మావో పలు ముఖ్యమైన రచనలు చేసి ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటానికి పునాదులను పటిష్టం చేసాడు. సీపీసీలో తీవ్రంగా కొనసాగిన అంతర్గత పోరాటం 1964 ఆఖరి నుండి ప్రజారూపం సంతరించుకుంది. మావో నాయకత్వాన కార్మికవర్గ విప్లవకారుల నాయకత్వం కింద వున్న అశేష పీడిత ప్రజానీకానికి, లీషావ్-చీ నాయకత్వం కింద పార్టీలో కీలక స్థానాలను ఆక్రమించుకున్న బూర్జువా శిబిరానికీ మధ్య బహిరంగ ప్రజా పోరాటంగా కొనసాగింది. ఇదే



మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం.

**మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం**

1966 సెప్టెంబర్ 16న కా. మావో ఆధ్వర్యంలో కార్మికవర్గ సాంస్కృతిక మహా విప్లవానికి లక్ష్యాన్ని, సిద్ధాంతాన్ని, పంథాను, సూత్రాలను, కార్యక్రమాన్ని, పద్ధతిని చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సర్క్యులర్‌గా రూపొందించింది. పార్టీలో దాగి ఉన్న పెట్టుబడిదారీ మార్గీయులపై విప్లవాన్ని ఎక్కుపెట్టాలని ఆ సర్క్యులర్ ఆదేశించింది. విప్లవాన్ని నడపడానికి ఒక కమిటీని ఎన్నుకుంది. దీనిని 'ఉపరితలంలో విప్లవం'గా చైనా కమ్యూనిస్టు పార్టీ వర్ణించింది. తద్వారా కార్మికవర్గ నాయకత్వం కింద సోషలిస్టు విప్లవాన్ని కొనసాగిస్తూ ప్రజల దృక్పథాన్ని విప్లవీకరించడం-సోషలిస్టు నిర్మాణాన్ని విజయవంతంగా కొనసాగించడం; చైనాలో కమ్యూనిజాన్ని సాధించడానికి కావలసిన పరిస్థితులను సృష్టించుకోవడం, ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని సాధ్యమైనంత త్వరగా జయప్రదం చేయడానికి, కార్మికవర్గ అంతర్జాతీయ స్థావరంగా తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, కూలదోయబడిన వర్గాలు తిరిగి తలయెత్తుతూ అధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి గల అవకాశాలను సమూలంగా నిర్మూలించి, పెట్టుబడిదారీ పునరుద్ధరణకై అవి కనే కలలను, తలపెట్టే ప్రయత్నాలను వమ్ము చేయడానికి కార్మికవర్గ నియంతృత్వ ఆధ్వర్యంలో నిరవధిక విప్లవాన్ని కొనసాగించడం-సాంస్కృతిక విప్లవ ధ్యేయాలు. రివిజనిజాన్ని అంతమొందించడం, పార్టీ నాయకత్వంలో చోటు చేసుకున్న పెట్టుబడిదారీ కేంద్రాన్ని బద్దలుకొట్టి పార్టీ నిర్మాణంలో పెట్టుబడిదారీ మార్గీయులు స్వాధీనపరుచుకున్న నాయకత్వ స్థానాలను ప్రజాబలాన్ని ప్రయోగించి తిరిగి హస్తగతం చేసుకోవడం దాని తక్షణ కర్తవ్యం.

మూడు సంవత్సరాల్లో సాంస్కృతిక విప్లవం తన తక్షణ కర్తవ్యాన్ని జయప్రదం చేయగలిగింది. మావో నాయకత్వంలో జయప్రదమైన ఆ విప్లవానికి జేజేలు పలుకుతూ, విప్లవ ఫలితాలను సంఘటితపరచి, కమ్యూనిస్టు సమాజ నిర్మాణం వైపు పురోగమించే లక్ష్యంతో 1969లో చైనా కమ్యూనిస్టు పార్టీ 9వ కాంగ్రెసు దిగ్విజయంగా ముగిసింది. మావో నాయకత్వాన సాగిన మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం ద్వారా ప్రపంచ విప్లవకర కార్మికవర్గానికి ఈ కింది గొప్ప అనుభవం లభించింది.

"సోషలిస్టు సమాజం గణనీయంగా, చారిత్రకంగా చాలా దీర్ఘకాలం తీసుకుంటుంది. ఈ దీర్ఘకాల సోషలిస్టు చారిత్రక దశ అంతటిలోనూ వర్గాలు, వర్గవైరుధ్యాలు, వర్గపోరాటం, పెట్టుబడిదారీ పంథాకు, సోషలిస్టు పంథాకు మధ్య ఘర్షణ, పెట్టుబడిదారీ పునరుద్ధరణ ప్రమాదం వుంటుంది. ఇంకా మిగిలి వుండే ఈ పోరాటం యొక్క సంక్లిష్ట స్వభావాన్ని మనం తప్పనిసరిగా గుర్తించాలి. మనం నిరంతరం అప్రమత్తంగా వుండాలి. సోషలిస్టు ప్రచారాన్ని తప్పక చేపట్టాలి. మనం స్పష్టంగా అర్థం చేసుకొని, ఈ వర్గ వైరుధ్యాలను, పోరాటాలను పరిష్కరించాలి. లేకపోతే మనలాంటి సోషలిస్టు సమాజం ఏదైనా గానీ తిరోగమించవచ్చు.

సమిష్టి నాయకత్వంలో చురుకైన పాత్ర వహించాలి. కమిటీని ఒక సమర్ధవంతమైన శక్తిగా చేయడానికి దోహదపడాలి. "కార్యదర్శి అంతా నిర్ణయిస్తారు, సభ్యులు దాని ప్రకారం చేయాల"న్న ఆధారపడే మనస్తత్వాన్ని మనం వ్యతిరేకించాలి. మనకు అప్పజెప్పిన పనిని ధైర్యంగా చేపట్టలేని ధోరణినీ, అలాగే తమ పనిలో మాత్రమే ఆసక్తి చూపి, ఇతరుల పనిని చర్చిస్తున్నప్పుడు తనకు సంబంధం లేనట్టుగా ఉండే ప్రతికూల వైఖరిని కూడా మనం ఎదిరించాలి.

పార్టీ కమిటీ తీర్మానాలను అమలు చేసే సమయం వస్తే, ప్రతి సభ్యునికీ పని బాధ్యతలు అప్పజెప్పిన తర్వాత కార్యదర్శి-"దళ నాయకుడి"గా పార్టీ కమిటీ నిర్ణయ సూత్రాల పునాదిగా పనిని నడిపించాలి. తన స్వంత అభిప్రాయాన్ని రుద్దరాదు. కమిటీ తీర్మానాలను అమలు చేసేటప్పుడు వివిధ పనుల బాధ్యతను తీసుకున్న సభ్యులు కార్యదర్శి పర్యవేక్షణకూ, అదుపుకూ, నాయకత్వానికి లోబడి ఉండాలి. ముఖ్యమైన విషయమేదైనా జరిగినప్పుడు, లేక తమ పనిలో నూతన సమస్యలు ముందుకు వచ్చినప్పుడు సభ్యులు తమంతట తాము దానితో వ్యవహరించకుండా కార్యదర్శితో చర్చించి అతని ఆదేశాలు కోరాలి. రోజువారీ పనిలో కార్యదర్శికీ, ఇతర పార్టీ కమిటీ సభ్యులకూ తీవ్రమైన భేదాభిప్రాయాలు తలెత్తినప్పుడు, లేదా ఒక ముఖ్యమైన సమస్య వచ్చినప్పుడు కమిటీ సమావేశమై చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలి. కార్యదర్శిగానీ, కమిటీ సభ్యులు గానీ విడిగా నిర్ణయం తీసుకోలేరు.

సమిష్టి నాయకత్వాన్ని వ్యక్తిగత బాధ్యతతో జోడించే వ్యవస్థను అమలు చేసేందుకు పాత, కొత్త కేడర్ల మధ్య సంబంధాన్ని, అలాగే ఉత్పత్తిలో పాల్గొనే కమిటీ సభ్యులకూ, దాని నుంచి తొలగింపుకు గురైన వారికీ మధ్య సంబంధాన్ని సరిగా పరిష్కరించడం అవసరం. పాత, కొత్త కేడర్లు "పరస్పరం గౌరవించుకోవాలి, పరస్పరం నేర్చుకోవాలి. ఒకరి బలమైన అంశాల నుంచి మరొకరు నేర్చుకోవడం ద్వారా తమ లోపాలను అధిగమించాలి. తద్వారా ఉమ్మడి ఆశయం కోసం ఐక్యమై ఒంటెత్తు పోకడ ధోరణులకు వ్యతిరేకంగా జాగ్రత్త పడాలి." ఉత్పత్తిలో పాలుపంచుకోని కమిటీ సభ్యులు అందులో ఉన్న వారిని గౌరవించాలి. "సమాచారాన్ని పరస్పరం అందించుకోవడం"లో చొరవ చేయాలి. కొద్ది మందినే సంప్రదించడంతో సంతృప్తిపడి ఊరుకోకూడదు. ఉత్పత్తిలో ఇంకా పాలు పంచుకుంటూ ఉన్న సభ్యులను కమిటీకి 'రెండో స్థానంలో ఉన్న అనుబంధం'గా చూడరాదు. ఇక ఉత్పత్తిలో ఉండిపోయిన పార్టీ కమిటీ సభ్యులు మొత్తంగా పనితో ముడిపడి ఉండాలి. ప్రజల అభిప్రాయాలను చురుకుగా ప్రతిబింబించాలి. కేవలం తమ రంగంతో పనితో సంతృప్తిపడరాదు. స్థూలంగా చెప్పాలంటే, పాత-కొత్త కేడర్‌లూ, ఉత్పత్తిలో ఉన్నవారూ, దానికి బయట ఉన్నవారూ ఒకరి పట్ల మరొకరు వినమ్రంగా నిశితంగా ఉంటూ, పరస్పరం నేర్చుకుంటూ. తాడులో నార మాదిరిగా ఐక్యంగా ఉండాలి. తద్వారా వారు చైర్మన్ మావో విప్లవ పంథాను కలిసికట్టుగా అమలు చేయగలగడమే గాక పార్టీ సభ్యులనూ, ప్రజలనూ విప్లవంలోను నిర్మాణంలోనూ మరిన్ని గొప్ప విజయాల వైపుగా నడిపించగలుగుతారు.

***



సైనిక బ్లాకులలో చైనా సామ్రాజ్యవాదుల పట్టు పెరుగుతున్నది. దీంతో పాటు చైనా రాజకీయంగా, సైనికంగా కూడా ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఎదిగింది. నేడు చైనా ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక బడ్జెట్ కలిగి ఉంది. అది ప్రపంచంలోనే 5వ అతి పెద్ద అణుశక్తి దేశంగా తయారైంది. ప్రపంచ ఆయుధాల మార్కెట్‌లో చైనా గుత్త సంస్థలు 5వ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. చైనా మూడో అతి పెద్ద ఆయుధాల ఎగుమతిదారుగా ఉన్నది. దాని డ్రోన్ కార్యక్రమం చాలా ఆధునికమైనది.

చైనా అమెరికా సామ్రాజ్యవాదంతో పోటీ పడుతున్నది. అది అనేక దేశాలలో సైనికంగా అనేక రకాలుగా జోక్యం చేసుకుంటున్నది. అనేక దేశాల అంతర్యుద్ధాలలో, ప్రజల తిరుగుబాట్లలో, జాతి విముక్తి పోరాటాలను, విప్లవ పోరాటాలను అణచివేయడంలో దళారీ స్థానిక ప్రభుత్వాలకు అది చురుకైన మద్దతు అందిస్తున్నది. చాద్ దేశంలో చైనా సామ్రాజ్యవాదులకు అనుకూలంగా లేని ప్రభుత్వాన్ని కూలదోసి, అనుకూల ప్రభుత్వాన్ని ఏర్పరచింది. పాకిస్తాన్ (బలూచిస్తాన్ ప్రాంతం)లోని గ్వాదర్ ఓడరేవులో, హిందూ మహా సముద్రంలోని జిబూతీ మిలటరీ లాజిస్టిక్స్ బేస్‌లలో అది ఇప్పటికే మోహరించిన 20 వేల నావికా సైన్యాన్ని ఒక లక్ష సంఖ్యకు పెంచాలని నిర్ణయించింది. సూడాన్, అల్జీరియా, నైజీరియా, ఈజిప్ట్‌లతో సహా కనీసం ఆరు ఆఫ్రికా దేశాలతో చైనాకు సైనిక కూటములు ఉన్నాయి. నేడు ప్రపంచ సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థలో, సామ్రాజ్యవాదుల మధ్య ప్రపంచ పునర్విభజనలో, నయావలస దోపిడీ రూపాలలో చైనా సోషల్-సామ్రాజ్యవాద భూమిక రోజు రోజుకూ పెరుగుతూ నూతన పరిణామాలకు దారితీస్తున్నది. ఈ పరిణామాలు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ నిర్వచించిన సామ్రాజ్యవాద సాధారణ, మౌలిక లక్షణాలను కలిగి ఉన్నాయనీ, చైనా 2014 నుంచి సోషల్-సామ్రాజ్యవాద దేశంగా మారిందని మన పార్టీ 2017లో ప్రకటించింది.

రష్యన్ అక్టోబర్ విప్లవం ద్వారా మార్క్సిస్టు-లెనినిస్టు వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కామ్రేడ్ మావో కార్మికవర్గ విజ్ఞాన శాస్త్రం-మార్క్సిజంలోని మూడు అంతర్భాగాలకు గణనీయమైన చేర్పులు చేసి దాని అభివృద్ధిలో మూడవ గొప్ప గెంతును తీసుకువచ్చాడు. చైనా విప్లవం మరియు ప్రపంచ కార్మికవర్గ విప్లవాల నిర్దిష్ట ఆచరణకు మార్క్సిజం-లెనినిజం మౌలిక సూత్రాలను అన్వయించి సరైన పంథాను రూపొందించడం ద్వారానూ, సీపీసీలో తాత్విక రంగాన పలు అంతర్గత పోరాటాలకు, ప్రత్యేకించి మూడు ప్రధాన పోరాటాలలో మితవాద, 'అతివాద' అవకాశవాదానికి వ్యతిరేకంగా, సోవియట్ ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా దృఢ సంకల్పంతో పోరాటం సాగించే క్రమంలో ప్రపంచ సోషలిస్టు విప్లవ పురోగమనానికి అవసరమైన శాస్త్రీయమైన సూత్రీకరణలు చేయడం ద్వారానూ ఆయన ఈ గెంతును సాధించగలిగాడు. తద్వారా

మార్క్సిజం-లెనినిజాన్ని ఆయన పరిరక్షించాడు, సుసంపన్నం చేసాడు. జ్ఞాన సిద్ధాంతం గురించి, వైరుధ్యాల గురించి, ఉత్పత్తి శక్తులు-ఉత్పత్తి సంబంధాలు, సిద్ధాంతం-ఆచరణ, ఆర్థిక పునాది-ఉపరితలం, పదార్థం-చైతన్యం మొదలైన అంశాల గురించి గతితార్కిక అవగాహనను గుణాత్మకంగా అభివృద్ధి చేసాడు.

మార్క్సిజం-లెనినిజం విప్లవంలో మౌలిక సమస్య రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం అని చెబుతుంది. విప్లవంలో కేంద్ర కర్తవ్యం, ఉన్నత రూపం సాయుధ శక్తి ద్వారా రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం. మావో ఈ మార్క్సిస్టు విశ్వజనీన సత్యాన్ని చైనా విప్లవ నిర్దిష్ట ఆచరణకు జోడించారు. పలు తప్పుడు మితవాద, 'అతివాద' అవకాశవాద పంథాలకు వ్యతిరేకంగా పోరాడడం ద్వారా సరైన పంథాను రూపొందించారు. బలహీన, చిన్న శక్తిగా ఉన్నదాన్ని బలమైన కమ్యూనిస్టు పార్టీగా అభివృద్ధి చేసారు. ఎంతో సుదీర్ఘమైన, తీవ్రమైన, కష్టభరితమైన, సంక్లిష్టమైన, మలుపులు, మెలికలతో కూడిన మార్గాలలో విప్లవ పోరాటాల్లో, విప్లవ యుద్ధాలలో ప్రజలకు నాయకత్వం వహించారు. పలు ఓటముల నుంచి విజయం వైపుగా పురోమింపజేసారు. చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రస్తుత పరిస్థితులలో వలస, అర్థవలస దేశాలలోని విప్లవాల రాజకీయ వ్యూహం నూతన ప్రజాస్వామిక విప్లవం అని, మిలటరీ వ్యూహం లేదా పంథాగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధం అని రుజువు చేసాడు. విప్లవ సైనిక శాస్త్రాన్ని అభివృద్ధి చేసాడు.

ఆయన మూడు అద్భుత ఆయుధాలైన పార్టీ, ప్రజాసైన్యం, విప్లవకర ఐక్యసంఘటనల ప్రాముఖ్యతను, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్ర ప్రాముఖ్యతను చెబుతూ నిర్మాణ పంథా, వర్గపంథాను, ప్రజాపంథాను అభివృద్ధి చేసాడు. సామ్రాజ్యవాద యుగంలో జాతుల సమస్యపై, మహిళా సమస్యపై కార్మికవర్గ దృక్పథాన్ని అభివృద్ధి చేసాడు. కళలు, సంస్కృతికి సంబంధించి మార్క్సిస్టు దృక్పథాన్ని నూతన స్థాయికి తీసుకుపోయాడు. చైనాలో సోషలిస్టు నిర్మాణానికి ప్రత్యక్షంగా నేతృత్వం వహిస్తూ సోషలిస్టు రాజకీయ అర్థశాస్త్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసాడు. చైనాలో సోషలిజం విజయం సాధించినప్పటికీ ఓడిపోయిన వర్గం ఇప్పటికీ ఉన్నదనీ, అది తప్పనిసరిగా సోషలిజాన్ని సవాలు చేస్తుందనీ, కనుక దీన్ని అనేక దశాబ్దాల వరకూ ఆఖరి విజయంగా చెప్పలేమనీ, మనం జాగరూకతను కోల్పోకూడదని అన్నాడు. సాంస్కృతిక విప్లవం ద్వారా పెట్టుబడిదారీ పునరుద్ధరణను నివారించడం కోసం, సోషలిస్టు వ్యవస్థను, కార్మికవర్గ నియంతృత్వాన్ని దృఢతరం చేసి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం దిశగా పురోమించే లక్ష్యంతో విప్లవాన్ని కొనసాగించే సిద్ధాంతాన్ని అభివృద్ధిపరిచాడు. 'తత్వశాస్త్రం మాయాజాలం కాదు' అనే నినాదాన్నిచ్చి తత్వశాస్త్రాన్ని ప్రజల చేతిలో ఆయుధంగా మలిచాడు. వీటన్నింటి ద్వారా



సమావేశాలు నిర్వహించలేనంత తీరిక లేకుండా ఉన్నామన్న సాకుతో పార్టీ కమిటీ సమావేశాలలో సమిష్టి చర్చ బదులుగా తక్కువ మంది సభ్యులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని చూస్తారు. మరి కొన్ని యూనిట్లలో పార్టీ నిర్మాణాలు, పార్టీ కమిటీ సమావేశాలలో చర్చించాల్సిన సమస్యలను అనేక రంగాల "సంయుక్త మహాసభల"లో చర్చకు ఆహ్వానిస్తారు. ఇలా పార్టీ నిర్మాణాలకూ, ఇతర సంస్థలకూ ఉండే సంబంధాన్ని అంటే నడిపించే, నడిచే సంబంధాన్ని కలిపి వేస్తారు. ఈ రకమైన పద్ధతులు సమిష్టి పార్టీ నాయకత్వ సూత్రానికి విరుద్ధమైనవి. వీటిని పూర్తిగా సరిదిద్దాలి. చర్చ వివరంగా జరగడం కోసం ప్రతి పార్టీ కమిటీ సమావేశానికి జాగ్రత్తగా సన్నాహాలు చేయాలి. విభిన్న అభిప్రాయాలు ఉంటే, వాటిని ముందు పెట్టి లోతుగా చర్చించిన తర్వాతనే ఒక నిర్ణయం తీసుకోవాలి. ఒక సమస్య స్పష్టంగా లేక దాన్ని అక్కడికక్కడే పరిష్కరించలేనప్పుడు మనం త్వరపడి నిర్ధారణలకు రాకూడదు. అధ్యయనం చేసి పరిశోధించి, పరిస్థితి స్పష్టమై ఉమ్మడి అభిప్రాయానికి వచ్చే వరకూ నిర్ణయం తీసుకోరాదు.

సమిష్టి నాయకత్వాన్ని వ్యక్తిగత బాధ్యతతో జోడించే వ్యవస్థను అమలు చేసేందుకు కార్యదర్శికి, కమిటీ సభ్యులకూ మధ్య, వ్యక్తికి సమిష్టికీ మధ్య సంబంధాలను కూడా సరిగా పరిష్కరించడం అవసరం. కార్యదర్శీ, కమిటీలో ఇతర సభ్యులు కూడా సమిష్టి నాయకత్వ దృష్టితో ఆలోచించాలి. కార్యదర్శి అంతటినీ తనంతట తానే పరిష్కరించకూడదు. అలాగే మరెవరో విషయాలు చూసుకుంటారని కమిటీ సభ్యులు ఎదురు చూడకూడదు-ప్రతి ఒక్కరూ సమిష్టి నాయకత్వం కిందకు రావాలి. కార్యదర్శికీ, కమిటీ సభ్యులకూ మధ్య సంబంధం, మైనారిటీకీ మెజారిటీకి మధ్య ఉన్నటువంటి సంబంధం లాంటిది. పార్టీ కమిటీ సమావేశాలలో కార్యదర్శి తన్ను తాను ఇతరులతో సమాన స్థాయిగా భావించాలి. తన అభిప్రాయాలు చెబుతూ ఇతరులతో సమానంగా సమస్యలను చర్చించాలి; తన్ను తాను కమిటీ కంటే ఎక్కువగా భావించరాదు, తన ఇష్టం వచ్చినట్లుగా సమస్యలతో వ్యవహరించకూడదు. కార్యదర్శి ఒక "దళ నాయకుడి"గా "దళ" సభ్యులను యుద్ధంలో నడిపించాలి. సమావేశాల సన్నాహం, ఏర్పాటు, నిర్వహణలలో కేంద్ర పాత్ర వహించాలి. సభ్యులు తమ సమస్యలను ప్రజాస్వామికంగా చర్చించేందుకు, అందరూ అభిప్రాయాలు చెప్పిన తర్వాత నిర్ధారణకు వచ్చేందుకూ మొదలయిన వాటికి ప్రోత్సహించాలి. అందుకని ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఇవ్వాలి. తన్ను తాను గుత్తాధిపత్యంగా భావించుకోరాదు. భిన్నాభిప్రాయాలన్నింటినీ వినాలి. వినమ్రంగా, నిశితంగా ఉంటూ ఇతరులను తనతో సమానులుగా చూడాలి. తన స్వంత "దళ సభ్యుల"లో నిర్మాణ, ప్రచార పని చేయగలగాలి. మార్క్సిజం-లెనినిజం-మావో సే టుంగ్ ఆలోచనా విధానం, పార్టీ పంథా, దృక్పథం, రాజకీయ సూత్రాల పునాదిగా వారి ఆలోచనను ఐక్యం చేయాలి. అంతిమంగా, తన పనిలో ఏమైనా లోపాలు ఉంటే, తాను తప్పులు చేస్తే, తానే ముందుకు వచ్చి బాధ్యత తీసుకోవాలి. కమిటీ సభ్యులందరూ, పాత కేడర్ అయినా నూతన కేడర్ అయినా పార్టీ కమిటీని బలమైన, మిలిటెంటు సమిష్టి కమిటీగా చేయడానికి కృషి చేయాలి. వారంతా సమస్త పనిలోనూ బాధ్యత తీసుకోవాలి.

చేసే నిర్మాణాలు. అయితే పార్టీ నాయకత్వం ఒక సమిష్టి నాయకత్వం. అది కొందరు వ్యక్తుల ఏకపక్ష నిర్ణయాల నుంచి రాదు. సమిష్టి నాయకత్వ పద్ధతిని చైతన్యవంతంగా అమలు చేయడం ద్వారా మాత్రమే మనం పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సరిగ్గా ఆచరణలో పెట్టగలుగుతాం. పార్టీ కమిటీలు అన్ని కర్తవ్యాలనూ సరిగ్గా అమలు చేయగల నాయకత్వ కేంద్రకంగా తమ పాత్రను పూర్తిగా నిర్వహించగలుగుతాయి. సాధారణంగా చెప్పాలంటే ఒక వ్యక్తి ఒక సమస్య గురించి ఎంత గొప్పగా ఆలోచించి, విశ్లేషించినప్పటికీ దానికి ఒక పరిమితి ఉంటుంది. అందువల్ల ఒక వ్యక్తే ముఖ్యమైన అంశాల మీద నిర్ణయాలు చేసినప్పుడు అవి స్వీయాత్మకంగా, ఏకపక్షంగా లేకుండా ఉండడం సాధ్యం కాదు. మనం సమిష్టి నాయకత్వాన్ని ఆచరించినప్పుడు మాత్రమే, పార్టీ కమిటీ సభ్యులు అన్ని విషయాల్లో పార్టీ సభ్యుల, ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించినప్పుడు మాత్రమే, వారు విషయాలను ప్రతి ఒక్క దృష్టికోణం నుంచి లోతుగా అధ్యయనం చేసి చర్చిస్తే మాత్రమే సరైన భావాలకు రాగలిగేలా, భౌతిక వాస్తవికతకు అనుగుణమైన నిర్ణయాలు తీసుకోగలిగేలా మనం ప్రజల తెలివితేటలను కేంద్రీకరించగలుగుతాం, తప్పు జరిగే అవకాశాన్ని నివారించగలుగుతాం లేదా తగ్గించగలుగుతాం. అలాగే పార్టీ నిర్మాణాలలోని నాయకత్వ సభ్యులు ఒకరి నుంచి మరొకరు నేర్చుకుంటూ కలిసి ముందుకు సాగడానికి ఇది తోడ్పడుతుంది.

సమిష్టి నాయకత్వాన్ని వ్యక్తిగత బాధ్యతతో కూడా జోడించాలి. సమిష్టి నాయకత్వానికి కట్టుబడి ఉండడం అంటే వ్యక్తి పాత్రను నిరాకరించడం కాదు. పైగా సమిష్టి నాయకత్వం కింద వ్యక్తులు తమ పాత్రను పూర్తిగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత బాధ్యతా వ్యవస్థను ఆచరించడం, వ్యక్తుల పాత్రను పూర్తిగా ఆచరణలోకి తీసుకు రావడం వల్ల వ్యక్తుల పాత్ర నిర్దిష్టమై సమిష్టి నాయకత్వ అమలుకు హామీ ఏర్పడుతుంది. యూనిట్ స్థాయిలో మాదిరిగానే ప్రాంతీయ స్థాయిలో పార్టీయే అన్నింటికీ నాయకత్వం వహిస్తుంది. దానికి అపారమైన పని ఉంది. పార్టీ నిర్మాణాలు చర్చించి, సమిష్టిగా పరిష్కరించిన అంశాలను వ్యక్తుల బాధ్యతగా విభజించకపోతే, పనికి ఎవరూ బాధ్యత వహించని పరిస్థితిలో పడతాం. పార్టీ నాయకత్వం వహించడం అసాధ్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

అందుకనే, "సమిష్టి నాయకత్వాన్ని గానీ, వ్యక్తిగత బాధ్యతను గానీ - ఒకదాన్ని నిర్లక్ష్యం చేసి మరోదాన్ని అతిగా నొక్కి చెప్పకుండా మనం జాగ్రత్త వహించాలి." ముఖ్యమైన అంశాలు వ్యక్తిగత పునాది మీద నిర్ణయించకుండా చూసుకోవడం మాత్రమే కాక బాధ్యతను విస్మరించే ధోరణినీ, ప్రతిఒక్క దాన్నీ-పెద్ద విషయాలనూ, చిన్న విషయాలనూ-సమావేశాల్లో చర్చించే ధోరణిని కూడా మనం వ్యతిరేకించాలి. ఇతర హానికరమైన ఆచరణలను కూడా వ్యతిరేకించాలి. సమిష్టి నాయకత్వం, వ్యక్తిగత బాధ్యతల జోడింపును ఆచరించేందుకు పార్టీ కమిటీ వ్యవస్థను పటిష్టం చేయాలి. ఛైర్మన్ మావో ఇలా అన్నాడు: "సమిష్టి నాయకత్వానికి హామీ ఇచ్చేదీ, పార్టీ వ్యవహారాల్లో ఏ ఒక్క వ్యక్తి గుత్తాధిపత్యం ఉండకుండా నివారించే ఒక ముఖ్యమైన పార్టీ సంస్థయే పార్టీ కమిటీ వ్యవస్థ." కొన్ని యూనిట్లలో పార్టీ నిర్మాణాల నాయకత్వ సభ్యులు తాము



మార్క్సిజం పిడివాదం కాదని ఆచరణకు మార్గదర్శి అని మరోసారి నిరూపించాడు.

విప్లవంలో ఆటుపోట్లు సహజమని అయితే అంతిమ విజయం ప్రజలదేననీ చైనా విప్లవ విజయం స్పష్టం చేసింది. ఇవాళ విప్లవ కమ్యూనిస్టులుగా మనం నాటి చైనాను ఎత్తిపట్టాలి, నేటి చైనాను ఖండించాలి. రివిజనిస్టు చైనా సోషల్-సామ్రాజ్యవాద వర్గ స్వభావాన్ని బహిర్గతం చేయడం, అది పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం లాగానే అనివార్యంగా పతనమవుతుందనే చారిత్రక సూత్రాన్ని ఎత్తిచూపడం, సామ్రాజ్యవాదాన్నీ, అన్ని రకాల రివిజనిజాన్నీ, అభివృద్ధి నిరోధకులనూ ఈ భూమండలం నుంచి నిర్మూలించే లక్ష్యంతో ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని పురోగమింపజేయడం నేడు ప్రపంచ కార్మికవర్గం తక్షణ కర్తవ్యమని చాటిచెప్పాలి. అంతర్జాతీయ పరిస్థితులు ఇందుకు ఎంతో అనుకూలంగా ఉన్నాయి.

చైనా విప్లవం అందించిన ప్రేరణతో భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య సమాజంలో, విప్లవోద్యమంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణ్యంగా తగిన ఎత్తుగడలను అభివృద్ధి చేసుకోవాలి. కానీ విప్లవోద్యమానికి దూరంగా గదిలో కూర్చున్న పిడికెడు మంది వ్యక్తులు కమ్యూనిస్టు పార్టీ కోసం సరైన దృఢమైన ఎత్తుగడల్ని రూపొందించలేరు. తీవ్ర వర్గ పోరాటాలలో, ప్రజా యుద్ధంలో-ప్రజా పోరాటాలలో పాల్గొనే క్రమంలో, పలు తప్పుడు సంస్కరణవాద, ఆర్థికవాద, మితవాద-అవకాశవాద రివిజనిస్టు, పోస్టుమోడర్నిస్ట్ ధోరణులకు వ్యతిరేకంగా నిశితమైన సైద్ధాంతిక, రాజకీయ పోరాటాలు సాగించడం ద్వారా మాత్రమే అవి రూపొందుతాయి. అంటే అవి ఆచరణాయుత అనుభవం ద్వారానే, వర్గశక్తుల గురించి సరైన అంచనాతోనే సరైన, దృఢమైన పోరాట ఎత్తుగడలు రూపొందుతాయి. ఇందుకోసం అన్ని సమయాల్లో సమాజంలోని పరిస్థితులను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేరుగా పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఇదే సిద్ధాంతాన్ని ఆచరణలో జోడించే మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టు శైలి, వాస్తవాల నుండి సత్యాలను రాబట్టే శైలి. అప్పుడే విప్లవ విజయానికి హామీ వుంటుంది. ఈ చైనా విప్లవ 70వ వార్షికోత్సవాల సందర్భంగా చైనా విప్లవ వారసులుగా, కార్మికవర్గ అగ్రగామిగా మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగులో కార్మికవర్గ నాయకత్వంలో కార్మిక-కర్షక మైత్రి పునాదిగా భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా బలమైన భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాలను నిర్మించండి! దేశంలో పెచ్చరిల్లుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని ఓడించే లక్ష్యంతో మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలు తదితర పీడిత సెక్షన్లను, కశ్మీర్, ఈశాన్య జాతులను పెద్దెత్తున సమీకరిస్తూ విశాల, మిలిటెంటు ప్రజా ఉద్యమాలను, ప్రతిఘటనా పోరాటాలను నిర్మించండి! దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో వ్యూహాత్మక

ప్రాంతాలలో గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం-విస్తృతం చేస్తూ, అలలు అలలుగా ప్రాంతాల వారీగా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోండి! భారత ప్రజల మూపులపై ఎక్కితొక్కుతున్న మూడు మహా పర్వతాలను - సామ్రాజ్యవాదం, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాలను కూలదోసి దేశంలో పీడిత వర్గాల, పీడిత సెక్షన్ల, పీడిత జాతుల ఐక్యసంఘటనగా నూతన ప్రజాస్వామిక వ్యవస్థ స్థాపనకై నడుం బిగించండి! అంతిమంగా ప్రపంచంలో సోషలిజాన్ని-కమ్యూనిజాన్ని స్థాపిస్తామని ప్రతినబూనండి!

- ☆ **చైనా నూతన ప్రజాస్వామిక విప్లవ 70వ వార్షికోత్సవాలకు జేజేలు!**
- ☆ **రకరకాల రివిజనిజం నశించాలి!**
- ☆ **చైనా సోషల్ సామ్రాజ్యవాదం నశించాలి!**
- ☆ **చైనా మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం వర్ధిల్లాలి.!**
- ☆ **మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిలాలి!**
- ☆ **ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి!**

***

“చైనాలో యాజమాన్య వ్యవస్థకు సంబంధించి సోషలిస్టు పరివర్తన ప్రధానంగా పూర్తయినప్పటికీ, మునుపటి విప్లవ కాలాల లక్షణమైన ప్రజల భారీ స్థాయి కల్లోలపూరిత వర్గ పోరాటాలు చాలా వరకు ముగిసినప్పటికీ, కూలదోయబడ్డ భూస్వామ్య, దళారీ వర్గాల అవశేషాలు ఇంకా ఉన్నాయి, బూర్జువా వర్గం ఇంకా ఉన్నది, పెటీ బూర్జువా వర్గాన్ని మలిచే పని ఇంకా ఇప్పుడే ప్రారంభం అయింది. వర్గ పోరాటం ఎంత మాత్రం ముగియలేదు. కార్మికవర్గానికి బూర్జువా వర్గానికీ మధ్య వర్గపోరాటం, విభిన్న రాజకీయ శక్తుల మధ్య వర్గ పోరాటం, భావజాలరంగంలో కార్మికవర్గానికి బూర్జువా వర్గానికీ మధ్య వర్గ పోరాటం సుదీర్ఘంగా కొనసాగుతుంది, ఒక్కోసారి చాలా తీవ్రతరం అవుతుంది. కార్మికవర్గం ప్రపంచాన్ని తమకు అనుగుణంగా మార్చాలని చూస్తుంది, అలాగే బూర్జువా వర్గం కూడా చూస్తుంది. ఈ రకంగా చూసుకున్నప్పుడు సోషలిజమా పెట్టుబడిదారీ విధానమా ఏది గెలుస్తుందన్నది ఇంకా నిజంగా పరిష్కారం కాలేదు”. - మావో



## సమిష్టి నాయకత్వానికీ వ్యక్తిగత బాధ్యతకూ మధ్య సంబంధాన్ని సరిగా పరిష్కరించండి

*(కేంద్రీకృత ప్రజాస్వామ్యం మన పార్టీ నిర్మాణ సూత్రం. కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో వివిధ స్థాయిల్లోని పార్టీ కమిటీల్లో వ్యక్తికీ, సమిష్టికీ మధ్య సంబంధాల పట్ల సరిగా వ్యవహరించడం ఒక ముఖ్యమైన సమస్య. ఇది పార్టీలో సమిష్టి నాయకత్వాన్ని కొనసాగించడంలో ముఖ్యమైన గ్యారంటీ కూడా. ఈ విధమైన సైద్ధాంతిక అవగాహన పెంపొందించుకోవడం కోసం 'చైనా కమ్యూనిస్టు పార్టీ మౌలిక అవగాహన' అనే పుస్తకం నుండి ఇస్తున్న ఈ వ్యాసాన్ని సమగ్రంగా చదవాల్సిందిగా కోరుతున్నాం. ఈ పుస్తకాన్ని షాంఘైలో పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ 1974లో చైనా భాషలో ప్రచురించింది. కెనడా దేశం టోరోంటోలో నార్మన్ బెతూన్ ఇన్‌స్టిట్యూట్ 1976 నాటి ఫ్రెంచి భాష నుంచి ఇంగ్లీషు అనువాదం చేసి 1978లో ప్రచురించింది. దీని తెలుగు అనువాదం 2015 జులైలో విరసం ప్రచురణగా వెలువడింది. ఈ వ్యాసం పుస్తకంలో 74-77 పేజీలలో ఉన్నది - సంపాదక మండలి).*

కేంద్రీకృత ప్రజాస్వామ్యం పార్టీలో ముందుకు వచ్చే ఒక ముఖ్యమైన ప్రశ్న, సమిష్టి నాయకత్వాన్ని వ్యక్తిగత బాధ్యతతో జోడించడం. ఇది పార్టీ నాయకత్వ పద్ధతులలో ప్రజాపంథా యొక్క ఆచరణాత్మక అన్వయం.

సమిష్టి నాయకత్వాన్ని వ్యక్తిగత బాధ్యతతో జోడించడం అంటే అర్థం ఏమిటి? ఛైర్మన్ మావో ఇలా అన్నాడు: “అన్ని ముఖ్యమైన సమస్యలనూ (అంటే అప్రధానమైనవీ, చిన్నవీ, సమావేశాలలో చర్చ తర్వాత అప్పటికే నిర్ణయమై అమలుచేయడం మాత్రమే మిగిలినవీ కాదు) చర్చ కోసం కమిటీకి సమర్పించాలి. ఉన్న కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను పూర్తిగా వ్యక్తీకరించాలి. ఖచ్చితమైన నిర్ణయాలకు రావాలి. ఆ తర్వాత సంబంధిత సభ్యులు వాటిని అమలు చేయాలి.”

ఈ వ్యవస్థను అన్వయించాల్సిన సూత్రాల పైన ఛైర్మన్ మావో వెలుగు ప్రసరింపజేశాడు - “ముఖ్యమైన అధికారాలను కేంద్రీకరించాం. తక్కువ ముఖ్యమైన వాటిని విస్తరించాం. పార్టీ కమిటీ నిర్ణయాలు అన్ని రంగాలలోనూ అమలు చేశాం. అమలు చేసే వాళ్లే నిర్ణయించేవారు కూడా అయినప్పుడు మనం సూత్రాన్ని విడిచిపెట్టం. పనిని అదుపు చేసే బాధ్యత పార్టీ కమిటీది.” సమిష్టి నాయకత్వాన్ని వ్యక్తిగత బాధ్యతతో ఎలా జోడించాలో ఈ ఆదేశం స్పష్టంగా చెబుతుంది. ఈ రెండింటి మధ్య ఉండే సంబంధం పట్ల ఎలా సరిగా వ్యవహరించాలో తెలియజేస్తుంది.

సమిష్టి నాయకత్వాన్ని పటిష్టం చేయడం అనేది పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడానికి ఒక ముఖ్యమైన ముందు షరతు; అది పార్టీ కేంద్రీకృత నాయకత్వాన్ని స్థిరపరిచే ముఖ్యమైన గ్యారంటీ కూడా. అన్ని స్థాయి పార్టీ కమిటీలూ కేంద్రీకృత నాయకత్వాన్ని అమలు

## చరిత్ర అభివృద్ధి సరళరేఖలో సాగుతుందన్న అధిభౌతిక దృష్టికోణాన్ని అధిగమించండి

చరిత్ర శంఖావర్తంగా సాగే క్రమంలో అభివృద్ధి చెందుతుందన్న దృష్టికోణం నుంచి విప్లవ పోరాట పరిస్థితిని పరిశీలించి, విశ్లేషించడం కోసం చరిత్ర సూటైన మార్గంలో సాగుతూ అభివృద్ధి చెందుతుందన్న అధిభౌతిక దృష్టికోణాన్ని విడనాడడం అవసరం. లెనిన్ ఇలా పేర్కొన్నాడు – 'మానవ జ్ఞానం సరళరేఖలో ఉండదు (లేదా అనుసరించదు), మలుపుగా సాగుతూ అంతులేని వరుస వలయాలుగా, శంఖావర్తంగా (స్పైరల్) ఉంటుంది (గతితర్క సమస్యపై). వర్గ పోరాటంలో సమస్యలను సూటి మార్గంలో చూడడం అంటే, 'పోరాటమే తప్ప మైత్రి లేకపోవడం', లేదా 'మైత్రి మాత్రమే ఉండి పోరాటం లేకపోవడం'. చైర్మన్ మావో ఆదేశాల ప్రకారము, మన పార్టీ చారిత్రక అనుభవం వెలుగులోనూ ఈ రెండు రకాల ఏకపక్షతను వ్యతిరేకించడం, నివారించడం అవసరం అని పార్టీ పదో కాంగ్రెస్ మనకు మరోసారి గుర్తు చేస్తుంది. పోరాట క్రమంలో ఎగుడు దిగుడులు, ఉద్రిక్తత, వెసులుబాటులూ ఉంటాయని, మైత్రి క్రమంలో ప్రతీఘాతుక విషయాలకు, చీలిక ధోరణులకు, తప్పుడు భావాలకూ వ్యతిరేకంగా పోరాటాలు ఉంటాయనీ తెలుసుకోకపోతే, శంఖావర్తంగా సాగే అభివృద్ధి నియమాన్ని వారు అర్థం చేసుకోలేరు. జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధ కాలంలో చైర్మన్ మావో ఇలా పేర్కొన్నాడు – 'ఇవాళ మన జపాన్ వ్యతిరేక జాతీయ ఐక్యసంఘటనా విధానం పూర్తిగా మైత్రి ఉండి పోరాటం లేకుండా లేదు, అలాగే పూర్తిగా పోరాటమే ఉండి మైత్రి లేకుండానూ లేదు, ఇది మైత్రిని, పోరాటాన్ని జోడించి ఉంది' (విధానంపై). ఏ ప్రముఖ వర్గ పోరాటాన్నైనా, రెండు పంథాల మధ్య పోరాటాన్నైనా విజయం వైపు నడిపేందుకు ఈ మార్క్సిస్టు విధానంపై మంచి పట్టు ఉండడం అవసరం. 'ఐక్యత–విమర్శ–ఐక్యత' సూత్రం శంఖావర్తంగా సాగే అభివృద్ధి నియమానికి అనుగుణంగా ఉంటుంది. ప్రజల మధ్య వైరుధ్యాలను సరిగా పరిష్కరించేందుకు ఇది మనకు ఒక ముఖ్యమైన పద్ధతి కూడా. ఈ వైరుధ్యాలు, మనకూ శత్రువుకూ మధ్య వైరుధ్యాలూ రెండు విభిన్న తరహా వైరుధ్యాలు. ప్రజలలో వివిధ వ్యక్తులకు ఉండే జ్ఞానం ఎల్లప్పుడు ఒకే విధంగా ఉండదు. అయితే విమర్శ, లేదా పోరాటం ద్వారాను, పంథాకు సంబంధించి తప్పుకు ఒప్పుకూ మధ్య తేడా చూడడం ద్వారానూ వారిని మార్క్సిజం–లెనినిజం–మావో సే టుంగ్ ఆలోచనా విధానం పునాది మీద ఐక్యం చేయవచ్చు. ఐక్యత సాధించడం ద్వారా మాత్రమే సరైన పంథాను అమలు చేయగలుగుతాం, తప్పుడు పంథాను అధిగమించగలుగుతాం. ప్రజల మధ్య వైరుధ్యాలు ఉన్నాయని గుర్తించ నిరాకరించడం, ఐక్యతను మాత్రమే గట్టిగా చెప్పి పోరాటాన్ని అభావం చేయడం విప్లవ ప్రయోజనానికి తప్పకుండా హాని చేస్తుంది. అలాగే ఈ రెండు విభిన్న తరహా వైరుధ్యాలనూ కలగాపులగం చేయడం, పోరాటాన్నే నొక్కి చెబుతూ ఐక్యతను చూడలేకపోవడం, పోరాటానికి ఐక్యతకూ మధ్య ఉన్న గతితార్కిక సంబంధాన్ని, విప్లవకర ఐక్యతకు ఉన్న సర్వోన్నత ప్రాధాన్యతనూ తెలుసుకోలేకపోవడం కూడా విప్లవ ప్రయోజనానికి హాని చేస్తుంది. ఈ రెండు



# చరిత్ర శంఖావర్తంగా అభివృద్ధి చెందుతుంది

**– హుంగ్ యు**

*('హిస్టరీ డెవలప్స్ ఇన్ స్పైరల్స్', పెకింగ్ రివ్యూ, **1974** అక్టోబర్ **25**, అదే సంవత్సరం హెూంగ్‌కీ (ఎర్రజెండా)–10వ సంచికలో వచ్చిన వ్యాసానికి స్వల్పంగా సంక్షిప్తం చేసిన ఇంగ్లీషు అనువాదానికి తెలుగు అనువాదం ఇది. ఈ వ్యాసం చివరిలో, మార్క్సిజం–లెనినిజాన్ని చైనా విప్లవ నిర్దిష్ట ఆచరణతో సమైక్యం చేసిన ఫలితమే చైర్మన్ మావో విప్లవ పంథా అని రాశారు. అయితే చైనా కమ్యూనిస్టు పార్టీ 9వ కాంగ్రెస్ ఆమోదించిన రిపోర్టులో ఉన్న విధంగా, మార్క్సిజం–లెనినిజం విశ్వజనీన సత్యాన్ని విప్లవ నిర్దిష్ట ఆచరణలో సమైక్యం చేసి, దాన్ని అందిపుచ్చుకుని, పరిరక్షించి, మార్క్సిజం–లెనినిజాన్ని రాజకీయ, సైనిక, ఆర్థిక, సాంస్కృతిక, తాత్విక మొదలయిన రంగాలలో అభివృద్ధి చేసి, మావో మార్క్సిజం–లెనినిజాన్ని మరింత ఉన్నత దశకు తీసుకువెళ్లాడన్నదే మన పార్టీ అవగాహన. ఆ కాలంలో పార్టీలో రెండు పంథాల మధ్య పోరాటం నడుస్తున్నది).*

చైనా ప్రజా రిపబ్లిక్ 25 సంవత్సరాల పాటు విజయవంతంగా మిలిటెంటు మార్గంలో ప్రయాణించింది.

గడచిన పావు శతాబ్దానికి పైగా చైర్మన్ మావో విప్లవ పంథా మార్గదర్శకత్వంలో మన పార్టీ దేశంలో సమస్త జాతుల ప్రజలనూ ఐక్యం చేయడం ద్వారానూ అన్ని రకాల కష్టాలనూ అధిగమించడం ద్వారానూ దేశ, విదేశీ వర్గ శత్రువుల నుంచి పదే పదే జరుగుతున్న దాడులను తిప్పికొట్టి సోషలిస్టు విప్లవంలోను సోషలిస్టు నిర్మాణంలోనూ గొప్ప విజయాలు సాధించింది. ప్రత్యేకించి గడచిన పాతిక సంవత్సరాలలో మన పార్టీ రెండు పంథాల మధ్య నాలుగు ప్రధాన పోరాటాలు చవి చూసింది. ఈ పోరాటాలలో అవకాశవాద పంథాలకు నాయకులయిన కావో కాంగ్, జావో షు షి, పెంగ్ టె హువాయ్, లీ షావ్ చీ, లిన్ పియావో చేసిన పార్టీ వ్యతిరేక కుట్రలను ఎండగట్టి, ధ్వంసం చేసి దేశం సోషలిస్టు మార్గంలో ముందుకు సాగేందుకు హామీనిచ్చింది. గడచిన ఎనిమిది సంవత్సరాలుగా సాగుతున్న మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం కార్మికవర్గ నియంతృత్వం కింద విప్లవాన్ని కొనసాగించే విషయంపై చైర్మన్ మావో సిద్ధాంతం, విధానాలు సరైనవని మరింతగా రుజువు చేసింది; సోషలిస్టు విప్లవ కాలంలో వర్గ పోరాటాన్ని నడిపించే నియమాల పట్ల మన అవగాహనను మరింతగా పెంపొందించింది. సోషలిస్టు విప్లవంలోను సోషలిస్టు నిర్మాణంలోనూ మన ఆచరణ ఈ సత్యాన్ని మళ్లీ మళ్లీ ఇలా నిరూపించింది: సమస్త రకాల అడ్డంకులను, ఆటంకాలనూ నిరంతరం అధిగమిస్తూ విప్లవం జిగ్ జాగ్ మార్గంలో స్థిరంగా పురోగమిస్తుంది. పాతవాటి స్థానంలో కొత్తవి వచ్చి తీరతాయి.

ప్రతీఘాతుక శక్తులపై విప్లవ శక్తులు తప్పకుండా ఆధిపత్యంలోకి వస్తాయి. ఇది మనిషి ఇష్టాయిష్టాలతో సంబంధం లేని ఒక వస్తుగత నియమం.

**విరుద్ధ అంశాల ఐక్యత-ప్రగతిశీలత, కఠినత్వం**

కార్ల్ మార్క్స్‌పై రాసిన వ్యాసంలో విషయాల అభివృద్ధి సూత్రం గురించి చెపుతూ కామ్రేడ్ లెనిన్ 'ఒక అభివృద్ధి గురించి చెప్పాలంటే అది సరళరేఖలో కాకుండా శంఖావర్తంగా సాగుతుంది' అని ఒక స్ఫుటమైన, శాస్త్రీయమైన సాధారణీకరణ చేశాడు. ప్రకాశవంతమైన ఈ లెనిన్ ఆలోచనను చైర్మన్ మావో అనేక ముఖ్యమైన రచనలలో నిశితంగా వివరించి విశదీకరించాడు. 'సంఘటనలకు మలుపులు మెలికలూ ఉంటాయి, సరళరేఖలో సాగవు' అంటాడు చైర్మన్ మావో ('దీర్ఘకాలిక ప్రజాయుద్ధంపై'). వర్గ పోరాట అభివృద్ధి నియమం గురించి మాట్లాడుతూ 'సమస్యలు సృష్టించడం, విఫలం కావడం, తిరిగి సమస్యలు సృష్టించడం, మళ్లీ విఫలం కావడం, ఇలా వారి అంతం వరకు; ప్రజల పోరాటాలతో ప్రపంచవ్యాప్త సామ్రాజ్యవాదులు, ప్రతీఘాతకులూ వ్యవహరించే తర్కం ఇదే, ఈ తర్కానికి వ్యతిరేకంగా వారు ఎన్నడూ వ్యవహరించరు. ఇది మార్క్సిస్టు నియమం'. 'పోరాటం, వైఫల్యం, తిరిగి పోరాటం, మళ్లీ వైఫల్యం, తిరిగి పోరాటం....విజయం వరకు; ఇది ప్రజల తర్కం, వాళ్లు కూడా ఎన్నడూ ఈ తర్కానికి వ్యతిరేకంగా వ్యవహరించరు. ఇది మరో మార్క్సిస్టు నియమం' (భ్రమలు విడనాడండి, పోరాటానికి సిద్ధం కండి). ఒక పక్క సామ్రాజ్యవాదులు, ప్రతీఘాతకులకూ, మరో పక్క విప్లవ ప్రజానీకానికీ కలిగే తద్విరుద్ధ ఫలితాలను చైర్మన్ మావో చేసిన ఈ బోధన పేర్కొంటుంది; విప్లవ శక్తులకు, విప్లవ ప్రతీఘాత శక్తులకూ మధ్య పోరాటంలో కఠినమైన అభివృద్ధి క్రమం అనివార్యమని కూడా మావో పేర్కొంటాడు. విప్లవ ప్రతీఘాతకుల విచ్ఛిన్నం, వైఫల్యం, విప్లవ ప్రజల వైఫల్యం, విజయం పరస్పర సంబంధం ఉన్న, ఒకటి మరోదానిగా మార్చుకోగలిగిన రెండు అంశాలు. విప్లవ పోరాట క్రమంలో ఈ రెండు అంశాలూ ఒక దాని తరువాత మరొకటి కనిపిస్తూ ఉండడమే శంఖావర్తంగా సాగే అభివృద్ధి నియమ నిర్దిష్ట వ్యక్తీకరణ.

ఒక విషయం శంఖావర్తంగా ఎందుకు అభివృద్ధి చెందుతుంది? ఎందుకూ అంటే ప్రతి విషయంలోనూ నూతన అంశాలకు పాత అంశాలకూ మధ్య వైరుధ్యం ఉంటుంది, వైరుధ్యంలో ఉన్న ఈ రెండు అంశాలూ ఐక్యంగా ఉంటాయి, అదే సమయంలో పరస్పర వ్యతిరేకంగానూ ఉంటాయి, ఇలా విషయాల అభివృద్ధి ముందుకు సాగుతూ ఉంటుంది. కింది నుంచి పై స్థాయికి జరిగే విషయాల అభివృద్ధి క్రమంలో పాతవాటిని నిరంతరాయంగా ఓడిస్తూ నూతన అంశాలు అభివృద్ధి చెందుతాయి. పాతను జయించి నూతన విషయం దాని స్థానంలోకి రావాలంటే పాతదాని నుంచి బలమైన ప్రతిఘటనను ఎదుర్కోవడం తథ్యం; పదే పదే భీకరమైన పోరాటాల ద్వారా మాత్రమే నూతన విషయం బలం పెరిగి ఆధిపత్యంలోకి వస్తుంది, తద్వారా మాత్రమే పాత విషయం బలహీనపడి క్రమేపీ ఒత్తిడితో అంతరించిపోతుంది. అందువల్ల ఒక



సమగ్ర పద్ధతిలో పురోగమింపజేసి, 'వర్గాలను వర్గ పోరాటాన్నీ ఎన్నడూ మరువరాదు' అని పిలుపిచ్చాడు. దీని వెన్వెంటనే చైర్మన్ మావో జాతీయ స్థాయిలో సోషలిస్టు విద్యా ఉద్యమాన్ని ప్రారంభించాడు, రూపంలో 'అతివాదం'గా సారంలో మితవాదంగా ఉన్న లీ షావ్ చీ ప్రతీఘాతుక బూర్జువా పంథాను విమర్శించాడు, పెకింగ్ ఒపెరాలోను ఇతర సాంస్కృతిక, కళా రంగాలలోనూ విప్లవాన్ని కొనసాగించాడు, హాయ్ జుయీ డిస్మిస్డ్ ఫ్రమ్ ఆఫీస్ (మితవాద అవకాశవాదులపై ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రూపొందించిన చెడ్డ నాటకం)పై విమర్శ చేపట్టాడు, ఇలా మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవానికి నాంది పలికాడు.

మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవ పోరాటంలో తిరోగమనాలు, జిగ్‌జాగ్‌లు మరింత తీవ్రంగా ఉన్నాయి. చైర్మన్ మావో నాయకత్వంలో యావత్తు పార్టీ, యావత్తు దేశ ప్రజలూ అన్ని రకాల అడ్డంకులనూ ఛేదించి కఠినమైన పోరాటాలు చేసి, అంతిమంగా లీ షావ్ చీ ముఠా నాయకుడిగా ఉన్న బూర్జువా హెడ్‌క్వార్టర్స్‌ను ధ్వంసం చేశారు. అయితే పోరాటం ఇంతటితో ముగిసిపోలేదు.

పార్టీలో 'కొంతకాలం పాటు ఉన్న' బూర్జువా కెరీరిస్టు, కుట్రదారుడూ లిన్ పియావో, లీ షావ్ చీ విప్లవ ప్రతీఘాతుక కార్యక్రమాలను కొనసాగించేందుకు ముందుకు వచ్చాడు. మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవాన్ని అభావం చేశాడు, సోషలిస్టు నూతన విషయాలపై దాడి చేశాడు, విప్లవ ప్రతీఘాతుక సాయుధ తిరుగుబాటుకు కుట్ర పన్నాడు, కార్మికవర్గ నియంతృత్వాన్ని తొక్కివేసి పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించాలని చూశాడు. ఇవన్నీ సోషలిస్టు నూతన చైనాను తిరిగి పాత అర్థ భూస్వామ్య, అర్థ వలస దేశంగా మార్చేందుకు విఫల యత్నాలే. దీనంతటినీ లోతుగా పరిశీలించి అర్థం చేసుకున్న చైర్మన్ మావో సకాలంలో యావత్తు పార్టీని నడిపించి లిన్ పియావో పార్టీ వ్యతిరేక ముఠాను ఎండగట్టి, 'తమను తాము నిగ్రహించుకుని తిరిగి సంప్రదాయాలను చేపట్టాలి' అన్న కన్ఫ్యూషియస్ ఉపదేశాన్ని అనుసరించి ఈ ముఠా చేపట్టిన విప్లవ ప్రతీఘాతుక పథకాలను ధ్వంసం చేశాడు.

గాఢతరమవుతున్న లిన్ పియావోను, కన్ఫ్యూషియస్‌నూ విమర్శించే ప్రస్తుత ఉద్యమ ప్రయోజనం లిన్ పియావో పార్టీ వ్యతిరేక ముఠాను, దాని రివిజనిస్టు పంథానూ క్షుణ్ణంగా ఖండించడం, లిన్ పియావో ప్రోత్సహించిన ప్రతీఘాతుక శిథిలమవుతున్న వర్గాల భావజాలమైన కన్ఫ్యూషియస్, మెన్షియస్ సిద్ధాంతాలను విమర్శించడం, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవ మహా విజయాలను సంఘటితం, అభివృద్ధి చేయడం, కార్మికవర్గ నియంతృత్వాన్ని మరింత పటిష్టవంతం చేయడం. సోషలిస్టు ఆశయం కోసం లభించిన ప్రతి ఒక్క విజయమూ పదే పదే జరిగిన పోరాటాల వల్లనే సాధించగలిగామని చారిత్రక అనుభవం రుజువు చేసింది. గతంలో మాదిరిగానే రానున్న కాలంలో సోషలిస్టు విప్లవం వర్గ పోరాటం, రెండు పంథాల మధ్య పోరాటమనే శంఖావర్త క్రమంలో ముందుకు సాగుతుంది.

వ్యవస్థను పరిరక్షించలేదని, రాజకీయ, భావజాల రంగాలలో క్షుణ్ణమైన సోషలిస్టు విప్లవం సాగించడం అవసరమనీ ఇది తేటతెల్లం చేసింది. కార్మికవర్గ నియంతృత్వంలో విప్లవాన్ని కొనసాగించడంపై చైర్మన్ మావో సిద్ధాంత మార్గదర్శకత్వంలో దేశం బూర్జువా మితవాదులను తిప్పికొట్టడానికి పటిష్టమైన పోరాటం ప్రారంభించింది, మరోసారి బూర్జువా వర్గ భారీ స్థాయి ఉన్మాదపూరిత దాడులను తిప్పికొట్టి, తద్వారా సోషలిస్టు విప్లవ, నిర్మాణ వేగవంతమైన అభివృద్ధికి గొప్ప ఊపునిచ్చింది.

దేశంలోనూ విదేశాలలోనూ సోషలిస్టు నిర్మాణ అనుకూల, ప్రతికూల అనుభవాలను క్రోడీకరించి చైర్మన్ మావో 'ఉన్నత లక్ష్యాలతో, మరింత గొప్ప, వేగవంతమైన, మెరుగైన, మరిన్ని ఆర్థిక ఫలితాలతో సోషలిజం నిర్మించేందుకు' సాధారణ పంథాను ముందుకు తీసుకువచ్చాడు. దీని ఫలితమే 1958లో జరిగిన గొప్ప ముందంజలో జాతీయ ఆర్థిక వ్యవస్థలోను ప్రజాకమ్యూన్‌ల స్థాపనలోనూ వ్యక్తమయిన అద్భుత పరిస్థితి. అయితే రాజకీయ, భావజాల రంగాలలో పోరాటం చాలా తీవ్రంగా ఉన్నది. 1959లో జరిగిన లూషాన్ సమావేశంలో పెంగ్ టే హువాయ్ పార్టీ వ్యతిరేక ముఠా అవకాశం తీసుకుని మన పార్టీని చీల్చి సోషలిజం తుఫానును అడ్డుకునే విఫలయత్నంలో సాధారణ పంథాపై, గొప్ప ముందంజపై, ప్రజాకమ్యూన్‌లపై ఆవేశంగా దాడి చేసింది. ఈ దాడిని సంపూర్ణంగా ఎదుర్కొని పెంగ్ టే హువాయ్ మితవాద అవకాశవాద ముఠాను అణచివేయడానికి చైర్మన్ మావో యావత్తు పార్టీనీ నడిపించాడు. పెంగ్ కుట్రలు ఓడిపోయాయి.

సోషలిస్టు విప్లవం రోజు రోజుకూ గాఢతరం కావడంతో లీ షావ్ చీ రెనగేడ్ ముఠా వెర్రెత్తినట్టు విప్లవ ప్రతీఘాతుక కార్యక్రమాలు కొనసాగించింది. వరుసగా మూడు సంవత్సరాల పాటు ప్రకృతి వినాశనాలు, సోవియట్ రివిజనిస్టు రెనగేడ్ ముఠా విధ్వంసం కారణంగా చైనా తాత్కాలికంగా ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్న కాలంలో, లీ షావ్ చీ, అతని అనుచరులూ సాన్ జి యీ బావో (వ్యక్తిగత వినియోగానికి స్థలాల విస్తరణ, స్వేచ్ఛా మార్కెట్‌ల విస్తరణ, స్వంత లాభాలో నష్టాలో తామే భరించే చిన్న సంస్థల పెరుగుదలా, వ్యక్తిగత కుటుంబాలపై ఆధారపడ్డ ఉత్పత్తి కోటాల స్థిరీకరణ), సాన్ హి యీ షావో (సామ్రాజ్యవాదులు, ప్రతీఘాతకులు, ఆధునిక రివిజనిస్టులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని నీరుకార్చడం, వివిధ దేశాల ప్రజల విప్లవ పోరాటాలకు సహాయం, మద్దతులను తగ్గించడం) రివిజనిస్టు పంథాను బహిరంగంగా ప్రచారం చేసి ముందుకు తెచ్చారు. రాజకీయ, భావజాల, ఆర్థిక రంగాలలో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ కోసం నేరపూరిత కార్యక్రమాలు చేపట్టడానికి వారు ఏ అవకాశాన్నీ వదులుకోలేదు.

1962 సెప్టెంబర్‌లో మన పార్టీ ఎనిమిదో కేంద్ర కమిటీ పదో ప్లీనరీ సెషన్‌లో చైర్మన్ మావో దేశంలోను, విదేశాలలోనూ కార్మికవర్గ నియంతృత్వ చారిత్రక అనుభవాన్ని క్రోడీకరించాడు, యావత్తు సోషలిజం చారిత్రక కాలానికీ పార్టీ మౌలిక పంథాను మరింత



విషయం కింది నుంచి పై స్థాయికి అభివృద్ధి చెందే సాధారణ దిశ ముందుకే సాగినప్పటికీ అది సూటిగా పురోగమించలేదు. అభివృద్ధి వాస్తవ క్రమ అనివార్య దృగంశం ఏమంటే, ఒకసారి కాకపోతే మరోసారి వివిధ స్థాయిలలో మలుపులు మెలికలూ ఉంటాయి. చైర్మన్ మావో ఇలా అంటాడు – 'ప్రపంచంలో ఏ ఇతర కార్యకలాపం మాదిరిగానే విప్లవం కూడా ఎల్లప్పుడు ఒక కఠిన మార్గం అనుసరిస్తుంది, సూటిగా ఎన్నడూ సాగదు' (జపాన్ సామ్రాజ్యవాద వ్యతిరేక ఎత్తుగడలు). ఎందుకంటే విప్లవ శక్తులు పెరగడానికి ఒక అభివృద్ధి క్రమం ఉన్నది, విప్లవ ప్రతీఘాతుక శక్తులు అంతరించిపోవడానికి ఒక క్రమం ఉన్నది. విప్లవ శక్తులు రాత్రికి రాత్రి విప్లవ ప్రతీఘాతకులను సంపూర్ణంగా ఓడించలేవు. వస్తుగత నియమాల గ్రాహ్యం, ఆవశ్యకత నుంచి స్వేచ్ఛకు గెంతు కోసం అనుభవాన్ని సంచయనం చేసే క్రమం అవసరం – అనుభవం లేనితనం నుంచి అనుభవం ఉండడం, తక్కువ అనుభవం నుంచి ఎక్కువ అనుభవం ఉండడం. పాజిటివ్ అనుభవాలను నెగెటివ్ అనుభవాలనూ పదే పదే పోల్చి చూసినప్పుడే విప్లవ అభివృద్ధి నియమం పట్ల సరైన అవగాహన ఏర్పరచుకోగలుగుతారు. విప్లవ కర్తవ్యాలు నెరవేర్చేందుకు ఈ నియమాన్ని చైతన్యపూరితంగా అన్వయించగలుగుతారు.

శంఖావర్తంగా సాగే అభివృద్ధి వరుస వలయాలుగా ఉంటుంది, అయితే ఏ వలయమూ అచ్చం దాని ముందటిదాని మాదిరిగా ఉండదు, ఎక్కడ మొదలయిందో తిరిగి అక్కడకు చేరుకోదు. దీన్ని చైర్మన్ మావో ఇలా క్రోడీకరిస్తాడు – 'ప్రతి వలయంలో ఆచరణ, జ్ఞానాల సారం ఉన్నత స్థాయికి ఎదుగుతుంది' (ఆచరణ). పైపైన చూసినప్పుడు, తిరోగమనాలు, జిగ్‌జాగ్‌లు సరైన మార్గం నుంచి పక్కకు పోతున్నట్టు కనిపిస్తాయి, అయితే నిజానికి ఒక తిరోగమనాన్నో మలుపు మెలికనో అధిగమించిన ప్రతీసారీ దాంతో పాటు తప్పనిసరిగా విజయమో ప్రగతో ఉంటుంది, ఆ విషయాన్ని నూతన దశకు తీసుకువెళుతుంది. పాత దశతో పోల్చుకున్నప్పుడు ప్రతి నూతనమైనదీ కూడా దాని కంటే ఉన్నత స్థాయిలోకి వెళుతుంది తప్ప ఎట్టి పరిస్థితులలోనూ యథాస్థానానికి తిరిగి పోదు. విషయాల అభివృద్ధిలో విరుద్ధాంశాల మధ్య ఐక్యత–ప్రగతిశీలత, కఠినత్వం–కలిసి క్లిష్టమైన శంఖావర్తంగా సాగే కదలికగా ఉంటుంది. విషయాలు సరళరేఖలో అభివృద్ధి చెందుతాయనే దృష్టి విషయాల అభివృద్ధి కఠిన స్వభావాన్ని అభావం చేస్తుంది, విషయాలు వలయంలా సాగుతాయనే దృష్టి విషయాల అభివృద్ధి ప్రగతిశీల స్వభావాన్ని అభావం చేస్తుంది; ఈ రెండూ ప్రగతిశీల, కఠిన స్వభావ గతితార్కిక ఐక్యతను అభావం చేస్తాయి, అనివార్యంగా అధిభౌతికవాద రొంపిలోకి దారి తీస్తాయి.

గడచిన వేనవేల సంవత్సరాల మానవ సమాజ అభివృద్ధి చరిత్ర మలుపులు మెలికలతో కూడిన శంఖావర్తంగా సాగిన అభివృద్ధి చరిత్రే. గత కాల విప్లవాలు, బానిస వ్యవస్థ స్థానంలో భూస్వామ్య వ్యవస్థ రావడంలో కాని, భూస్వామ్య వ్యవస్థ స్థానంలో పెట్టుబడిదారీ వ్యవస్థ రావడంలో గానీ పదుల, వందల సంవత్సరాల పాటు ప్రగతి, తిరోగమనం, పునరుద్ధరణ,

ప్రతిపునరుద్ధరణలు కేంద్రంగా పదే పదే కఠిన పోరాటాలు జరిగాయి. అటువంటి అభివృద్ధి క్రమంలోనే ఒక దోపిడీ వ్యవస్థ స్థానంలో మరో దోపిడీ వ్యవస్థ రావడం వల్లనే, పెట్టుబడిదారీ విధానంపై సోషలిజం విజయం సాధించే, అంతిమంగా దోపిడీ వ్యవస్థను, వర్గాలనూ తుడిచిపెట్టివేయడం లక్ష్యంగా సాగే సోషలిస్టు విప్లవం ఎట్టి పరిస్థితులలోనూ సజావుగా సాగదు. ఈ క్రమంలో జరిగే పోరాటాలు గత ఏ విప్లవంలో కంటే కూడా మరింత కఠినంగా, దీర్ఘకాలికంగా ఉంటాయి, అపారమైన కృషి చేయవలసి ఉంటుంది. చైర్మన్ మావో మనకు ఇలా బోధించాడు – 'నూతన విషయాలు పెరుగుతున్న కొద్దీ అవి ఎల్లప్పుడూ కష్టాలు, వెనకడుగులూ చవి చూడవలసి ఉంటుంది. సోషలిజం లక్ష్యం కష్టాలు, వెనకడుగులూ, లేదా అపారమైన కృషీ అవసరం లేకుండా అంతా సజావుగా సాగుతుందని, తేలికగా విజయవంతం అవుతుందనీ ఊహించుకోవడం కేవలం మిథ్య'. (ప్రజల మధ్య వైరుధ్యాలను సరిగా పరిష్కరించడం). చైర్మన్ మావో ఈ మాట 1957లో చెప్పాడు. గత 17 సంవత్సరాల ఆచరణ ఈ దృష్టికోణాన్ని గురించిన మన అవగాహనను గొప్పగా పెంపొందించింది. కార్మికవర్గం రాజకీయాధికారం స్వాధీనం చేసుకున్న తరువాత, అధికారం కోల్పోయిన ప్రతీఘాతుక వర్గాలు తమ ఓటమిని తేలికగా ఆమోదించవు. తాము కోల్పోయిన 'స్వర్గా'న్ని తిరిగి పొందడానికి విధ్వంసం, విచ్ఛిన్నం చేసి తీరతాయి. కమ్యూనిస్టు పార్టీ శ్రేణులలో తమ రాజకీయ ప్రతినిధులను సృష్టించుకుని తిరిగి అధికారంలోకి వచ్చేందుకు చూస్తాయి. అంతేకాకుండా వేలాది సంవత్సరాలుగా దోపిడీ వర్గాల సంప్రదాయ భావాల ప్రభావం వల్ల ఉపరితల రంగంలో సోషలిస్టు విప్లవం గతంలో కంటే మరింత కష్టంగా ఉంటుంది. రాజకీయ, భావజాల రంగాలలో కార్మికవర్గం గెలుస్తుందా బూర్జువా వర్గం గెలుస్తుందా అన్న విషయం నిర్ణయించడానికి గణనీయంగా సుదీర్ఘ సమయం తీసుకుంటుంది. దేశంలో జరిగే వర్గ పోరాటం, రెండు పంథాల మధ్య పోరాటం ఎల్లప్పుడూ విదేశాలలో జరిగే వర్గ పోరాటంతో సమన్వయంలో ఉంటాయి. దేశంలో వర్గ శత్రువులు సామ్రాజ్యవాదులతో, సోషల్ సామ్రాజ్యవాదులతో కుమ్మక్కయి ఉండి అవకాశం దొరికినప్పుడు సమస్యలు సృష్టిస్తారు. అందువల్ల రాజకీయాధికారం స్వాధీనం చేసుకున్న తరువాత కార్మికవర్గం కార్మిక–కర్షక మైత్రిని సంఘటితపరుస్తూ, వివిధ జాతుల ప్రజలను ఐక్యపరుస్తూ, కార్మికవర్గ నియంతృత్వంలో స్థిరంగా విప్లవాన్ని కొనసాగిస్తూ కార్మికవర్గ నియంతృత్వాన్ని పటిష్టం చేసే భారీ కర్తవ్యాన్ని ఎదుర్కొంటుంది. ఇంకా చాలా పని చేయవలసే ఉన్నది. దీర్ఘకాలిక, పదే పదే జరిగే పోరాటాలలో పొందిన పాజిటివ్, నెగెటివ్ అనుభవాలను కార్మికవర్గం క్రోడీకరించి సోషలిస్టు విప్లవ, సోషలిస్టు నిర్మాణ నియమం పట్ల మరింత లోతైన అవగాహనను ఏర్పరచుకుంటూ ముందుకు సాగాలి. ఈ విధంగా మాత్రమే అది పురోగమన మార్గంలో కష్టాలను, ఆటంకాలనూ అధిగమించి ముందుకు సాగగలుగుతుంది, బూర్జువా వర్గాన్ని, ఇతర సమస్త దోపిడీ వర్గాలనూ ఓడించి కమ్యూనిజం సాధించగలుగుతుంది.



**జిగ్‌జాగ్ క్రమంలో చైనా సోషలిస్టు లక్ష్య అభివృద్ధి**

రెండు వర్గాల మధ్యా, రెండు మార్గాల మధ్యా, రెండు పంథాల మధ్యా జరిగిన పోరాట జిగ్‌జాగ్ క్రమంలో గడచిన 25 సంవత్సరాలలో మన సోషలిస్టు లక్ష్యం అభివృద్ధి చెందింది. 1949లో చైనా కమ్యూనిస్టు పార్టీ ఏడో కేంద్ర కమిటీ రెండో ప్లీనరీ సెషన్‌లో మాట్లాడుతూ చైర్మన్ మావో సోషలిస్టు విప్లవ కాలంలో దేశంలోను, అంతర్జాతీయంగానూ ఉన్న ప్రధాన వైరుధ్యాలను స్పష్టంగా పేర్కొన్నాడు. కార్మికవర్గానికి బూర్జువా వర్గానికీ మధ్య జరిగే పోరాట దీర్ఘకాలిక, సంక్లిష్ట స్వభావాన్ని ముందుగానే చూడగలిగాడు. తద్వారా ఆయన ఒక సరైన పంథాను నెలకొల్పి నూతన ప్రజాస్వామిక విప్లవం నుంచి సోషలిస్టు విప్లవానికి జరిగే పరివర్తన కోసం మౌలిక చర్యలు, వివిధ సూత్రాలు, విధానాలూ రూపొందించాడు.

నూతన చైనా ఏర్పాటు జరిగిన వెన్వెంటనే తొలి సంవత్సరాలలో జాతీయ ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడంలోను, శాన్ ఫాన్, వు ఫాన్ ఉద్యమాలను (మూడు చెడులు – అవినీతి, వృధా, నిరంకుశత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమం, ఐదు చెడులు – ప్రభుత్వోద్యోగుల లంచగొండితనం, పన్నుల ఎగవేత, రాజ్య సంపద తస్కరణ, ప్రభుత్వ కాంట్రాక్ట్‌లతో మోసాలు చేయడం, ప్రైవేట్ సట్టా వ్యాపారం కోసం ఆర్థిక సమాచారాన్ని తస్కరించడాలకు వ్యతిరేకంగా ఉద్యమం) సాగించడంలోనూ పార్టీ యావత్తు దేశ ప్రజలకూ నాయకత్వం వహించింది. సోషలిస్టు పారిశ్రామికీకరణకు, వ్యవసాయం, చేతివృత్తులు, పెట్టుబడిదారీ పరిశ్రమ, వాణిజ్యాలను సోషలిస్టు పరివర్తన చెందించేందుకు సాధారణ పంథాను ముందుకు తెచ్చి, సోషలిస్టు నిర్మాణ పురోగమనానికి మొదటి పంచవర్ష ప్రణాళిక (1953–57)ను అమలు చేసింది. సోషలిస్టు విప్లవ, నిర్మాణ పరిపుష్ట అభివృద్ధి దేశవ్యాప్తంగా ప్రజలను సంతోషంలో ఉత్సాహంలో ముంచెత్తగా, అదే సమయంలో దేశంలోను విదేశాలలోనూ ఉన్న వర్గ శత్రువులను తీవ్ర ద్వేషంలో భయంలో ముంచెత్తింది.

పార్టీలోకి చొరబడిన బూర్జువా కెరీరిస్టులు కావో కాంగ్, జావో షు షి పార్టీ వ్యతిరేక కూటమిని తయారు చేసి విస్తృతంగా కుట్రపూరిత కార్యక్రమాలు సాగించారు, మన పార్టీని చీల్చడానికి, పార్టీలోను, ప్రభుత్వంలోనూ అత్యున్నత అధికారాన్ని కైవసం చేసుకోవడానికి, సోషలిజం పురోగమనాన్ని అడ్డుకోవడానికీ విఫలయత్నం చేశారు. సకాలంలో కావో–జావో పార్టీ వ్యతిరేక కూటమిని ఎండగట్టి విచ్ఛిన్నం చేయడానికి యావత్తు పార్టీ సభ్యులను, యావత్తు దేశ ప్రజలనూ సమీకరించి ఉత్పత్తి విధాన యాజమాన్య సోషలిస్టు పరివర్తనలో ఒక వెల్లువను తీసుకురావడానికి చైర్మన్ మావో యావత్తు పార్టీనీ నడిపించాడు.

అయితే బూర్జువా వర్గం తన ఓటమిని తేలికగా ఆమోదించలేదు. 1957లో జరిగిన దిద్దుబాటు క్యాంపెయిన్‌ను అవకాశంగా తీసుకుని అది పార్టీ మీద మరో తీవ్రమైన దాడి చేసింది. ఆర్థిక రంగంలో సోషలిస్టు విప్లవం మాత్రమే కార్మికవర్గ నియంతృత్వం కింద సోషలిస్టు

జరుగుతుంది. అందువల్ల మనం ఈ విషయాలను తప్పనిసరిగా అర్థం చేసుకోవాలి, ఇందుకు అనుగుణంగా ఆచరణలో అమలు చేయాలి.

## ఉద్యమం దెబ్బతిన్న సమస్యను లోతుగా అధ్యయనం చేసే సమయంలో స్వీయాత్మకవాదానికీ, ఏకపక్షతకూ, నిర్లక్ష్య ధోరణికీ గురికారాదు

గత కొన్ని సంవత్సరాలుగా మన పార్టీ, ఉద్యమం దెబ్బతిన్న స్థితిలో ఉంది. ఈ పరిస్థితిని అధ్యయనం, విశ్లేషణ, సమీక్ష చేసి దాని నుండి బయటకు వచ్చేందుకు కొన్ని కర్తవ్యాలను కూడా మనం నిర్ణయించుకున్నాం. ఈ నిర్ధారిత కర్తవ్యాలను ఆచరణలో అమలు చేసే ప్రక్రియలో మనమంతా భాగస్వాములయ్యాం. అయినప్పటికీ మనం ఆశించినంతగా విజయం సాధించలేకపోతున్నాం. దీనికి కారణం ఏమై ఉంటుంది? దీనికి మూల కారణం – మనం సమస్యలను అధ్యయనం చేసేటప్పుడు మనందరికీ అంచనా–సమీక్ష–కర్తవ్యాలతో ఏకీభావం ఉన్నప్పటికీ స్వీయాత్మకత, ఏకపక్షత, నిర్లక్ష్య ధోరణులకు సంబంధించిన స్పష్టమైన వ్యక్తీకరణలు కనపడుతున్నాయి. దీని ఫలితంగా, ఆశించినంతగా విజయం సాధించలేకపోయాం.

నిజానికి మనలో స్వీయాత్మకత, ఏకపక్షత, నిర్లక్ష్య ధోరణి పని చేస్తున్నాయి. స్వీయాత్మకత అంటే, సమస్యలను వస్తుగత పద్ధతిలో చూడకపోవడం, అంటే వాటిని చూసేటప్పుడు భౌతికవాద దృక్పథాన్ని వినియోగించకపోవడం. ఉదాహరణకు, ఉద్యమం దెబ్బతినడానికి మూల కారణాలను అధ్యయనం చేసి సరైన అంచనాతో, ఉన్నత స్థాయి అవగాహనతో, అంటే భావాల స్థాయి నుంచి హేతుబద్ధ స్థాయికి చేరుకోలేకపోతున్నాం. మనలో పని చేస్తున్న ఏకపక్ష ధోరణి అంటే సమస్యలను అన్ని విధాలా చూడకపోవడం. ఉదాహరణకు, ఉద్యమం దెబ్బతినడానికి కేవలం తమ కార్మికవర్గేతర ధోరణులే కారణమని భావించడం, ఇతర కారణాలను అర్థం చేసుకోకపోవడం, కేవలం నెగెటివ్ అంశాలను మాత్రమే అర్థం చేసుకోవడం, పాజిటివ్ అంశాలను అర్థం చేసుకోకపోవడం, కేవలం ప్రతికూల అంశాలను మాత్రమే అర్థం చేసుకోవడం, అనుకూల అంశాలను అర్థం చేసుకోకపోవడం, వగైరా, వగైరా. దీని అర్థం ఏదేని వస్తువు లేదా విషయంలో ఇమిడివున్న వైరుధ్యంలోని రెండు అంశాల ప్రత్యేకతలను అర్థం చేసుకోకపోవడం. దీనినే సమస్యలను ఏకపక్షంగా చూడడం అని అంటారు. ఇక్కడ ఏకపక్షంగా వ్యవహరించే సమస్యపై మరి కొంత చర్చించడం అవసరం. కామ్రేడ్ మావో చెప్పినట్లుగా, ఏకపక్షంగా వ్యవహరించడమంటే అర్థం, "సమస్యలను అన్ని కోణాల నుంచి చూడకపోవడం." నిజానికి, బీజే సాక్ పరిధిలో ప్రస్తుతం నెలకొన్న పరస్పర వివాదాలకు సంబంధించిన పలు ఉదాహరణలు కొన్ని మాటలలో లేదా కొన్ని వాక్యాలలో కనపడతాయి. ఎవరైనా ఒక కామ్రేడ్ లేవనెత్తే ప్రస్తుత



ధోరణులూ కూడా సమస్యలను సూటైన మార్గంలో చూడడానికి వ్యక్తీకరణలు. ఇవి శంఖావర్తంగా సాగే అభివృద్ధి నియమానికి వ్యతిరేకం. మన పార్టీ చరిత్రలో ఈ రెండు ధోరణులూ వచ్చాయి, పార్టీ ప్రయోజనానికి నష్టం చేకూర్చాయి. అందుకని మనం వాటి పట్ల శ్రద్ధ వహించాలి. ఒక ధోరణి మరో ధోరణిని కప్పి ఉంచిన చారిత్రక అనుభవాన్ని మనం ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి.

జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధ కాలంలో చైర్మన్ మావో గతితర్కం అంటే ఏంటో స్పష్టంగా అర్థం చేయించడానికి తినడం, నిద్రపోవడం వంటి రోజువారీ పనులను ఉదాహరణగా చూపేవాడు. తప్పుడు భావాలు ఉండి, వీరోచితంగా పోరాడడానికి, శత్రు బలగాలను తుడిచిపెట్టివేయడం కోసం తాత్కాలికంగా భూభాగాన్ని విడిచిపెట్టడానికీ మధ్య ఉన్న గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకోవడంలో విఫలం అయిన వారి గురించి చైర్మన్ మావో ఇలా అన్నాడు – 'తిన్న తరువాత పొట్ట ఖాళీ చేయడం ఉత్త పని కాదా? నిద్రపోయి ఆ తరువాత లేవడం – ఇది నిద్రపోలేకపోవడం కాదా? ఈ రకంగా ప్రశ్నలు వేయవచ్చా? వేయకూడదని నేను అనుకుంటాను' (దీర్ఘకాలిక ప్రజాయుద్ధం గురించి). విషయాలను సూటైన మార్గంలో వెళతాయని భావించడం అధిభౌతిక ఆలోచనా పద్ధతి. 'పొట్ట ఖాళీ చేయకుండా తినడం', 'లేవకుండా నిద్రపోవడం' వంటిది. విషయాలను ఈ రకంగా పరిశీలించేవారెవరైనా ఏది సారమో, ఏది రూపమో చూడలేరు, ప్రధానస్రవంతిని–పాయనూ, పార్శ్వాన్ని–మొత్తాన్నీ చూడలేరు. ఈ రకమైన ఆలోచన గుడ్డి ఆశావాదానికి దారి తీస్తుంది, విప్లవం విజయవంతంగా అభివృద్ధి చెందినప్పుడు అప్రమత్తత లేకుండా పోతుంది, విప్లవం కఠిన పరిస్థితిని, మలుపులు మెలికలనూ ఎదుర్కొన్నప్పుడు సోమరితనానికి, నిస్సహాయతకు, నిరాశావాదానికి, నైరాశ్యానికీ దారి తీస్తుంది. శంఖావర్తంగా సాగే అభివృద్ధి గతితార్కిక దృష్టికోణాన్ని వినియోగించినప్పుడే విప్లవాభివృద్ధిలో అనివార్య తిరోగమనాలు, జిగ్‌జాగ్‌లను చూడగలుగుతారు, ఈ రకంగా మాత్రమే విప్లవం మలుపులు మెలికలూ చవి చూసినప్పుడు కూడా అనివార్యంగా విజయం పొందుతుందని అర్థం చేసుకోగలుగుతారు, తీవ్రమైన, సంక్లిష్టమైన పోరాటాల దిశను స్పష్టంగా చూడగలుగుతారు, పోరాటంలో చొరవ తీసుకోగలుగుతారు, దాని అభివృద్ధి క్రమంలో విజయం సాధించేందుకు మార్గదర్శకత్వం వహించగలుగుతారు.

విప్లవ పోరాటంలో తిరోగమనాలు, మలుపులు మెలికలకు ద్వంద్వ స్వభావం ఉంటుంది. విప్లవంలో తాత్కాలిక కష్టాలు తీసుకువచ్చినప్పటికీ అదే సమయంలో విప్లవాశయం కోసం మరిన్ని గొప్ప విజయాలకు వాళ్లు మార్గం వేస్తారు. విప్లవ ప్రజలను తప్పనిసరిగా పాజిటివ్, నెగెటివ్ అనుభవాల గురించి ఎడ్యుకేట్ చేయాలి, రాటుదేల్చాలి. పోరాటంలో తిరోగమనాలు, మలుపులు, మెలికలే మనకు నెగెటివ్ ఉదాహరణలుగా రాటుదేలుస్తాయి; అనుభవాన్ని సరిగా క్రోడీకరించుకుని దాని నుంచి పాఠాలు తీసుకున్నప్పుడు, మనం విప్లవం కోసం మరిన్ని గొప్ప

విజయాలు గెలుచుకునేందుకు పరిస్థితులను సృష్టించగలుగుతాం. 1927లో జరిగిన ప్రథమ విప్లవ అంతర్యుద్ధ వైఫల్యం చైనా ప్రజలకు ఒక లోతైన పాఠం. కార్మికవర్గం నాయకత్వాన్ని కైవసం చేసుకోవడానికి ఉన్న అత్యంత గొప్ప ప్రాధాన్యతను వాళ్లు అర్థం చేసుకోగలిగారు, 'రాజకీయ అధికారం తుపాకి గొట్టంలో నుంచే వస్తుంది' అన్న మార్క్సిస్టు సత్యాన్ని గ్రహించగలిగారు. చైర్మన్ మావో కార్మికవర్గ విప్లవ పంథా మార్గదర్శకత్వంలో మన పార్టీ చైనా విప్లవం కోసం మూడు ప్రధాన మంత్రదండాల (ఐక్య సంఘటన, సాయుధ పోరాటం, పార్టీ నిర్మాణం)పై పట్టు సాధించింది, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలను చుట్టుముట్టే, అంతిమంగా నగరాలను స్వాధీనం చేసుకునే సరైన మార్గాన్ని కనుగొన్నది, చైనా విప్లవాన్ని నూతన అభివృద్ధి దశకు తీసుకువెళ్లింది. ఈ చారిత్రక అనుభవాలు విప్లవ ప్రజలకు ఒక అమూల్యమైన సంపద. మన పార్టీ చరిత్రలో అనేక విజయాల, వైఫల్యాల అనుభవాన్ని, పాఠాలనూ గుర్తుంచుకోవాలని చైర్మన్ మావో పార్టీ క్యాడర్‌లకు తరచు చెబుతుంటారు; తద్వారా విప్లవ మార్గంలో తిరోగమనాలు, మలుపులు మెలికలను గతితార్కిక భౌతికవాద దృష్టికోణం నుంచి విశ్లేషించడం, సరిగా వ్యవహరించడం నేర్చుకోవాలని, అటువంటి మలుపులు, మెలికలూ చరిత్ర అభివృద్ధిలో అనివార్యమని అర్థం చేసుకోమనీ మనకు బోధిస్తున్నాడు. గతంలో ప్రతీఘాతుక వర్గాలు ఎలా పునరుద్ధరణ చేశాయో, నూతన సామాజిక వ్యవస్థను సంఘటితం చేసేందుకు జరిగిన పోరాటం ఎంత కఠినమైనదో మనం అధ్యయనం చేసినప్పుడు, ఇవాళ కార్మికవర్గ నియంతృత్వాన్ని సంఘటితం చేసి, పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణను నివారించడానికి ఉన్న ప్రాధాన్యతను మరింత మెరుగ్గా అర్థం చేసుకోగలుగుతాం.

**మలుపులు మెలికలూ విప్లవ పురోగమనాన్ని ఆపివేయలేవు**

విప్లవ మార్గంలో పరాజయాలు, మలుపులు మెలికలూ సుదీర్ఘ చరిత్ర నదిలో కేవలం చిన్నా పెద్దా శంఖావర్తాల వంటివి చాలా తక్కువ ప్రాధాన్యత కలిగినవి. యావత్తు చరిత్ర క్రమాన్ని చూసుకున్నప్పుడు పురోగమనం, ఉన్నత స్థానానికి వెళ్లడం విషయాల ప్రధానస్రవంతి, సారం కాగా, మలుపులు, మెలికలు, పరాజయాలూ కేవలం కొమ్మలు, పరివర్తన చెందే దృగంశాలు. కార్మికవర్గం బూర్జువా వర్గాన్ని ఓడించి తీరుతుంది; సోషలిజం పెట్టుబడిదారీ విధానం మీద విజయం సాధించి తీరుతుంది; మార్క్సిజం రివిజనిజంపై ఆధిపత్యం సాధిస్తుంది – ఇదే చరిత్ర అభివృద్ధి సాధారణ ధోరణిగా స్థిరపడింది. చైర్మన్ మావో ఇలా అంటాడు – 'ప్రపంచం పురోగమిస్తున్నది, భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉన్నది, చరిత్ర ఈ సాధారణ ధోరణిని ఎవ్వరూ మార్చలేరు' (చుంకింగ్ చర్చలపై). ఏ పరాజయాలు, మలుపులు మెలికలూ గానీ, తిరోగమనమూ గానీ కొంతకాలం చరిత్ర పునరావృతం కావడం గానీ కూడా చారిత్రక అభివృద్ధి ఊపును ప్రభావితం చేయగలవే తప్ప చరిత్ర పురోగమనాన్ని ఆపివేయలేవు, దాని అభివృద్ధి దిశను మార్చనూలేవు. గతకాలంలోను, ఆధునిక కాలంలోనూ కూడా చరిత్ర అభివృద్ధిలో



సైద్ధాంతిక, రాజకీయ చైతన్య స్థాయి మునుపటి కంటే కొంత పెరిగింది; పార్టీ కమిటీల సమావేశాలు కొంత వరకు రెగ్యులరైజ్ అయ్యాయి; గ్రామాలలోకి వెళ్లి సాధారణ రైతాంగ ప్రజలతో వివిధ విషయాలపై మాట్లాడడం, చర్చించడం, ప్రజలపై ఆధారపడడం, పని చేయడంలో గతం కంటే కొంత వరకు పాజిటివ్ మార్పు వచ్చింది; గ్రామ పార్టీ సెల్స్‌ను, గ్రామ పార్టీ కమిటీలను పునర్నిర్మాణం చేస్తున్నారు. ఖాళీలను (గ్యాపులను) చాలా వరకు సరిచేసారు, చేస్తున్నారు; విస్తరణ పనిలో కూడా కొంత ప్రగతి కనిపిస్తున్నది; పీఎల్‌జీఏ బేస్ ఫోర్స్ అభివృద్ధి చెందడంతో పాటు కొంత తర్ఫీదునిచ్చే పనిశైలి ప్రారంభమైంది; వివిధ స్థాయిల కమాండ్లను నిర్మించడం, వాటిని క్రియాశీలం చేసే పనిపై అధిక శ్రద్ధ పెట్టడం మొదలైంది; గెరిల్లా యుద్ధచర్యలలో వచ్చిన తగ్గుదలను అధిగమించేందుకు ప్రస్తుతం శత్రువుపై కౌంటర్ దాడులు చేసే మానసికత కొంత పెరిగింది; గ్రామ-గ్రామంలో, ఏరియా-ఏరియాలో కేకేసీ పునర్నిర్మాణం ప్రారంభమైంది. కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆర్‌పీసీలను పునర్నిర్మించడం, పలు నూతన గ్రామ, ఏరియా ఆర్‌పీసీల నిర్మాణ కృషి కూడా మొదలైంది; ప్రజా పోరాటాలు, ప్రజాసంఘాలను పునర్నిర్మించడం, కొన్ని ప్రజా సమస్యలను చేపట్టి ప్రజా పోరాటాలను నిర్మించే కృషి కొనసాగుతున్నది; ఇత్యాది, ఇత్యాది. అయితే, వీటన్నింటినీ కొద్దిగా పరిమాణాత్మకంగా వచ్చిన మార్పుగానే చూడాలి. దీని అర్థం, ఈ పరిమాణాత్మక మార్పుల నుంచి గుణాత్మక మార్పును తెచ్చేందుకు ప్రతి ఒక్క నాయకత్వ కామ్రేడ్, ప్రతి ఒక్క కామ్రేడ్ అలుపెరుగక కృషి చేయాలి. మార్పు కింది నుంచి పైకి అంటే నెగెటివ్ నుంచి పాజిటివ్ వైపు తీసుకుపోవాలి. పార్టీ సాధారణ పంథా అంటే వ్యూహం-ఎత్తుగడలకు, పార్టీ కార్యక్రమానికి సంబంధించిన పంథాతో కార్మికులు-రైతాంగంతో పాటు విద్యార్థులను, యువతను, మహిళల్ని, మేధావులను, ఆదివాసులను, దళితులను, మత మైనారిటీలను, జాతులను సంఘటితం చేయడం కోసం పార్టీ రూపొందించిన ప్రత్యేక పాలసీలను, కార్యక్రమాలను ఆచరణలో అమలు చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఈ మొత్తం కృషిలో విజయం సాధించాలంటే తప్పకుండా మనం మన ఆలోచనలను సరిదిద్దుకొని వాటిని వస్తుగత బాహ్య ప్రపంచపు అంటే వస్తుగత స్థితిలోని నియమాలకు అనుగుణంగా మలుచుకోవాలి. మార్క్సిస్టు తత్వశాస్త్రం-గతితార్కిక భౌతికవాదంలో ఒక ప్రముఖ విశిష్టత అది ఆచరణయోగ్యంగా ఉండడమేనని మనం గుర్తుంచుకోవాలి. సిద్ధాంతం ఆచరణపై ఆధారపడి ఉంటుందనీ, సిద్ధాంతానికి ఆధారం ఆచరణే అనీ, బదులుగా ఆచరణకు సిద్ధాంతం సేవ చేస్తుందనీ అది నొక్కి వక్కాణిస్తుంది. దెబ్బతిన్న స్థితి నుంచి బయటకు వచ్చామనే నిర్ధారణ మన స్వీయాత్మక భావాల ద్వారా కాకుండా ఆచరణలో వస్తుగత ఫలితాల ద్వారా

## గతితార్కిక భౌతికవాదానికి అనుగుణంగా రెండు విరుద్ధాంశాల మధ్య ఐక్యత విషయంలో, ఒకటిని రెండుగా విభజించి చూసే విషయాన్ని ఆచరణలో అమలు చేయడంలో మనం పట్టు సాధించాలి

ఏ విప్లవ కృషి ద్వారా అయినా ఆశించిన ఫలితాలను రాబట్టడానికి అత్యంత ముఖ్యమైన షరతు గతితార్కిక భౌతికవాద మూలసూత్రాలను ఆచరణలో సరైన రీతిలో అమలు చేయడమని అనుభవం మనకు నేర్పుతుంది. పార్టీని బోల్షివీకరించే కర్తవ్యాలు కావచ్చు, పార్టీని తప్పుల నుంచి లేదా కార్మికవర్గేతర ధోరణుల నుంచి బయటపడేసే కర్తవ్యాలు కావచ్చు, టీసీఓసీ క్యాంపెయిన్ లేదా ఏదేని చిన్న, మధ్య, పెద్ద రకపు మిలటరీ చర్య కావచ్చు, కేకేసీ–ఆర్‌పీసీ, నూతన రకం ప్రజా ఉద్యమాలను నిర్మించే కర్తవ్యాలు కావచ్చు – అన్నింటిలోనూ రెండు విరుద్ధాంశాల మధ్య ఐక్యత–పోరాటం సూత్రం, అలాగే ఒకటిని రెండుగా విభజించి విశ్లేషించే సూత్రం సరైన రీతిలో అమలు చేయగలిగితేనే కొన్నైనా విజయాలు సాధించవచ్చు. ప్రతి కర్తవ్యం ద్వారా అనుకూల ఫలితాలను సాధించాలంటే, ఏ కర్తవ్యాలను మనం పూర్తి చేయాలో లోతుగా అర్థం చేసుకోవాలి. సీరియస్‌నెస్ ప్రదర్శించకపోవడం, ఏకపక్ష ధోరణికి గురికావడం, పైపైన చూడడం కాకుండా లోతుగా, బహుముఖంగా చూసే–విశ్లేషించే పద్ధతిని చేపట్టాలి. మనం మన పనిలో ఆశించిన ఫలితాలను సాధించాలనుకుంటే, తప్పనిసరిగా మన ఆలోచనలను స్థల, కాల, పరిస్థితులకు అనుగుణంగా వస్తుగత బాహ్య ప్రపంచానికి అనుగుణంగా మలచుకోవాలని గుర్తుంచుకోవాలి. మనం స్వీయాత్మకతకు గురికాకుండా మన ఆలోచనలను ఈ నియమాలకు అనుగుణంగా మలచుకోలేకపోతే, మనం మన ఆచరణలో విఫలమవుతాం. అలా చేయలేకపోవడమే ఉద్యమం సెట్–బ్యాక్ స్థితికి చేరుకోవడానికి ఒక ప్రముఖ కారణంగా ఉంది. మన ఉద్యమం సెట్–బ్యాక్ స్థితికి చేరుకున్న స్థితిలో, మనం లోతుగా దాన్ని గురించి సమీక్షించి కొన్ని గుణపాఠాలు తీసుకున్నాం. మన ఆలోచనలను సరిదిద్దుకొని, వాటిని వస్తుగత బాహ్య ప్రపంచ నియమాలకు అనుగుణంగా మలుచుకోవడానికి కృషి చేసాం. ఈ విధంగా దెబ్బతిన్న స్థితి నుంచి మనం ఎంత వరకు బయటకు రాగలిగామనే వాస్తవిక నిర్ధారణ మన స్వీయాత్మక ఆలోచనలు కాకుండా గత రెండు సంవత్సరాల ఆచరణ నుండి లభించిన వస్తుగత ఫలితాలు చేయగలుగుతాయి. ఈఆర్‌బీ పరిధిలోని వివిధ రాష్ట్రాల, స్పెషల్ ఏరియాలలో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన చాలా రిపోర్టులు మనం చెప్పుకున్నాం. ఆ రిపోర్టులను లోతుగా సమీక్షించిన పిదప ఈ కింది సారాంశం లభించింది : పార్టీని బోల్షివీకరించే కృషిలో కొంత ప్రగతి ఉంది. అంటే సాధారణ కార్యకర్తల



లెక్కలేనన్ని వెనుకంజలు, మలుపులు మెలికలూ ఉన్నాయి. కన్ఫ్యూషియస్ (క్రీ.పూ. 551–476) నుంచి యువాన్ షి కాయ్ (1859–1916), చాంగ్ కై షేక్‌ల వరకు, చెన్ టు షి నుంచి వాంగ్ మింగ్, లీ షావ్ చీ, లిన్ పియావోల వరకూ అందరూ చరిత్ర ప్రవాహానికి వ్యతిరేకంగా సాగిన ప్రతీఘాతకులే. వారిలో ఎవ్వరూ చరిత్ర గతిని వెనక్కు తిప్పలేకపోయారు. పైగా ప్రతి ఒక్కరూ ఒక బండరాయిని ఎత్తి దాన్ని తమ కాళ్ల మీదనే పడవేసుకుని చివరకు తమకు తామే నాశనమయ్యారు.

ఏ రకమైన పరాజయాలు గాని, మలుపులు మెలకలూ గానీ విప్లవ పురోగమన లక్ష్యాన్ని అడ్డుకోలేవని మనం స్థిరంగా విశ్వసిస్తాం; ఈ విశ్వాసానికి 'ప్రజలు, ప్రజలు మాత్రమే ప్రపంచ చరిత్ర నిర్మాణంలో చోదక శక్తి' అన్న చారిత్రక భౌతికవాద దృష్టికోణమే ఆధారం. సమస్త కాలాలలోనూ కూడా ప్రజలే చరిత్రకు యజమానులు, ప్రజలు ఎల్లప్పుడూ విప్లవం చేయాలనే కోరుకుంటారు. చైర్మన్ మావో నేతృత్వంలో విశాల ప్రజానీకం దృఢంగా సోషలిజం మార్గం చేపట్టింది. కార్మికవర్గం, పేద, కింది మధ్యతరగతి రైతాంగం, చైనా ప్రజా విముక్తి సైన్య కమాండర్‌లు, యోధులు, విప్లవ క్యాడర్‌లు, విప్లవ మేధావులూ అందరికీ పార్టీ పట్లా, చైర్మన్ మావో పట్లా గాఢమైన కార్మికవర్గ విశ్వాసాలు ఉన్నాయి, సోషలిస్టు ఆశయం పట్ల అపారమైన ఉత్సాహం ఉన్నది. మనకు ప్రజలపై స్థిరమైన విశ్వాసం ఉండి వారిపై ఆధారపడినంత కాలం ఎటువంటి పరాజయాలనైనా మలుపులు మెలికలనైనా అధిగమించగలుగుతాం, ఎటువంటి కష్టాన్నైనా తట్టుకోగలుగుతాం. మన విప్లవ ఆశయ పురోగమనంలో ముందుకు వచ్చే పరాజయాలను గానీ మలుపులు మెలికలను గానీ అవకాశంగా తీసుకుని దేశ, విదేశీ వర్గ శత్రువులు మన కార్మికవర్గ నియంతృత్వాన్ని అణగదొక్కాలని చూస్తారు, కానీ దాని వల్ల వారికేమీ ప్రయోజనం ఉండదు. ఎందుకంటే మన విప్లవాశయం ప్రజల మౌలిక ప్రయోజనాల కోసం నిలబడుతుంది, ప్రజల ఆమోదాన్ని, మద్దతునూ గెలుచుకుంది.

'సైద్ధాంతిక, రాజకీయ పంథా సరిగా ఉన్నదా లేదా అన్నదే ప్రతిదాన్నీ నిర్ణయిస్తుంది'. అలాగే మన విప్లవం సరైన మార్క్సిస్టు–లెనినిస్టు పంథా మార్గదర్శకత్వంలో నడుస్తున్నది కనక ఏ రకమైన పరాజయాలు గానీ మలుపులు మెలికలూ కానీ విప్లవాశయ పురోగమనాన్ని అడ్డుకోలేవని కూడా మనం స్థిరంగా విశ్వసిస్తాం. మార్క్సిజం–లెనినిజాన్ని చైనా విప్లవ నిర్దిష్ట ఆచరణతో సమైక్యం చేసిన ఫలితమే చైర్మన్ మావో కార్మికవర్గ విప్లవ పంథా; విప్లవంలో విజయం సాధించడానికి ఇది మౌలిక హామీ. చైర్మన్ మావో కార్మికవర్గ విప్లవ పంథా వల్ల మాత్రమే మనం సామ్రాజ్యవాదాన్ని, చాంగ్ కై షేక్ ముఠానాయకుడిగా ఉన్న కొమింగ్‌టాంగ్ ప్రతీఘాతకులనూ ఓడించాం, ఆయుధాలు గుంజుకున్నాం, రాజకీయాధికారం స్వాధీనం చేసుకున్నాం, సోషలిస్టు విప్లవంలోను నిర్మాణంలోనూ గొప్ప విజయాలు గెలుచుకున్నాం. ఒక తప్పుడు పంథా ఆధిపత్యంలో ఉన్నప్పుడు మన పోరాటాలలో పరాజయాలు, మలుపులు,

మెలికలూ ఉండి విప్లవానికి తీవ్రమైన నష్టం కలిగించాయి, విప్లవాన్ని వైఫల్యం చెందించాయి కూడా; అయితే సరైన పంథా ఆధిపత్యంలో ఉన్నప్పుడు, మన పోరాట క్రమంలో ముందుకు వచ్చే పరాజయాలు, లేదా మలుపులూ మెలికలూ కేవలం పాక్షికం, తాత్కాలికం, వీటిని నిర్మూలించడం కష్టం కాదు. అందువల్ల సరైన పంథా మార్గదర్శకత్వంలో విజయాలు ఎల్లప్పుడూ ప్రాథమికంగానూ, పరిస్థితి ఎల్లప్పుడూ అద్భుతంగానూ ఉంటుంది. సుదీర్ఘ పోరాటాల పరీక్షలు చవి చూసిన మన పార్టీ, రాజ్య అంగాలు, ప్రజా విముక్తి సైన్యమూ ఎటువంటి తుఫానులనైనా ఎదుర్కోగలదు. ఎనిమిది సంవత్సరాల పాటు మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవంలో రాటుదేలిన తరువాత, మన దేశంలో మునుపెన్నడూ ఎరుగని విధంగా కార్మికవర్గ నియంతృత్వం సంఘటితం అయింది. మనం విప్లవ ఐక్యతను పటిష్టం చేసి, చైర్మన్ మావో కార్మికవర్గ విప్లవ పంథాను దృఢంగా అమలు చేసి, రెండు విభిన్న తరహా వైరుధ్యాలను సరిగా గుర్తించి పరిష్కరించినంతకాలం అద్భుతమైన విప్లవ పరిస్థితిని మరింత అద్భుతం చేయగలుగుతాం.

'భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉన్నది, మార్గం మలుపులు మెలికలతో కూడుకుని ఉన్నది'. ఇది లెక్కలేనన్ని చారిత్రక అనుభవాలను క్రోడీకరించగా వచ్చిన శాస్త్రీయమైన నిర్ధారణ. ఆచరణలో రుజువయినది.

***

**"భారత కార్మికవర్గ సంఘటిత అగ్రగామి నూతన పార్టీ – భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయం వైపు నడిపిస్తుంది, ప్రపంచవ్యాప్తంగా సోషలిజం, కమ్యూనిజం నెలకొల్పే వరకూ పని చేస్తుంది".**

**– పార్టీ కార్యక్రమం, సీపీఐ (మావోయిస్టు)**



**సర్క్యులర్ నెంబర్: 01/2018** **(పార్టీ సభ్యుల వరకు)**

## మార్క్సిజం-లెనినిజం-మావోయిజంపై ఆధారపడి కొనసాగుతున్న బోల్షివీకరణ ప్రక్రియలో ఆశించిన సఫలత కోసం తీవ్రంగా కృషి చేయండి!

**– తూర్పు రీజనల్ బ్యూరో**
**సీపీఐ (మావోయిస్టు)**

మన పార్టీ కేంద్రకమిటీకి చెందిన తూర్పు రీజనల్ బ్యూరో (ఈఆర్‌బీ) మార్గదర్శకత్వంలో గత రెండు సంవత్సరాలలో మొత్తం ఈఆర్‌బీ పరిధిలోని వివిధ రాష్ట్రాల్లో పార్టీని మరియు ఉద్యమాన్ని సెట్-బ్యాక్ స్థితి నుంచి బయటపడేసేందుకు ఒక తీవ్రమైన ప్రయత్నం చేసామనేది తెలిసిందే. వివిధ రాష్ట్రాల్లో వాస్తవిక స్థితి మరియు సమస్యలపై సీరియస్‌గా సమీక్షించుకున్నాం. పార్టీని అన్ని విధాలా బోల్షివీకరించడం, దానిని ప్రజాపునాదిపై నిలబడుతూ బలోపేతం చేయడం, పీఎల్‌జీఏలో కొనసాగుతున్న బలహీనతలు-లోపాలను తొలగించుకొని అన్ని విధాలా దాన్ని అభివృద్ధి-బలోపేతం చేయడం, ఐక్యసంఘటన విషయంలో కొనసాగుతున్న బలహీనతలను సరిదిద్దుకొని దాన్ని మునుపటి కంటే మరింత బలోపేతం చేసే కర్తవ్యాలను ఎంత వరకూ అమలు చేయగలిగామనే విషయాన్ని కూడా లోతుగా చర్చించాం. సమీక్షలో ముందుకు వచ్చిన సారాంశాన్ని బట్టి, ఉద్యమాన్ని ప్రస్తుత సెట్-బ్యాక్ స్థితి నుంచి బయటపడే దిశలో ఒక అడుగు ముందుకు వేయగలుగుతామనే అంశం స్పష్టంగా కనపడుతున్నది.

ఈ స్థితిలో పై అనుకూలాంశాన్ని వినియోగించుకొని పార్టీ నాయకత్వాన్ని మరింత సంఘటితం, చలనశీలం-క్రియాశీలం-గతిశీలం-ఐక్యం చేసే లక్ష్యంతో బోల్షివీకరణ ప్రక్రియను ఆశించిన లక్ష్యం వైపు ముందుకు తీసుకెళ్లాలని ఈఆర్‌బీ నిర్ణయించింది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకే ఈ సర్క్యులర్‌ను విడుదల చేస్తున్నది. ఈ సర్క్యులర్ వెలుగులో ఆచరణను మెరుగుపర్చుకోవడం, ఉన్నత స్థాయి చర్చ నిర్వహించడం, విమర్శ-ఆత్మవిమర్శ చేసుకోవడం మొదలైన పద్ధతులను మొత్తం పార్టీలో వివిధ స్థాయిల్లో అమలు చేయాలి. మొత్తం పార్టీ సైద్ధాంతిక, రాజకీయ స్థాయిని అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రధానంగా నాయకత్వ కమిటీలు ఈ సర్క్యులర్‌ను లోతుగా అధ్యయనం చేయాల్సిందిగా ఈఆర్‌బీ పిలుపునిస్తోంది.

ఈ సర్క్యులర్‌లోని ముఖ్యాంశాలు ఇవి :

ఆధారపడిన కేంద్రీకృతంలో భాగంగా ప్రజాస్వామిక కోణాన్ని సీరియస్‌గా అమలు చేయాలి. అయితే ప్రజాస్వామ్యం పేరుతో అతి-ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించకూడదు. పార్టీ నిబంధనావళికి అనుగుణంగా యావత్తు పార్టీ కమిటీల సమావేశాలు రెగ్యులర్‌గా నిర్వహించాలి. సమావేశం కోసం పలు నిర్ధారిత విషయాలు (ఎజెండా) ఉండాలి. దానిపై చర్చ జరిపి కొన్ని నిర్దిష్ట నిర్ణయాలు కూడా తీసుకోవాలి. ప్రతి ఒక్క పార్టీ కమిటీ ఒక నిర్ణీత సమయావధిలో తన పై కమిటీకి రాతపూర్వకంగా వివరమైన రిపోర్టును పంపాలి. నేడు మనం ఏ పరిస్థితుల్లో పనిచేస్తున్నామో దానిని దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించడం కోసం సమయాన్ని కేటాయించడం కాకుండా, కేవలం మీటింగులకే అధిక సమయాన్ని వెచ్చించడం ఎంతమాత్రమూ ఉచితం కాదు. పార్టీ వ్యాసాలు, సర్క్యులర్లు మొదలైనవి కూడా బాగా పెద్దవిగా, సంక్లిష్టంగా, కఠిన భాషలో కాకుండా సహజమైన, సరళమైన భాషలో, చిన్న సైజులో తీసుకొని రావాలి;

**2) పార్టీకి గల కార్మికవర్గ స్వభావాన్ని నిలబెట్టడం కోసం మధ్య-మధ్యలో దిద్దుబాటు ఉద్యమాన్ని నిర్వహించడం అత్యంత అవసరం :** పార్టీలో తలెత్తే కార్మికవర్గేతర ధోరణులను లేదా బూర్జువా, పెటీబూర్జువా ధోరణులను పూర్తిగా రూపుమాపేందుకై మధ్య-మధ్యలో ఒక ఉద్యమంగా, క్యాంపెయిన్‌గా "దిద్దుబాటు ఉద్యమాన్ని" పై నుంచి కింది వరకూ, కింది నుంచి పై వరకూ నిర్వహించాలి, ఇది అనుకున్న ఫలితాలు సాధించేలా ఉండాలి. మన దేశం అర్ధవలస, అర్ధభూస్వామ్య స్వభావం కలిగిన వెనుకబడిన దేశం. విశాల గ్రామీణ ప్రాంతమే కార్యకలాపాలు సాగించేందుకు ప్రధాన కేంద్రం. అందువల్ల, మన పార్టీలోకి పెటీబూర్జువా వర్గం నుంచి వచ్చినవారే మెజారిటీగా ఉంటారు. ఈ విధంగా వర్గ ప్రాతిపదికే యావత్తు కార్మికవర్గేతర ధోరణులు తలెత్తడానికి ప్రధాన వనరుగా ఉంటుంది లేదా జన్మస్థానంగా ఉంటుంది. అందువల్ల పార్టీలో కార్మికవర్గేతర ధోరణులు తలెత్తుతున్నప్పుడు, ఆ సమయంలో ఒక పథకం ప్రకారం 'దిద్దుబాటు ఉద్యమాన్ని' నిర్వహించాలి. ఇందులో ఏమాత్రం సడలింపు ఉండకూడదు. సడలింపు ఉండడమంటేనే ఉద్దేశ్యపూర్వకంగా కార్మికవర్గ అగ్రగామి దళంతో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీని పెటీబూర్జువా వర్గ స్వభావం కలిగిన పార్టీగా మార్చడం. అందువల్ల తగిన సమయంలో నిర్ధారిత తప్పుడు ధోరణులకు, పనిశైలికి వ్యతిరేకంగా దిద్దుబాటు ఉద్యమాన్ని నిర్వహించాలి;

**3) పార్టీలో విమర్శ, ఆత్మవిమర్శ శైలిని అమలు చేయండి :** కార్మికవర్గానికి మరియు కమ్యూనిస్టు పార్టీకి ప్రాణం విమర్శ-ఆత్మవిమర్శ. ఎందుకంటే ఈ ఆయుధాన్ని సరిగా, తగిన రీతిలో వినియోగించగలిగితే పార్టీలో కార్మికవర్గ స్వభావం మరింత స్వచ్ఛంగా, ఉజ్వలంగా మారుతుంది. అయితే విమర్శ-ఆత్మవిమర్శ శైలిని సరిగా నిర్వహించుకునేందుకు మనం పలు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. అవి : (క) విమర్శ-ఆత్మవిమర్శ కేవలం రాజకీయ, నిర్మాణ విషయాలపైనే కేంద్రీకరించి నిర్వహించాలి, అంతేతప్ప అనవసరమైన విషయాలపై



విషయం, మరో కామ్రేడ్ లేవనెత్తే పలు సంవత్సరాల ముందటి విషయం - వీటన్నింటిలోనూ ఏకపక్ష దృక్పథం ప్రబలంగా కనపడుతుంది. అయితే, కామ్రేడ్ మావో చెప్పినట్లు "పరిశోధన చేయకుండా మాట్లాడే హక్కు ఎవరికీ ఉండదు" అనేది మనందరికీ చాలా స్పష్టంగానే తెలుసు. పరిశోధనకు గల ప్రాధాన్యత గురించి కామ్రేడ్ మావో ఇలా అన్నారు, "ఎవరైతే పరిశోధన చేయరో, వారికి మాట్లాడే హక్కు ఎంతమాత్రమూ ఉండదు, 'ప్రభుత్వ వాహనం నుంచి దిగగానే' చాలా మంది బాగా రొద చేస్తుంటారు, తమ ఇష్టానుసారం వ్యవహరిస్తుంటారు, ఏదోక విషయంపై రంధ్రాన్వేషణ చేస్తుంటారు, ఏదోక విషయాన్ని నిందిస్తూ ఉంటారు, అయితే నిజానికి అటువంటి వారందరూ అపజయాలను చవిచూస్తుంటారు. ఎందుకంటే అలాంటి భావాలు, ఆలోచనలు పరిశోధనపై ఆధారపడినవి కావు, అవి కేవలం వట్టి కబుర్లు మాత్రమే."

అందువల్ల, ఏదైనా ఆరోపణ చేసేటప్పుడు అది వాస్తవాలపై ఆధారపడి ఉంటే, వాటిపై ఆధారపడి సత్యాన్ని అన్వేషించే అవకాశం ఉంటుంది. వాస్తవంతో సంబంధం లేకుండా ఒకరికి వ్యతిరేకంగా మరొకరు ఏదైనా ఆరోపణ చేస్తున్నారనేది అర్థమైతే, ఆరోపణ చేసే కామ్రేడ్ లక్ష్యం లేదా ఉద్దేశ్యం ఏమిటో పరిశోధన చేయాలి, దానిపై ఆధారపడి తగిన చర్యను కూడా తీసుకోవాలి. దీంతో పాటు, ఏకపక్షంగా వ్యవహరించే స్థితికి గురికాకుండా ఉండేందుకై, ఏదేని వైరుధ్యంలోని రెండు అంశాల ప్రత్యేకతలను అర్థం చేసుకోవడానికి గల ప్రాధాన్యత గురించి చెబుతూ కామ్రేడ్ మావో తరచుగా యుద్ధశాస్త్రంపై సున్ జు చెప్పిన ఒక విషయాన్ని ప్రస్తావిస్తూ ఉండేవాడు, "శత్రువును గురించి తెలుసుకో, నీ గురించి తెలుసుకో, అప్పుడు నీవు ఓటమి గురించి భయపడకుండా వందలాది యుద్ధాలు చేయగలుగుతావు." అలాగే, ఏకపక్షతకు గురికాకుండా ఉండేందుకై చాంగ్ వంశానికి చెందిన వేయి చాంగ్ చెప్పిన మరో విషయాన్ని కూడా ఆయన చెప్పేవారు, "రెండు పక్షాల మాటలనూ వింటే నీ అవగాహన పెరుగుతుంది."

నిర్లక్ష్య ధోరణి అంటే, యావత్తు ప్రత్యేకతలపై ఆధారపడి వైరుధ్యాలను అర్థం చేసుకోకపోవడం ప్రతి వైరుధ్యంలోని రెండు అంశాల ప్రత్యేకతలపై ఆధారపడి అర్థం చేసుకోకపోవడం, అంటే దీని అర్థం, ఏదేని వస్తువును చాలా లోతుగా పరిశీలించాల్సిన, బాగా దీర్ఘంగా అధ్యయనం చేయాల్సిన అవశ్యకతను నిరాకరించడం, వాటి గురించి దూరం నుంచే కేవలం పైపైన మాత్రమే చూసి, వాటిని పరిష్కరించే ప్రయత్నంలోకి దిగడం. అందువల్ల, ప్రస్తుతం దెబ్బతిన్న స్థితి పట్ల పాజిటివ్ దృక్పథాన్ని అవలంబించి దాని నుంచి బయటపడేందుకు కృషి చేయడమంటే, మనం తప్పనిసరిగా పైన పేర్కొన్న యావత్తు తప్పుడు ధోరణులను, దృక్పథాలను పూర్తిగా వదులుకొని మన వైఖరులను మార్చుకుంటూ సరైన దృక్పథాన్ని అవలంబించాలి. అప్పుడు మాత్రమే నిర్దిష్ట

విషయం పట్ల నిర్దిష్ట విశ్లేషణ చేసి మన కర్తవ్యాలను విజయం వైపుగా ముందుకు తీసుకుపోవడంలో సమర్థులం కాగలుగుతాం.

## నాయకత్వ పద్ధతిని మరింత మెరుగుపరచండి, క్రియాశీలం చేయండి

మన పార్టీని అన్ని విధాలా బోల్షివీకరిస్తూ, శత్రువు నుంచి ఎదురవుతున్న కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ పార్టీనీ, ఉద్యమాన్ని పురోగమింపజేసేందుకు కృషి చేస్తున్న ప్రస్తుత సమయంలో పార్టీ నాయకత్వ పద్ధతిని మరింత మెరుగుపరచుకోవడం, క్రియాశీలం చేయడం, ప్రభావయుతం చేయడం ఒక తప్పనిసరి షరతు. అందువల్ల కింద పేర్కొన్న విషయాలపై శ్రద్ధ పెట్టడం అవసరం. అవి : ఎంఎల్ఎంపై నాయకత్వ అవగాహనను మరింత పెంపొందించాలి, ఎందుకంటే ఎంఎల్ఎంను మంత్రంలా వల్లించడం కాదు. అది ఒక గతిశీల శాస్త్రం, మార్గదర్శక సిద్ధాంతం. అందువల్ల ఈ మార్గదర్శక సిద్ధాంతంపై పైపైన కాకుండా, ఒక లోతైన అవగాహన ఏర్పరచుకోవడం అవసరం. ఈ అవసరాన్ని తీర్చడం కోసం సిద్ధాంతానికీ, ఆచరణకూ మధ్య మంచి సమన్వయాన్ని సాధించాలి. సిద్ధాంతంపై పట్టు కేవలం ఒకటి-రెండు వ్యాసాలను అధ్యయనం చేస్తేనే రాదు, సమస్యలను పరిష్కరించడంతో జోడించి అధ్యయనం చేస్తేనే కొంత పట్టు పెరుగుతుంది. అయితే, వాస్తవం ఏమిటంటే, పై ప్రక్రియను మనం బాగా చిన్నచూపు చూస్తున్నాం. ఎంఎల్ఎంపై ఇంతటి తేలికైన, పైపై జ్ఞానం ఉంటే, ఏ పరిస్థితిలోనైనా మనం వివిధ రివిజనిస్టు, పోస్ట్‌మాడర్నిస్టు, పారుబోతు, విప్లవ వ్యతిరేక భావాలకు వ్యతిరేకంగా దీటుగా సైద్ధాంతిక, రాజకీయ పోరాటాన్ని సాగించడంలో అసమర్థులమవుతాం. అందువల్ల సమస్యలను పరిష్కరించే ఉద్దేశ్యంతో జోడిస్తూ ఎంఎల్ఎంను నిరంతరాయంగా అధ్యయనం చేస్తూ ఉండాలి. ఇది పార్టీని అన్ని విధాలా మరింత బోల్షివీకరించడం కోసం అత్యంత అవసరం.

అయితే, ఇందుకు భిన్నంగా, నేను ఎంఎల్ఎం సిద్ధాంతాన్ని ఎంతో చదువుతాను, దాన్ని గురించి నాకు తెలుసు, ఎంఎల్ఎం గురించి కార్యకర్తలలో కొంత మంది కామ్రేడ్స్‌కు అవగాహన లేదు, అయినప్పటికీ వారినే వివిధ పార్టీ కమిటీల నాయకత్వ పదవులలోకి తీసుకుంటారు, కానీ నన్ను తీసుకోరు, వగైరా, వగైరా వంటి భావాలు కొంత మంది కామ్రేడ్స్‌లో కనపడుతూ ఉంటాయి. నిజానికి సిద్ధాంతం పట్ల అవగాహనకు సంబంధించిన పై మాటలన్నీ పుస్తక జ్ఞానానికి సంబంధించిన వ్యక్తీకరణలే. అవి చాలా పైపైన, తేలికగా ఉంటాయి. ప్రత్యేకించి, పెటీ-బూర్జువా వర్గం నుండి వచ్చిన కొంత మంది మేధావి కామ్రేడ్స్‌లో అటువంటి భావాలు స్పష్టంగా కనపడతాయి. కానీ భూమిలేని, పేద రైతాంగం నుంచి, ఆదివాసుల, దళితుల నుంచి వచ్చిన కామ్రేడ్స్ చాలా వరకు విద్యావంతులు కాకపోవడం వల్ల వారిలో సిద్ధాంత



విప్లవోద్యమంలో వెల్లువ సృష్టించేందుకు కామ్రేడ్ మావో దీర్ఘకాల ప్రజాయుద్ధ వ్యూహంలో భాగంగా విముక్తి ప్రాంతాల స్థాపన, పథకం ప్రకారం రాజకీయాధికారాన్ని స్థాపించడం, వ్యవసాయ విప్లవ తీవ్రతను పెంపొందించడం, విస్తృతంగా మిలీషియాను, స్థానిక, రెగ్యులర్ ఎర్రసైన్యాన్ని నిర్మించడం కోసం సరైన పని పద్ధతులను అమలు చేసి సాధారణ ప్రజలను సాయుధం చేయడం, నిరంతరం రాజకీయాధికారాన్ని విస్తరించడం - మొదలైన కర్తవ్యాలను రూపొందించారు.

ఇదే విధంగా మన దేశంలో విప్లవోద్యమంలో తలెత్తిన గడ్డు స్థితి నుంచి బయటపడేందుకు సీసీ-4, సీసీ-5 సమావేశాలు కొన్ని ఆవశ్యక కర్తవ్యాలను రూపొందించాయి. మనమంతా ఆ కర్తవ్యాలను అమలు చేసే ప్రక్రియలోనే ఉన్నాం. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీ-5 సమావేశం 'ప్రస్తుత పరిస్థితి-మన కర్తవ్యాలు' అనే సర్క్యులర్ ద్వారా తిరిగి విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకై అంతర్జాతీయ-దేశీయ పరిస్థితిలో మునుపటి కంటే అనుకూలాంశాలను పేర్కొంది. దీంతో పాటు ఈ అనుకూలాంశాలను వాస్తవికంగా వినియోగించుకునేందుకు పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను బలోపేతం చేసుకునేందుకై పలు నూతన కర్తవ్యాలను కూడా సూచించింది.

అందువల్ల, వెనక్కు తగ్గడం, తిరిగి ముందుకు పోవడం - ఒక వస్తువులో పనిచేసే 'రెండు విరుద్ధాల ఐక్యత-ఘర్షణ' ప్రక్రియ అవుతుంది. ఈ గతితార్కిక భౌతికవాద దృక్పథాన్ని చేపట్టడం ద్వారానే అనుకూలాంశాలను వినియోగించుకొని పార్టీనీ, ఉద్యమాన్ని తిరిగి ముందుకు వెళ్లే స్థితికి తీసుకెళ్లగలుగుతాం. అందువల్ల మనం పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటన అంటే మూడు అద్భుత ఆయుధాలను క్రమంగా బలోపేతం చేయాలి.

**1) పార్టీని బలోపేతం చేయడం మన మొదటి కర్తవ్యం :** విప్లవానికి సంబంధించిన ఏ పనిలో అయినా విజయం సాధించేందుకు ఒక బలమైన పార్టీ ఉనికిలో ఉండడం కీలకమైన షరతు. అందువల్ల పార్టీని అన్ని విధాలా అంటే కింది నుంచి పై వరకూ ప్రతి ఒక్క పార్టీ కమిటీని నిర్మించి, సరైన విప్లవకర కార్యకలాపాలు నిర్వహించేదిగా మలుచుకోవడం మన మొట్టమొదటి, అత్యంత ప్రాముఖ్యత కలిగిన కర్తవ్యం. ఆ విధంగా చేయడం ద్వారానే పార్టీ పునాది బలోపేతం అవుతుంది. దీంతో పాటు ఎంఎల్ఎంపై ఆధారపడి పార్టీ రాజకీయాలతో శిక్షణ-తర్ఫీదునిచ్చే కార్యక్రమాలను కూడా పార్టీ సిలబస్ ప్రకారం నిర్వహించాలి. పై ప్రక్రియతో పాటు ప్రత్యక్షంగా వర్గ పోరాటంలో పాల్గొనే ఆచరణాత్మక కృషిలో భాగం చేయాలి. అంటే ఉత్పత్తి పని, వర్గ పోరాటం, సిద్ధాంత అధ్యయనం - ఈ మూడు పనులను సమన్వయంతో నడపాలి. పార్టీ కమిటీ వ్యవస్థలో కేంద్రీకృత ప్రజాస్వామ్య నియమాలలో భాగంగా సమిష్టి చర్చలు, సమిష్టి నిర్ణయాలు, పని విభజన, సమిష్టిగా పని చేయడం-వ్యక్తిగత చొరవ మధ్య సమన్వయం, సమిష్టి తనిఖీ మొదలైన పద్ధతులను సీరియస్‌గా అమలు చేయాలి. ప్రజాస్వామ్యంపై

ఎల్లప్పుడూ ఎత్తిపట్టాలి. పైన పేర్కొన్న యావత్తు విషయాలను అంటే బలమైన పార్టీ స్ఫూర్తిని, యావత్తు నాయకత్వ కామ్రేడ్స్ అంటే సీసీ సభ్యుల నుంచి పార్టీ సెల్‌తో పాటు యావత్తు కేడర్ల వరకు దృఢంగా ఎత్తిపట్టాలి.

## సెట్-బ్యాక్ స్థితి నుంచి బయటకు వచ్చేందుకై పరిస్థితిలో కనిపించే అనుకూలాంశాలను పూర్తిగా వినియోగించుకోండి! పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటన అంటే మూడు అద్భుత ఆయుధాలను క్రమంగా బలోపేతం చేయండి!

గత నాలుగు సంవత్సరాలలో మనం సెట్-బ్యాక్ లేదా దెబ్బతిన్న స్థితి నుంచి బయటకు వచ్చేందుకై కృషి చేస్తున్నామనేది తెలిసిందే. ఈ కృషిలో కొంత మేరకు విజయం కూడా సాధించాం. అయితే ఆశించిన-అనుకున్న విజయం సాధించలేదు. దీనికి ఒక ముఖ్యమైన కారణం - సెట్-బ్యాక్ లేదా దెబ్బతిన్న స్థితిలో కూడా రెండు కోణాలు ఉంటాయనే విషయాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోవడం. అంటే ఒక కోణం దెబ్బతిన్న స్థితిని మరింత దుర్బలం చేస్తుంది, రెండవ కోణం ఆ స్థితి నుంచి బయటకు తెస్తుంది. దీని అర్థం దెబ్బతిన్న స్థితి అనేది స్థిర స్వభావం కలిగిన అంశం కాదు. ఇందుకు భిన్నంగా, రెండు విరుద్ధాంశాల ఐక్యతను అది వ్యక్తం చేస్తుంది.

అందువల్ల మనం ప్రతికూలతల మధ్యనే అనుకూల అంశాలను అన్వేషించి, వాటిని వినియోగించుకోవడం కోసం తగిన ఎత్తుగడలను, కర్తవ్యాలను రూపొందించుకోవడం అవసరం. మన కేంద్రకమిటీ కూడా ప్రస్తుత గడ్డు పరిస్థితి నుంచి బయటకు వచ్చి తిరిగి విప్లవోద్యమాన్ని పురోగమింపజేయడం కోసం, ఈ అనుకూల అంశాన్ని వినియోగించుకోవడానికై 'ప్రస్తుత పరిస్థితి-మన కర్తవ్యాలు' పేరుతో సర్క్యులర్‌ను విడుదల చేసింది. ఉదాహరణకు, రష్యా విప్లవంలో కూడా 1905 విప్లవం విఫలమైన తర్వాత 1907 నుంచి 1912 వరకు వెనక్కు తగ్గే ఎత్తుగడలనే అవలంబించారు. ఆ ఎత్తుగడలలో వెనక్కు తగ్గే సమయంలోనూ, తిరిగి ముందుకు పోవడానికి కూడా అనుకూలాంశాన్ని వినియోగించుకునేందుకు తోడ్పడే కర్తవ్యాలను రూపొందించారు. చైనా విప్లవ అనుభవంలో 1927లో చైనా విప్లవం విఫలమైనప్పుడు, వెనక్కు తగ్గే స్థితే తలెత్తింది. ఇటువంటి దుర్బల స్థితి నుంచి బయటకు వచ్చి తిరిగి విప్లవోద్యమంలో పురోగమింపజేసేందుకు తగిన ఎత్తుగడలను రూపొందించుకున్నారు.

పై రెండు విధాలుగా వెనక్కు తగ్గిన స్థితులు 'సార్వత్రిక తిరుగుబాటు', 'దీర్ఘకాల ప్రజాయుద్ధం' అనే రెండు రకాల వ్యూహాలలో భాగంగా పొందిన అనుభవాలు. అయితే ఈ రెండు అనుభవాలు వెనక్కు తగ్గడంలో సాపేక్షిక లేదా అస్థిర స్వభావానికి ఉదాహరణలు. అందువల్ల, రష్యా దేశంలో 1912 తర్వాత తిరిగి విప్లవోద్యమంలో వెల్లువ వచ్చింది, చివరికి 1917లో రష్యా సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. అలాగే 1927లో చైనా విప్లవం విఫలమైన తర్వాత తిరిగి



అధ్యయనం చేయడం పట్ల అంత ఆసక్తి కనిపించదు. వారు ఆచరణ పైనే అత్యంత ఆసక్తి కనబరుస్తారు. ప్రాధాన్యత కలిగిన కమిటీల్లోకి క్రమంగా వారు వెళ్లే కొలదీ, కమిటీ మీటింగులలోనే ఎక్కువ సమయం పోవడం వల్ల ఏదేని విప్లవ వ్యతిరేక సైద్ధాంతిక, రాజకీయ పంథా ముందుకు వస్తే, సరిగా ఆ పంథాను వ్యతిరేకించడం, దానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక-రాజకీయ పోరాటం నడపడంలో అసమర్థులు-అసహాయులు అవుతారు. నడి సముద్రంలో నావ మునిగిపోయినట్లు అనిపిస్తుంది. ఆ సమయంలో వారిలో అనుభవవాద భావాలు వ్యక్తం కావడాన్ని చూడవచ్చు.

మన పార్టీలో ఎక్కువ మంది కామ్రేడ్స్ చదువురాని వాళ్లు కావడం వల్ల, దీన్ని సరి చేయడానికి సిద్ధాంతాన్ని ప్రస్తుత ఆచరణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో వీలైనంత అధిక శ్రద్ధతో అధ్యయనం చేయడం అవసరం. దీంతో పాటు పుస్తక జ్ఞానం కలిగిన కామ్రేడ్స్‌ను ఆచరణలోకి దించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఆ విధంగా చేయగలిగితే నాయకత్వ పద్ధతిలో తప్పకుండా మునుపటి కంటే కొంత మెరుగుదల వస్తుంది.

## కార్యకర్తలతో మరింతగా కలిసిపోవడం, వారితో మమేకం కావడం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం ఎంతో అవసరం

పార్టీ పంథా, పాలసీలు, కార్యక్రమం రూపొందిన తర్వాత వాటిని అమలు చేయడం కోసం కార్యకర్తలే నిర్ణయాత్మక శక్తులు అవుతారని మనకు తెలుసు. అందువల్ల రూపొందించుకున్న కార్యక్రమాలను కార్యకర్తల ద్వారా అమలు జరపడం కోసం అందుకు సంబంధించిన ప్రతి ఒక్క విషయంపై విస్తృతంగా చర్చ నిర్వహించి, ఎటువంటి పనిశైలిని అవలంబించాలో స్పష్టంగా అర్థం చేయించే పద్ధతిని చేపట్టాలి. అలా కాకుండా కార్యకర్తలతో కేవలం 'మనం అనుకున్న పని చేయాలి' అనడం ఏమాత్రం సరికాదు. ఇది పెత్తందారీతనం లేదా ఆజ్ఞలు జారీ చేసే పద్ధతి. కానీ మనం ప్రజాస్వామిక పద్ధతిని, అర్థం చేయించే-ఒప్పించే పద్ధతిని చేపట్టాలి. చివరకు ఆజ్ఞలు జారీ చేసే పద్ధతిని అనుసరించడం వల్ల, మనం చేసిన కృషిని సమీక్షించినప్పుడు దాని ఫలితం నిర్ధారిత లక్ష్యాన్ని సాధించడంలో అసఫలతగానే ఉంటుంది. నిజానికి మన కృషిలో ముందుకు పోవడం కాకుండా వెనక్కు రావడానికి, గడ్డు స్థితిలో కూరుకుపోవడానికి ఇదే మూల కారణం. అయినప్పటికీ కొంత మంది మన నాయకత్వ కామ్రేడ్స్ అటువంటి పెత్తందారీ పద్ధతిని అమలు చేయడాన్నే ఇష్టపడతారు. తర్వాత అపజయం ఎదురైతే కార్యకర్తలనే బాధ్యులను చేస్తారు. నాయకత్వానికీ కార్యకర్తలకూ మధ్య సంబంధాలను స్నేహపూర్వకమైనవిగా, కార్యకర్తలను ఆచరణకు పురికొల్పే నిర్ణయాత్మక శక్తిగా కాకుండా గురు-శిష్య సంబంధాలుగా చూసే భూస్వామ్య దృక్పథం కొంత మంది నాయకత్వ కామ్రేడ్స్‌లో ఉంది. ఫలితంగా,

కార్యక్రమాలలో నెగెటివ్ ఫలితాలు లభించడం అనివార్యం అవుతుంది. ఇందుకోసం కార్యకర్తలనే నిర్ణయాత్మక శక్తిగా భావించి వారితో అత్యంత స్నేహపూర్వక సంబంధాలు ఏర్పరచుకుంటూ, వారికి ఆ విధంగా శిక్షణనివ్వడం-వారిని తర్ఫీదు చేయడం చేసినప్పుడు మాత్రమే తిరిగి పార్టీ నిర్ణయించిన నిర్ణీత సమయావధిలో నిర్ధారిత కార్యక్రమాలను పూర్తి చేయడం సాధ్యమవుతుంది. అందువల్ల మన మహోపాధ్యాయులు ఇలా బోధించారు - కార్యకర్తలతో అధిక సమయాన్ని గడపండి, కార్యకర్తల మధ్యనే ఉండండి, విస్తృతంగా రాజకీయ చర్చలు నిర్వహిస్తూ ఒక రాజకీయ వాతావరణాన్ని సృష్టించండి.

## ఎట్టి పరిస్థితిలోనైనా ఐక్య సీపీఐ (మావోయిస్టు)ను బలోపేతం చేయడం కోసం నిరంతరం ఉజ్వలమైన పార్టీ చైతన్యాన్ని ఎత్తిపట్టండి

గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న విప్లవ వర్గ పోరాట కొలిమిలో కాకలుతీరిన మన పార్టీ నేడు మొత్తం దేశ రాజకీయ జీవితంలో ఒక ముఖ్యమైన శక్తిగా ఆవిర్భవించింది. అయినప్పటికీ మనం అనేక రకాల సవాళ్లను ఎదుర్కోవలసి వస్తోంది. చారిత్రాత్మక లక్ష్యానికి చేరుకునే కర్తవ్య సాధన కోసం కష్టపడి, వంకర-టింకర మార్గంలో ప్రయాణించాల్సి వస్తోంది. అందువల్ల, భావజాలాన్ని, రాజకీయ కార్యకలాపాలను, నిర్మాణాన్ని మునుపటికన్నా మిన్నగా నిలకడైన, క్రమశిక్షణతో కూడుకున్న బోల్షివీకరణ ప్రక్రియను నిరంతరం కొనసాగించడం మన విధి. పార్టీని మరింత నిర్దిష్టంగా, నిలకడగా చేసేందుకు యావత్తు పార్టీ సభ్యులు, కార్యకర్తలు, కేడర్లు మన పార్టీ స్ఫూర్తిని మరింత ఉన్నత స్థాయికి పెంపొందించుకోవాలి. తమ ప్రయోజనాలను మొత్తం పార్టీ ప్రయోజనాలకు లోబడి ఉంచుకోవాలి. వివిధ పార్టీ యూనిట్లను మొత్తం పార్టీ ప్రయోజనాలకు లోబడి ఉంచాలి. తద్వారా మన పార్టీ ఒక సమగ్ర మానవ శరీరంగా రూపుదిద్దుకోవాలి. అయినప్పటికీ, మన పార్టీ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధం కొనసాగుతున్న విశాల గ్రామీణ ప్రాంతంపై చాలా వరకూ ఆధారపడి ఉండడం వల్ల, అక్కడ భూమిలేని, పేద రైతులు, చిన్న ఉత్పత్తిదారులు, మేధావులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఈ కారణంగా కొంత మంది కామ్రేడ్స్‌లో "స్వీయాత్మకత", "వ్యక్తివాదం", "అహంభావం", "తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం", "కేంద్రీకృత ప్రజాస్వామ్యం లోపల కేంద్రీకృతానికి వ్యతిరేక భావాల"తో పాటు మరి కొన్ని తప్పుడు భావాలు తలెత్తాయి. అవి పార్టీ స్ఫూర్తికి వ్యతిరేకమైనవి. ఈ మొత్తం తప్పుడు భావాలను పెంచి పోషిస్తే పార్టీ ఐక్య భావన, పార్టీ ఐక్య కార్యాచరణ, పార్టీ ఐక్య క్రమశిక్షణ నశించిపోతాయి. వాటి స్థానంలో ముఠా కార్యకలాపాలు, సెక్టేరియనిస్టు ఘర్షణలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో భాగమై పార్టీ ప్రతిష్టకు భారీ నష్టం కలిగి పార్టీకీ, విప్లవానికీ తీవ్ర నష్టం జరుగుతుంది. ఇటీవల ఈ విధంగా జరిగింది. ప్రస్తుతం పలువురు దిగజారినవాళ్ల, విప్లవ ద్రోహుల ఘోరమైన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు దీనికి తాజా ఉదాహరణ.



అందువల్ల పై నేపథ్యంలో ఈ యావత్తు తప్పుడు భావాలను, పని పద్ధతిని సరిదిద్దుకునేందుకు పార్టీ అంతర్గత ఐక్యతను పెంపొందించుకోవడం, పార్టీ కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రానికి కట్టుబడి పని చేయడం, ఇందులో భాగంగా మొత్తం పార్టీ కేంద్రకమిటీకి లోబడి ఉండడం - లాంటి పార్టీ స్ఫూర్తిని యావత్తు పార్టీలో మరింత పెంపొందించేందుకై అధిక శ్రద్ధ పెట్టాలి. స్వేచ్ఛగా తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ భ్రమలను సృష్టించేందుకు ఎవరికీ అవకాశాన్ని కల్పించకూడదు. కేంద్రకమిటీపై, కేంద్ర నాయకత్వంపై ప్రగాఢమైన విశ్వాసం, భరోసా ఉంచే మానసికతను పెంచాలి. కేంద్రకమిటీ అప్పగించిన కర్తవ్యాలను నెరవేర్చడానికి అత్యంత ప్రాముఖ్యత నివ్వాలి. నిర్ణయించుకున్న వివిధ పథకాలను నెరవేర్చడం కోసం సభ్యులను పంపాలి. అవసరమైన ఇతర పనులను పూర్తి చేయాలి. తీసుకున్న యావత్తు నిర్ణయాలను, తీర్మానాలను తప్పకుండా అమలు చేయాలి.

తప్పు కనిపించగానే, తక్షణమే దానిని సరిదిద్దుకోవడం కోసం కృషి చేయాలి. ఏ ఏ చర్యలు చేపట్టాలనేది కూడా నిర్దిష్టంగా నిర్ణయించుకోవాలి. ఎలాంటి తప్పుడు పనినీ, తప్పుడు భావాలనూ నిరాటంకంగా వ్యాపించనీయకూడదు. చాటుగా మాట్లాడడానికీ, వివిధ రకాల వ్యాఖ్యలు చేయడానికీ లేదా దుష్ప్రచారపు మాటలకు తావులేకుండా చూడాలి. ఇందుకు భిన్నంగా, బహిరంగంగా, వాస్తవాలపై ఆధారపడి విమర్శలు పెట్టే పద్ధతిని అమలు చేయాలి. దీని లక్ష్యం తప్పులను సరిదిద్దుకోవడంలో తోడ్పడడం, ఒకరినొకరి మధ్య కామ్రేడ్లీ సంబంధాలను నిలబెడుతూ పరస్పర సహాయం చేసే పద్ధతిని అవలంబించడం.

అటువంటి బలమైన పార్టీలో పార్టీ క్రమశిక్షణను దృఢంగా అమలు చేయడం అనేది ప్రస్తుత విప్లవ కర్తవ్యాలను నెరవేరుస్తూ, అంతిమంగా విప్లవాన్ని విజయవంతం చేయడానికి ముఖ్యమైన షరతు. ఇందుకోసం వ్యక్తి పార్టీకి లోబడి ఉండాలి, మైనారిటీ మెజారిటీకి లోబడి ఉండాలి, కింది స్థాయి, పై స్థాయికి లోబడి ఉండాలి, మొత్తం పార్టీ కేంద్రకమిటీకి లోబడి ఉండాలి, పార్టీ రూపొందించిన మౌలిక పంథాను, విధానాలను తప్పకుండా గుర్తించాలి, అమలు చేయాలి.

దీంతో పాటు తమను తాము సరిదిద్దుకోవడం కోసం అంకితభావంతో ఆత్మవిమర్శనా పద్ధతిని అవలంబించాలి. పార్టీ మరియు విప్లవోద్యమ అవసరాలకు అనుగుణంగా అధ్యయనాన్ని పెంపొందించుకోవాలి, విస్తృతం చేయాలి. కార్యకర్తలతో కూడా విస్తృతంగా చర్చించాలి. ఎవరిలోనూ ఆత్మసంతృప్తి లేదా స్వార్థంతో కూడిన భావన ఉండకూడదు. అందరూ ఉమ్మడి ప్రయోజనాలు కలిగి ఉండాలి, సాదా-సీదా జీవనం గడపాలి, కఠోర శ్రమ చేయాలి, వాస్తవాల నుండి సత్యాన్ని అన్వేషించాలి, గర్వం, అహంభావం వదలించుకోవాలి. సిద్ధాంతానికీ ఆచరణకు మధ్య అంతరం ఏదీ లేకుండా సన్నిహిత సమన్వయం ఏర్పరచుకోవాలి. ఈ విధంగా పార్టీ కార్మికవర్గ స్వభావాన్ని, పార్టీ లక్ష్యం-ఉద్దేశ్యం, కార్యక్రమం మొదలైన వివిధ విషయాలపై పార్టీ అవగాహన, వైఖరి, స్ఫూర్తి మొదలైన వాటిని పెంపొందించడానికి గల ప్రాధాన్యతను

కర్తవ్యాలకు, ఆచరణాత్మక కృషికీ, సాఫల్యవైఫల్యాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇవి పార్టీ, పిఎల్‌జిఏ, ప్రజానిర్మాణాల అధ్యయనానికీ, శిక్షణకూ, అవగాహనను పెంపొందించుకోవడానికీ, ఆచరణను మెరుగుపరచుకోవడానికి ఎంతగానో తోడ్పడతాయి. ఇవి మొత్తంగానే విప్లవ క్యాంపు సైద్ధాంతికంగా రాజకీయంగా ఎడ్యుకేట్ కావడానికి చాలా తోడ్పడతాయి. అలాగే విప్లవ ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక ప్రజాసంఘాలు, ఐక్యసంఘటనా వేదికలు, వివిధ ప్రజాస్వామిక సంస్థలు వెలువరించిన ఇలాంటి సాహిత్యం విప్లవ క్యాంపు ఎడ్యుకేట్ కావడానికి చాలా తోడ్పడతాయి. ఒక్క వాక్యంలో చెప్పాలంటే ఇదంతా ఒక పెద్ద ఎడతెరిపిలేని ఆచరణాత్మక సైద్ధాంతిక రాజకీయ ఎడ్యుకేషన్.

గత 15 ఏండ్ల కాలంలో విప్లవోద్యమంలోని వివిధ రంగాల్లో సాధించిన విజయాలకు అత్యంత ముఖ్యమైన కారణాల్లో ఒకటి పార్టీ సైద్ధాంతిక అధ్యయనం, సైద్ధాంతిక శిక్షణ విషయంలో మనం చేసిన పాజిటివ్ కృషి. ఐతే ఇదే కాలంలో సైద్ధాంతిక అధ్యయనం, సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక శిక్షణ, సామాజిక పరిశోధన, తగిన టీచర్స్ టీములను నిర్మించి సంఘటితపరచడం, సిలబస్‌ను, స్టడీ మెటీరియల్‌ను తయారుచేసి అందించడం తదితర విషయాలలో కేంద్రకమిటీతో పాటు చాలా రాష్ట్రకమిటీలు చేసిన కృషి పాక్షికమే. ఎడ్యుకేషన్‌పై ఇలాంటి రాష్ట్రాలను డ్రైవ్ చేయడంలో సిసి చేసిన కృషి పాక్షికమే. పార్టీలో అధ్యయన ఆవశ్యకతను గుర్తింపజేసి అధ్యయనాన్ని పార్టీ జీవితంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఒక కమ్యూనిస్టు కార్యకలాపంగా మార్చడంలో, చాలా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ స్కూళ్లను పార్టీ నిర్మాణంలో ఒక భాగం చేయడంలో జరిగిన లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. పార్టీ ఎడ్యుకేషన్ విషయంలో జరిగిన మన ఈ లోపం తీవ్రమైనది. ఈ కాలంలో ఆచరణ క్రమంలో ముందుకు వచ్చిన కొన్ని ముఖ్యమైన సమస్యలను సకాలంలో పరిష్కరించలేక పోవటానికీ, పార్టీని, పిఎల్‌జీఏను, ప్రజానిర్మాణాలను మరింత సంఘటిత పరిచి వేగంగా విస్తరింప చేయలేక పోవటానికీ, విప్లవోద్యమంలో సాధించిన అభివృద్ధిని మరింత ఉన్నత స్థాయికి పురోగమింప చేయలేక పోవటానికీ, పార్టీలో అన్యవర్గ ధోరణులు ప్రబలి వివిధ రూపాల్లో (శత్రువుకు లొంగిపోవడం, విద్రోహాలు, నిష్క్రియాపరత్వం, ముఠా తగవులు, ఆర్థిక అవినీతి తదితర రూపాల్లో) తీవ్రమైన నష్టాలు కలగడానికీ, తద్వారా ఉద్యమం గడ్డు పరిస్థితికి నెట్టబడటానికీ అత్యంత ముఖ్యమైన కారణాల్లో ఒకటి ఉద్యమ స్థాయికీ, విస్తృతికీ, కర్తవ్యాలకు తగినట్లు కేంద్ర, రాష్ట్ర కమిటీలు పైనుండి సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక ఎడ్యుకేషన్‌ని తగినంతగా అందించలేకపోవడం. ఈ లోపానికి సిసి ప్రధాన బాధ్యత తీసుకొని ఈ లోపాన్ని సరిదిద్దుకోవడానికీ, ఈ బలహీనతను అధిగమించడానికి తీవ్రంగా కృషి చేయ నిశ్చయించుకున్నది.

దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న మన పార్టీ కామ్రేడ్స్‌లో అత్యధికులు విప్లవాశయం కోసం నిత్య కార్యాచరణలో నిమగ్నమై ఉన్నవారే. అయితే వీరిలో చాలామందికి తగినంత అధ్యయనం, శిక్షణ లోపిస్తున్నది. ఈ లోపం వల్ల వీరు యథాలాపంగా, యాంత్రికంగా, స్పాంటేనియస్‌గా, స్వీయాత్మకంగా (పిడివాద, అనుభవవాద దృక్పథంతో) పనిచేస్తూ ఆశించిన



కాదు. ఎవరిపైనైనా విమర్శ పెట్టేటప్పుడు వాస్తవాలపై ఆధారపడి పెట్టాలి తప్ప కేవలం మాటల వల్ల ప్రయోజనం లేదు; (ఖ) తప్పులను సరిదిద్దుకొని ఒక కామ్రేడ్ మంచి కామ్రేడ్‌గా మారేలా సహాయం చేయడం విమర్శ ఉద్దేశ్యంగా ఉండాలి. అంటే తగిన అంశంపై విమర్శ కూడా చేయాలి, సరిదిద్దుకునే ఉపాయాలను కూడా సూచించాలి. దీని అర్థం విమర్శించే శైలి నెగెటివ్‌గా లేదా వ్యక్తిగత దాడిగా లేదా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా లేదా విధ్వంసపూరితంగా కాకుండా, పాజిటివ్‌గా, సృజనాత్మకంగా ఉండాలి; (గ) ఈ ఆయుధాన్ని వినియోగించడంలో మరో ఉద్దేశ్యం ఉంటుంది. అదేమిటంటే, విమర్శ ఉద్దేశ్యం కూడా విప్లవాన్ని ముందుకు తీసుకుపోవడంగా ఉండాలి, ఆత్మవిమర్శ ఉద్దేశ్యం కూడా విప్లవాన్ని ముందుకు తీసుకుపోవడంగా ఉండాలి; (ఘ) ఆత్మవిమర్శలో మూల విషయం తన బలహీనతలను నిర్భయంగా బయటపెట్టడం, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే పార్టీ, విప్లవాభివృద్ధిలో తన పాత్ర ఎలా ఉండాలి, ప్రస్తుతం ఎలా ఉంది అనేది బయటపెట్టడం, ఎటువంటి ఊగిసలాట లేకుండా వినయంగా దానిని ఆమోదించడం. విమర్శ పేరుతో అనవసరంగా మాట్లాడడం, అలాగే ఇతరులను అహేతుకంగా విమర్శించడం ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు;

**4) పీఎల్‌జీఏను అన్ని విధాలా అభివృద్ధి-బలోపేతం చేయడం మన రెండవ ప్రముఖ కర్తవ్యం :** గత కొన్ని సంవత్సరాలుగా సాయుధ పోరాట అనుభవం మనకు చాటిచెప్పిందేమంటే ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) ప్రజల ప్రేమాస్పద సైన్యంగా ఆవిర్భవించింది. అందువల్ల దీనిని క్రమంగా రాసిలోనూ, వాసిలోనూ, ఉన్నత యుద్ధకళను వినియోగించేదిగా, సాహసం-వివేకం, టెర్రయిన్‌కు అనుగుణంగా గెరిల్లా యుద్ధ ఎత్తుగడలను వినియోగించేదిగా, క్రమశిక్షణ కలిగిన సైన్యంగా తీర్చిదిద్దడం మన ముఖ్యమైన కర్తవ్యం. అందువల్ల మనం ఈ కింది అవసరమైన చర్యలను చేపట్టాలి : (క) సెంట్రల్ మిలటరీ కమీషన్ మార్గదర్శకత్వాన్ని ఆచరణలో అమలు చేసేందుకు కృషి చేయాలి, (ఖ) వివిధ స్థాయిల్లో సైనిక పార్టీ కమిటీలను నిర్మించడం, సీరియస్‌గా వాటిని పని చేయించడంతో పాటు వివిధ స్థాయిలకు అనుగుణంగా కమాండ్లను నిర్మించడం, రెగ్యులర్‌గా వాటి సమావేశాలు నిర్వహించడం, కార్యక్రమాలు వగైరాలను రూపొందించడం, మిలీషియా బలగాలను మొదట దళ రూపంగా సంఘటితం చేస్తూ, మిలీషియా ప్లాటూన్, మిలీషియా కంపెనీలను నిర్మించడం, నిర్మాణపరంగా వాటిని సంఘటితం చేయడం, వాటి దైనందిన కార్యక్రమాలను రూపొందించడం, (గ) గత తప్పుల నుండి గుణపాఠం తీసుకొని మిలటరీ తర్ఫీదు, టెక్-సప్లై, మన ఇంటెలిజెన్స్, మెడికల్, మొదలైన విభాగాలను తప్పనిసరిగా పునర్నిర్మాణం చేయడం, (ఘ) అన్ని రకాల బలగాలకు మిలటరీ తర్ఫీదు కోసం నిర్దిష్ట కార్యక్రమం ఉండాలి, కార్యక్రమాలకు అనుగుణంగా నిరంతరం తర్ఫీదు ప్రక్రియ కొనసాగించాలి, (చ) గెరిల్లా యుద్ధ కార్యక్రమాలు లేకుండా ఏ గెరిల్లా దళం, ప్లాటూన్, కంపెనీ మొదలైనవి ఉనికిలో ఉండడం సాధ్యం కాదని మనం గుర్తుంచుకోవాలి.

అందువల్ల మన శక్తిసమర్థతలకు అనుగుణంగా, మన చొరవ-పథకానికి అనుగుణంగా శత్రువును దెబ్బతీసేందుకు పాజిటివ్ ఫలితాలు చేకూర్చే చర్యలను విజయవంతంగా నిర్వహించాలి, (ఛ) చిన్న-మధ్య లేదా ఏ విధమైన చర్య అయినప్పటికీ, ప్రతి ఒక్క చర్య తర్వాత వాటిని లోతుగా సమీక్షించి, పాజిటివ్-నెగెటివ్ అంశాలను విశ్లేషించి రాతపూర్వకంగా పెట్టాలి, వాటి నుంచి గుణపాఠాలు తీసుకొని అందరితో చర్చించాలి, మొబైల్ యుద్ధ లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని పథకం ప్రకారం కొనసాగిస్తూ తీవ్రతరం-విస్తృతం చేయాలి.

పై యావత్తు కృషిని సరైన రీతిలో అమలు చేయడం మన రెండవ ప్రముఖ కర్తవ్యం;

**5) ఐక్యసంఘటన అంటే వ్యూహాత్మక, ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనలను నిర్మించడం మన మరో ముఖ్యమైన, మూడవ ప్రముఖ కర్తవ్యం :** (క) భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం మన పార్టీని కార్మికవర్గం, రైతాంగం, పట్టణ పెటీబూర్జువా, జాతీయ బూర్జువా వర్గం (ఇది తరచు చిన్న, మధ్య స్థాయి బూర్జువాలతో కూడుకొని ఉంటుంది)లను కలుపుకొని వ్యూహాత్మక ఐక్యసంఘటనను నిర్మించే కృషికి అత్యధిక ప్రాముఖ్యతనివ్వాలని గత అనుభవం మనకు నేర్పింది. ఎందుకంటే రాజకీయాధికారం హస్తగతం చేసుకోవడం, ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వాన్ని స్థాపించడం కోసం అటువంటి ఐక్యసంఘటనదే ప్రధాన భూమిక అవుతుంది. దీని పిండరూపమే గ్రామీణ ప్రాంతాల్లో విప్లవ ప్రజా కమిటీల రాజ్యాధికారం. అయితే ఉద్యమ పురోగతితో పాటు సమన్వయించుకుంటూ ప్రజా రాజ్యాధికార స్థాపనలో మనం అటువంటి పురోగతిని సాధించలేకపోయాం. అందువల్ల, ఈ బలహీనతను వీలైనంత త్వరగా సరిదిద్దుకొని వ్యూహాత్మక ఐక్యసంఘటనకు పిండ రూపమైన ఆర్‌పీసీని నిర్మించడం, ప్రజా రాజ్యాధికార అంగంగా స్థాపించడం-అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీంతో పాటు దేశవ్యాప్తంగా కూడా ఈ వ్యూహాత్మక ఐక్యసంఘటనను నిర్మించేందుకు పెద్దెత్తున, విస్తృతంగా కృషి చేయాలి. (ఖ) అలాగే ఇతర సెక్షన్ల ప్రజలను ఈ వ్యూహాత్మక ఐక్యసంఘటనలో కూడగట్టేందుకు మనం వేరు వేరు వర్గ శక్తులను కలుపుకొని వేరు వేరు లక్ష్యాలతో వివిధ స్థాయిల్లో పలు రకాల ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనలను నిర్మాణం చేయాల్సి ఉంటుంది. అయితే మనం మన ప్రధాన లక్ష్యం-ఉద్దేశ్యానికి లోబడే ఈ పోరాటాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి. ప్రస్తుత పరిస్థితిలో ఏ ఏ సమస్యలపై విస్తృత ప్రజా పోరాటాలను నిర్మించే క్రమంలో ఈ విధమైన ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనా నిర్మాణాలు ఏర్పరచవచ్చునో కేంద్రకమిటీ విడుదల చేసిన 'ప్రస్తుత పరిస్థితి-మన కర్తవ్యాలు' అనే సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ప్రత్యేకించి, బ్రాహ్మణీయ హిందు ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులతో పాటు యావత్తు మతపరమైన మైనారిటీ సముదాయాలు, దళితులు, వెనుకబడిన జాతులు, యావత్తు ప్రగతిశీల ప్రజాస్వామిక, విప్లవ శక్తులను కూడగట్టేందుకు మంచి అవకాశాలు లభించాయి వంటి



స్కూలు, మొబైల్ ఎకడమిక్ స్కూల్; ప్రాథమిక స్థాయి కమ్యూనిస్టు కేడర్లను తయారు చేసుకోవడానికి బేసిక్ కమ్యూనిస్టు ట్రైనింగ్ స్కూలు; గ్రామాల్లోని బాలబాలికలకు శాస్త్రీయ, ప్రజాస్వామ్య దృక్పథంతో ఏరియా, స్థానిక స్థాయి ప్రాథమిక స్కూళ్లు ఏర్పరచి విద్య నందిస్తున్నారు. పార్టీ నాయకత్వాన పీఎల్‌జీఏ, ప్రజలు విప్లవ ప్రజా ప్రభుత్వాలను ఏర్పరచడానికీ/విప్లవ రాజకీయ అధికారాన్ని నడపడానికి కొనసాగిస్తున్న వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధంతో సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక, సాంస్కృతిక ఉత్పత్తి-అభివృద్ధి-సంక్షేమ ఎడ్యుకేషన్ కృషిని సమన్వయించి కొనసాగించడం జరుగుతున్నది. మనం దండకారణ్యంలో పార్టీ ఎడ్యుకేషన్ విషయంలో సాధించిన అనుభవాలు సాపేక్షికంగా ఉన్నతమైనవీ, విస్తృతమైనవీ. సిఎంసి నాయకత్వాన సెంట్రల్ ఇన్‌స్ట్రక్టర్స్ టీంను సెంట్రల్ మరియు ఈస్టర్న్ రీజియన్లలో రీజినల్ మిలిటరీ కమాండ్లను, రాష్ట్రాలలో రాష్ట్ర మిలిటరీ కమీషన్లను, వీటి కింద ఇన్‌స్ట్రక్టర్స్ టీములను కింది స్థాయిల్లో మిలిటరీ కమాండ్లనూ ఇన్‌స్ట్రక్టర్స్ టీములను ఏర్పరచి పీఎల్‌జీఏ బలగాలకు రాజకీయ సైనిక శిక్షణనందించాం. మిలటరీ కమీషన్స్, కమాండ్స్‌లేని రాష్ట్రాలలో సంబంధిత సిసిఎంలు, రాష్ట్ర కమిటీలు కలిసి తమ పరిధిలో రాజకీయ సైనిక శిక్షణనందించారు. అంతటా రాజకీయ సైనిక శిక్షణలో తరతమ తేడాలున్నాయి. దేశంలో ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేస్తూ విలువైన ఉన్నత అనుభవాలు సాధించడానికి పీఎల్‌జీఏకూ ప్రజలకు అందించిన రాజకీయ సైనిక శిక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా ఉంది. దేశంలో అసమాన ఉద్యమాభివృద్ధిలో భాగంగానే పార్టీ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక, సాంస్కృతిక శిక్షణలోనూ అసమానత ఉంది. మన ఉద్యమ స్థాయినీ, విస్తృతినీ, ఉద్యమ అసమానాభివృద్ధినీ, పరిష్కరించాల్సిన సమస్యలను, విప్లవ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు అన్ని స్థాయిల్లోనూ అన్ని రంగాల్లోనూ పార్టీ అధ్యయనం, శిక్షణ చాలా పాక్షికంగా ఉన్నాయి. వీటి పట్ల తగిన శ్రద్ధ చూపడం లేదు. వీటిలో నిరంతరాయత ఉండడం లేదు.

అయితే, గత 15 ఏండ్ల కాలంలో పార్టీ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక, సాంస్కృతిక శిక్షణ కోసం సిసి నుండి పార్టీ సభ్యుల వరకు వివిధ భాషల్లో తయారు చేసిన సిలబస్, స్టడీ నోట్స్, రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ నేడు పార్టీ ఎడ్యుకేషన్‌ను మెరుగుపరచుకోవడానికి చాలా తోడ్పడతాయి. ఇదే కాలంలో జరిగిన పార్టీ యూనిటీ కాంగ్రెస్, రీజినల్ విస్తృత సమావేశాలు, రాష్ట్ర కాన్ఫరెన్స్‌లు/ప్లీనాలు/విస్తృత సమావేశాలు విడుదల చేసిన డాక్యుమెంట్లు; కేంద్రకమిటీ విడుదల చేసిన పాలసీ డాక్యుమెంట్లు; కేంద్ర రాష్ట్ర కమిటీలు విడుదల చేసిన ఆంతరంగిక సైద్ధాంతిక పోరాట డాక్యుమెంట్లు; కేంద్రకమిటీ/పీబీ/సీఎంసీలతో పాటు అన్ని స్థాయిల్లో పార్టీ కమిటీలు చేసిన తీర్మానాలతో పాటు ఇవి విడుదల చేసిన సర్క్యులర్లు, లెటర్లు, సందేశాలు, రిపోర్టులు; సిసి నుండి డిసిల వరకు పార్టీ కమిటీలు, కేంద్ర, రాష్ట్ర సైనిక కమీషన్లు నడిపించిన పత్రికలు, పబ్లికేషన్లు, స్టేట్‌మెంట్లు, ఇంటర్వ్యూలు, మొత్తం పార్టీ, పిఎల్‌జిఏ, ప్రజానిర్మాణాలు వివిధ రూపాలలో వెలువరించిన అపారమైన ప్రచార సాహిత్యం అన్నీ కూడా మన అత్యంత విలువైన గొప్ప అనుభవాల నిధిగా ఉన్నాయి. ఇవి ఈ 14 ఏండ్లలో మన అంచనాలకు,

రాష్ట్రాల్లో స్థానిక స్థాయిల్లో పార్టీ యూనిట్లను, వివిధ స్థాయి పార్టీ కమిటీలను కన్సాలిడేట్ చేయడానికి కొనసాగించాల్సిన ఎడ్యుకేషన్ పట్ల తగిన శ్రద్ధ చూపలేదు.

ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌లో పార్టీ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ స్థాయిని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని సీసీ గుర్తించింది. అనంతరం జరిగిన తొలి సీసీ సమావేశంలోనే సెంట్రల్ స్కోప్ (సబ్ కమిటీ ఆన్ పొలిటికల్ ఎడ్యుకేషన్) లేదా సెంట్రల్ పొలిటికల్ స్కూల్‌ను సీసీ ఏర్పరచింది. ఈ కమిటీ అదే సమయంలో సమావేశమై ఆరు నెలల కాలంలో బేసిక్ కోర్సు కింద ప్రచురించాల్సిన పుస్తకాల గురించి, సంవత్సర కాలంలో రూపొందించాల్సిన అధ్యయన మెటీరియల్ గురించి, అధ్యయన మెటీరియల్‌పై నాయకత్వానికి ఆర్.బి.లు క్లాసులు నిర్వహించడం గురించి తర్వాత ముసాయిదా తీర్మానాలను ఆమోదించి సీసీ ముందుంచింది. తదుపరి పీబీ సమావేశంలో వీటిపై తుది నిర్ణయం తీసుకోవాలని సీసీ నిర్ణయించింది. కొద్ది నెలల్లోనే అంటే ఆగస్టు 15, 2007న సెంట్రల్ పొలిటికల్ స్కూలు సెక్రటరీ/ఇన్‌ఛార్జ్ కామ్రేడ్ అజయ్‌దా (సిపిఎం) అనారోగ్యంతో మరణించారు. ఆ తర్వాత కొద్ది కాలంలోనే ఈ స్కూలు ముఖ్యమైన సభ్యుడొకరు అరెస్టు కావడంతో ఈ నిర్మాణం డీఫంక్ట్ అయిపోయింది. 2005-2012 మధ్య దేశవ్యాప్తంగా విప్లవోద్యమంపై ప్రతీఘాతుక పాలకవర్గాలు తీవ్రతరం చేసిన దాడిలో మన సిసికి గణనీయమైన నష్టాలు కలిగాయి. దీనితో గతంలో వలే సిసి కేంద్రీకృత కార్యక్రమాలను సమన్వయిస్తూ సకాలంలో సఫలీకృతంగా నిర్వహించడానికి పరిమితి ఏర్పడింది. అందువల్లనే సెంట్రల్ పొలిటికల్ స్కూలు పనిచేసినా ప్రధానంగా రీజినల్ బ్యూరో స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ పార్టీ పొలిటికల్ స్కూళ్లు నడపడానికి ప్రాధాన్యతనివ్వాలని పిబి నిర్ణయించింది. 2010లో సెంట్రల్ పొలిటికల్ స్కూలు పునరుద్ధరణకు ప్రయత్నించినా ఆచరణలో సాధ్యం కాలేదు. అయితే, మొదటి నుండి నేటి వరకు కేంద్రీకృత ప్లాన్‌ను అనుసరించి సిసి/పిబి/సిఎంసి పార్టీ వ్యాప్తంగా అందించాల్సిన ఎడ్యుకేషన్‌కి సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమాలను రూపొందించి, వివిధ స్టడీ మెటీరియల్‌ని తయారుచేసి రీజినల్ బ్యూరోలకు, రాష్ట్రకమిటీలకు అందించాయి.

పైస్థాయి ఎడ్యుకేషన్ విషయంలో ఈ పరిమితి ఉన్నప్పటికీ సిసి తరపున పీబీ కామ్రేడ్స్ నాయకత్వంలో పనిచేస్తున్న సిఎంసి, రీజినల్ బ్యూరోలు తరతమ తేడాలతో ఎడ్యుకేషన్ అందించాయి. సెంట్రల్, ఈస్టర్న్ రీజినల్ బ్యూరోలు రీజినల్ పొలిటికల్ స్కూళ్లు నిర్మించి సంబంధిత రాష్ట్రాల్లో ఎడ్యుకేషన్‌ను అందించాయి. ఇతర రీజియన్‌లలో సంబంధిత ఆర్‌బిలు/సిసిఎంలు, రాష్ట్రకమిటీలు వివిధ స్థాయి పార్టీ కేడర్లకు ఎడ్యుకేషన్‌ను అందించాయి. దేశవ్యాప్తంగా కొనసాగిన తీవ్రమైన శత్రు నిర్బంధం వల్ల మన పొలిటికల్ ఎడ్యుకేషన్ కూడా తీవ్రంగా ప్రభావితమైంది. అంతటా తరతమ తేడాలతో ఎడ్యుకేషన్ కొనసాగింది. దండకారణ్యంలో రాష్ట్ర స్థాయిలో ఎడ్యుకేషన్ సబ్‌కమిటీని ఏర్పరచి, దీని నాయకత్వాన వివిధ రంగాల్లోని అన్ని స్థాయిల్లోని పార్టీ కేడర్లకు రాజకీయ విద్య, ఎకడమిక్ విద్య అందించడానికి మొబైల్ పొలిటికల్



విషయాలను ముందుకు తెచ్చారు. అయితే, మన నిర్మాణంపై, మన చొరవపై, మన స్వతంత్ర కార్యక్రమంపై ఆధారపడడం ద్వారానే వీటన్నింటికీ వాస్తవిక కార్యరూపం ఇచ్చేందుకు ప్రయత్నించాలి. (గ) మన ప్రజాసంఘాలలో పార్టీ కృషి అవసరమైన దానికంటే చాలా తక్కువగా ఉంది. ప్రజాసంఘాలలో పార్టీ కృషి అంటే పార్టీ ఫ్రాక్షన్లను సరిగా పని చేయించడం. ప్రజాసంఘాలలో వివిధ రకాల పెటీబూర్జువా ఆలోచనలు, అలవాట్లు-ఆచరణ, కార్మికవర్గేతర ధోరణులు ఉన్నందువల్ల కూడా ఈ ఫ్రాక్షన్లను సరిగా పని చేయించడం అవసరం. ప్రత్యేకించి స్వీయాత్మకత, వ్యక్తివాదం, దుబారా ఖర్చులు చేయడం, ఇష్టానుసారం తిరగడం-వ్యవహరించడం, పార్టీ నియమాలకు అనుగుణంగా పెళ్లి సంబంధాలు ఏర్పరచుకోకపోవడం, సామ్రాజ్యవాద, బ్రాహ్మణీయ హిందుత్వ సంస్కృతి సాగిస్తున్న విస్తృత దాడిని తగిన రీతిలో వ్యతిరేకించలేకపోవడం, మొదలైన ధోరణులు ప్రబలంగానే ఉన్నాయి. దీంతో పాటు విప్లవ ముసుగులో ప్రయోగవాదంపై అధిక విశ్వాసాన్ని ఉంచే ధోరణి ఉంది. ఎంఎల్ఎం సిద్ధాంతాన్ని, పార్టీ డాక్యుమెంట్లను, పార్టీ అధికార పత్రికలను, పార్టీ సర్క్యులర్లను అధ్యయనం చేయడంపై అంత ఆసక్తిని కనపరచరు కానీ మిగతా బూర్జువా, పెటీబూర్జువా భావజాలంతో కూడిన వ్యాసాలు, పత్రికలు, పుస్తకాలు, మాగజైన్లపై ఆసక్తి ప్రదర్శిస్తారు. గెరిల్లా యుద్ధ ప్రాంతంలోని కామ్రేడ్స్ శత్రు ప్రచండ, క్రూర సైనిక దాడికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న కౌంటర్ దాడుల క్రమంలో ఎంతో మంది కామ్రేడ్స్ అమరులవుతున్నారు, గాయపడుతున్నారు, ఎంతో మంది ఆకలి-దప్పికలతో పాటు ఇతర కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కానీ వారిలో వీటి గురించి అంత అవగాహన కనపడదు. పార్టీలోకీ, సైన్యంలోకీ కొంత మంది సభ్యులను పంపాలనే ఆలోచన చాలా తక్కువగా కనపడుతుంది. అందువల్ల వివిధ రకాల ప్రజాసంఘాలలో పనిచేస్తున్న ఫ్రాక్షన్ల సభ్యులతో పాటు ఇతర యావత్ కార్యకర్తలు ఎంఎల్ఎం సిద్ధాంతంపై కొంత వరకు అవగాహనను ఏర్పరచుకునేందుకు నిరంతరం శిక్షణా తరగతులు నిర్వహించడం ఎంతో అవసరం. వారిలో కార్మికవర్గ దృక్పథం, కార్మికవర్గ సంస్కృతి, కార్మికవర్గ జీవనశైలి, కార్మికవర్గ క్రమశిక్షణకు సంబంధించిన భావనను ఏర్పరచేందుకు కృషి చేయాలి.

## పిలుపు

ఈ సర్క్యులర్‌లో మార్క్సిజం-లెనినిజం-మావోయిజం, గతితార్కిక భౌతికవాదంపై అవగాహనను పెంచుకోవడానికి ఉన్న ప్రాధాన్యతతో పాటు ఇతర పలు అంశాలపై కొంత ఎక్కువ శ్రద్ధ పెట్టడానికి ఉన్న ప్రాధాన్యతపై చర్చ చేసాం. ఈ చర్చ లక్ష్యం ఒక్కటే – సంబంధిత విషయాలను ఆచరణలో అమలులో పెట్టడానికి తీవ్రంగా కృషి చేయడం. ఆ విధంగా చేయడం ద్వారానే సిద్ధాంతాన్ని ఆచరణతో సమన్వయించడం సాధ్యమవుతుంది.

గడచిన పలు సంవత్సరాల నుంచి పార్టీని బోల్షివీకరించే ప్రక్రియను చేపట్టిన కారణంగా పార్టీనీ, ఉద్యమాన్నీ దెబ్బతిన్న స్థితి నుంచి బయటపడేయడంలో ఒక మేరకు పాజిటివ్ ఫలితాలు

కనపడుతున్నాయి. అందువల్ల మనలో ఎటువంటి ఆత్మసంతృప్తి భావన రాకుండా ఈ పాజిటివ్ అంశాలను క్రమంగా ముందుకు తీసుకుపోవడానికై తీవ్రమైన కృషిని సాగిస్తూ ఉండాలనే భావనను కలిగి ఉండాలి.

**కామ్రేడ్స్,**

గడిచిన సుమారు ఐదు దశాబ్దాల నుంచి మనం సాయుధ వ్యవసాయ విప్లవాన్ని, దీర్ఘకాల ప్రజాయుద్ధ వ్యూహానికి అనుగుణంగా వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని, అంటే, ప్రజాయుద్ధాన్ని నిర్వహిస్తూ వస్తున్నాం. అసంఖ్యాకమైన అమరత్వాలు, మెలికలు-మలుపులు, ఎగుడు-దిగుళ్లు, వేనవేల సంఖ్యలో చిత్రహింసలతో కూడిన జైలు జీవనం, ఇత్యాది ఎదుర్కొంటూనే మనం ఉద్యమాన్ని నేటి స్థితికి తీసుకురాగలిగాం. మన పార్టీ నుంచి, పీడిత ప్రజల, సెక్షన్ల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురుకావడంతో ఆపరేషన్ గ్రీన్ హంట్ పథకాన్ని మార్చుకొని శత్రువు మరో వ్యూహాత్మక దాడి 'సమాధాన్'ను గత సంవత్సరం నుంచి తీవ్రతరం చేసాడు. వేలాదిగా అదనపు పోలీసు, పారామిలటరీ, కమాండో బలగాలను మోహరించి కార్పొరేట్ సెక్యూరిటీ బలోపేతం చేస్తూ మునుపటి కంటే మరింత క్రూరంగా వాడు సాగిస్తున్న ఈ దాడిని విజయవంతంగా ఎదుర్కొనేందుకు, ఓడించేందుకు అందరం వ్యక్తిగతంగా అన్ని విధాలా సంసిద్ధం కావడంతో పాటు మొత్తం పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను కూడా పూర్తిగా సంసిద్ధం చేయాలి. నిర్ధారిత యావత్ రాజకీయ, నిర్మాణ, సైనిక కర్తవ్యాలను విజయవంతంగా అమలు చేయడం కోసం కూడా యావత్ సన్నాహాల పనిని కూడా పూర్తి చేయాలి.

ఈ పనులను పూర్తి చేసేందుకు పార్టీ పంథా, పాలసీలు, పద్ధతి, శైలిపై పూర్తి విశ్వాసం, నమ్మకాన్ని పెంచుదాం. సాధారణ ప్రజలపై అంతులేని విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుదాం. ప్రస్తుత అనుకూల అంతర్జాతీయ, దేశీయ పరిస్థితిని వినియోగించుకోవడానికి సృజనాత్మకతను, దక్షతను పెంచుకుందాం. వీటన్నింటినీ భవిష్యత్ కర్తవ్యాలను విజయవంతంగా పరిపూర్తి చేసే దిశలో కేంద్రీకరించి వినియోగిద్దాం.

మార్గం వంకర-టింకరగా, జటిలంగా ఉంది. అయితే పార్టీ పంథా, పాలసీలు, పద్ధతి, శైలికి అంటిపెట్టుకొని ఉంటే, మన భారత విప్లవ వర్తమాన స్థితిని అధిగమించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని మరింత ముందుకు తీసుకుపోగలం.

ప్రజలు, కేవలం ప్రజలు మాత్రమే చరిత్ర నిర్మాణంలో ప్రధాన చోదకశక్తులని మనం గుర్తుంచుకోవాలి. భారతదేశం కూడా ఇందుకు మినహాయింపు కాదు. చీకటి తొలగిపోయి ఉషోదయ అరుణకిరణాలు ప్రసరించడం అనివార్యం. అంతిమ విజయం ప్రజలదే అవుతుంది.

***



***సీసీ సర్క్యులర్ : 3/2019*** ***(పార్టీ సభ్యుల వరకు)***

## శత్రు ఫాసిస్టు దాడుల మధ్యనే పార్టీని పటిష్టపరుచుకునేందుకు పార్టీ సైద్ధాంతిక, రాజకీయ శిక్షణను మెరుగుపరచుకుందాం!

***మన పార్టీ సిపిఐ (మావోయిస్టు) ఏర్పడినప్పటి నుండి గత 15 ఏండ్లలో సీసీ నుండి ఏసీ వరకూ పార్టీ నాయకత్వాన కేంద్ర స్థాయి నుండి పార్టీ సభ్యుల వరకు ప్రజా సైనిక, ప్రజా నిర్మాణాల నాయకత్వం తమ రంగాల్లో కొనసాగించిన ఎడ్యుకేషన్‌లోని పాజిటివ్, నెగెటివ్ అనుభవాలను గమనంలో ఉంచుకుని, నేటి మన ఉద్యమం గడ్డు పరిస్థితిని అధిగమించి విజయపథాన పురోగమించడానికి తగినట్లు, దీర్ఘకాలిక విప్లవ కర్తవ్యాలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి తగినట్లు పార్టీని పటిష్టపరచుకోవడానికి పార్టీ ఎడ్యుకేషన్‌ని మెరుగుపరచుకోవాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని సీసీ ఈ సర్క్యులర్‌ను విడుదల చేస్తున్నది.***

**ప్రియమైన కామ్రేడ్స్,**

2004 సెప్టెంబర్ 21న మన నూతన పార్టీ, సిపిఐ(మావోయిస్టు) ఏర్పడిన వెనువెంటనే ఈ చారిత్రక ఈవెంట్‌పై దేశవ్యాప్తంగా పార్టీలో మనం ఒక సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ క్యాంపెయిన్ నిర్వహించాం. తదనంతరం పార్టీ కాన్ఫరెన్స్‌లు, కాంగ్రెస్ సన్నాహాల్లో భాగంగా యావత్తు పార్టీలో మౌలిక డాక్యుమెంట్లపై, డిబేట్ నోట్లపై ఒక పెద్ద సైద్ధాంతిక, రాజకీయ (అధ్యయనం, క్లాసులు-చర్చ తదితర రూపాల్లో) క్యాంపెయిన్ నిర్వహించాం. మొత్తంగా చూసినప్పుడు ఈ క్యాంపెయిన్‌లు ప్రధానంగా సఫలమైనా వీటిని సమగ్రంగా నిర్వహించని ప్రాంతాల్లో ఎడ్యుకేషన్ తగినంత జరగక పోవడం వల్ల పార్టీని తగినంత బలంగా సమైక్యపరచలేక పోయాం.

పిబి 2005 మార్చిలో కేంద్ర రాజకీయ పాఠశాల (సెంట్రల్ పొలిటికల్ స్కూలు)ను ఏర్పరచింది. యావత్తు పార్టీ కాన్ఫరెన్స్‌లను, కాంగ్రెస్‌ను సఫలం చేసే కర్తవ్యాన్ని నిర్వహించాల్సి ఉన్నందువల్ల ఈ స్కూలు పార్టీ కాంగ్రెస్ ముగిసాక పని ఆరంభిస్తుందనీ, వివిధ రాష్ట్రాల్లో కొనసాగించే ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని సంబంధిత కమిటీలు యథావిధిగా కొనసాగించాలని పిబి నిర్ణయించింది. కానీ, చాలా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ ప్రాథమిక సభ్యత్వం లభించిన వారికి పార్టీ ప్రాథమిక ఎడ్యుకేషన్ అందించడంలో చాలావరకు విఫలమైనాం. ఈ రాష్ట్రాల్లోని కొన్నింటిలో కొంతవరకు పార్టీ ఎడ్యుకేషన్ అందించినా తదనంతరం దీనిని క్రమబద్ధంగా కొనసాగించలేకపోయాం.

ఆనాడు పార్టీ ప్రధాన కేంద్రీకరణ పార్టీ కాన్ఫరెన్సుల, కాంగ్రెస్ నిర్వహణే అయినా చాలా

అవి భారత సమాజంపై కలిగిస్తున్న ప్రభావంపై అవగాహన కల్పించాలి. భారత పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థ, భారత రాజ్యాంగం, పాలకవర్గ పార్టీలు, రివిజనిస్టు పార్టీలు, ప్రభుత్వ సంస్కరణలు, ప్రతీఘాతుక విప్లవ ఎల్ఐసి పాలసీ–మన ప్రతిఎత్తుగడలు, సెక్షనల్ ఉద్యమాలు–సంస్థలు, నూతన ప్రజాస్వామిక విప్లవ ప్రత్యామ్నాయ కార్యక్రమం తదితర సైద్ధాంతిక, రాజకీయ విషయాల పట్ల ఏరియా కమిటీలకు మెరుగైన అవగాహన కలిగించాలి. ఏరియా కమిటీ సభ్యులు ఎంఎల్ఎం వెలుగులో, పార్టీ సైద్ధాంతిక రాజకీయ పంథా వెలుగులో తమ ప్రాంత సామాజిక, ఆర్థిక, రాజకీయ, సైనిక, సాంస్కృతిక పరిస్థితులను అవగాహన చేసుకొని వర్గవైరుధ్యాలను విశ్లేషించుకునే, ఆచరణకు అన్వయించుకునే, చొరవగా ప్రజల మధ్య రాజకీయ, నిర్మాణ, పోరాట కృషి కొనసాగించే స్వీయ అనుభవాన్ని సమీక్షించుకొని పాఠాలు నేర్చుకొనే సామర్థ్యాన్ని పెంపొందించాలి.

మొట్టమొదటి నుండి రైతాంగానికి రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకునే రాజకీయాలను అంటే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను అర్థం చేయించడంపై కేంద్రీకరించాలి. రహస్య కార్యకలాపాల పట్ల, గెరిల్లా పోరాటాలను, గెరిల్లా నిర్మాణాలను అభివృద్ధి చేయడం పట్ల వారిని జాగరూకుల్ని చేయాలి. వర్గ పోరాటాన్ని అభివృద్ధి చేసేందుకు, పరిరక్షించుకునేందుకు సాయుధమై, ప్రజాసంఘాలలో, విప్లవ ప్రజా కమిటీలలో సంఘటితమై పోరాడే ఉన్నత చైతన్యాన్ని పొందే విధంగా ఎప్పటికప్పుడు ప్రచార కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు వారికి సైద్ధాంతిక, రాజకీయ విద్యను అందించాలి. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను గురించి, అందులో చోటు చేసుకుంటున్న మార్పుల గురించి ప్రజలకు బోధించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన పోరాట నిర్మాణ రూపాల పట్ల వారికి అవగాహన కల్పించాలి. ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ పరిస్థితికి తగిన నినాదాలు రూపొందించుకొని ప్రచారాందోళనలూ రాజకీయ సమీకరణ నిర్వహించాల్సిన, రైతాంగాన్ని/విశాల ప్రజానీకాన్ని భూస్వామ్య వ్యతిరేక, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక, రాజ్య వ్యతిరేక పోరాటాలలో కదిలించాల్సిన, సామాజిక పీడనకు, అణచివేతకు వ్యతిరేకంగా పీడిత సామాజిక సెక్షన్ల ప్రజలతో పాటు ప్రజాస్వామిక శక్తులను వివిధ పోరాటాలలో కదిలించాల్సిన ఆవశ్యకతను అర్థం చేసుకునేలా శిక్షణనందించాలి. బూర్జువా సంస్కరణవాదాన్నీ రివిజనిజాన్నీ ఎండగడుతూ ప్రధాన శత్రువులకు వ్యతిరేకంగా ప్రధానంగా పునాది వర్గాలపై ఆధారపడుతూనే మిత్రశక్తులను మనవైపు గెలుచుకొని నిలబెట్టుకుంటూ విశాల ప్రజల మధ్య సమైక్యత పెంపొందించటానికి కావల్సిన ఎత్తుగడలను రూపొందించుకోవాల్సిన ఆవశ్యకతను అర్థం చేసుకునేలా శిక్షణనందించాలి. స్థానిక నిర్మాణాలను (వర్గ, సెక్షనల్ ప్రజాసంఘాలను, ప్రజామిలీషియాను, ప్రాథమిక పార్టీ యూనిట్లను, జిపిసిలను, ప్రజా విప్లవ కమిటీలను) నిర్మించి వాటిని పని చేయించడం గురించి శిక్షణ గరపాలి. స్థానిక నిర్మాణాల సమావేశాల, ఏరియా కమిటీల సమావేశాల ఎజెండాలు రూపొందించడం, సమావేశాలలో ఎజెండా అంశాలను సరి



ఫలితాలు సాధించలేక పోతున్నారు. మన సిద్ధాంతం, ప్రాపంచిక దృక్పథం, రాజకీయాలు, లక్ష్యం, పంథా, నిర్మాణాలు, నాయకత్వ పద్ధతులు, పనిశైలి, వర్గ పోరాటం, ప్రజాయుద్ధం – అన్నీ అంతర్జాతీయ కార్మికవర్గానికి ప్రాతినిధ్యం వహించేవీ, శ్రమజీవులందరినీ విముక్తి మార్గంలో నడిపించేవీ, నూతన సమాజాన్ని నిర్మించేవీ. ఇవి అన్ని విషయాల్లోనూ అభివృద్ధి నిరోధక పాలకవర్గాలకు పూర్తిగా భిన్నమైనవీ, వ్యతిరేకమైనవీ, వీటి అధికారాన్ని ధ్వంసం చేసేవీ. సరైన పర్‌స్పెక్టివ్‌తో దృఢసంకల్పంతో కొనసాగించే సిద్ధాంత అధ్యయనం–శిక్షణా, సిద్ధాంతం వెలుగులో సృజనాత్మకంగా కొనసాగించే ఆచరణా, అనుభవాల నుండి నేర్చుకుంటూ ఆచరణను మెరుగుపరచుకోవడమూ, తిరిగి తిరిగి కొనసాగించే ఈ క్రమం ద్వారా సిద్ధాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడమూ, సంపద్వంతమైన సిద్ధాంతం వెలుగులో కొనసాగించే మెరుగైన సుదీర్ఘ ఆచరణ ప్రక్రియ ద్వారానే నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి సోషలిజం, కమ్యూనిజం సాధనకు పురోగమించగలుగుతాం.

నక్సల్బరీ నుండి మొదలుకొని మన సాధారణ రాజకీయ పంథా సరైందే అయినప్పటికీ, నూతన ప్రజాస్వామిక విప్లవానికి సంబంధించిన మౌలిక భావనలు ప్రధానంగా సరైనవే అయినప్పటికీ, ఈ పంథాపై ఆధారపడి, ఈ మౌలిక భావనలపై ఆధారపడి పార్టీనీ, పీఎల్‌జీఏను, ప్రజలను ఏమేరకు సైద్ధాంతికంగా రాజకీయంగా నిర్మాణపరంగా సైనికంగా సన్నద్ధం చేసుకున్నామనే దానిపై ఆధారపడీ, ప్రజలను ఏమేరకు రాజకీయంగా సమీకరించి సంఘటితపరిచి దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి సంసిద్ధం చేశామనే దానిపై ఆధారపడీ, సామాజిక పరిస్థితులలో, ఉద్యమ పరిస్థితులలో కలిగిన మార్పులకు అనుగుణంగా ఏమేరకు తగిన ఎత్తుగడలు చేపట్టామనే దానిపై ఆధారపడీ, ఇందుకనుగుణంగా ఏమేరకు సమర్థవంతంగా నాయకత్వం వహించామనే దానిపై ఆధారపడి మన విప్లవోద్యమ గమనం సాగిందనీ, మన సాఫల్యవైఫల్యాలున్నాయని గత ఐదు దశాబ్దాల భారత విప్లవోద్యమ చరిత్ర రుజువు చేసింది. మన నిర్దిష్ట చారిత్రక అనుభవాన్ని గమనంలో ఉంచుకొని మనం ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పవచ్చు.

బలమైన పార్టీ ప్రాధాన్యత గురించి కామ్రేడ్స్ లెనిన్, స్టాలిన్, మావో ఈ విధంగా చెప్పారు. "కార్మికవర్గం అధికారం కోసం సాగించే పోరాటంలో దానికి నిర్మాణానికి మించిన ఆయుధం మరొకటి లేదు."– లెనిన్; "ఒక సరైన రాజకీయ పంథా రూపొందించబడిన తర్వాత, ఆచరణలో పరీక్షించబడిన తర్వాత, పార్టీ నెరిపే నాయకత్వంలో పార్టీ కేడర్లు నిర్ణయాత్మక శక్తి అవుతారు..... రాజకీయ పంథాను ఆచరణలో పెట్టాలంటే మనకు కేడర్లు, పార్టీ రాజకీయ పంథాను అర్థం చేసుకున్న వాళ్లు, ఆ పంథాను తమదిగా స్వీకరించిన వాళ్లు, దానిని ఆచరణలో పెట్టడానికి సిద్ధమైనవాళ్లు, దానిని నిజంగా మార్చగలిగిన వాళ్లు, దానిని ఆచరణలో పెట్టి దానికి జవాబుదారీ వహించే వాళ్లు, దానిని పరిరక్షించి దాని కోసం పోరాడే వాళ్లు మనకు ఉండి తీరాలి. దీనిలో విఫలమైతే, ఒక సరైన రాజకీయ పంథా శుద్ధ నామమాత్రమైనదిగా అయిపోయే ప్రమాదం ఉంది."– స్టాలిన్; "విప్లవం ఉండాలి అంటే, ఒక విప్లవ పార్టీ ఉండడం తప్పనిసరి. విప్లవ పార్టీ

లేనిదే, మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవ సిద్ధాంతం పైన నిర్మితమైన, మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవశైలిలో నిర్మితమైన పార్టీ లేనిదే సామ్రాజ్యవాదాన్ని దాని కావలి కుక్కలను ఓడించడానికి గాను కార్మికవర్గానికి, విశాల ప్రజారాశులకు నేతృత్వం వహించడం అసాధ్యం."- మావో.

అయితే, నేటి మన పార్టీ వర్గపొందికను, ఎంఎల్ఎంకు సంబంధించిన సైద్ధాంతిక అవగాహనలోని లోటుపాట్లను దృష్టిలో ఉంచుకొని చూసినప్పుడు పార్టీలో సైద్ధాంతికంగా తీర్చిదిద్దుకోవడం తక్కువ స్థాయిలో ఉంది, పెటీబూర్జువా భావాలు ఇంకా బలంగా ఉన్నాయి, కార్మికవర్గ భావజాలపు ఆధిపత్యం ఇంకా దృఢంగా నెలకొనవలసే ఉంది. మన ఈ నిర్దిష్ట పరిస్థితి మూలంగా పార్టీ పంథాను, విధానాలను అర్థం చేసుకొని అమలు చేసే క్రమంలో ఎక్కువ తప్పులు జరగడంతో పాటు తప్పుడు ధోరణులు తలెత్తటానికి అవకాశం ఉంటున్నది.

నూతన ప్రజాస్వామిక విప్లవం బలమైన మూడు అద్భుత ఆయుధాలైన పార్టీ, సైన్యం, ఐక్యసంఘటనలను నిర్మించుకోవడం ద్వారానే విజయవంతం అవుతుంది. నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఈ మూడు అద్భుత ఆయుధాల నిర్మాణం, వీటి అభివృద్ధి, ఇవి నిర్వహించే పాత్ర పరస్పరాధారితమైనవి. వీటిలో మిగతా రెండు అద్భుత ఆయుధాలను సమర్థవంతంగా వినియోగించి నాయకత్వ పాత్ర వహించగలిగేది పార్టీయే. ఈ విషయంపై మావో ఇలా చెప్పారు: "…..ఐక్యసంఘటన, సాయుధ పోరాటం అనేవి శత్రువును ఓడించడానికి ఉన్న రెండు మౌలికమైన ఆయుధాలు. ఐక్యసంఘటన అంటే సాయుధ పోరాటాన్ని సాధించడానికి ఉన్న ఐక్యసంఘటన, పార్టీ అంటే శత్రు స్థావరాలలోకి దూసుకొనిపోయి చీల్చిచెండాడడానికి గాను ఐక్యసంఘటన, సాయుధ పోరాటం అనే రెండు ఆయుధాలను ఉపయోగించే వీరయోధ. ఈ విధంగా అవి ఒకదానితో మరొకటి సంబంధాన్ని కలిగి ఉంటాయి." మిగతా రెండు ఆయుధాలను సమర్థవంతంగా వినియోగిస్తూ విప్లవానికి నాయకత్వం వహించడానికి విప్లవ క్రమమంతా పార్టీ తనను తాను సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా, సైనికపరంగా, సాంస్కృతికపరంగా ఎడ్యుకేట్ చేసుకోవటానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సి ఉంటుంది. అదే సమయంలో పార్టీ నాయకత్వాన ప్రజాసైన్యం, ఐక్యసంఘటన నిర్మాణాలను శక్తివంతంగా మలచడానికి సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా, సైనికపరంగా, సాంస్కృతికపరంగా ప్రత్యేక కృషి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే మహత్తరమైన రాజకీయ పోరాటాల కోసం మొత్తం పార్టీని ఐక్యం చేయడంలో భావజాలపరమైన, రాజకీయపరమైన ఎడ్యుకేషన్ కీలకమైన లింక్. సైద్ధాంతిక ఎడ్యుకేషన్ ప్రాధాన్యత గురించి మావో ఇలా తెలిపారు: "మొత్తం పార్టీని ఐక్యం చేయటానికి సంబంధించి సిద్ధాంతపరమైన ఎడ్యుకేషన్ కీలకమైనది. అది లేకుంటే పార్టీ ఒక్క రాజకీయ కర్తవ్యాన్నైనా సాధించజాలదు."

ఎంఎల్ఎం వెలుగులో పార్టీ రాజకీయ పంథాకు తగినట్లు సరైన నిర్మాణ పంథాను, మిలటరీ పంథాను అమలు చేయడం ద్వారానే క్రమంగా నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికి అత్యావశ్యకమైన మూడు అద్భుత ఆయుధాలను — పార్టీనీ, ప్రజాసైన్యాన్నీ (నేడు పిఎల్జిఏ),



బిసిటిఎస్ పాఠ్యపుస్తకాలు); వివిధ ప్రజాసంఘాల (కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, బాల, మహిళ, కుల నిర్మూలన, సాంస్కృతిక, సాహిత్య, పౌరహక్కుల తదితర) ప్రణాళికలు; మన పార్టీ నూతన ప్రజాస్వామిక విప్లవ ప్రత్యామ్నాయ కార్యక్రమం; మార్క్సిస్టు మహోపాధ్యాయుల, అంతర్జాతీయ మహిళా నేత్రిల, కామ్రేడ్స్ సిఎం కెసిల, ఝాన్సీ లక్ష్మి, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సావిత్రీ బాయి ఫూలే, జ్యోతీరావు ఫూలే, అంబేద్కర్, పెరియార్, కయ్యూర్ వీరులు, గేంద్‌సింగ్, గుండాదూర్, బిర్సాముండా, అల్లూరి, కొమురం భీం, లక్షణ్ నాయక్ తదితరుల జీవిత చరిత్రలు; మార్క్స్‌వాద్ పరిచయ్ మాలా 1-5 (శివవర్మ); అంతర్జాతీయ మహిళా దినంపై, మేదినోత్సవంపై వ్యాసాలు; మార్క్స్-ఏంగెల్స్: కమ్యూనిస్టు ప్రణాళిక; మార్క్స్: వేతన శ్రమ మరియు పెట్టుబడి, విలువ, ధర మరియు లాభం; ఏంగెల్స్: కమ్యూనిజం మౌలిక సూత్రాలు, వానరుడు నరుడుగా మారిన పరిణామ క్రమంలో శ్రమ నిర్వహించిన పాత్ర, మార్క్స్ సమాధి వద్ద ఏంగెల్స్ ఉపన్యాసం; లెనిన్: యువజన లీగుల కర్తవ్యాలు, మార్క్సిజం మూడు మూలాధారాలు-మూడు అంతర్భాగాలు, ఫ్రెడరిక్ ఏంగెల్స్‌పై, మార్క్సిజం-చారిత్రక కర్తవ్యం, కారల్ మార్క్స్ బోధనల చారిత్రక భవిష్యత్తు, సంఘటితపరచండి, మార్క్సిజం-రివిజనిజం, మతం గురించి, రాజ్యం, మహిళలపై, పార్టీ నిర్మాణంపై వ్యాసాలు; స్టాలిన్: యువ కమ్యూనిస్టు సమితి లోని వైరుధ్యాలు, గతితార్కిక చారిత్రక భౌతికవాదం, పార్టీ నిర్మాణంపై వ్యాసాలు; మావో: వర్గ విశ్లేషణ, హునాన్ రైతాంగ పోరాటం, మూడు వ్యాసాలు (నార్మన్ బెతూన్ స్మృతిలో, ప్రజలకు సేవ చేయండి, పర్వతాలను తొలగించిన తెలివిమాలిన వృద్ధుడు), నూతన ప్రజాస్వామికం, ప్రజల మధ్య వైరుధ్యాలతో సరైన తీరులో వ్యవహరించడం, సరైన భావాలు ఎక్కడి నుండి వస్తాయి, కమ్యూనిస్టు-నిపుణుడు, పార్టీ నిర్మాణంపై వ్యాసాలు, యువజనోద్యమం; చౌఎన్‌లై: యువతరానికి సందేశం-మావో నుండి నేర్చుకోండి, పార్టీ నిర్మాణంపై వ్యాసాలు; ఎమిలీ బరన్స్: మార్క్సిజం అంటే ఏమిటి;

## ఏరియా కమిటీలకు

ఎంఎల్ఎం సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవడానికీ మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని ఏర్పరచుకోవడానికి ఎంఎల్ఎం మౌలిక సూత్రాలు, ముఖ్యంగా భౌతికవాద సిద్ధాంతం, గతితార్కిక పద్ధతి, చారిత్రక భౌతికవాదం, వైరుధ్య సూత్రాలు, సిద్ధాంతానికి ఆచరణకు మధ్య గతితార్కిక సంబంధం గురించి, సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితికి సృజనాత్మకంగా అన్వయించే పద్ధతి గురించి స్పష్టమైన అవగాహన కల్పించాలి. భారత కులాధారిత భూస్వామ్య విధానం, నేటి అర్ధభూస్వామ్య అర్ధవలస సామాజిక పరిస్థితి, అందులో చోటు చేసుకుంటున్న మార్పులు, సామాజిక వర్గాలు-వర్గ వైరుధ్యాలు (ప్రముఖ వైరుధ్యాలు, వీటిలో మౌలిక వైరుధ్యాలు, ప్రధాన వైరుధ్యం, ఇతర వైరుధ్యాలు), విప్లవ దశ, పార్టీ సైద్ధాంతిక రాజకీయ పంథా, నూతన ప్రజాస్వామిక విప్లవం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం, మూడు అద్భుత ఆయుధాలు, బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలు-పెట్టుబడిదారీ విధానం, వలసవాదం, సామ్రాజ్యవాదం, నయా వలసవాదం, ఎల్‌పిజి పాలసీలు-

కావడానికీ, వారి ప్రాపంచిక దృక్పథం రీమౌల్డ్ కావడానికీ, వారు డీక్లాసిఫై కావడానికీ కావల్సిన సరైన బలమైన పునాది ఏర్పడేది స్థానికంగా జరిగే ఈ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, పోరాట, సాంస్కృతిక కృషి ద్వారానే. కనుక ఈ యూనిట్స్‌కు సరైన సైద్ధాంతిక, రాజకీయ అవగాహన కల్పించటానికీ, వీటి నిర్మాణశక్తిని, ఆర్గనైజేషనల్ సమర్థతలను పెంపొందించడానికి తోడ్పడేలా పైనుండి మన పార్టీ ప్రాథమిక ఎడ్యుకేషన్ అందించాలి. ఈ యూనిట్లు మొట్టమొదటి నుండి రైతాంగానికి రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకునే రాజకీయాలను అంటే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను అర్థం చేయించడంపై కేంద్రీకరించాలి. రహస్య కార్యకలాపాల పట్ల, గెరిల్లా పోరాటాలను, గెరిల్లా నిర్మాణాలను అభివృద్ధి చేయడం పట్ల వారిని జాగరూకుల్ని చేయాలి. వర్గ పోరాటాన్ని అభివృద్ధి చేసేందుకు, పరిరక్షించుకునేందుకు సాయుధమై, ప్రజాసంఘాలలో, విప్లవ ప్రజా కమిటీలలో సంఘటితమై పోరాడే ఉన్నత చైతన్యాన్ని పొందే విధంగా ఎప్పటికప్పుడు ప్రచార కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు వారికి సైద్ధాంతిక, రాజకీయ విద్యను అందించాలి. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను గురించి, అందులో చోటు చేసుకుంటున్న మార్పుల గురించి ప్రజలకు బోధించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన పోరాట నిర్మాణ రూపాల పట్ల వారికి అవగాహన కల్పించాలి. ఈ యూనిట్లకు, ప్రజలకు అందించే ఈ శిక్షణ సులభశైలిలో, ఆచరణాత్మకంగా, మాతృభాషలో ఉండాలి. వీటికి అవసరమైన రిఫరెన్స్ స్టడీ మెటీరియల్‌ని, అవసరమైన ఇతర సాహిత్యాన్ని అందించి అధ్యయనం చేయించాలి.

## రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ :

పార్టీ మౌలిక డాక్యుమెంట్లు : ఎంఎల్ఎం, పార్టీ కార్యక్రమం, పార్టీ నిబంధనావళి, భారత విప్లవ వ్యూహం-ఎత్తుగడలలో నేటి భారత సమాజపు స్వభావం, భారత సమాజంలోని వర్గాల విశ్లేషణ, ప్రజల ప్రజాస్వామిక మౌలిక కర్తవ్యాలు, విప్లవ కేంద్రకర్తవ్యం-దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకోవడం అనే అంశాలు; పార్టీ పాలసీ డాక్యుమెంట్లు : కులసమస్య, మహిళా సమస్య, జాతుల సమస్య, విప్లవ ప్రజాకమిటీల పాలసీ కార్యక్రమం, పిఎల్‌జిఏ హ్యాండ్‌బుక్‌లో పిఎల్‌జిఏ కార్యక్రమం, పిఎల్‌జిఏలో మూడు బలగాలు-వాటి కర్తవ్యాలు, ప్రత్యేకంగా పునాది బలగంపై ప్రాథమిక స్టడీనోట్స్; కామ్రేడ్ సి.ఎం.: 8 చారిత్రక డాక్యుమెంట్లు, నక్సల్బరీ పోరాటంపై 2 వ్యాసాలు; సిపిసి: వసంతకాల మేఘగర్జన; కామ్రేడ్ కెసి: నక్సల్బరీపై (దక్షిణ్‌దేశ్ పత్రిక) వ్యాసాలు, సోనార్‌పూర్-కాంక్షా పోరాటాలపై సమీక్ష; ఎంఎల్ఎం మౌలిక సూత్రాలు : మార్క్సిస్టు తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, శాస్త్రీయ సోషలిజం, వ్యూహం-ఎత్తుగడలు పై ప్రాథమిక స్టడీ నోట్స్;మన పార్టీ చరిత్ర (సంబంధిత జిల్లా/రాష్ట్ర ఉద్యమ చరిత్ర)పై, మనదేశ చరిత్ర, ఆధునిక ప్రపంచ చరిత్ర, పార్లమెంటరీ వ్యవస్థపై ప్రాథమిక స్థాయి స్టడీనోట్స్; సామాజిక ఉద్యమాలు, విజ్ఞానశాస్త్రాలపై వివిధ రాష్ట్రకమిటీలు, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్లు స్థానిక భాషల్లో తయారు చేసిన ప్రాథమిక స్థాయి స్టడీనోట్స్ (ఉదాహరణ: బిజె సాక్ హిందీలో ప్రచురించిన రాజనీతిక్ శిక్షణ్ మాల-పాఠ్ 1, 2; డికెఇడిసి ప్రచురించిన మాస్ స్టడీ నోట్స్,



ఐక్యసంఘటననూ (నేడు ప్రజాసంఘాలు, ఐక్యసంఘటనా సంస్థలు, స్థానికంగా నూతన ప్రజాస్వామిక ప్రభుత్వాలు) బలోపేతం చేయగలుగుతాం. తద్వారా క్రమంగా నేటి గడ్డుపరిస్థితిని అధిగమించి దేశవ్యాప్తంగా ప్రజాయుద్ధ జ్వాలలను ప్రజ్వరిల్లజేస్తూ ఒక అజేయమైన శక్తిగా ఎదగటానికి మార్గం సుగమమవుతుంది. అందువల్ల నేటి మన ఉద్యమ గడ్డు పరిస్థితిలో సైతం దేశంలోని వివిధ ప్రాంతాల్లో గల పార్టీ కమిటీలన్నీ ఎడ్యుకేషన్‌ని మెరుగుపరచుకోవడానికీ, సిద్ధాంతం వెలుగులో ఆచరణను మెరుగుపరచుకోవడానికి కేంద్రీకరించాల్సిన తక్షణ కర్తవ్యం మన ముందుంది.

ఎంఎల్ఎంను మన మార్గదర్శక సిద్ధాంతంగా స్వీకరించేదీ, దానిని అధ్యయనం చేసేదీ ప్రపంచాన్నీ, అందులో ఒక భాగంగా మన దేశాన్నీ అర్థం చేసుకొని వీటిని విప్లవాత్మకంగా మార్చడానికి పార్టీ సామర్థ్యాన్ని, పార్టీని అన్ని స్థాయిల కేడర్ల సగటు సామర్థ్యాన్ని పెంపొందించడానికే. అందుకే, సిద్ధాంతపరమైన ఎడ్యుకేషన్ పార్టీ కార్యకలాపాలన్నిటిలోని అత్యంత ముఖ్యమైన కర్తవ్యాలలో ఒకటి. పార్టీ సైద్ధాంతికంగా ఎడ్యుకేట్ కావడం అంటే, నేర్చుకోవడం అని అర్థం. ఈ క్రమంలో సంపాదించిన జ్ఞానంపై ఆధారపడి పార్టీ విధానాలను మరింతగా సంపన్నం చేసుకోవాలి, పార్టీ శ్రేణులను సైద్ధాంతికంగా అభివృద్ధి చేయాలి. మొత్తం పార్టీని ఐక్యం చేయటానికి అధ్యయనం, శిక్షణ, సిద్ధాంతాన్ని నిర్దిష్టంగా అన్వయించడం ప్రాతిపదిక పైన ఒకే విధమైన ఎడ్యుకేషన్ అవసరం ఉంటుంది. పార్టీ నాయకత్వం స్వయంగా సిద్ధాంతపరంగా ఎడ్యుకేట్ కావడానికీ, పార్టీని సిద్ధాంతపరంగా ఎడ్యుకేట్ చేయడానికి ఎంఎల్ఎం అనే విజ్ఞానశాస్త్రాన్ని అధ్యయనం చేయడం, శ్రేణులకు శిక్షణ నందించడం, దీని సూత్రాలను నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించడం, వర్గపోరాటంలో ప్రత్యక్షంగా పాల్గోవడం, పార్టీ శ్రేణులతో, ప్రజలతో సన్నిహితంగా సమైక్యం కావడం, వారి నుండి నేర్చుకోవడం, తప్పులను సరిదిద్దుకోవడం అనేవి తప్పనిసరిగా అవసరం. సైద్ధాంతిక అధ్యయనం, శిక్షణ విషయంలో ఇంతవరకు తరతమ తేడాలతో కొనసాగుతున్న నిర్లక్ష్యం, అశ్రద్ధ, మొక్కుబడి పద్ధతి, ఆత్మసంతృప్తి, నిస్సహాయత, స్పాంటేనిటీల నుండి ఎలాంటి భేషజానికి గురికాకుండా తక్షణం బైట పడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, విప్లవ లక్ష్య సాధన కోసం చేపట్టే రాజకీయ కర్తవ్యాల సఫలీకృత నిర్వహణకు పార్టీలో అభీష్టానికి సంబంధించిన ఐక్యత, ఆచరణకు సంబంధించిన ఐక్యత, పార్టీకీ ప్రజలకు మధ్య ఐక్యత తప్పనిసరి. పార్టీ సరైన సైద్ధాంతిక రాజకీయ పంథాను అనుసరించడం ద్వారానే ఈ మూడు ఐక్యతలను సాధించగలం. కార్యాచరణ క్రమంలో జరిగే పొరపాట్లను, తప్పులను సరిదిద్దుకోగలం, బలహీనతలను అధిగమించగలం.

అందువల్ల, అసమానాభివృద్ధితో కూడిన వివిధ ప్రాంతాల్లోని ఉద్యమాల అవసరాలకు, వివిధ ఉద్యమ రంగాల అవసరాలకు తగినట్లు పార్టీ ఎడ్యుకేషన్‌ని క్రమబద్ధంగా కొనసాగించాల్సిన అవసరం ఉంది. అయితే, నేటి గడ్డు పరిస్థితిలో ఈ కర్తవ్యాన్ని వెంటనే సఫలీకృతంగా నెరవేర్చడం కఠినమైందే అయినా దీనికి గల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని యావత్తు పార్టీ కమిటీలు,

ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇందుకు సృజనాత్మక పద్ధతుల ననుసరిస్తూ తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. యావత్తు పార్టీలో, పిఎల్‌జిఏలో, ప్రజానిర్మాణాలలో ప్రణాళికాబద్ధంగా, క్రమబద్ధంగా సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ అధ్యయనం, శిక్షణనందించడం కోసం పిబి మన పార్టీ నిర్మాణ స్వరూపాన్ని, పార్టీ కేడర్ పాలసీని దృష్టిలో పెట్టుకొని ఒక సాధారణీకరించిన ఏకరూపత కలిగిన ఎడ్యుకేషన్ సిలబస్‌ను విడుదల చేస్తున్నది. *(రాష్ట్రకమిటీ, జిల్లా కమిటీ అని ఉన్నచోటల్లా వాటి ఈక్వలెంట్ కమిటీలకి కూడా వర్తిస్తాయి).*

## ప్రాథమిక పార్టీ యూనిట్స్‌కు, గ్రామ పార్టీ కమిటీలకు

పార్టీ ప్రాథమిక పార్టీ యూనిట్ సభ్యులకు మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని కల్పించడానికి భౌతికవాద గతితార్కిక సిద్ధాంతంపై, గతితార్కిక పద్ధతిపై, చారిత్రక భౌతికవాదంపై ప్రాథమికంగానే అయినా స్పష్టమైన అవగాహన కల్పించాలి. సామాజిక దశలు, పెట్టుబడిదారీ విధానం, వలసవాదం, సామ్రాజ్యవాదం, నయావలసవాదం, ఎల్‌పిజి విధానాల గురించి ప్రాథమిక అవగాహన కల్పించాలి. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలసగా భారతదేశం-స్వాతంత్ర్యోద్యమ చరిత్ర గురించి, ప్రత్యేకంగా ఇందులో కార్మికవర్గం/కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పాత్ర గురించి బోధించాలి. భారతదేశంలో 1947 ఆగస్టులో జరిగిన అధికార మార్పిడి (నామమాత్ర స్వాతంత్ర్యం) జరిగినప్పటి నుండి కొనసాగుతున్న అర్ధవలస, అర్ధభూస్వామ్య సామాజిక పరిస్థితి గురించి, దీంతో పాటు సామాజిక పరిస్థితిలో వస్తున్న మార్పులను గురించి బోధించాలి. సామాజిక మేజర్, మౌలిక వైరుధ్యాలు, ప్రధాన వైరుధ్యం, ఇతర వైరుధ్యాల గురించి, అదనపు విలువ దోపిడీ రూపాలు, సామాజిక పీడన రూపాల గురించి, పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థ-పాలకవర్గ తదితర పార్టీలు, వాటి వర్గ సామాజిక పునాది గురించి, బ్రాహ్మణవాద భావజాలం గురించి ప్రాథమిక అవగాహన కల్పించాలి. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)-భారత విప్లవం: భారత సామాజిక స్వభావం, విప్లవదశ, తక్షణ, దీర్ఘకాలిక లక్ష్యాలు, రాజకీయ పంథా, సైనిక పంథా, టార్గెట్స్, చోదక శక్తులు, మూడు అద్భుత ఆయుధాలు, భూస్వామ్య వ్యతిరేక సాయుధ వ్యవసాయ విప్లవ కార్యక్రమం, సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ ప్రజాస్వామిక విప్లవ కార్యక్రమం, సామాజిక పీడన వ్యతిరేక కార్యక్రమం, పట్టణాల్లో కార్యక్రమం, ప్రజాసైన్య నిర్మాణం, గెరిల్లా యుద్ధం, రాజకీయాధికార అంగాల నిర్మాణం, గెరిల్లా బేసులు-విముక్తి ప్రాంతాలు, విప్లవ క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లు, గ్రామాలను విముక్తి చేసి పట్టణాలను చుట్టుముట్టి అంతిమంగా దేశవ్యాపిత అధికారం నెలకొల్పడం ద్వారా నేటి వ్యవస్థను మార్చివేసి నూతన ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపించి తదనంతరం సోషలిజం-కమ్యూనిజం సాధన కోసం పురోగమించడం, ప్రపంచ సోషలిస్టు విప్లవం, కార్మికవర్గ అంతర్జాతీయత గురించి ప్రాథమిక అవగాహన కలిగించాలి.

సామాజిక విప్లవానికి నాయకత్వ వర్గంగా కార్మికవర్గం, దాని అగ్రగామి సంస్థగా కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకత, మార్గదర్శక సిద్ధాంతంగా ఎంఎల్ఎం, పార్టీ వర్గపునాది, పార్టీ నిర్మాణ స్వరూపం,



కేంద్రీకృత ప్రజాస్వామ్యం, క్రమశిక్షణ, విప్లవకర పనిశైలి (సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితికి అన్వయించడం, విమర్శ-స్వయం విమర్శను కొనసాగించడం, తప్పుల నుండి నేర్చుకోవడం), వర్గపంథా, ప్రజాపంథా, విశాల ప్రజానీకంతో బలంగా సమైక్యం కావాల్సిన, నిర్మాణాన్ని కలిగి ఉండాల్సిన, నిర్మాణం లోపల అరాచకవాదాన్నీ ఉదారవాదాన్ని వ్యతిరేకించాల్సిన, ఆచరణాత్మక కృషిలో కృతనిశ్చయంతో లోతుల్లోకి వెళ్లాల్సిన, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాల్సిన ఆవశ్యకత గురించీ, సాదా జీవనం-కఠోర శ్రమ, ఆశయ సాధనకు నిస్వార్థంతో, త్యాగనిరతితో ధైర్యంగా, దృఢసంకల్పంతో పనిచేసే కమ్యూనిస్టు జీవన-పోరాటశైలి తదితర విషయాల గురించి ప్రాథమిక అవగాహన కలిగించాలి. 1925 నుండి 1965 మధ్య సిపిఐ, సిపిఎంల నాయకత్వంలో కొనసాగిన భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలోని కీలకమైన అంశాలు, ఈ రివిజనిస్టు నాయకత్వానికి వ్యతిరేకంగా కామ్రేడ్స్ సిఎం, కెసి తదితర అగ్రగామి శక్తులు చేసిన సైద్ధాంతిక రాజకీయ పోరాట ప్రాధాన్యత, నక్సల్బరీ సాయుధ రైతాంగ విప్లవ పోరాట ప్రాధాన్యత, సిపిఐ(ఎంఎల్), ఎంసిసి పార్టీల ఏర్పాటు ప్రాధాన్యత, భారత విప్లవోద్యమ ప్రధాన ఆటుపోట్లు, విప్లవకారుల ఐక్యత-సిపిఐ(మావోయిస్టు) ఏర్పాటు ప్రాధాన్యత, నూతన పార్టీ నాయకత్వాన కొనసాగిన విప్లవోద్యమ చరిత్ర, ప్రత్యేకంగా సంబంధిత రాష్ట్రాల, ప్రాంతాల ఉద్యమ నిర్దిష్ట పరిస్థితి గురించి ప్రాథమిక అవగాహన కలిగించాలి. నేటి తక్షణ ఉద్యమ స్థితి-మన పార్టీ వ్యూహాత్మక పథకం, కర్తవ్యాలపై ప్రాథమిక అవగాహన కలిగించి ఆయా ప్రాంతాల నిర్దిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించుకొని క్రియాశీలంగా పనిచేసేలా సంసిద్ధం చేయాలి.

పార్టీ యాక్టివిస్టు గ్రూపులకు కూడా ఇవే విషయాల నుండి అవసరమైన వాటిని ఎంపిక చేసుకొని వారిని ఎడ్యుకేట్ చేయాలి. పార్టీ బ్రాంచ్‌లను కూడా ఇదే సిలబస్‌తో ఎడ్యుకేట్ చేయాలి. తమ పరిధిలోని పార్టీ సెల్స్‌ను, బ్రాంచ్‌లను, యాక్టివిస్టు గ్రూపులను నడిపేలా, ప్రజాసంఘాలను, మిలీషియాను, విప్లవ ప్రజాకమిటీలకు నాయకత్వం వహించేలా జిపిసిలకు ప్రాథమిక నాయకత్వ పనిపద్ధతులపై శిక్షణనందించాలి.

మన ప్రాథమిక పార్టీ యూనిట్స్, విప్లవోద్యమ నిర్మాణంలో భాగంగా స్థానికంగా వర్గపోరాటంలో ముందుకు వచ్చిన ప్రజల మధ్య గల పురోగామి శక్తులతో రహస్యంగా నిర్మించబడతాయి. ఈ యూనిట్స్ అత్యంత రహస్యంగా ప్రజలలో ఒక భాగంగా స్థానిక ప్రజానిర్మాణాలలో ఉంటూ వీటి ద్వారా దైనందిన సమస్యలపై ప్రజలకు నాయకత్వాన్నందిస్తాయి. ఈ యూనిట్స్ నిరంతరాయంగా ప్రజలను రాజకీయంగా చైతన్యపరుస్తూ ప్రధాన శత్రువులను ఒంటరిచేస్తూ ప్రజల మధ్య సమైక్యత పెంపొందిస్తూ వారికి మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. ఇవి కమ్యూనిస్టు ఆశయం కోసం నిస్వార్థంగా, ధైర్యంగా పనిచేస్తూ పునాది స్థాయిలో అత్యంత కీలకమైన భూమిక నిర్వహిస్తాయి. మన సరైన రాజకీయ పంథాపై ఆధారపడి రివిజనిజాన్ని, సంస్కరణవాద ధోరణులను ఎండగట్టడానికీ, ప్రజా పునాది ఏర్పడడానికీ మూడు అద్భుత ఆయుధాల నిర్మాణానికీ, విప్లవ ప్రజాకమిటీల నిర్మాణానికీ ప్రొఫెషనల్ రివల్యూషనరీలు తయారు

ఏర్పడినప్పటి నుండి గానీ పార్టీ టౌన్, సిటీ కమిటీలు ఏరియా, జిల్లా స్థాయి కమిటీలుగానే పని చేసినాయి. కొన్ని నగర కమిటీల సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపర స్థాయీ, అవి రాజకీయంగా నిర్వహించిన పాత్రా జిల్లా కమిటీ స్థాయిని మించి ఉండేది. కానీ శత్రు నిర్బంధం వల్ల, స్వీయాత్మక లోపాల వల్ల అవి చాలా కాలం పాటు నిలదొక్కుకొని మరింతగా అభివృద్ధి చెందక ముందే దెబ్బతిన్నాయి లేదా బలహీనపడినాయి. చాలా చోట్ల టౌన్, సిటీ కమిటీలను పునర్నిర్మాణం కూడా చేయలేక పోయాం. అయితే నూతన పార్టీ ఏర్పడిన తర్వాత నాలుగైదేండ్లలో పట్టణోద్యమం చాలా వరకు దెబ్బతిన్నప్పటికీ కొన్ని రాష్ట్రాలలో ఇందులో కొన్ని నూతన అనుభవాలను సంపాదించాం.

భారత విప్లవ వ్యూహం-ఎత్తుగడలు, పట్టణ పని విధానం డాక్యుమెంట్లలో పట్టణోద్యమ వ్యూహాత్మక పాత్ర, ఎత్తుగడలు, పని విధానం, కర్తవ్యాల గురించి స్పష్టంగా రాసుకున్నాం. ఇందులో భాగంగా పార్టీ నిర్మాణం, అధ్యయనం, శిక్షణపై మౌలికంగా సరైన గైడెన్స్‌నే రూపొందించుకున్నాం. వీటిపై ఆధారపడి అర్బన్ ఉద్యమాన్ని అభివృద్ధి చేయటానికి కర్తవ్యాలను, పథకాన్ని రూపొందించుకొని కార్యాచరణకు పూనుకున్నప్పటికీ అదే సమయంలో దేశవ్యాప్తంగా మున్నెన్నటి కంటే తీవ్రంగా విరుచుకుపడిన విప్లవ ప్రతీఘాతుక దాడుల వల్ల, స్వీయాత్మక లోపాల వల్ల పట్టణోద్యమాలను చాలావరకు నష్టపోయాం. స్వీయాత్మక లోపాల్లో ఒక ప్రధానమైనది-దేశ పరిస్థితుల్లో కలిగిన మార్పుల్లో భాగంగా అర్బన్ ఏరియాల్లో జరిగిన మార్పులను గమనంలో ఉంచుకొని శత్రుదాడి నుండి  స్వీయాత్మక శక్తులను రక్షించుకుంటూ పనిచేయడానికి పోరాట నిర్మాణ రూపాలలో, పనివిధానంలో చేసుకోవలసిన మార్పుల గురించి కేంద్ర, రాష్ట్ర నాయకత్వం లోతుగా ఆలోచించి త్వరత్వరగా అవసరమైన నిర్ణయాలు చేయలేకపోవడం. ఇందులో విడదీయరాని ఒక ముఖ్యమైన అంశం అధ్యయనం పట్ల, శిక్షణ పట్ల తగినంత శ్రద్ధ కనబరచకపోవడం. అందువల్ల, పట్టణ మైదాన ప్రాంతాల ఉద్యమాలను పునర్నిర్మించి అభివృద్ధి చేసే లక్ష్యంతో పట్టణాల్లోని/నగరాల్లోని పార్టీ యూనిట్లతో పాటు పార్టీ కమిటీలన్నీ అధ్యయనానికి, శిక్షణకు గల ప్రాధాన్యతను లోతుగా గ్రహించి ఇందుకు ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరం ఉంది.

సామ్రాజ్యవాదుల, భారత దళారీ పాలకవర్గాల ప్రయోజనాల కనుగుణంగా అనుసరించిన ఎల్‌పిజి విధానాల కాలంలో పట్టణీకరణ, పట్టణాలకు గ్రామాలకు మధ్య సంబంధాలు, గ్రామాలు పట్టణాలపై ఆధారపడడం, గ్రామాలు టౌన్లతో ప్రభావితం కావడం అనేవి సాపేక్షికంగా వేగంగా మార్పులకు గురైనాయి. ఇలాంటి గణనీయమైన మార్పులకనుగుణంగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో పట్టణోద్యమానికి, పట్టణ శివారు ప్రాంత ఉద్యమాలకు, పట్టణాల ఆధారంగా కొనసాగే చట్టబద్ధ/బహిరంగ ప్రజాస్వామిక ఉద్యమాలకు ప్రాధాన్యత కూడా మరింతగా పెరిగింది. భౌతిక పరిస్థితుల్లో జరిగిన మార్పుల కారణంగా గ్రామీణ, పట్టణ ఉద్యమాలు-భూస్వామ్య వ్యతిరేక, సామాజిక పీడన వ్యతిరేక, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడి, రాజ్య వ్యతిరేక పోరాటాలు చాలా



చేయించడం, ఆయా అంశాలపై చర్చ నిర్వహించి కంక్లూడ్ చేయడం, తీర్మానాలు రాయడం, తీర్మానాల అమలుపై, ఉద్యమంపై పై కమిటీకి రిపోర్టులు రాయడం, సమీక్షలు రాయడం, ఉత్తరాలు రాయడం, స్టేట్‌మెంట్లు, కరపత్రాలు రాయడం, నినాదాలు, ప్రచార పద్ధతులు రూపొందించడం, అకౌంట్స్ రాయడం, రికార్డులు మెయింటేన్ చేయడం, రహస్య పని విధానం అమలు చేయడం వగైరా అంశాలపై ఆర్గనైజేషనల్ శిక్షణ నందించాలి. స్థానిక నిర్మాణాల నిర్మాణంపై, వాటిని సమర్థవంతంగా పని చేయించడంపై, వర్గ పోరాటాన్ని నడపడంపై, ఫీల్డ్ ట్రైనింగ్ అందించాలి. నాయకత్వ కామ్రేడ్స్ ఏసీ కేడర్లతో కలిసి స్థానిక నిర్మాణాల సమావేశాలు నిర్వహించి ప్రత్యక్షంగా గైడెన్స్‌ను-అనుభవాన్ని అందజేసే రూపంలో ఈ ఫీల్డ్ ట్రైనింగ్ సాగాలి. ఈ ఫీల్డ్ ట్రైనింగ్ ద్వారా ఏసీ కేడర్ల సగటు సామర్థ్యం పెరిగేలా చూడాలి. అలాగే ఉద్యమంలో ముందుపీఠీన నిలిచిన పురోగామి శక్తులను పార్టీ ప్రాథమిక యూనిట్లలో సంఘటితం చేయడంలో, ప్రొఫెషనల్ రివల్యూషనరీలుగా పార్టీ, సైన్యం, యుఎఫ్‌లోకి భర్తీ చేయడంలో, సాంస్కృతిక రంగ కృషిలో, వ్యవసాయ ఉత్పత్తి, సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించడంలో శిక్షణ గరపాలి.

ఏరియా కేడర్లుగా తమ ప్రాపంచిక దృక్పథాన్ని రీమౌల్డ్ చేసుకోవడం, అధ్యయన పద్ధతిని, నాయకత్వ పని పద్ధతులను, పనిశైలిని మెరుగుపరచుకోవడం, క్రమశిక్షణకు దృఢంగా కట్టుబడి ఉండడం, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సరిగా అమలు చేయడం, అవగాహనలో ఆచరణలో పొడసూపే/కొనసాగే పొరపాట్లను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం, అధ్యయనం-ఆచరణ నుండి నేర్చుకోవడానికి ఆత్మవిమర్శ-విమర్శలను దాపరికం లేకుండా కొనసాగించడం, పార్టీలో తలెత్తే కార్మికవర్గేతర ధోరణులను సూటిగా విమర్శించడం, వర్గపంథాను ప్రజాపంథాను వాటి నిజమైన స్పిరిట్‌లో అమలు జరపడం, ప్రజల మధ్య సమైక్యతను నిలబెట్టే లక్ష్యంతో వారి మధ్య గల వైరుధ్యాలను సరైన పద్ధతిలో పరిష్కరించడానికి తోడ్పడేలా, స్థానిక, ఏరియా స్థాయి నిర్మాణాలకు సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక శిక్షణ నందించాలి. ఆచరణను సమీక్షించి గుణపాఠాలు తీయడం, సామాజిక పరిస్థితులనూ ఉద్యమాన్నీ శత్రుదాడిని అర్థం చేసుకొని అంచనా వేయడం తదితర విషయాలపై శిక్షణ గరపాలి. వ్యవసాయ విప్లవాన్నీ, గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తూ విప్లవ ప్రజాకమిటీలను గ్రామస్థాయి నుండి ఏరియా స్థాయి వరకు నిర్మించి నడపడంలోనూ, వివిధ నిర్మాణాలను, రంగాలను, ఉద్యమాలను, ప్రత్యేకంగా రహస్య-బహిరంగ కార్యకలాపాలను సమన్వయించడంలోనూ, జిల్లా, రాష్ట్ర పర్‌స్పెక్టివ్ కనుగుణంగా ఏరియా ఉద్యమానికి నాయకత్వాన్నందించే విషయంలోనూ ఏరియా కేడర్లకు శిక్షణ గరపాలి.

ఎంఎల్ఎం వెలుగులో, మన పార్టీ సైద్ధాంతిక, రాజకీయ పంథా వెలుగులో పీడిత వర్గాల, పీడిత సామాజిక సెక్షన్ల ప్రజల మధ్య సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక, సాంస్కృతిక, ఉత్పత్తి, సంక్షేమ, తదితర రంగాల్లో కృషి చేస్తూ విప్లవోద్యమాన్ని నిర్మించడంలో భవనానికి స్థంభాల్లాంటి అత్యంత కీలకమైన ప్రత్యక్ష నాయకత్వ పాత్ర నిర్వహించేది ఏరియా కమిటీలే. ఏరియా పరిస్థితులకనుగుణంగా వ్యూహాత్మక దృష్టితో ఎత్తుగడలు రూపొందించుకొని

అమలుచేసేలా, పై కమిటీల నిర్ణయాలను తమ ప్రాంత పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించుకొని పనిచేసేలా ఏరియా కమిటీలను సుశిక్షితం చేసి సమర్థవంతమైన కేడర్లుగా అభివృద్ధి చేయడంపై ఆధారపడే ఏరియా స్థాయిలో ప్రజాయుద్ధానికి అన్ని రంగాల్లో బలమైన పునాదులు నిర్మించగలుగుతాము. తద్వారా జిల్లా స్థాయి ఉద్యమాల అభివృద్ధికీ, జిల్లా స్థాయి కేడర్ల అభివృద్ధికి బలమైన ప్రాతిపదిక ఏర్పరచగలుగుతాము. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే, ఎసి కామ్రేడ్స్ నిరంతరం రొటీన్ పనిలో తలమునకలవడం కాకుండా అధ్యయనం పట్ల శ్రద్ధ వహించాలి. ఉద్యమావసరాలకు అనుగుణంగా పైనుండి సకాలంలో వీరిని సుశిక్షితం చేస్తుండాలి.

**రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ :**

క్రింది స్థాయిలో ఉన్నప్పుడు అధ్యయనానికి, శిక్షణకు తగిన అవకాశాలు దొరకని, అధ్యయనం పట్ల తగిన శ్రద్ధ చూపని ఏరియా కేడర్లు ప్రాథమిక పార్టీ యూనిట్ల, జిపిసిల రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ నుండి ఎంపిక చేసుకున్న సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. ఎంఎల్ఎం మూల సూత్రాలు: మార్క్సిస్టు తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, ఎంఎల్ఎం సంక్షిప్త చరిత్రపై బేసిక్ స్టడీనోట్స్; పార్టీ బేసిక్ డాక్యుమెంట్స్; పార్టీ పాలసీ డాక్యుమెంట్స్‌లో కులసమస్యపై పార్టీ వైఖరి, మహిళా పర్‌స్పెక్టివ్, జాతుల సమస్యపై పార్టీ వైఖరి, విప్లవ ప్రజాకమిటీల పాలసీ కార్యక్రమం, జైలు కమ్యూన్, పిఎల్‌జీఏ హ్యాండ్‌బుక్‌లో రిలవెంట్ భాగాలు (పిఎల్‌జీఏ కార్యక్రమం, పిఎల్‌జీఏలో పునాది బలగాలు ద్వితీయ బలగాలు, సైనిక చర్యల పట్ల పార్టీ వైఖరి, పిఎల్‌జీఏ కార్యాచరణ సూత్రాలు, పిఎల్‌జీఏలో పార్టీ కమిటీలు, కమీషన్స్-కమాండ్స్); మార్క్స్: ఫ్రాన్స్‌లో వర్గపోరాటం, ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం, ట్రేడ్‌యూనియన్లపై; ఏంగెల్స్: సోషలిజం, ఊహాజనితం శాస్త్రీయం, 'జర్మనీలో రైతుయుద్ధం' పుస్తకానికి ముందుమాట; లెనిన్: కారల్ మార్క్స్‌పై, ఏం చేయాలి?, సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారీ విధాన అత్యున్నత దశ, సామ్రాజ్యవాదం-సామాజిక విప్లవానికి తొలిసంజ, సామ్రాజ్యవాదం-సోషలిజంలో చీలిక, రాజ్యం మరియు విప్లవం, మతం గురించి, మూడవ ఇంటర్నేషనల్ కర్తవ్యాలు, మూడవ ఇంటర్నేషనల్ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణసూత్రాలు, జాతీయ వలసవాద సమస్యపై థీసిస్, వ్యవసాయ సమస్యపై థీసిస్; స్టాలిన్: గతితార్కిక చారిత్రక భౌతికవాదం, అరాచకవాదమా సోషలిజమా? లెనినిజం పునాదులు, భాషా సమస్య, అక్టోబర్ విప్లవంపై, పార్టీ నిర్మాణంపై; మావో: సరైన భావాలు ఎక్కడి నుండి వస్తాయి, గతితార్కిక చారిత్రక భౌతికవాదం, ఆచరణ, వైరుధ్యాలు, చైనా విప్లవం-చైనా కమ్యూనిస్టు పార్టీ, నూతన ప్రజాస్వామికం, గెరిల్లా యుద్ధం, మౌలిక ఎత్తుగడలు; అధ్యయన పద్ధతుల్ని సంస్కరించుకుందాం, గ్రంథపూజను వ్యతిరేకించండి, స్వీయమానసిక తత్వం, ఆచరణకు విజ్ఞానానికి మధ్య మరియు తెలుసుకోవటానికి చేయటానికి మధ్య సంబంధాల గురించి; పార్టీ నిర్మాణంపై లెనిన్, స్టాలిన్, మావో, డిమిట్రావ్, చౌఎన్‌లై, ఛూటే వ్యాసాలు; సిపిసి: చైనా కమ్యూనిస్టు పార్టీ మౌలిక అవగాహన, రాజకీయ కృషి, చైనా సోవియట్ గణరాజ్య మౌలిక నియమాలు, చైనాలో స్త్రీవిముక్తి; పిసిపి:.... గైడ్; సిపిపి: ఆర్‌పిసి; సిపిఎన్ (ఎం): యుఆర్‌పిసి



సిపిసి: సోవియట్ల మొదటి కాంగ్రెస్ రిపోర్టు, సోవియట్లపై వ్యాసాలు, గ్రేట్ డిబేట్ వ్యాసాల్లో స్టాలిన్‌పై అంచనా, నయావలస వాదం, కృశ్చేవ్ కుహనా కమ్యూనిజం, జూన్ 14 లేఖ వ్యాసాలు, ఆధునిక చైనా చరిత్ర-హొూకాన్‌చీ, షాంఘై టెక్స్ట్‌బుక్‌లో మొదటి భాగం (రాజకీయ అర్థశాస్త్రంపై), జిపిసిఆర్‌కు సంబంధించిన ఎంపిక చేసిన డాక్యుమెంట్లు/వ్యాసాలు, ఛూటే మిలటరీ రచనలు; చైనాలో స్త్రీవిముక్తి (క్లాడీ బ్రాయెల్), చైనా విముక్తిపోరులో స్త్రీలు (సంపాదకులు: ఉమెన్ ఆఫ్ చైనా, న్యూ వరల్డ్ ప్రెస్), విప్లవ చైనాలో మహిళలు-పార్టీ (డేలియాడేవిన్), చైనాలో విప్లవానికి ముందూ తర్వాతా స్త్రీ సమస్య, శాండినో పుత్రికలు-నికారాగువా పోరాటంలో మహిళల కథనాలు (మార్గరెట్ రాండాల్), భారత శ్రామికోద్యమంలో మహిళలు (ఏపిసిఎంఎస్), మహిళ లేని చరిత్రలేదు-ఉద్యమాలలో భారత మహిళలు (విగార్గి); మన పార్టీ: డెంగ్ రివిజనిస్టు ముఠాపై మరియు మావోయిజంపై మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ మరియు ఎంసిసిఐల డాక్యుమెంట్లు; యూనిటీ కాంగ్రెస్ డాక్యుమెంట్లు (బేసిక్ డాక్యుమెంట్లు, కేంద్ర మరియు రాష్ట్రాల రాజకీయ నిర్మాణ సమీక్ష డాక్యుమెంట్లు); పార్టీ పాలసీ డాక్యుమెంట్లు (పట్టణాలలో పని విధానం, కేడర్ పాలసీ, ఎల్ఐసి పాలసీ-మన ప్రతి ఎత్తుగడలు, పిఎల్‌జీఏ హ్యాండ్‌బుక్, అంతర్జాతీయ సంస్థ ఏర్పాటు, చైనా సోషల్ సామ్రాజ్యవాదం); రెక్టిఫికేషన్ క్యాంపెయిన్ డాక్యుమెంట్లు; సిపిఐ(ఎంఎల్) 8వ కాంగ్రెస్ (1970) డాక్యుమెంట్లు; సిపిఐ(ఎంఎల్) (పీపుల్స్‌వార్): ఆత్మవిమర్శనా రిపోర్టు (1980) డాక్యుమెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 12వ కాన్ఫరెన్స్ పిఓఆర్ (1980), అఖిల భారత స్పెషల్ కాన్ఫరెన్స్ (1995) పిఓఆర్; సిపిఐ (ఎంఎల్) పియు: 1, 2, 3 (1997) కేంద్ర కాన్ఫరెన్స్‌ల పిఓఆర్‌లు; సిపిఐ (ఎంఎల్)[పీపుల్స్‌వార్]: 9వ కాంగ్రెస్ (2001) పిఓఆర్; ఎంసిసిఐ: 1వ, 2వ కేంద్ర కాన్ఫరెన్సుల (1986, 1996) పిఓఆర్‌లు; సిపిఐ(ఎంఎల్) నక్సల్‌బరీ బేసిక్ డాక్యుమెంట్లు: బేసిక్ పొజిషన్స్, రివ్యూ నోట్ (మార్చ్ 2008), మిలిటరీ లైన్ (జనవరి 2010), పార్టీ నిర్మాణంపై మరియు సన్నాహాలపై గైడ్‌లైన్స్ (జనవరి 2010), ప్రజల్లో పని మరియు ప్రజాసంగాలపై గైడ్‌లైన్స్ (జనవరి 2010), బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా పోరాటం (జనవరి 2010), ఐక్యసంఘటనా కార్యకలాపాలపై గైడ్‌లైన్స్ (ఫిబ్రవరి 2010)పై డాక్యుమెంట్లు; స్టడీ క్లాస్ బేసిక్ నోట్సు: ఎంఎల్ఎమ్, మార్క్సిస్టు తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, భారతీయ ఆర్థిక వ్యవస్థ, పార్టీ చరిత్ర (1925-67); పీపుల్స్‌వార్ పత్రికలో ప్రచురించిన వ్యాసాలు: ప్రపంచయుద్ధం, మూడు ప్రపంచాల సిద్ధాంతం, ఫాసిజం, నయావలసవాదం, గ్లోబలైజేషన్; లాల్ పతాక, పీపుల్స్‌వార్, లాల్‌చింగారీ పత్రికల్లో ప్రచురించిన వ్యాసాల్లో ఎంపిక చేసినవి; సిపిపి: బారియో ఆర్గనైజింగ్ కమిటీ గైడ్, పిసిపి: ఆర్‌పిసి; ఎన్‌సిపి: యుఆర్‌పిసి ప్రోగ్రాం; భాషా, వ్యాకరణం.

## టౌన్, సిటీ కమిటీలకు

నక్సల్బరీ రోజుల్లోని కలకత్తా సిటీ ఉద్యమాన్ని మినహాయించి మునుపటి రెండు మావోయిస్టు స్రవంతుల [సిపిఐ (ఎంఎల్), ఎంసిసిఐ] కాలంలో గానీ, నూతన పార్టీ-సిపిఐ (మావోయిస్టు)

అందించగలిగేలా వీరికి ఎడ్యుకేషన్ అందించాలి. సబ్‌జోనల్ కేడర్ల ఎడ్యుకేషన్ కోసం జోనల్ కమిటీ సిలబస్ నుండి ఎంపిక చేసిన సాహిత్యాన్ని వినియోగించుకోవాలి. దీనిపై ఆధారపడి సబ్‌జోనల్ కేడర్లతో అధ్యయనం చేయించాలి, వీరికి శిక్షణనందించాలి. సంబంధిత రీజినల్, రాష్ట్రకమిటీలు ఈ బాధ్యతను నిర్వహించాలి.

## రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ :

ఏరియా స్థాయి కేడర్లుగా ఉన్నప్పుడు అధ్యయనానికి, శిక్షణకు తగిన అవకాశాలు దొరకని, అధ్యయనం పట్ల తగిన శ్రద్ధ చూపని జిల్లా కేడర్లు ఏరియా కమిటీల రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ నుండి ఎంపిక చేసుకున్న సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మార్క్స్: తత్వశాస్త్ర దారిద్ర్యం, ఫ్యుయెర్‌బాపై థీసిస్, 18వ బ్రూమైర్ లూయిస్ బోనపార్టీ, పారిస్ కమ్యూన్‌పై, ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్స్ అసోసియేషన్ ప్రారంభోపన్యాసం, ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్స్ అసోసియేషన్ సాధారణ సూత్రాలు, ట్రేడ్‌యూనియన్లపై; ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం, గోథా కార్యక్రమంపై విమర్శ; ఏంగెల్స్: కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక, ఇంగ్లాండులో కార్మికవర్గ స్థితిగతులు, లుడ్విగ్ ఫ్యుయెర్‌బా-జర్మన్ సంప్రదాయ తత్వశాస్త్ర అంతం, జర్మనీలో రైతుయుద్ధం, పారిస్ కమ్యూన్‌పై, అధికారంపై, మిలటరీ వ్యాసాలు; మార్క్స్-ఏంగెల్స్: పారిస్ కమ్యూన్‌పై; లెనిన్: మార్క్స్-మార్క్సిస్టు సిద్ధాంతం, ఏం చేయాలి, సోషల్ డెమోక్రసీ-రెండు ఎత్తుగడలు, పారిస్ కమ్యూన్‌పై, ఒకడుగు ముందుకు-రెండడుగులు వెనక్కి, రష్యాలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి, వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ విధానం, వ్యవసాయ సమస్యపై థీసిస్, సమరశీల భౌతికవాద ప్రాధాన్యత, యూరప్ కార్మికవర్గ ఉద్యమంలో సంస్కరణవాదం, ఏప్రిల్ థీసిస్, కార్మికవర్గ విప్లవ యుద్ధ కార్యక్రమం, కుప్పకూలిన రెండవ ఇంటర్నేషనల్, కార్మికవర్గ విప్లవం-ద్రోహి కాట్‌స్కీ, సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ, రాజ్యాంగయంత్రం, సామ్రాజ్యవాదం సోషలిజంలో చీలిక/రివిజనిజం, మూడవ ఇంటర్నేషనల్ కార్యక్రమం, మూడవ ఇంటర్నేషనల్ నిర్మాణ సూత్రాలు, మూడవ ఇంటర్నేషనల్-చరిత్రలో దాని స్థానం, ఎన్నికలు, జాతులు వలసల సమస్య, సోవియట్లు-ద్వంద్వాధికారం, పారిస్ కమ్యూన్, 1905 విప్లవం, ఎత్తుగడలు, యుద్ధం-శాంతి, మహిళా సమస్య, మేధావుల సమస్య, రాజీలు-ఒప్పందాలు, ట్రేడ్‌యూనియన్లు-ప్రజాసంఘాలపై వ్యాసాలు, యుద్ధం-శాంతిపై, సోవియట్లపై, అక్టోబర్ విప్లవంపై; స్టాలిన్: సోషలిజమా అరాచకవాదమా, లెనినిజం-పునాదులు, బోల్షివిక్ పార్టీ చరిత్ర, మార్క్సిజం-భాషాశాస్త్రం, ప్రతిపక్షం; మావో: చింకాంగ్ కొండల్లో పోరాటం, ఒక నిప్పురవ్వే దావానలమై మండుతుంది, ఎర్రరాజకీయాధికారం ఎందుకు మనగలుగుతుంది, తత్వశాస్త్ర వ్యాసాలు, వైరుధ్యాలు, ఆచరణ, మిలటరీ రచనలు, ఎడ్యుకేషన్-రెక్టిఫికేషన్ వ్యాసాలు, నూతన ప్రజాస్వామికం, నాయకత్వ పని పద్ధతులు, పనిశైలి వ్యాసాలు, మిశ్రమ ప్రభుత్వం, విముక్తి ప్రాంతాలపై, వ్యవసాయ విప్లవ సంస్కరణలపై, ఆర్థిక విధానంపై వ్యాసాలు, సామ్రాజ్యవాదంపై, యుద్ధం-శాంతిపై, కళలు సాహిత్యంపై, మహిళా సమస్యపై, సాంస్కృతిక విప్లవంపై వ్యాసాలు;



కార్యక్రమం; సిపిఐ (మావోయిస్టు): భారత ఆర్థిక వ్యవస్థపై, పార్టీ చరిత్రపై, నూతన ప్రజాస్వామిక విప్లవంపై బేసిక్ స్టడీ నోట్స్, సంబంధిత ఏరియా/జిల్లా/రాష్ట్ర రాజకీయ నిర్మాణ సమీక్షలు, ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ రాజకీయ నిర్మాణ సమీక్ష, పి.డబ్ల్యు, ఎంసిసిఐ పార్టీల సంక్షిప్త చరిత్రలు (పీపుల్స్‌వార్ పత్రిక/లాల్‌పతాక పత్రిక 2005),

ఏసి హ్యాండ్‌బుక్; ఏరియా స్థాయి వరకు మూడు అద్భుత ఆయుధాల నిర్మాణంపై, సమావేశాల నిర్వహణపై, వివిధ నిర్మాణాల రంగాల మధ్య సమన్వయంపై, కేంద్రీకృత ప్రజాస్వామ్యంపై, విమర్శ-స్వయంవిమర్శపై, పార్టీ క్రమశిక్షణపై, వర్గపరిశీలన, ఫీల్డ్ ట్రైనింగ్‌లపై, ఎడ్యుకేషన్-రెక్టిఫికేషన్ క్యాంపెయిన్లపై, బోల్షివైజేషన్ క్యాంపెయిన్‌లపై, డిసి, ఎస్‌సి, ఆర్‌బి, సిసి సర్క్యులర్స్, లెటర్స్, తీర్మానాల నుండి ప్రత్యేకంగా సంబంధిత డిసి, ఎస్‌సిల సర్క్యులర్లు, లెటర్లు, తీర్మానాల నుండి ఎంపిక చేసినవి మరియు పార్టీ రాష్ట్ర, కేంద్ర పత్రికల నుండి ఎంపిక చేసిన వ్యాసాలు; ప్రజాసంఘాల ప్రణాళికలు; కార్మికోద్యమంపై, రైతాంగ ఉద్యమంపై, మహిళా, విద్యార్థి, యువజనోద్యమాలపై, ప్రజాసంఘాలపై, ఐక్యసంఘటనపై, ప్రజామిలీషియాపై, విప్లవ ప్రజాకమిటీలపై, మహిళా సమస్యపై, కులసమస్యపై, ఎల్‌ఐసీ పాలసీ పేపర్‌పై, కేడర్ పాలసీపై, పార్టీ నిర్మాణంపై, గెరిల్లా యుద్ధంపై వ్యాసాలు-స్టడీ మెటీరియల్స్; భాషా, వ్యాకరణం.

## జిల్లా కమిటీలకు

ఎంఎల్ఎంను అవగాహన చేసుకోవడానికీ, తమ ప్రాపంచిక దృక్పథాన్ని మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథంగా మలచుకోవడానికీ, సిద్ధాంతాన్ని ఆచరణకు జోడించే పద్ధతిని తెలుసుకోవడానికీ, విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించడానికి ఎంఎల్ఎం మూల సూత్రాలను (మార్క్సిస్టు తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, శాస్త్రీయ సోషలిజం, కార్మికవర్గ వ్యూహం-ఎత్తుగడలు), అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను ప్రత్యేకంగా పారిస్ కమ్యూన్, రష్యా చైనా విప్లవాల చరిత్రలనూ, మూడు ఇంటర్నేషనల్స్ చరిత్రనూ, గ్రేట్ డిబేట్, జిపిసిఆర్‌లను సమగ్రంగా అవగాహన చేసుకునేలా బోధన గరపాలి. పార్టీ సాధారణ రాజకీయ పంథాకు, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాకు సంబంధించిన సమగ్ర అవగాహనతో ఉద్యమాన్ని నిర్మించడానికి తోడ్పడేలా శిక్షణనందించాలి. దేశ చరిత్రను ప్రత్యేకంగా 1857 నుండి జరిగిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, సైనిక, సాంస్కృతిక పరిణామాలతో పాటు రాష్ట్ర చరిత్రను బోధించాలి. ప్రపంచ చరిత్రను ప్రత్యేకంగా బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలు, జాతుల-వలసల సమస్య, సామ్రాజ్యవాదం, రివిజనిజం, సంక్షోభం, ఫాసిజం, యుద్ధం, కార్మికవర్గ విప్లవం-సోషలిస్టు రాజ్య స్థాపన, యుద్ధం-శాంతి, జాతీయ విముక్తి ఉద్యమాలు, నయావలస వాదం, సోషలిస్టు రాజ్యంలో పెట్టుబడిదారీ పునరుద్ధరణ, సోషల్ సామ్రాజ్యవాదం, ఎల్‌పిజి విధానాలు-ప్రపంచంపై, మన దేశంపై వీటి ప్రభావాల గురించి బోధించాలి. విప్లవ ప్రతీఘాతుక ఎల్‌ఐసి పాలసీ-దీనికి ప్రతిగా మన పాలసీని సమగ్రంగా అర్థం చేసుకోగలిగేలా శిక్షణనందించాలి.

పార్టీ బేసిక్ డాక్యుమెంట్స్, పార్టీ పాలసీ డాక్యుమెంట్స్, భారత ఆర్థిక వ్యవస్థ, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రపై [1925 నుండి 1967 వరకు సిపిఐ అనుసరించిన మితవాద, అతివాద పంథాలపై, సిపిఎం నయా రివిజనిస్టు పంథాను, ఎంఎల్ పార్టీ, మావోయిస్టు పార్టీ చరిత్రలపై (ఎంఎల్ ఉద్యమంలో ముందుకు వచ్చిన వివిధ మితవాద, అతివాద పంథాలపై), ఎంఎల్ విప్లవ గ్రూపుల ఐక్యతా క్రమంపై, సిపిఐ(మావోయిస్టు) ఏర్పాటుపై, ప్రత్యేకంగా సంబంధిత రాష్ట్రాల మావోయిస్టు ఉద్యమ చరిత్రపై] సమగ్రంగా అవగాహన చేసుకునేలా బోధన గరపాలి. ఎంఎల్ఎం వెలుగులో, మన పార్టీ బేసిక్ మరియు పాలసీ డాక్యుమెంట్ల వెలుగులో సంబంధిత జిల్లా, రాష్ట్ర సామాజిక పరిస్థితులను, వాటిలో కలిగిన మార్పులను, జిల్లా విప్లవోద్యమ ఆటుపోట్లను అధ్యయనం చేసి స్వీయ అనుభవాలతో పాటు తమ పరిధిలోని ఉద్యమ అనుభవాలను సరిగా విశ్లేషించుకొని గుణపాఠాలు తీసుకోవడానికి తోడ్పడేలా శిక్షణ గరపాలి. నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలు రూపొందించుకొని ముందుపీఠిన నిలిచి అమలు చేయడానికీ, రీజినల్, రాష్ట్ర, కేంద్ర కమిటీల నిర్ణయాలను తమ జిల్లా పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించుకొని అమలుచేయడానికీ, రీజియన్ రాష్ట్ర పర్‌స్పెక్టివ్‌ల కనుగుణంగా తమ జిల్లాలో పార్టీ, సైన్యం, ఐక్యసంఘటన నిర్మించి బలోపేతం చేయడానికి తోడ్పడేలా శిక్షణ గరపాలి. నిరంతరం రొటీన్‌గా స్థానిక పనిలో కూరుకొనిపోకుండా సైద్ధాంతిక, రాజకీయ అధ్యయనం పట్ల శ్రద్ధ వహించడానికి తోడ్పడేలా శిక్షణనందించాలి.

జిల్లా స్థాయి కేడర్లుగా తమ ప్రాపంచిక దృక్పథాన్ని రీమౌల్డ్ చేసుకొని విప్లవీకరించుకోవడం, అధ్యయన పద్ధతిని, నాయకత్వ పని పద్ధతులను, పనిశైలిని మెరుగుపరచుకోవడం, క్రమశిక్షణకు దృఢంగా కట్టుబడి ఉండడం, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సరిగా అమలు చేస్తూ సమిష్టి పనివిధానాన్నీ, సమిష్టి నాయకత్వాన్ని-వ్యక్తిగత పని బాధ్యతలను సుదృఢపరచడం, అవగాహనలో ఆచరణలో పొడసూపే, కొనసాగే పొరపాట్లను గుర్తించి వాటిని సరిదిద్దుకొని అధ్యయనం-ఆచరణ నుండి నేర్చుకోవడానికీ నేర్పడానికీ ఆత్మవిమర్శ-విమర్శలను దాపరికం లేకుండా కొనసాగించడం, పార్టీలో తలెత్తే కార్మికవర్గేతర ధోరణులను సూటిగా విమర్శించడం, వర్గపంథాను ప్రజాపంథాను వాటి నిజమైన స్పిరిట్‌లో అమలు జరపడం, ప్రజల మధ్య సమైక్యతను నిలబెట్టే లక్ష్యంతో వారి మధ్య గల వైరుధ్యాలను సరైన పద్ధతిలో పరిష్కరించడం గురించి ఉదాహరణలతో బోధించాలి. జిల్లాలో వివిధ స్థాయిల్లో గల అన్ని నిర్మాణాలకు ప్రభావవంతంగా సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక శిక్షణ నందించడానికి చేయాల్సిన స్వీయ సమిష్టి కృషి గురించి అర్థం చేయించాలి. పై నుండి నాయకత్వం డీసీ స్థాయి కేడర్లకు కూడా ఆర్గనైజేషనల్ ట్రైనింగ్, ఫీల్డ్ ట్రైనింగ్ అందించాలి. ఈ ట్రైనింగ్ ఉద్యమ మార్పులను దృష్టిలో పెట్టుకునే గాకుండా, కొత్తగా డీసీల్లోకి ఎన్నికయ్యే కేడర్ల ఆర్గనైజేషనల్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి కూడా అందించాలి. ఆచరణను సమీక్షించి గుణపాఠాలు తీసుకోవడం, సామాజిక పరిస్థితులనూ ఉద్యమాన్నీ శత్రుదాడిని అర్థం చేసుకొని అంచనా వేయడం తదితర విషయాలపై ఆచరణాత్మకంగా అనుభవాలను



వివరిస్తూ శిక్షణ గరపాలి. దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని విజయవంతంగా అభివృద్ధి చేయడానికి వ్యవసాయ విప్లవాన్నీ, గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తూ విప్లవ ప్రజాకమిటీలను గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్మించి నడపడంలో, గెరిల్లా బేసుల నిర్మాణంలో, జిల్లాలో గల వివిధ నిర్మాణాలను, రంగాలను, ఉద్యమాలను, ప్రత్యేకంగా రహస్య-బహిరంగ కార్యకలాపాలను సమన్వయించడంలోనూ, రీజినల్, రాష్ట్ర పర్‌స్పెక్టివ్ కనుగుణంగా జిల్లా ఉద్యమానికి నాయకత్వాన్నందించే విషయంలోనూ జిల్లా కేడర్లకు శిక్షణ గరపాలి.

నేటి మన దేశ సామాజిక నిర్దిష్ట పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు తరతమ తేడాలతో ప్రతి జిల్లా (ఉద్యమ ప్రాంతం) గ్రామీణ, సబర్బన్, టౌన్ ప్రాంతాలతో కూడుకొని సాపేక్షికంగా ఎక్కువ విశాలంగానూ ఎక్కువ జనాభా కలిగినదిగానూ ఉన్నది. దేశ, రాష్ట్ర సామాజిక పరిస్థితులనే గాకుండా జిల్లా సామాజిక పరిస్థితులలోనూ అసమానాభివృద్ధి ఉంది. దీనిని గమనంలో ఉంచుకుని మన విప్లవ మౌలిక రాజకీయ, సైనిక ఎత్తుగడల పట్ల అవగాహనను పెంపొందించుకోవడంతో పాటు తమ జిల్లాలో చేపట్టే ఎత్తుగడల పట్ల అవగాహన పెంపొందించాలి. అంతేగాకుండా జిల్లా ఉద్యమ కర్తవ్యాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రతి జిల్లా వివిధ రూపాల్లో వ్యూహాత్మక పాత్ర నిర్వహిస్తున్నది. అందువల్ల జిల్లా కేడర్లను సమర్థవంతమైన నాయకత్వ కేడర్లుగా అభివృద్ధి చేసేందుకు వారి సైద్ధాంతిక, రాజకీయ అవగాహనను పెంపొందించడానికీ, వారి మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని ప్రగాఢం చేయడానికీ, వారు సిద్ధాంతాన్ని ఆచరణకు అన్వయించడంలో పట్టు సాధించేలా చేయడానికీ, పరిస్థితులకు తగిన ఎత్తుగడలు రూపొందించుకోగలిగేలా చేయడానికీ, వారి నాయకత్వ సమర్థతలను పెంపొందించడానికి చాలా ప్రాధాన్యత ఉంది.

జిల్లా కేడర్లు తమ అధ్యయన పద్ధతిని మెరుగుపరచుకోవడానికి విస్తృతంగా, లోతుగా అధ్యయనం చేయాలి. జిల్లా కేడర్లుగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే పర్‌స్పెక్టివ్‌కు అనుగుణంగా తమ జిల్లాలో మూడు అద్భుత ఆయుధాలను నిర్మించి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం విస్తృతం చేస్తూ విప్లవ ప్రజా ప్రభుత్వాలను ఏర్పరచడంతో పాటు జిల్లాలోని గ్రామీణ టౌన్ మైదాన ప్రాంతాల్లోనూ అన్ని రంగాల్లోనూ సమర్థవంతంగా నాయకత్వం వహించటానికి ఆచరణాత్మక కృషి చేయాలి. తద్వారా సమర్థవంతమైన సాపేక్షికంగా ఎక్కువ అనుభవం కలిగిన జిల్లా కేడర్ల నుండి ఆర్‌సిలకు/ఎస్‌సిలకు/జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ, సైనిక, ఐక్యసంఘటన రంగాలకు కావలసిన కేడర్లను తయారు చేసుకోవడానికీ, బలమైన రాష్ట్ర ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాతిపదిక ఏర్పరచుకోగలుగుతాం.

సబ్‌జోనల్ కమిటీలలో జోనల్ కమిటీ సభ్యులు, ఏసి కార్యదర్శులు/సభ్యులు ఉంటున్నందువల్ల జోనల్ ఉద్యమంలో భాగంగా సబ్‌జోన్ ఉద్యమానికి సమర్థవంతంగా నాయకత్వం

నాయకత్వాన్ని అందించాల్సి ఉంటుంది; నిరంతరాయంగా ప్రజాభిప్రాయాన్ని విప్లవానికనుగుణంగా మలుస్తూ ప్రజాయుద్ధంలో ప్రజల క్రియాశీల సృజనాత్మక పాత్రను వెలికితీయాల్సి ఉంటుంది; నిజమైన మిత్రులకూ నిజమైన శత్రువులకు మధ్య తేడాను, నిజమైన మార్క్సిస్టులకూ నకిలీ మార్క్సిస్టులకు మధ్య తేడాను పార్టీ శ్రేణులు ప్రజలు తెలుసుకునేలా వారి రాజకీయ చైతన్యాన్ని పెంపొందించాల్సి ఉంటుంది; ప్రతీఘాతుక పాలక వర్గాలు, సామ్రాజ్యవాదులు ప్రజలను విప్లవ మార్గం నుండి దారి మళ్లించడానికి చేసే కుట్రలను, కుతంత్రాలను, నయా గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొడుతూ రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా వారిని విప్లవమార్గాన ముందుకు నడపించాల్సి ఉంటుంది; వ్యూహం-ఎత్తుగడల పట్ల నిరంతరం శ్రద్ధ వహిస్తూ వాటిని విభిన్న పరిస్థితులలో (దేశ ప్రపంచ పరిస్థితులలో, విప్లవ యుద్ధంలో కలిగే మార్పుల కనుగుణంగా) సరిగా వినియోగించడంలో ప్రావీణ్యత కలిగి ఉండాల్సి ఉంటుంది; దీర్ఘకాలిక ప్రజాయుద్ధ క్రమంలో ఎదురయ్యే తీవ్రమైన కష్టాలకు, భీషణ ప్రతీఘాతుక విప్లవ దాడులకు, తాత్కాలిక ఓటములకు, ఎదురు దెబ్బలకు వెరవకుండా నిశితమైన వర్గపోరాట అనుభవాల నుండి నేర్చుకుంటూ, ధైర్యంగా పోరాడుతూ ముక్కలు ముక్కలుగా శత్రుశక్తిని నాశనం చేస్తూ స్వీయశక్తిని పరిమాణంలోనూ గుణంలోనూ పెంపొందించుకుంటూ విజయవంతంగా లక్ష్యసాధనకు ముందడుగు వేయాల్సి ఉంటుంది; విప్లవ క్రమంలో ఎదురయ్యే అనూహ్యమైన ప్రమాదాలను తప్పించుకుంటూ, సంక్లిష్ట పరిస్థితులలో సైతం పరిష్కార మార్గాలను కనుగొని పురోగమించడానికి వర్తమాన ఘటనా క్రమాన్ని ముందుగా చూడగలగడమే గాకుండా దాని భవిష్యత్క్రమాన్నీ, దాని దిశను సరిగా అంచనా వేయాల్సి ఉంటుంది; వర్గపోరాట క్రమంలో జరిగే పొరపాట్లను, తప్పులను గుర్తించి నిజాయితీగా ఒప్పుకుంటూ వాటి నుండి నేర్చుకుంటూ, ప్రజలకు నేర్పాల్సి ఉంటుంది; పార్టీలో తలెత్తే కార్మికవర్గేతర ధోరణులకు/అతివాద, మితవాదాలకు వ్యతిరేకంగా దృఢంగా సవ్యంగా పోరాడి ఓడించి పార్టీ సమైక్యతను, పార్టీ పంథాను కాపాడుకోవాల్సి ఉంటుంది; స్వార్థం (అధికార పదవులు, పేరు ప్రతిష్టలు, అవినీతి, కుల మత జాతి లింగ ప్రాంత బంధు ప్రీతి) కోసం కాకుండా కమ్యూనిస్టు సమాజ స్థాపన అనే మహత్తర ఆశయం కోసం నిరంతరం వర్గపోరాటాన్ని కీలకమైన లింకుగా తీసుకొని, రాజకీయాలను ఆధిపత్య స్థానంలో ఉంచి, స్వార్థానికి వ్యతిరేకంగా పోరాడే కమ్యూనిస్టు చైతన్యం కలిగి ఉండాల్సి ఉంటుంది; ప్రజలే చరిత్ర నిర్మాతలని త్రికరణ శుద్ధిగా నమ్మి వారికి నిస్వార్థంగా సేవ చేస్తూ వారికి ముందుపీఠీన నిలిచి అంతిమ విజయాన్ని సాధించడానికి వారిని నడిపించగలిగిన విప్లవ నిర్మాత పాత్రను, సమర్థవంతమైన నాయకత్వ పాత్రను పోషించాల్సి ఉంటుంది; నూతన ప్రజాస్వామిక రాజ్య స్థాపన అనంతరం ఏర్పడే సోషలిస్టు సమాజంలో రాజకీయాధికారం రివిజనిస్టుల, ప్రతీఘాతుక శక్తుల చేతుల్లోకి పోకుండా/పెట్టుబడిదారీ పునరుద్ధరణ జరగకుండా కమ్యూనిజం లక్ష్యంగా కార్మికవర్గ నియంతృత్వం కింద సరైన పంథా మార్గదర్శకత్వాన విప్లవాన్ని కొనసాగిస్తూ కార్మికవర్గపు, అశేష ప్రజానీకపు ప్రాపంచిక దృక్పథాన్ని



వరకు పెనవేసుకుపోయి సాగే పరిస్థితి మరింతగా పెరిగింది. దీనిని గమనంలో ఉంచుకొని మన పార్టీ రాజకీయ పంథా కనుగుణంగా ప్రధాన కార్యక్షేత్రంగా గ్రామీణ ప్రాంతంపై, ప్రధాన శక్తిగా రైతాంగంపై ఆధారపడుతూనే, గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగేతర విశాల ప్రజానీకంలోనూ, పట్టణ ప్రాంతాలలోని కార్మికవర్గంతో పాటు అన్ని రంగాల్లోని ప్రజల్లో పనిచేయడం ద్వారానే విస్తృతమైన లోతైన ప్రజాపునాదినీ, ప్రజాస్వభావం కలిగిన బలమైన రహస్య పార్టీనీ, పోరాట పటిమ గలిగిన ప్రజల క్రియాశీల మద్దతు గలిగిన బలమైన ప్రజాసైన్యాన్ని నిర్మించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయగలుగుతాం.

టౌన్ కేడర్లకు, సిటీ కేడర్లకు ఏరియా, జిల్లా స్థాయి కేడర్లకు అందించే సిలబస్(లో కేవలం గ్రామీణ ప్రాంతాలకే ఉపయోగపడే అంశాలను మినహాయించి)పై ఆధారపడి అధ్యయనం చేయించాలి, శిక్షణ గరపాలి. దీనితో పాటు ప్రత్యేకంగా టౌన్, సిటీ ఉద్యమాల నిర్మాణానికి కావలసిన అంశాలపై సిలబస్‌ను, స్టడీనోట్స్‌ను, రిఫరెన్స్ స్టడీ మెటీరియల్‌ను తయారుచేసి వీరికి అందించాలి. ఈ కామ్రేడ్స్‌కు భారత విప్లవ వ్యూహం-ఎత్తుగడలు డాక్యుమెంటులోని పట్టణాల్లో మన పనికి సంబంధించిన విషయాలపై, పట్టణాలలో మన పనివిధానం డాక్యుమెంట్‌పై, కార్మిక చట్టాలపై, ఎల్‌పిజి పాలసీల వల్ల పట్టణ ప్రాంతాల్లోని సామాజిక, ఆర్థిక, రాజకీయ, సైనిక, రవాణా, కమ్యూనికేషన్, పరిపాలన, విద్య, వైద్య, సాంస్కృతిక తదితర రంగాలలో కలిగిన ముఖ్యమైన మార్పులపై, ఈ మార్పులలో సామ్యత-తేడాలపై, సంబంధిత ప్రాంత నిర్దిష్ట పరిస్థితిపై, టౌన్, సిటీ, రాష్ట్ర, దేశ కార్మికోద్యమ చరిత్రపై, పట్టణ పనికి సంబంధించిన మన ఓరియంటేషన్, పోరాట నిర్మాణ రూపాలు, పట్టణాల ఆధారంగా నిర్మించబడే లీగల్, ప్రజాస్వామిక ఉద్యమాలు, రహస్య పార్టీ నిర్మాణం, రహస్య, బహిరంగ కార్యకలాపాల సమన్వయంపై ప్రత్యేక సిలబస్ రూపొందించుకొని అధ్యయనం చేయించాలి. శిక్షణనందించాలి. సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితికి సృజనాత్మకంగా అన్వయించడానికీ, ఎడ్యుకేషన్ కూడా నిర్దిష్టంగా ఉండడానికి సంబంధిత నాయకత్వంతో పాటు కేడర్లు తమ పరిధిలోని పట్టణాల/నగరాల పరిస్థితిని అధ్యయనం చేయాలి. ఇదే విధంగా పట్టణాలలోని, నగరాల్లోని ప్రాథమిక పార్టీ యూనిట్లకు, ఫ్యాక్టరీ/బస్తీ/కాలేజీ పార్టీ కమిటీలకు ఎడ్యుకేషన్ అందించాలి. సంబంధిత పైకమిటీలు వీరి రాజకీయ, నిర్మాణ, పోరాట, టెక్నికల్ అవగాహనను, నాయకత్వ శక్తి సమర్థతలను పెంపొందించటానికి తోడ్పడే ఇతర అంశాలను జోడించి అధ్యయనం చేయించాలి, శిక్షణనందించాలి.

గ్రామీణ ప్రాంత ఉద్యమం ప్రధానంగా గల ఏరియా జిల్లా కమిటీల ప్రత్యక్ష నాయకత్వం కింద గల చిన్న టౌన్‌లలో, జిల్లా కేంద్రాలలో, పట్టణ శివారు ప్రాంతాలలో పనిచేస్తున్న పార్టీ కామ్రేడ్స్‌కు వారి స్థాయికనుగుణంగా పార్టీ ఎడ్యుకేషన్ తప్పనిసరిగా అందించాలి. అంతేగాకుండా టౌన్ కేడర్లకు, సిటీ కేడర్లకు ఇచ్చే శిక్షణను వీరికి ఇవ్వాలి. సిలబస్‌లో, రిఫరెన్స్ స్టడీ మెటీరియల్‌లో కొన్ని మార్పులు చేసుకొని అందించాలి. ఈ బాధ్యత సంబంధిత జిల్లా/రీజినల్/రాష్ట్ర కమిటీలది.

గ్రామీణ ప్రాంతాలపై ఆధారపడి నిర్మిస్తున్న పట్టణోద్యమానికి సంబంధించి, సంబంధిత పార్టీ నాయకత్వ కమిటీలు తమ పరిధిలోని టౌన్లలో, శివారు ప్రాంతాల్లో విప్లవోద్యమాన్ని నిర్మించటానికి స్వయంగా అక్కడి నిర్దిష్ట పరిస్థితిని అధ్యయనం చేయాలి. పథకం ప్రకారం నూతన శక్తులను తయారు చేసుకొని శిక్షణ గరపాలి. తగిన శక్తులను ఎంపిక చేసుకొని శిక్షణ గరిపి కేటాయించాలి. ఈ ప్రాంతాల కేడర్ల అధ్యయనం పట్ల, శిక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ :**

టౌన్, సిటీ కమిటీల రిఫరెన్స్ స్టడీ మెటీరియల్‌గా ఈ క్రింది సాహిత్యాన్ని అందించాలి: భారత విప్లవ వ్యూహం-ఎత్తుగడలు డాక్యుమెంటులో, ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్షలో పట్టణోద్యమానికి సంబంధించిన విషయాలు; పట్టణ పనివిధానంపై నూతన పార్టీ డాక్యుమెంటు; పట్టణ పనివిధానంపై ఏపి రాష్ట్ర కమిటీ సిపిఐ(ఎంఎల్)(1973) డాక్యుమెంట్; రహస్య పనివిధానంపై కేంద్ర, రాష్ట్ర కమిటీల సర్క్యులర్లు/లెటర్లు; కోల్‌కతా, హైదరాబాద్, ముంబాయి, ఢిల్లీ, సింగరేణి, ధన్‌బాద్, వరంగల్, విశాఖపట్టణం తదితర పట్టణోద్యమాల అనుభవాలు; ఎల్‌పిజి విధానాలు ఆరంభమైనప్పటి నుండి దేశంలోని పట్టణాలు, నగరాలలో కొనసాగుతున్న కార్మికుల, పట్టణ పేదల, విద్యార్థుల, యువజనుల, మేధావుల, ఉద్యోగుల, ప్రొఫెషనల్స్, మహిళల, దళితుల, మత్స్యకారుల, మైనారిటీల, చిన్న మధ్యస్థాయి వ్యాపారస్తుల, రైతుల, ఆదివాసుల ఉద్యమాల అనుభవాలు; సుకుమల్‌సేన్ రాసిన భారత కార్మికోద్యమ చరిత్ర; వర్తమాన ట్రేడ్ యూనియన్లు-కార్మికుల ఉద్యమాలు, ఔట్ సోర్సింగ్, కార్మికుల వలస, ఉద్యోగ సంఘాలు-ఉద్యమాలు, ప్రత్యేకంగా సంబంధిత నగర/రాష్ట్ర కార్మికోద్యమ చరిత్ర; అంతర్జాతీయ కార్మిక, విద్యార్థి, మహిళా, పర్యావరణ ఉద్యమాల చరిత్ర; కార్మిక చట్టాలు, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌ఓ); ట్రేడ్ యూనియన్ ఉద్యమాలపై మార్క్స్, బోల్షివిక్ పార్టీ చరిత్ర ఆధునిక చైనా చరిత్రల్లో కార్మికోద్యమానికి, పట్టణోద్యమానికి సంబంధించిన భాగాలు, షాంఘై నగర అనుభవాలు, లీషావ్‌చీ, చెన్‌యున్, చౌఎన్‌లై రచనల్లో కార్మికవర్గ ఉద్యమాలకు, పట్టణోద్యమాలకు సంబంధించిన వ్యాసాలు, మార్క్సిజం-గెరిల్లా యుద్ధం పుస్తకంలో రిలవెంట్ వ్యాసాలు; ప్రశాంత ప్రత్యూషాలు, ఉదయగీతిక, ఎర్ర మందారాలు, నా కుటుంబం, దిటవు గుండెలు, దక్షిణాఫ్రికా ఏఎన్‌సి రహస్య పద్ధతులు; పెరు, ఫిలిప్పైన్స్, నేపాల్ నగర ఉద్యమాల అనుభవాలు; భాషా, వ్యాకరణం.

## రాష్ట్రకమిటీలకు

రాష్ట్రకమిటీలు ఎంఎల్‌ఎం వెలుగులో పార్టీ రాజకీయ పంథాపై ఆధారపడి దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి సంబంధించిన సమగ్ర దృక్పథంతో అఖిల భారత ఉద్యమాల, సంబంధిత రాష్ట్ర ఉద్యమాల ఆటుపోట్ల నిర్దిష్ట పరిస్థితినీ, దేశీయ అంతర్జాతీయ పరిస్థితులనూ, తమ రాష్ట్రంలోని వివిధ రకాల ప్రాంతాల ఉద్యమ నిర్దిష్ట పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తగిన ఎత్తుగడలు రూపొందించుకొని, విప్లవకర పనిశైలితో కార్యాచరణ కొనసాగిస్తూ విప్లవోద్యమాన్ని



పెనుభారంగా ఉన్న మూడు మహా పర్వతాలైన సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానం, దళారీ నిరంకుశ బూర్జువా విధానానికి ప్రాతినిధ్యం వహించే అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను కూలదోయడం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం మన తక్షణ లక్ష్యం. మన దేశంలో విప్లవం అంటే ప్రజాయుద్ధమే కనుక, ఈ తక్షణ లక్ష్యాన్ని సాధించేందుకూ, ఆ తర్వాత అంతిమ లక్ష్యమైన సోషలిజానికి-కమ్యూనిజానికి చేరేంత వరకూ కేంద్రకమిటీ సభ్యులు రాజకీయ వేత్తలుగానూ, పోరాటయోధులుగానూ తమను తాము తీర్చిదిద్దుకోవడం, కార్మికవర్గ సిద్ధాంతాన్ని, రాజకీయాలను పరిరక్షించడం, ఒక వైపు సామ్రాజ్యవాద ఫాసిజంతో, మరో వైపు పార్టీలో మితవాద, అతివాద అవకాశవాదాలతో పోరాడడం, దీనికి అనుగుణంగా పార్టీని బలోపేతం చేయడం, తీర్చిదిద్దడం, నిరంతరం విప్లవాన్ని కొనసాగించడం చేయాలి. ఇదే మన పార్టీ కేంద్రకమిటీ ప్రధాన కర్తవ్యంగా ఉంటుంది.

మన పార్టీ విప్లవాన్ని సమర్థవంతంగా నడపడానికి ఎంఎల్‌ఎం సిద్ధాంతాన్ని మార్గదర్శక సిద్ధాంతంగా తీసుకోవడమే కాకుండా మన దేశ విప్లవ నిర్దిష్ట ఆచరణకు ఆ సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అన్వయించాలి. దేశ పరిస్థితులకు తగినట్లు సరైన పంథాను రూపొందించుకోవాలి, దానిని అమలు చేయాలి. మన పార్టీ సరైన పంథా అనుసరించడం ద్వారానే బలహీన శక్తి బలమైన శక్తిగా పెంపొందుతుంది, శిథిలాల నుంచే సాయుధ శక్తులు నిర్మాణమవుతాయి, రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడం సాధ్యమవుతుంది. తప్పుడు పంథా అవలంబిస్తే విప్లవం వెనకపట్లను చవిచూస్తుంది, సాధించిన విజయాలు వమ్మవుతాయి. అందువల్ల మన పార్టీ ఎంఎల్‌ఎం మౌలిక సూత్రాలకు అనుగుణంగా, ఎంఎల్‌ఎం వైఖరి, అవగాహనలు, పద్ధతులను అవలంబిస్తూ సమాజంలో వర్గ సంబంధాల గురించి పీరియాడికల్‌గా లోతైన సామాజిక పరిశోధనలు, అధ్యయనం సాగించాలి. ఎప్పటికప్పుడు పరిస్థితులను, దేశ చరిత్రను, దేశ విప్లవపు స్వాభావిక లక్షణాలను నిర్దిష్టంగా విశ్లేషించుకోవాలి. విప్లవానికి సంబంధించిన సైద్ధాంతిక, ఆచరణాత్మక సమస్యలను స్వతంత్రంగా పరిష్కరించుకోవాలి. మనం తప్పనిసరిగా అంతర్జాతీయ అనుభవం నుంచి నేర్చుకోవాలి. అయితే ఆ అనుభవాన్ని యాంత్రికంగా నకలు చేయరాదు. మన పార్టీ మన దేశంలో వాస్తవిక విషయాల వెలుగులో మన స్వీయ అనుభవాన్ని సృజనాత్మకంగా అభివృద్ధిపరుచుకోవాలి. తద్వారా మాత్రమే మన పార్టీ విప్లవాన్ని విజయం వైపుగా పురోగమింపజేయగలుగుతుంది. ప్రపంచ కార్మికవర్గ విప్లవానికి సేవ చేయగలుగుతుంది.

కేంద్రకమిటీ, అపారమైన సైద్ధాంతిక, చారిత్రక, దేశ ప్రపంచ వర్తమాన పరిస్థితుల పరిజ్ఞానం కలిగిన, పార్టీ సైద్ధాంతిక రాజకీయ పంథా పట్ల స్పష్టత కలిగిన, సిద్ధాంతాన్ని విప్లవాచరణకు సృజనాత్మకంగా అన్వయించడంలో పట్టుగలిగిన, కఠోరమైన దీర్ఘకాలిక పోరాటబాటలో దృఢంగా నిలిచి సుదీర్ఘ అనుభవం గడించిన, కింది కమిటీల శ్రేణుల విశ్వాసం చూరగొని వారి ప్రతినిధులచే ఎన్నికైన కేంద్రస్థాయి కేడర్లతో కూడి ఉండి యావత్తు పార్టీకి అగ్రభాగాన నిలిచి సమర్థవంతంగా

రచనలు, 1-10 వరకు సిపిసి కాంగ్రెస్‌ల డాక్యుమెంట్లు, సాంస్కృతిక విప్లవానికి సంబంధించిన డాక్యుమెంట్లు-వ్యాసాలు, పెకింగ్ రివ్యూ వ్యాసాలు; మన పార్టీ అడ్వాన్స్‌డ్ స్టడీ క్లాస్ నోట్స్: ఎంఎల్ఎం, మార్క్సిస్టు తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర (1925-67), భారత ఆర్థిక వ్యవస్థ; మన పార్టీ: సిపిఐ (ఎంఎల్)-8వ కాంగ్రెస్ డాక్యుమెంట్లు, చారు మజుందార్ రచనలు, లిబరేషన్ పత్రిక వ్యాసాలు; పున్నప్రా-వాయలార్, తెభాగ, తెలంగాణ, వర్లీ రైతాంగ ఉద్యమాల చరిత్రలు; నక్సల్బరీ, శ్రీకాకుళం, తెరాయ్, ముషాహరి, లఖింపూర్-ఖేరీ, బీర్‌భూం, కాంక్షా, సోనార్‌పూర్, కోల్‌కతా, భోజ్‌పూర్ తదితర నక్సల్బరీ కాలం నాటి మహత్తర ఉద్యమాల చరిత్రలు; ఎంసిసిఐ 1వ, 2వ కేంద్ర కాన్ఫరెన్సుల డాక్యుమెంట్లు, బీహార్-జార్ఖండ్ బెంగాల్ రాష్ట్రాల కాన్ఫరెన్సుల డాక్యుమెంట్లు; పీపుల్స్‌వార్ పార్టీ: వివిధ రాష్ట్ర కాన్ఫరెన్సుల డాక్యుమెంట్లు, ఆలిండియా స్పెషల్ కాన్ఫరెన్స్ డాక్యుమెంట్లు, 9వ కాంగ్రెస్ డాక్యుమెంట్లు; పియు పార్టీ: మూడు కేంద్ర కాన్ఫరెన్స్‌ల డాక్యుమెంట్లు, రాష్ట్ర కాన్ఫరెన్సుల డాక్యుమెంట్లు; నక్సల్బరీ పార్టీ: బేసిక్ డాక్యుమెంట్లు, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు; యూనిటీ కాంగ్రెస్-9వ కాంగ్రెస్ డాక్యుమెంట్లు, పార్టీ పాలసీ డాక్యుమెంట్లు, పార్టీ అంతరంగిక సైద్ధాంతిక పోరాటంపై వ్యాసాలు, అంతర్జాతీయ రంగ సైద్ధాంతిక పోరాటంపై వ్యాసాలు; 1970 దశకం చివరి నుండి జరిగిన ప్రముఖ రైతాంగ, ఆదివాసీ, కార్మిక, విద్యార్థి, యువజన, సాహితీ సాంస్కృతిక, మహిళ, కులనిర్మూలన తదితర సామాజిక సెక్షన్ల, విస్థాపన వ్యతిరేక తదితర ఉద్యమాల చరిత్రలు; భారతదేశ చరిత్ర; భారత ఆర్థిక వ్యవస్థ, సీపీఐ చరిత్ర పైక్లాస్ నోట్సులు; భారతీయ తత్వశాస్త్రంపై దేవీ ప్రసాద్ చటోపాధ్యాయ; చరిత్రపై కోశాంబి; అంబేద్కర్ రచనలు; కులం, మతంపై ఆర్ఎస్ శర్మ పుస్తకాలు; సునీతీ కుమార్ ఘోష్: భూస్వామ్య విధానం, దళారీ బూర్జువా వర్గం, జాతుల సమస్య, దేశ విభజన, ప్లానింగ్‌పై పుస్తకాలు; కార్మిక, రైతాంగ, మహిళా, దళిత, ఆదివాసీ, విద్యార్థి-యువజన, జాతుల ఉద్యమాలపై ఎంపిక చేసిన పుస్తకాలు, వ్యాసాలు; భారత రాజ్యాంగం, ఐక్యరాజ్యసమితి చార్టర్స్; ఎల్ఐసి: ఎల్ఐసిపై అమెరికా మిలటరీ మాన్యువళ్లు, మలయా కమ్యూనిస్టు విప్లవంపై ఎల్ఐసి అమలు గురించి జార్జ్ థామ్సన్ పుస్తకం, ఎల్ఐసిపై టర్కీ ఫిలిప్పైన్స్, యుఎస్ మావోయిస్టు పార్టీల వ్యాసాలు, ఎల్ఐసిపై మన పార్టీ డాక్యుమెంటు; మలయా, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్, పెరు, అమెరికా, టర్కీ, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల మావోయిస్టు పార్టీల ముఖ్యమైన డాక్యుమెంట్లు; భాష, వ్యాకరణం.

## కేంద్రకమిటీకి

మన పార్టీ మహోన్నత లక్ష్యం ఈ భూమండలం మీద పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద వ్యవస్థను ధ్వంసం చేసి సోషలిజం-కమ్యూనిజాన్ని స్థాపించడం. ఈ లక్ష్యసాధన కోసం మన కార్యకలాపాలన్నింటికీ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సైద్ధాంతిక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా మన దేశంలో అశేష ప్రజానీకం మూపులపై



అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయి కేడర్లు వర్గపంథాను, ప్రజాపంథాను అనుసరిస్తూ నిరంతరాయంగా తగిన నినాదాలు, తగిన ఎత్తుగడలు రూపొందించుకుంటూ తమ పరిధిలోని అన్ని ప్రాంతాల కార్మిక కర్షక తదితర అశేష ప్రజానీకాన్ని రాజకీయ పోరాట రంగంలోకి సమీకరిస్తూ సంఘటితం చేయడం, స్వీయశక్తిని పెంపొందించుకోవడం, శత్రుశక్తిని బలహీనపరచడం అనే పనిలో పట్టు సాధించాల్సి ఉంటుంది. వీరు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ క్రమంలో పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనలను నిర్మించి బలోపేతం చేసే పనిలో, గెరిల్లా యుద్ధ నిర్వహణ, నూతన ప్రజాస్వామిక రాజకీయాధికార నిర్మాణం/విముక్తి ప్రాంతాల నిర్మాణం పనిలో పట్టు సాధించాల్సి ఉంటుంది. వీరు సిద్ధాంతం వెలుగులో విప్లవోద్యమ నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడంతో పాటు స్వీయ అనుభవాలనూ తమ పరిధిలోని ఉద్యమ అనుభవాలను విశ్లేషించి పాఠాలను తీయడం, వీటిపై ఆధారపడి తమ అవగాహననూ, ఎత్తుగడలను అభివృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది. వీరు నాయకత్వ పనిపద్ధతులను, అధ్యయనశైలిని మెరుగుపరచుకోవడం పట్ల, తాము స్వయంగా నిర్ణయాలు తీసుకునేటప్పుడే గాకుండా తమ పరిధిలోని పార్టీ కమిటీలను గైడ్ చేసేటప్పుడు వ్యూహం-ఎత్తుగడల పట్ల తగిన శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. రాష్ట్రకమిటీలు తమ పరిధిలోని పార్టీ కమిటీలను సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా, సైనికంగా, సాంస్కృతికంగా సుశిక్షితం చేయడంతో పాటు ప్రజలకు రాజకీయ శిక్షణ గరపాల్సి ఉంటుంది. వీరు ఆత్మవిమర్శ విమర్శలకూ, పార్టీ అంతరంగిక పోరాటాలకు వెరియకుండా, పార్టీ పంథాను పరిరక్షించేందుకు పోరాడటానికి జంకకుండా దృఢంగా నిలవడానికి కార్మికవర్గ చైతన్యాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది. వీరు శత్రుదాడులకు వెరవకుండా పార్టీ శ్రేణులకు ముందుపీఠీన నిలిచి అత్యంత ధైర్యసాహసాలతో, త్యాగనిరతితో నాయకత్వాన్ని అందించాల్సి ఉంటుంది. వీరు ఉదారవాదాన్నీ, బ్యురాక్రసీనీ దరిచేరనీయకుండా కృషి చేయడంతో పాటు వీటికి వ్యతిరేకంగా పోరాడుతూ పార్టీ శ్రేణుల ప్రజల చొరవను, క్రియాశీల పాత్రను పెంపొందించాల్సి ఉంటుంది. వీరు రీజినల్ బ్యూరో/కేంద్రకమిటీ గైడెన్స్‌పై మన ఇతర ప్రాంతాల, రంగాల ఉద్యమాలపై పార్టీ నిబంధనావళికి లోబడి తమ అభిప్రాయాలను తెలపడం ద్వారా పార్టీ రాజకీయ జీవితంలో క్రియాశీల పాత్ర నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ విధంగా రాష్ట్రస్థాయి కేడర్లు భారత విప్లవోద్యమానికి తమ విలువైన అనుభవాలను జోడిస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక ఎత్తుగడలపర భూమిక నిర్వర్తించాల్సి ఉంటుంది.

రాష్ట్ర స్థాయి కేడర్లు మూడు దశల్లో అభివృద్ధి చెందిన ఎంఎల్ఎం చరిత్ర-దీనిలో జరిగిన సైద్ధాంతిక, రాజకీయ పోరాటాలపై; అంతర్జాతీయ విప్లవోద్యమ అభివృద్ధిపై, సిద్ధాంతం అభివృద్ధిపై; మన పార్టీ చరిత్ర 1925-1967 మధ్య మరియు 1967-2018 మధ్య జరిగిన సైద్ధాంతిక, రాజకీయ పోరాటాలపై, విప్లవోద్యమ అభివృద్ధీ, పార్టీ పంథా, వ్యూహం-ఎత్తుగడల అభివృద్ధిపై; మన దేశ చరిత్రపై, ఆధునిక ప్రపంచ చరిత్రపై, వర్తమాన దేశ ప్రపంచ పరిస్థితిపై; మన దేశ విప్లవ యుద్ధపు ప్రధాన స్వాభావిక లక్షణాలు-దీర్ఘకాలిక ప్రజాయుద్ధ వ్యూహం

మరియు ఎత్తుగడలు, ప్రజాసైన్యం నిర్మాణం, ప్రజాయుద్ధ మౌలిక ఎత్తుగడలు, గెరిల్లా యుద్ధ నిర్వహణ, విముక్తి ప్రాంతాల స్థాపనపై; ప్రతీఘాతుక విప్లవ ఎల్ఐసి పాలసీకి ప్రతిగా మన/వర్తమాన కమ్యూనిస్టు మరియు జాతీయ విముక్తి ఉద్యమాల అనుభవాలపై; దేశంలోనూ అంతర్జాతీయంగానూ ప్రబలంగా ఉన్న బూర్జువా రివిజనిస్టు సిద్ధాంత ధోరణులపై; నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు విప్లవ దశల్లో అనుసరించాల్సిన కార్మికవర్గ వ్యూహం-ఎత్తుగడలపై; సోషలిస్టు సమాజంలో కార్మికవర్గ నియంతృత్వం కింద కమ్యూనిజం సాధించేవరకు విప్లవాన్ని కొనసాగించడంపై, ఇందులో భాగంగా సాంస్కృతిక విప్లవాలను కొనసాగించడంపై లోతైన అవగాహన కలిగి ఉండాల్సి ఉంటుంది.

అందువల్ల, రాష్ట్ర కేడర్లంతా అత్యంత శ్రద్ధాసక్తులతో విస్తృతంగా, లోతుగా, సమగ్రంగా తులనాత్మక అధ్యయనం కొనసాగించాలి. విప్లవాచరణలో క్రియాశీలమైన, సమర్థవంతమైన నాయకత్వ పాత్ర నిర్వర్తించటానికి చైతన్యపూర్వకంగా కృషి చేయాలి. ఇలాంటి కేడర్లు తయారు కావడానికి తగినట్లు కేంద్రకమిటీ వీరిని సుశిక్షితం చేయడంతో పాటు వీరికి క్రియాశీలంగా సమర్థవంతంగా నాయకత్వాన్ని అందించాల్సి ఉంటుంది. ఈ విధంగా చేయడం ద్వారానే సిద్ధాంతపరంగా రాజకీయంగా అభివృద్ధి చెందిన, నిర్మాణపరంగా అనుభవం కలిగిన, విప్లవకర పనిశైలిలో పట్టుకలిగిన, ప్రతీఘాతుక విప్లవ దాడుల మధ్య దృఢంగా నిలిచి ధైర్యంగా నాయకత్వాన్ని అందిస్తూ ఆచరణలో పరీక్షించబడిన, తమ పరిధి లోని పార్టీ శ్రేణుల, ప్రజల విశ్వాసం చూరగొన్న సమర్థవంతమైన కేడర్లతో రాష్ట్ర కమిటీలు నిర్మించబడతాయి/బలోపేతం అవుతాయి. ఈ విధంగానే ఈ కమిటీల నుండి నేడే గాకుండా సుదూర భవిష్యత్తులో కూడా భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించగలిగే సమర్థులైన కేంద్రస్థాయి నాయకత్వ కేడర్లు తయారవుతారు. ఇందుకు అనుగుణంగానే నిరంతరాయంగా రాష్ట్ర స్థాయి కేడర్ల అధ్యయనం, శిక్షణ ఉన్నత స్థాయిలో ఉండాలి.

మన ఉద్యమంలో రీజినల్ కమిటీలు నిర్వర్తించే పాత్ర కూడా రీజియన్ స్థాయిలో కొన్ని ముఖ్యమైన తేడాలతో రాష్ట్ర కమిటీలనే పోలి ఉంటుంది. వీటి అధ్యయనం, శిక్షణ, ఇవి తమ కింది కమిటీలకు అందించాల్సిన ఎడ్యుకేషన్, వీటి రిఫరెన్స్ మెటీరియల్ కొన్ని ముఖ్యమైన తేడాలతో రాష్ట్ర కమిటీలను పోలి ఉంటాయి. రీజినల్ కమిటీల అధ్యయనం, శిక్షణ, రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ గురించి సంబంధిత రాష్ట్ర కమిటీ, రీజినల్ బ్యూరో/సిసి కామ్రేడ్స్ కాంక్రీటైజ్ చేయాలి.

## రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ :

జిల్లా స్థాయి కేడర్లుగా ఉన్నప్పుడు అధ్యయనానికి, శిక్షణకు తగిన అవకాశాలు దొరకని, అధ్యయనం పట్ల తగిన శ్రద్ధ చూపని రాష్ట్ర కేడర్లు జిల్లా కమిటీల రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ నుండి ఎంపిక చేసుకున్న సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మూడు దశల్లో అభివృద్ధి చెందిన



ఎంఎల్ఎం చరిత్ర (మార్క్సిస్టు తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, శాస్త్రీయ సోషలిజం, కార్మికవర్గ వ్యూహం-ఎత్తుగడలు); ఇందులో భాగంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కార్మికుల సంస్థలు-వాటి పోరాటాలు, కార్మికవర్గ లక్ష్యం-కర్తవ్యాలు, కార్మికవర్గ పార్టీ, విప్లవ తిరుగుబాటు/సోషలిస్టు విప్లవం, రాజ్యాంగయంత్రం, ఐక్యసంఘటన, రైతు సమస్య, ప్రజాసైన్యం, జాతుల వలసల సమస్య, వ్యూహం-ఎత్తుగడలు, కార్మికవర్గ నియంతృత్వం, సోషలిస్టు నిర్మాణం, ట్రేడ్ యూనియనిజం, ఆర్థికవాదం, లేబర్ అరిస్టోక్రసీ, రివిజనిజం, కార్మికవర్గ అంతర్జాతీయత, యుద్ధం-శాంతి, మహిళా సమస్య, కుటుంబం, కళలు సాహిత్యం, పర్యావరణం, విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల్లో జరిగిన అభివృద్ధి, పెట్టుబడిదారీ విధానం-సామ్రాజ్యవాదం, వలసవాదం, నయా వలసవాదం, సోషల్ సామ్రాజ్యవాదం, సామ్రాజ్యవాదుల నియోలిబరల్ పాలసీలు-ప్రపంచంలోని ప్రత్యేకంగా వర్గపోరాటంతో పాటు అన్ని రంగాల్లో అవి కలిగించిన ప్రభావం తదితర ముఖ్యమైన సమస్యలపై వివిధ దేశ, అంతర్జాతీయ కార్మికవర్గ పార్టీలు తీసుకున్న వైఖరులు, వాటి మధ్య జరిగిన సైద్ధాంతిక పోరాటంపై; మార్క్స్, ఏంగెల్స్: జర్మన్ భావజాలం, పవిత్ర కుటుంబం, పారిస్ కమ్యూన్‌పై, ఇరువురి మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు; మార్క్స్: ఫ్యుయెర్‌బక్‌పై థీసిస్, ఇంట్రడక్షన్ టు కంట్రిబ్యూషన్ టు క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ, అర్థశాస్త్ర విమర్శ, గోథా కార్యక్రమ విమర్శ, ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం, పెట్టుబడి, పెట్టుబడి, అదనపు విలువ సిద్ధాంతాలు, వలస ప్రశ్నపై, తూర్పు సమాజాలపై; ఏంగెల్స్: లుడ్విగ్ ఫ్యుయెర్‌బక్-జర్మన్ సంప్రదాయ తత్వశాస్త్ర అంతం, జర్మనీలో రైతాంగ యుద్ధం, యాంటీ డూరింగ్, ప్రకృతిలో గతితర్కం, గృహ సమస్య; కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యవ్యవస్థ పుట్టుక; లెనిన్: మార్క్సిజం-రివిజనిజం, కార్మికవర్గ విప్లవం-ద్రోహి కాట్‌స్కీ, అతివాద కమ్యూనిజం-బాల్యచాపల్యం, భౌతికవాదం-అనుభవవాద విమర్శ, తత్వశాస్త్ర నోట్స్, ప్రచారాందోళనలపై వ్యాసాలు, పార్టీ నిర్మాణంపై వ్యాసాలు, మిలటరీ నిర్మాణంపై వ్యాసాలు, వ్యూహం-ఎత్తుగడలపై వ్యాసాలు, నూతన ఆర్థిక విధానంపై, సోషలిస్టు నిర్మాణంపై వ్యాసాలు, జాతుల వలసల సమస్యపై వ్యాసాలు; స్టాలిన్: లెనినిజం సమస్యలు, ప్రతిపక్షం, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్) చరిత్ర, మార్క్సిజం-జాతుల సమస్య, జాతుల సమస్య-లెనినిజం, భాషా సమస్య, సోవియట్ ఆర్థిక సమస్యలు; మావో (వివిధ సబ్జెక్టులపై మావో రచనల కంపైలేషన్స్): తాత్విక వ్యాసాలు, మిలటరీ వ్యాసాలు, పార్టీ నిర్మాణంపై వ్యాసాలు, నాయకత్వ పనిపద్ధతులు పనిశైలిపై వ్యాసాలు, ఎడ్యుకేషన్ రెక్టిఫికేషన్‌పై వ్యాసాలు, ఐక్యసంఘటనపై వ్యాసాలు, విముక్తి ప్రాంతాల స్థాపనపై వ్యాసాలు, వ్యవసాయ విప్లవ సంస్కరణలపై వ్యాసాలు, ఆర్థిక విధానంపై వ్యాసాలు, సోవియట్ ఆర్థికంపై విమర్శ, సామ్రాజ్యవాదం-యుద్ధం-శాంతిపై వ్యాసాలు, సోషలిస్టు సమాజంలో విప్లవాన్ని కొనసాగించడం-సాంస్కృతిక విప్లవంపై వ్యాసాలు, కళలు సాహిత్యంపై వ్యాసాలు, మహిళా సమస్యపై వ్యాసాలు; సిపిసి: గ్రేట్ డిబేట్ వ్యాసాలు, ఆధునిక చైనా విప్లవ చరిత్ర, షాంఘై టెక్స్ట్‌బుక్; చూటే ఏరిన రచనలు, చౌఎన్‌లై ఏరిన

వాస్తవిక ఫలితాలు వ్యతిరేకంగానే వచ్చాయి.

2) ఆయన ఒకే పక్షం కామ్రేడ్స్ చెప్పిన మాటలు విని, దానినే పూర్తిగా విశ్వసించి కామ్రేడ్స్ మధ్య వైరుధ్యాలను ఏకపక్షంగా పరిష్కరించేందుకు ప్రయత్నించాడు. దీంతో మెజారిటీ కామ్రేడ్స్‌తో మమేకం కాలేకపోవడమే కాకుండా వారికి దూరమయ్యాడు.

3) ఆయన బిహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ ప్రాంతంలో గల అవినీతి, నైతిక తప్పులు – ఈ రెండు విషయాలను ప్రధానంగా టార్గెట్ చేసి వాటిని కేవలం క్రమశిక్షణా చర్యల ద్వారా పరిష్కరించాలనే తప్పుడు వైఖరి తీసుకోవడం వల్ల సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ కృషి అప్రధానం అయ్యింది.

4) చాలా త్వరగా విసుక్కోవడం (ఇరిటేట్ కావడం), కోపంగా మాట్లాడడం – అటువంటి సమయంలో సుధాకర్ (శరత్), మాధవి (నీలిమా) తరచు "ఇక్కడ ఏదీ సరిగా లేదు, డీకే, సీఆర్‌బీ వెళ్ళి చూడండి, అక్కడ ఎలా నడుస్తోందో! ఇక్కడి సాక్ డీకేలో ఏరియా కమిటీతో కూడా సరితూగదు" వగైరా, వగైరా మాట్లాడడం జరిగేది. స్థానిక కామ్రేడ్స్‌ను చిన్నచూపు చూసేవారు. యిలా వీళ్ళు భౌతిక పరిస్థితుల అధ్యయనం పట్ల నిర్లక్ష్యం వహించి, వ్యక్తిగత అనుభూతుల్ని ఏర్పరుచుకున్నారు. ఇందుకు భిన్నంగా వ్యక్తిగత ఇష్టాలతో కాక, భౌతిక వాస్తవికతతో ముందుకు సాగాలని ఎమ్ఎల్ఎమ్ చెబుతుంది. అంటే వీరి ఆచరణ సిద్ధాంతం వెలుగులో వస్తుగత స్థితిలోని ప్రతికూలతని అనుకూలంగా మార్చుకోవడానికి నిజమైన, సమర్థవంతమైన నాయకత్వం నిర్వర్తించాల్సిన పాత్రకు భిన్నంగా ఉందనేది స్పష్టం.

5) సుధాకర్, మాధవిలు ఈఆర్‌బీ, బీజే ఎస్ఏసీలతో చర్చించకుండానే వీరు తెలంగాణ, డీకేల్లో ఉన్నప్పుడు సంబంధాలలో ఉన్న తెలంగాణ కాంట్రాక్టరును బీజేకు పిలిపించుకుని అతని ద్వారా తమ కుటుంబాలతో సజీవ సంబంధాలు కొనసాగించారు. మాధవిని వైద్యం కోసం స్థానిక (బీజే సాక్) పార్టీ వనరులపై ఆధారపడకుండా సుధాకర్ ఈ కాంట్రాక్టరు ద్వారా తన కుటుంబం వద్దకు పంపాడు. 3 నెలల వైద్యం తర్వాత మాధవిని బీజేకు పిలిపించుకున్నాడు. ఆ కాంట్రాక్టర్ మూడవసారి సుధాకర్ తమ్ముడితో పాటు లోపలికి వచ్చి సుధాకర్-మాధవీలను కలిసారు. వీరు వాపస్ వెళ్ళే క్రమంలో వీరిద్దరినీ (కాంట్రాక్టరు, తన తమ్ముడు) జార్ఖండ్ పోలీసులు రాంచిలో అరెస్టు చేసారు. ఈ సందర్భంగా వీరి వద్ద పోలీసులకు 25 లక్షల రూపాయల నగదు, అర కిలో బంగారం దొరికాయి. శత్రువు దీనిని సాకుగా తీసుకొని సీసీ, రాష్ట్ర స్థాయి నాయకత్వానికి వ్యతిరేకంగా దోపిడీదారులనీ, విలాసవంతమైన భవనాలు నిర్మించుకుంటారనీ, తమ పిల్లలను విదేశాలలో ఉంచి చదివిస్తారనీ పెద్ద ఎత్తున మీడియాలో దుష్ప్రచార క్యాంపెయిన్ చేశాడు.



విప్లవీకరిస్తూ సాంస్కృతిక విప్లవాలను విజయవంతంగా నడిపే పర్‌స్పెక్టివ్‌తో నేడు ఆ మహత్తర అనుభవాల వెలుగులో నాయకత్వం వహించాల్సి ఉంటుంది.

దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో చిన్న బలహీనమైన శక్తి పెద్ద బలమైన శక్తిని ఓడించి అంతిమ విజయాన్ని సాధించేలోగా నిరంతరాయంగా అత్యంత క్రూరంగా, నిర్దాక్షిణ్యంగా కొనసాగే విప్లవ ప్రతీఘాతుక దాడిని ఎదుర్కోవలసి రావడం వల్ల సాధారణంగా కొన్నిసార్లు తీవ్రమైన నష్టాలు/సెట్‌బ్యాక్‌లు కలగవచ్చు. ఇది మన స్వీయ అనుభవమే గాకుండా ప్రపంచంలోని చాలా విప్లవ పార్టీల అనుభవం కూడా. ఎంఎల్ఎం వెలుగులో పార్టీ సైద్ధాంతిక రాజకీయ పంథాను సవ్యంగా అమలుచేసేలా పార్టీని సుశిక్షితం చేయడం ద్వారానే, ఈ పంథాకు గట్టిగా అంటిపెట్టుకోవడం ద్వారానే సరైన నిర్మాణ, సైనిక పంథాలను అమలుచేయగలుగుతాం. మన సరైన సైద్ధాంతిక రాజకీయ పంథాను సవ్యంగా అమలు చేయడం ద్వారానే కార్మిక కర్షక తదితర అశేష ప్రజానీకాన్ని రాజకీయంగా సమీకరించడంలో ఎదురౌతున్న సమస్యలను, సాయుధ పోరాటంలో ఎదురౌతున్న సమస్యలను సక్రమంగా పరిష్కరించగలుగుతాం; పార్టీ తన రహస్య స్వభావాన్నీ, నిర్మాణపటుత్వాన్ని పెంపొందించగలుగుతాం; కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని దాని స్పిరిట్‌లో అమలుచేస్తూ పార్టీ ఐక్యతను, కేంద్రీకృత నాయకత్వాన్ని, క్రమశిక్షణను పటిష్టం చేయడంతో పాటు యావత్తు పార్టీ సభ్యుల, ప్రజల చొరవను పెంపొందించగలుగుతాం; వర్గపంథా ప్రజాపంథాలను అనుసరించగలుగుతాం; కార్మికవర్గేతర ధోరణులను సఫలీకృతంగా క్షాళన చేయగలుగుతాం; రెండు పంథాల మధ్య పోరాటాన్ని సవ్యంగా నిర్వహించి పార్టీ ఐక్యతను పెంపొందించగలుగుతాం; కార్మికవర్గంలోనూ వ్యవసాయ కార్మికులు-పేద రైతాంగంలోనూ ప్రధానంగా కేంద్రీకరించి పార్టీ యూనిట్లను నిర్మించి విస్తరింపజేస్తూ, పెద్ద సంఖ్యలో ప్రొఫెషనల్ రెవల్యూషనరీలుగా రిక్రూట్ చేసుకుని శిక్షణ గరపుతూ ఆచరణ క్రమంలో నాయకత్వంలోకి తీసుకువస్తూ పార్టీ కార్మికవర్గ స్వభావాన్ని నిలబెట్టుకోగలుగుతాం; విప్లవంలో కార్మికవర్గ నాయకత్వ పాత్రను పెంపొందించగలుగుతాం; ఇతర ప్రజాస్వామిక వర్గాలలో, సెక్షన్లలో పార్టీని విస్తరింపజేయగలుగుతాం; పటిష్టమైన పార్టీని, పటిష్టమైన పార్టీ నాయకత్వాన్ని తయారుచేసుకోగలుగుతాం. పటిష్టమైన పార్టీ నిర్మాణం, పటిష్టమైన పార్టీ నాయకత్వం పరస్పరాధారితాలే. కానీ, ఇందులో నాయకత్వం ప్రధానమైనదీ, కీలకమైనదీ, వ్యూహాత్మకమైనదీ, యావత్తు పార్టీకి అగ్రభాగాన నిలిచేదీ. మన కేంద్రకమిటీ, దాని నాయకత్వాన పార్టీ శ్రేణులన్నీ చైతన్యవంతంగా దృఢసంకల్పంతో కష్టపడి పని చేయడం ద్వారానే, ధైర్యంగా పోరాడడం ద్వారానే, స్వీయ అనుభవాల నుండీ ప్రపంచ విప్లవ అనుభవాల నుండీ నేర్చుకోవడం ద్వారానే పార్టీని బలమైనదిగా, అజేయమైనదిగా తయారుచేసుకోగలుగుతాం. అంతేగానీ ఇవేవీ ఆకాశం నుండి ఊడిపడేవి గావు. అజేయమైన బోల్షివిక్ పార్టీ, చైనా కమ్యూనిస్టు పార్టీ చరిత్రల నుండి మనం నేర్చుకోవలసిన అత్యంత విలువైన పాఠాలలో ఇదొకటి.

భారత విప్లవం విజయవంతం కావడానికి తగినంత మంది ఉన్నత శ్రేణి నాయకత్వ కేడర్ల తప్పనిసరి అవసరం ఉంటుంది. అందువల్ల, కేంద్రకమిటీ స్వయంగానూ, రాష్ట్ర కేడర్లతో పాటు శ్రేణులన్నింటినీ సైద్ధాంతికంగా సుశిక్షితం చేయడానికి తన అత్యున్నత స్థాయికి తగినట్లు సైద్ధాంతిక అధ్యయనం చేయాలి. తన స్వీయ అధ్యయనంలోనూ, పార్టీ ఎడ్యుకేషన్‌లోనూ జరుగుతున్న లోపాలను తప్పనిసరిగా సరిదిద్దుకోవాలి. రాష్ట్ర కేడర్ల రిఫరెన్స్ స్టడీ మెటీరియల్ అంతా సిసి స్థాయి కేడర్లకు కనీస స్టడీ మెటీరియల్‌గా ఉంటుంది. ఈ మెటీరియల్‌పై సిసి స్థాయి కేడర్లందరికీ కనీస పరిచయం ఉండాలి. వీటిపై పట్టు సాధించడానికి నిరంతరం కృషి చేయాలి. భారత విప్లవ సమస్యను పరిష్కరించడానికి తోడ్పడే సాహిత్యమంతా కేంద్ర స్థాయి కేడర్ల స్టడీ మెటీరియల్‌గా ఉంటుంది. సాధారణంగా ఎంఎల్ఎం మౌలిక సూత్రాలపై, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రపై, మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రపై, వర్తమాన దేశ, ప్రపంచ పరిస్థితులపై, మన విప్లవ యుద్ధంపై లోతైన పరిజ్ఞానం పెంపొందేలా అధ్యయనం చేయాలి. ఎంఎల్ఎం వెలుగులో, సామాజికాభివృద్ధి నియమాలను అనుసరించి పనిచేస్తూ భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం లక్ష్యంగా ఉద్యమ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి నిలిపి ఇందుకు తోడ్పడే సాహిత్యాన్ని ఎంపిక చేసుకొని విస్తృతంగా, లోతుగా, సమగ్రంగా తులనాత్మక అధ్యయనం చేయాలి. నేటి మన కేంద్ర స్థాయి అధ్యయనాంశాలుగా ఈ కింది విషయాలను చేపట్టాలి : నేడు భారత విప్లవోద్యమం ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సమస్యలను పరిష్కరించి ఉద్యమాన్ని పురోగమింపజేసే లక్ష్యంతో మన వ్యూహం-ఎత్తుగడలను ఎన్‌రిచ్ చేసుకోవడానికి మన దేశ సామాజిక పరిస్థితులలో కలిగిన మార్పులపై లోతైన అధ్యయనం కొనసాగించడం; సుసంపన్నమైన స్వీయ అనుభవాల నుండి మరింతగా నేర్చుకోవడానికి మన పార్టీ చరిత్రను మరింత లోతుగా అధ్యయనం చేయడం; ప్రపంచ విప్లవ అనుభవాల నుండి మరింతగా నేర్చుకోవడానికి ఫిలిప్పీన్స్, పెరూ, నేపాల్, బంగ్లాదేశ్, టర్కీ తదితర విప్లవాలను మరింత లోతుగా అధ్యయనం చేయడం; మన దేశ, ప్రపంచ విప్లవాల ఆటుపోట్లను లోతుగా అర్థం చేసుకోవడానికి మన దేశ-అంతర్జాతీయ రాజకీయాలను అధ్యయనం చేయడం. వీటిని దృష్టిలో ఉంచుకొని స్వీయ అధ్యయనానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. అలాగే సిసి సమిష్టి అధ్యయనంపై తగినంత శ్రద్ధ పెట్టాలి.

**కామ్రేడ్స్,**

మన పార్టీ ఎడ్యుకేషన్ లక్ష్యం, విప్లవ సమస్యలను సరిగా పరిష్కరిస్తూ విజయాలు సాధించడానికి పార్టీ సామర్థ్యాన్నీ, ఇందులో భాగంగా అన్ని స్థాయిల కేడర్ల సగటు సామర్థ్యాన్నీ పెంపొందించడం, యావత్తు పార్టీ సైద్ధాంతిక, రాజకీయ పునాదులను పటిష్టం చేస్తూ పార్టీనీ, పార్టీ నాయకత్వాన ప్రజాసైన్యాన్నీ, ఐక్యసంఘటనను బలమైనవిగా అభివృద్ధి చేసుకోవడం. సిసి నుండి జిపిసిల వరకు పైనుండి కిందికి ఈ సిలబస్‌ని, రిఫరెన్స్ స్టడీ మెటీరియల్‌ని దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగతంగానూ, సంబంధిత కమిటీల్లో సమిష్టిగానూ సమగ్రంగా అధ్యయనం చేయాలి. నేటి మన పార్టీ నిర్దిష్ట స్థితిలో సమిష్టి అధ్యయనానికి చాలా ప్రాధాన్యత ఉంది. చదువు రానివారికి,



సంబంధాలలో ఉన్న ఒక కాంట్రాక్టరుతో వ్యక్తిగత సంబంధాలు కొనసాగిస్తూ పార్టీకి తెలవకుండా తమ కుటుంబ సంబంధాలను కొనసాగించారు. వీరు ఈఆర్‌బీకి బదిలీ అవుతున్న క్రమంలో కూడా సీఆర్‌బీ, సీసీ తీర్మానాలకు భిన్నంగా ఆ కాంట్రాక్టరు ద్వారా తమ కుటుంబాలను పిలిపించుకున్నారు. అతను అప్పటికే పోలీసుల, ఏపి ఎస్ఐబి నిఘాలో ఉన్న వ్యక్తి. సీఆర్‌బీ ఈ పరిస్థితిని అంతా చర్చించి, పీబీ కామ్రేడ్స్ కూడా ఈఆర్‌బీకి బదిలీ అవుతున్న నేపథ్యంలో ఆ సంబంధాలను కొనసాగించరాదని సుధాకర్-మాధవీలకు స్పష్టంగా నొక్కి చెప్పడమైంది. వీళ్ళు యిద్దరు స్వయంవిమర్శనాపూర్వకంగా యిక ముందు ఎప్పుడూ కాంట్రాక్టరుతోను, కుటుంబంతోనూ సంబంధాలు కొనసాగించమని ఒప్పుకున్నారు.

బిహార్ రీజియన్‌లో వీళ్ళు దాదాపు మూడున్నరేళ్లు పని చేశారు. అక్కడ యీ కాలంలో చాలా వరకు వీళ్లు కోయల్-శంఖ్ జోన్‌లోనే ఉన్నారు. అక్కడ వారి యిరువురిలో బలహీనతలు తీవ్రమయ్యాయి. 2018 ఫిబ్రవరి నుంచి 2018 జులై వరకూ జార్ఖండ్ రీజియన్ ప్లీనం, బీహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ 3వ ప్లీనం, బీజేఎస్ఏసీ మీటింగ్, ఈఆర్‌బీ 9వ మీటింగ్ అనేక శత్రు దాడులను ప్రతిఘటిస్తూ విజయవంతం అయ్యాయి. వీటిల్లో ఉద్యమాన్ని సమీక్షించారు. తప్పు, ఒప్పులను అనుకూల, ప్రతికూల అంశాలను సమీక్షించి తగిన గుణపాఠాలను తీసారు. సవాళ్ళను ఎదుర్కొవడానికి తగిన కర్తవ్యాలను రూపొందించారు. దీంట్లో భాగంగా సుధాకర్ (శరత్), మాధవి (నీలిమ)లపై కూడా ఒక మేరకు విమర్శలు పెట్టారు. స్థూలంగా అక్కడి వీరి ఆచరణను పరిశీలించినట్లయితే స్వీయాత్మక ధోరణి, సెక్టేరియనిజం, క్రమశిక్షణా రాహిత్యం, వ్యక్తివాద, పెత్తందారీ ధోరణులు ఈ కింది విధంగా ప్రస్ఫుటించాయి :

1) సుధాకర్ బిహార్ రీజియన్ యూనిఫైడ్ కమాండ్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత బిహార్-జార్ఖండ్ ఎస్ఏసీ నిర్దిష్ట స్థితి ఏమిటి, గత 50 సంవత్సరాల వర్గ పోరాటం, సాయుధ పోరాట చరిత్ర-అనుభవం ఏమిటి, ఐక్యతా పార్టీ ఏర్పడడానికి కొద్ది ముందు నాటి స్థితి, నూతన పార్టీ ఏర్పడిన తర్వాత స్థితి, యీ రెండింటిలో వ్యత్యాసం ఏమిటి, ప్రస్తుతం ఈ వ్యత్యాసం ఏ రూపంలో ఉనికిలో ఉంది, నాయకత్వ కామ్రేడ్స్‌తో పాటు వివిధ స్థాయిల కామ్రేడ్స్ మధ్య తీవ్రమైన వైరుధ్యాలు ఉండడానికి వెనుక గల కారణాలు, టీపీసీ-జేజేఎంపీ-జేపీసీ మొదలైన విప్లవ ప్రతీఘాతుక ముఠాలు తయారు కావడానికి కారణాలు, వాటిని నిర్మూలించలేక పోవడంలో ఏ బలహీనతలు ఉండినాయి, కొనసాగుతున్నాయి - వీటిలో గల పాజిటివ్/నెగెటివ్ లేదా రెండు అంశాలు ఏమిటి అనే విషయాల్ని అర్థం చేసుకోవడానికి అక్కడ వివిధ కామ్రేడ్స్‌తో లోతుగా మమేకం కావాల్సిన అవసరం ఉండింది. కానీ అలా చేయక ముందే ఆయన స్వీయాత్మక దృక్పథంతో సమస్యలను యాంత్రికంగా పరిష్కరించేందుకు ప్రయత్నించిన కారణంగా

అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇచ్చిన బాధ్యతలు నిర్వహించాడు. 2005-12 మధ్య ప్రతీఘాతుక విప్లవ దాడిలో కేంద్రకమిటీకి చాలా నష్టాలు కలిగాయి. యీ పరిస్థితుల్లో సీసీని పున:సంఘటితం చేయడం కోసం సుధాకర్‌లో ఉన్న పాజిటివ్ లక్షణాలను దృష్టిలో ఉంచుకొని 2013 సీసీ 4వ సమావేశంలో సీసీఎమ్‌గా కోఆప్ట్ చేసుకోవడమైంది. దీంతో ఆయన 2014 ఆగస్టు వరకూ ఒక సంవత్సర కాలం పాటు సీఆర్‌బీ సభ్యుడిగా పనిచేసాడు. సీసీ నిర్ణయం ప్రకారం ఆ తర్వాత ఈఆర్‌బీకి బదిలీ అయ్యాడు. 2015 నుండి శత్రువుకు లొంగిపోయే వరకూ బీజే ఎస్ఏసీలోని బిహార్ రీజనల్ యూనిఫైడ్ కమాండ్‌కు ఇన్‌చార్జ్‌గా పని చేసాడు. డీకే ఎస్‌జెడ్‌సీఎమ్‌గా, సీసీఎమ్‌గా ఉన్న కాలంలో ఆయనలో కొన్ని కార్మికవర్గేతర ధోరణులు ప్రస్ఫుటమయ్యాయి.

వృదుగుల అరుణ (మాధవి, నీలిమ)ది తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ రూరల్ జిల్లా, మహమ్మదాపురం గ్రామం. ఆమె బాల్య వివాహాన్ని వ్యతిరేకించి 1994లో ఫుల్‌టైమర్‌గా గెరిల్లా దళంలోకి రిక్రూటయ్యింది. 1997 వరకూ వరంగల్ జిల్లాలో పని చేసి ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యింది. 1998లో సుధాకర్‌తో వివాహం అయ్యింది. అక్కడ ఏసిఎమ్‌గా, దళ కమాండర్‌గా పని చేసి 2001లో సుధాకర్‌తో పాటు మాధవీ కూడా డీకేకు బదిలీ అయ్యింది. డీకేలోని పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని నేషనల్ పార్క్ ఏసిలో పని చేసి 2002లో ఏసిఎస్ అయ్యింది. 2002 జులైలో డీవీసీఎమ్, 2009లో డీవీసీఎస్, 2009లోనే ఆర్‌సీఎం అయ్యింది. పెటీబూర్జువా పునాదితో ఉన్న మాధవిలో సెక్టేరియనిజం, పెత్తందారీతనం, వ్యక్తివాదం, పెటీబూర్జువా అహంభావం మొదలైన కార్మికవర్గేతర ధోరణులపై, డీవీసీలో అనైక్యతపై 2012 డివిజన్ ప్లీనం హెచ్చరిక చేసింది. ఆమె పార్టీని సంప్రదించకుండానే పార్టీ పని పద్ధతులకు భిన్నంగా కుటుంబ సంబంధాలను కొనసాగించింది. ఈ విషయం సుధాకర్‌కు తెలిసినా మాధవిని విమర్శించకపోగా తన కుటుంబ సంబంధాలను కూడా ఇదే రకంగా తప్పుడు పద్ధతుల్లో కొనసాగించాడు. డీకే నుంచి ఆర్‌సీ స్థాయిలో బీజేకు బదిలీ అయిన తర్వాత ఒక సంవత్సరానికి అంటే 2016 జనవరిలో ఆమెలోని పాజిటివ్ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈఆర్‌బీ, బీజేఎస్ఏసీలలో నిర్ణయించి ఎస్ఏసీలోకి కోఆప్ట్ చేసుకున్నారు.

సుధాకర్ పెటీ బూర్జువా వర్గ నేపథ్యం నుంచి పార్టీలోకి చేరాడు. సాపేక్షికంగా వర్గ చైతన్యం, విప్లవం పట్ల విధేయత ఉన్నంతవరకూ ఆయన కృషి పాజిటివ్‌గానే ఉన్నది. సుధాకర్, మాధవిలు డీకేలో పని చేసినప్పుడు ఉద్యమం సాపేక్షికంగా పురోగమనంలో ఉంది. ఎస్‌జెడ్‌సీ సాపేక్షికంగా బలంగా ఉంది. ఈ క్రమంలోనే వీరిరువురిలో వ్యక్తిగత అన్యవర్గ ధోరణులు ముందుకు వచ్చాయి. సైద్ధాంతికంగా స్వీయాత్మకత, రాజకీయంగా పెత్తందారీతనం, ఒంటెత్తుపోకడ, వ్యక్తివాదం వీరిలో ప్రధాన ధోరణులుగా ఉన్నాయి. నిర్మాణపరంగా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండకపోవడం అనేది కుటుంబ సంబంధాలను కొనసాగించడంలో వ్యక్తమయ్యింది. పార్టీతో



చదువు వచ్చినవారు చదివి చెప్పాలి. చదువు రానివారు చదివించుకొని వినడంతో పాటు చదువు నేర్చుకోవడానికి తీవ్రంగా కృషి చేయాలి. పైనుండి కిందికి పార్టీ కమిటీలు, పొలిటికల్ స్కూళ్లు వివిధ స్థాయి నాయకత్వ కమిటీల, ఉద్యమాల అవసరాలను, ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకొని సిద్ధాంతాన్ని మన నిర్దిష్ట పరిస్థితికి అన్వయిస్తూ వివిధ రూపాల్లో శిక్షణా తరగతులు నిర్వహించాలి. సిలబస్‌నీ, స్టడీ నోట్స్‌నీ, రిఫరెన్స్ స్టడీ మెటీరియల్‌నీ స్థానిక భాషల్లో అందించి అధ్యయనం చేయించాలి. శిక్షణా తరగతులు కూడా స్థానిక భాషల్లోనే నిర్వహించాలి. ప్రాథమిక పార్టీ సభ్యుల నుండి జిల్లా కేడర్ల వరకు శిక్షణ సులభశైలిలో ఉండాలి, ఆచరణతో జోడించి ఉండాలి, వీలున్నంత వరకు అవసరమైన టీచింగ్ ఎయిడ్స్ వినియోగించాలి. స్థానిక భాషల్లో సిలబస్, స్టడీనోట్సు, స్టడీ మెటీరియల్ అందించడం కోసం ప్రతి రాష్ట్రకమిటీ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి. కామ్రేడ్స్ స్థాయినీ, సబ్జెక్టులను, స్థానిక పరిస్థితిని, టీచర్స్ సామర్థ్యాన్ని బట్టి శిక్షణా తరగతుల కాలవ్యవధిని నిర్ణయించుకోవాలి. పార్టీ ఎడ్యుకేషన్ కోసం సిసి నుండి డిసిల (జిబిలలో ఏరియా కమిటీల) వరకు పొలిటికల్ స్కూళ్లను ఏర్పరచడానికీ, పొలిటికల్ టీచర్స్ టీములను తయారు చేసుకోవటానికీ ప్రణాళికాబద్ధంగా, తీవ్రంగా కృషి చేయాలి. ఇందులో భాగంగా పిఎల్‌జిఏలోనూ, యుఎఫ్‌లోనూ సైద్ధాంతిక ఎడ్యుకేషన్ కోసం ప్రత్యేక కృషి చేయాలి. పార్టీ అధ్యయనం విషయంలో ఒక మంచి మార్పు తీసుకురావడానికి వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను చైతన్యపూర్వకంగా సద్వినియోగం చేసుకోవాలి గానీ దుర్వినియోగం చేయరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్టీ ఎడ్యుకేషన్‌ని పార్టీ నిర్మాణంలో, పార్టీ రాజకీయ జీవితంలో ఒక విడదీయరాని భాగం చేయాలి.

అన్ని స్థాయిల్లో కొనసాగించే పార్టీ సిద్ధాంత అధ్యయనం, శిక్షణ, సిద్ధాంతాన్ని అర్థం చేసుకొని, ఆచరణలో దానిని మన విప్లవ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి సమస్యలు పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించడానికేననీ, తద్వారా మన పార్టీ అవగాహనలో, ఆచరణలో ఒక గణనీయమైన మార్పు తీసుకురావడానికేననీ సదా గమనంలో ఉంచుకోవాలి. అందువల్ల, సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ ఎడ్యుకేషన్‌ను మొక్కుబడిగా అప్పుడప్పుడు కొనసాగించడం గాకుండా, సిద్ధాంతాన్ని భారత విప్లవాచరణతో సమైక్యం చేయడం కోసం నిరంతరం కొనసాగించాల్సి ఉంటుంది. క్రమబద్ధంగా కొనసాగించే ఈ కృషి వల్ల అన్ని స్థాయిల నాయకత్వ కేడర్ల యొక్క, ప్రాథమిక పార్టీ యూనిట్ల యొక్క సైద్ధాంతిక రాజకీయ పునాదులు పటిష్టమవుతూ సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించే పట్టు, ఉద్యమ సమస్యలను సరిగా పరిష్కరించే సామర్థ్యం పెంపొందుతాయి. దీనివల్ల పార్టీ నిర్మాణపరంగా పటిష్టమవుతుంది, పార్టీ కమిటీలన్నీ ఆత్మవిశ్వాసంతో విప్లవానికి సమర్థవంతంగా నాయకత్వం వహించగలుగుతాయి. ఇలా చేయడం ద్వారానే అత్యంత ఫాసిస్టు శత్రు 'సమాధాన్' పథకాన్ని సమైక్యంగా, ధైర్యంగా తిప్పికొడుతూ విజయం సాధించగలుగుతాం. అలాగే మరొకవైపున అర్ధవలస-అర్ధభూస్వామ్య భావజాల సంస్కృతుల ప్రభావాల నుండీ, రివిజనిస్టు సిద్ధాంత దాడుల నుండీ పార్టీని కాపాడుకోవడంలోనూ,

వీటిని సైద్ధాంతికంగా తిప్పికొట్టడంలోనూ విజయం సాధించగలుగుతాం. ఈ విధంగానే పార్టీ, పార్టీ నాయకత్వంలో ప్రజాసైన్యం, ఐక్యసంఘటన పటిష్టమవుతూ అజేయమైన శక్తిగా ఎదుగుతాయి. భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయపథాన నడిపించగలుగుతాం. ఈ విధంగానే వేనవేల అమరుల కలలను సఫలం చేయగలుగుతాం.

ఈ లక్ష్య సాధన కోసమే సీసీ అన్ని స్థాయిల పార్టీ యూనిట్ల కోసం వాటి స్థాయిననుసరించి సాధారణీకరించిన, ఏకరూపత కలిగిన సిలబస్‌ని పంపిస్తున్నది. దీనిపై ఆధారపడి పార్టీలోని అన్ని స్థాయిల్లోనూ తప్పనిసరిగా 2-3 ఏండ్ల కాలంలో ఒకసారి/దఫా అధ్యయనం, శిక్షణ పూర్తి చేయాలి. నిరంతరం పార్టీలో చేరే కొత్త సభ్యులకూ, పై స్థాయి బాధ్యతల్లోకి ఎన్నుకోబడే కామ్రేడ్స్‌కూ ఎడ్యుకేషన్ కొనసాగిస్తూ ఉండాలి. మన ఎడ్యుకేషన్ తప్పనిసరిగా రిజల్ట్ ఓరియెంటెడ్‌గా ఉండాలి. పార్టీ సైద్ధాంతిక ఎడ్యుకేషన్ అనేది ఎడతెగని ఒక ప్రక్రియే. అది దీర్ఘకాలిక ప్రజాయుద్ధ క్రమంలో నిరంతరం సంపద్వంతం కావలసి ఉంటుంది. అన్ని స్థాయిల్లోనూ పార్టీ ఎడ్యుకేషన్‌లో నిరంతరాయత ఉండడం ద్వారానే ప్రతి 3, 4 సంవత్సరాలకోసారి మన ఆచరణను సమీక్షించి సంపద్వంతం చేసుకోగలుగుతాం. ఈ సిలబస్‌ని సద్వినియోగం చేయడానికి కృషి చేస్తూనే మెరుగుపర్చడానికి పార్టీ కమిటీలన్నీ, పార్టీ సభ్యులంతా నిర్దిష్టంగా తమ విలువైన సూచనలు పంపించాలని సీసీ కోరుతున్నది.

**విప్లవాభినందనలతో**
**కేంద్రకమిటీ**
**సిపిఐ (మావోయిస్టు)**

22 ఏప్రిల్ 2019

***

"మన విద్యా విధానం ప్రతి ఒక్కరినీ నైతికంగా, మేధోపరంగా, శారీరంగా అభివృద్ధి చేసే విధంగా, సోషలిస్టు చైతన్యం, సంస్కృతితో ఒక కార్మికునిగా తీర్చిదిద్దే విధంగా ఉండాలి".

– మావో



*సీసీ సర్క్యులర్ : 2/2019* *(పార్టీ సభ్యుల వరకూ)*

## సుధాకర్-మాధవిల రాజకీయ పతనాన్ని అసహ్యించుకుందాం!
## వారిని నెగెటివ్ టీచర్లుగా తీసుకుని
## అమరుల త్యాగాలను, పార్టీ పంథాను సమున్నతంగా ఎత్తిపడుతూ
## భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేద్దాం!

**ప్రియమైన కామ్రేడ్స్,**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ (సీసీ) సభ్యుడు ఒగ్గు సత్వాజీ (సుధాకర్, శరత్), బిహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ (బీజే ఎస్ఏసీ) సభ్యురాలు మాధవి (నీలిమ)ల జంట తెలంగాణ డీజీపీ ముందు 2019 ఫిబ్రవరి 14న లొంగిపోయింది. విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగి అనేక బాధ్యతలు నిర్వహించిన వీరు అసమానాభివృద్ధితో కూడిన భారత విప్లవోద్యమ నిర్దిష్ట పరిస్థితులను, ప్రతీఘాతుక విప్లవ దాడులను అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమై, తుచ్ఛమైన స్వార్థంతో, త్యాగనిరతిని కోల్పోయి, రాజకీయంగా పతనమై, పార్టీకీ, విప్లవోద్యమానికీ, విప్లవ ప్రజలకు ద్రోహం చేసి శత్రువు ముందు మోకరిల్లారు. భారత నూతన ప్రజాతంత్ర విప్లవ విజయానికై తమ నులివెచ్చని నెత్తురును ధారపోసి అమరులైన మృతవీరుల ఆశయాలను తుంగలో తొక్కిన వీరు హీనాతిహీనంగా దిగజారిపోయారు. దీంతో కేంద్రకమిటీ వీరిద్దరినీ పార్టీ నుండి బహిష్కరిస్తూ వారిని విప్లవ ద్రోహులుగా ప్రకటిస్తున్నది. ఈ సందర్భంగా సుధాకర్, మాధవి లొంగుబాటుకు గల కారణాలను లోతుగా విశ్లేషించి తగిన గుణపాఠాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సుధాకర్ తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా, సారంగాపూర్ గ్రామ మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందినవాడు. 1983లో నిర్మల్‌లో ఇంటర్‌మీడియట్ చదువుతూ రాడికల్ విద్యార్థి సంఘంలో చేరాడు. 1984లో మునుపటి పీపుల్స్‌వార్ పార్టీలో ఫుల్ టైమర్‌గా రిక్రూటు అయి ఆదిలాబాద్ జిల్లా కమిటీకి, ఏపీ రాష్ట్రకమిటీకి మధ్య కొరియర్‌గా పనిచేసాడు. కొన్ని రోజులు టెక్నికల్ డిపార్ట్‌మెంట్ (టీడీ) సప్లైలో ఉన్నప్పుడు 1986లో అరెస్టయి 1989లో జైలు నుండి రిలీజ్ అయ్యాడు. 1990-94 మధ్య సిర్పూరు-చెన్నూరు దళ సభ్యుడిగా, కమాండర్‌గా, 1994-98 మధ్యలో ఆదిలాబాద్ డివిజనల్ కమిటీ (డీవీసీ) సభ్యుడిగా పని చేసాడు. 1998లో డీవీసీఎస్ అయ్యాడు. 2000లో ఉత్తర తెలంగాణ కాన్ఫరెన్స్‌లో స్పెషల్ జోనల్ కమిటీ (ఎస్‌జెడ్‌సీ) సభ్యుడిగా ఎన్నికయ్యాడు. సీసీ తీర్మానం ప్రకారం దండకారణ్యానికి (డీకే) బదిలీ అయ్యాడు. 2001-03 మధ్య డీకే ఎస్‌జడ్‌సీ సభ్యుడిగా, 2003-14 మధ్య డీకే మిలటరీ కమీషన్ (ఎస్ఎంసీ)కు ఇన్‌చార్జ్‌గా పని చేసాడు. ఈ విధంగా సుధాకర్ విప్లవోద్యమ అభివృద్ధితో పాటు

విప్లవ ప్రతీఘాతకులు బహిర్గతమవుతారు. కమ్యూనిస్టులు మహత్తర, ఉజ్వల కమ్యూనిజం లక్ష్యాన్ని తమ జీవితాల కంటే మిన్నగా భావిస్తారు. భారత ప్రజల, ప్రపంచ ప్రజల విముక్తి కోసం త్యాగాలు చేస్తారు, కష్టాలను-కండగండ్లను ఎదుర్కొంటారు. యుద్ధరంగంలో పోరాడుతూ తమ నెత్తురు ధారపోస్తారు, అలలు అలలుగా పురోగమిస్తారు. ఉరికంబం ముందు హుందాగా నిలబడతారు, లొంగిపోవడం కన్నా పోరాడి మరణించేందుకే ప్రాధాన్యతనిస్తారు. ఇందుకోసం నిరంతరాయంగా "విప్లవాన్ని విజయవంతంగా నడపడానికి, ఒక రాజకీయ పార్టీ, తన రాజకీయ పంథా నిర్దిష్టత్వం మీదా, తన నిర్మాణం పటిష్టత మీదా తప్పనిసరిగా ఆధారపడాలి." (మావో, వైరుధ్యాలు). భీకర శత్రుదాడుల మధ్యనే (విప్లవ ప్రతీఘాతుక కాలంలో) బోల్షివిక్ విప్లవకారులు శత్రు గూఢచారులను (శత్రు ఏజెంట్లను), కోవర్టులను తొలగిస్తూ పార్టీని పరిరక్షించి, సిద్ధాంత, రాజకీయ, సైనిక, నిర్మాణ, సాంస్కృతికపరంగా సంఘటితపరిచారు. ఈ వారసత్వాన్ని చైనా కమ్యూనిస్టు విప్లవకారులు ఎత్తిపట్టారు. అదే విధంగా నేటి సంక్లిష్ట, కష్టభరిత పరిస్థితులకు దీటుగా మన పార్టీని తీర్చిదిద్దుతూ, బోల్షివీకరిస్తూ భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేద్దాం.

విప్లవాభినందనలతో

**కేంద్రకమిటీ**

30-3-2019

**సీపీఐ (మావోయిస్టు)**

***

"కొందరు నిస్సందేహంగా విప్లవ కాలంలో మనలో చేరారు. అది వాళ్లు సోషల్ డెమోక్రటిక్ నినాదాలు, ఎత్తుగడలు సరైనవన్న మార్క్సిస్టు కొలబద్దను అర్థం చేసుకోవడం వల్ల కాదు. కేవలం అవి కొట్టొచ్చేట్టు కనిపించడం వల్ల. ఇప్పుడు ఆ వెల్లువ ఆటులోకి పోయినప్పుడు నిజమైన మార్క్సిస్టులే మిగులుతారు. ఈ విషయం మనలను భయపెట్టదు, సంతోషం కలిగిస్తుంది".

- లెనిన్



2017 అక్టోబరులో జరిగిన బిహార్ రీజినల్ యూనిఫైడ్ కమాండ్ సమావేశంలోనూ, బీజేఎస్ఏసి 3వ ప్లీనంలోనూ ఈ (కాంట్రాక్టర్‌తో, కుటుంబంతో సంబంధాలు) సమస్య చర్చకు వచ్చినప్పుడు, 'నేను పిలిపిస్తేనే వారిద్దరూ వచ్చారు, వారికి బంగారం యివ్వలేదు, 25 లక్షలు కాదు 20 లక్షల రూపాయలు ఇచ్చాన'ని చెప్పాడు. ఎందుకు యిచ్చాడు, దానికి కారణం ఏమిటి అనేదాన్ని గురించి ఇక్కడ కాదు తన కమిటీ(ఈఆర్‌బీ)లోనే మాట్లాడుతానని చెప్పాడు. 2018 ఈఆర్‌బీ 9వ సమావేశంలో మాధవి వైద్యం, కమ్యూనికేషన్ సెట్స్ కొని తెప్పించడం కోసం కాంట్రాక్టర్‌కు డబ్బులు యిచ్చానని చెప్పాడు. యిలా నిజాయితీ లేని జవాబులతో పార్టీ కేడర్లలో అపోహలు పెరిగాయి. నిజాయితీగా, సరిగా స్వయంవిమర్శ చేసుకోకపోవడమే కాక పెత్తందారీ పద్ధతుల్లో అహంభావపూరితంగా వ్యవహరించడం, పార్టీ నాయకత్వంతో, కార్యకర్తలతో అబద్ధాలు చెప్పడం వల్ల సుధాకర్-మాధవిలపై అవిశ్వాసం ఏర్పడింది. దీనితో గతం నుండి ఉన్న సమస్యలు మరింత సమస్యాత్మకంగా, జటిలంగా మారాయి.

నిజానికి సుధాకర్-మాధవిలు దేశవ్యాప్తంగా శత్రుదాడి తీవ్రమైన పరిస్థితుల్లో దెబ్బతిన్న ఉద్యమాన్ని పునర్నిర్మించాల్సిన కర్తవ్యాన్ని ఒక సవాలుగా స్వీకరించలేకపోయారు. వారు ఆ ప్రాంతాన్ని స్వంతం చేసుకోలేకపోయారు. అక్కడి భాష, ఆహారపుటలవాట్లు, ఆచార వ్యవహారాలు, సంస్కృతితో మమేకం కాలేకపోయారు. అక్కడి చరిత్ర, నిర్దిష్ట పరిస్థితుల అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయడం, మిడిమిడి జ్ఞానంతో 'నేను అనుకుందే సరైంది' అనే ఒంటెత్తుపోకడ వల్ల వారిలో ముఖ్యంగా సుధాకర్‌లో స్వీయాత్మక ధోరణి మరింత పెరిగింది. శత్రుదాడికి భీతిల్లి గుండెజారిపోవడం, కమ్యూనిస్టులకు ప్రజలే ఉక్కుకోట అనే అవగాహన బలహీనపడడం, త్యాగనిరతి కోల్పోతుండడంతో అభద్రతా భావం పెరిగింది. ఉద్యమ పునర్నిర్మాణానికి తన యావత్ శక్తినీ వెలికితీసి, అక్కడి నాయకత్వం-కేడర్లలో, ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొని గొప్ప నాయకుడిగా ఎదగాలనే చైతన్యం ఆయనలో క్రమక్రమంగా బలహీనపడింది. ఉద్యమంలోని బలమైన అంశాలపై, ప్రజలపై, పార్టీపై ఆధారపడి విప్లవ సిద్ధాంతానికి భౌతిక రూపం ఇచ్చి నూతన అంశాలు సృష్టిస్తూ ఉద్యమంలో బ్రేక్‌త్రూ తీసుకురావాలనే దృఢనిశ్చయం, నిజాయితీ, త్యాగనిరతి కొరవడడంతో పార్టీపై, పార్టీ నాయకత్వంపై, ప్రజలపై విశ్వాసాన్ని కోల్పోయాడు. అవకాశవాద పద్ధతులకు సైతం దిగజారాడు. ఇటీవల బిహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియాలో విజయవంతంగా జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి ప్లీనాలన్నింటిలో సెట్‌బ్యాక్‌ను అధిగమించి ఉద్యమాన్ని పురోగమింపజేయడంపై రూపొందించుకున్న కార్యక్రమాన్ని దృఢసంకల్పంతో అమలు చేయడానికి సిద్ధపడకుండా ద్రోహానికి పాల్పడ్డాడు.

వీరు యేడాది ముందు నుంచే ఊగిసలాడుతూ చివరకు రాజకీయంగా పతనమై పోలీసులకు లొంగిపోయారు. ఈ ద్రోహులు పార్టీకి సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్నంతా శత్రువుకు అందచేసి పార్టీకి, విప్లవోద్యమానికి ఎనలేని నష్టాన్ని కలిగించారు. ఈ ద్రోహులను

విప్లవోద్యమం, ప్రజలు ఎన్నటికీ క్షమించరు.

సుధాకర్-మాధవిలు తెలంగాణ పోలీసులకు లొంగిపోయిన సందర్భంగా వారితో గొంతు కలిపి పార్టీపై మీడియా ముందు పలు ఆరోపణలు చేసారు. అవి – "పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా ఆచరణ ఉంది, పార్టీ తీర్మానాలను అమలు చేయడం లేదు, పార్టీలో కులతత్వం పెరిగిపోయింది, డబ్బు వసూలు చేసి కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారు, ఇలాంటి పలు కారణాల వల్ల పార్టీ ప్రజలకు దూరమైంది, దండకారణ్యంలో కూడా రిక్రూట్‌మెంట్, ప్రజల సహకారం తగ్గి, అక్కడ పార్టీ ప్రభావం తగ్గిపోతున్నది, పార్టీలో మహిళలను అణచివేస్తుండడం వల్ల అనేక మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, పార్టీలో తప్పులపై ప్రశ్నించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది, తామెప్పుడూ పార్టీ నిధులను స్వార్థానికి వాడుకోలేదు, లెక్కలన్నీ పార్టీకి అప్పజెప్పాము, అందువల్లనే పార్టీలో ఇమడలేక లొంగిపోతున్నాం, తమ అనారోగ్యం కూడా ఇందుకు కారణమైంది".

కానీ పార్టీపై వారు మోపిన నిందలు వాస్తవానికి వారే పెద్ద మొత్తంలో పార్టీ నిధులను కాజేసారనే నిజాన్ని కప్పిపుచ్చలేవు. పార్టీలో వర్గ సమాజం కలిగించే ప్యూడల్-సామ్రాజ్యవాద భావజాలం, సంస్కృతి, విలువల ప్రభావం వల్ల, విప్లవ ప్రతీఘాతుక ప్రభుత్వ సాయుధ బలగాలు నిరంతరాయంగా అత్యంత క్రూరాతిక్రూరంగా కొనసాగిస్తున్న హత్యలు-అత్యాచారాలు, దుర్మార్గాలు కలిగించే తీవ్రమైన మానసిక ఒత్తిడుల వల్ల, పార్టీలోని పొరపాట్లు, లోటుపాట్ల వల్ల చాలా కొద్ది మంది మహిళా కామ్రేడ్స్ ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలపై సంబంధిత పార్టీ కమిటీలు సమీక్షించి వీటిని వీలైనంత ఎక్కువగా అధిగమించడం కోసం పార్టీవ్యాప్తంగా రాజకీయ విద్యా క్యాంపెయిన్‌ను నిర్వహించడంతో పాటు మార్గదర్శకాలను రూపొందించుకున్న విషయాన్ని మాత్రం వారు దాచిపెట్టారు. దేశంలోని కొన్ని ప్రాంతాలలో వివిధ స్థాయి నాయకత్వ కేడర్లు సాపేక్షికంగా తక్కువ సంఖ్యలోనే అయినప్పటికీ ఆర్థికపర అవినీతికి పాల్పడ్డారు. అలాగే కొన్ని చోట్ల కొద్ది మంది మహిళా కామ్రేడ్స్‌పై కొందరు అరాచకులు-దిగజారిన వారు దౌర్జన్యాలు/ అత్యాచారాలు చేసారు. మన పార్టీలో జరిగిన ఇలాంటి దౌర్జన్యాలు/అత్యాచారాలు చాలా అరుదైనవేననేది వాస్తవం. ఈ రెండు రకాల తప్పుల వల్ల పార్టీకీ, విప్లవోద్యమానికీ వివిధ రూపాల్లో నష్టం కలిగింది. వీటిపై సంబంధిత ప్రాంతాల్లోని పార్టీ కమిటీలే గాకుండా పై నుండి నాయకత్వం కూడా సమీక్ష చేసి, వీటిని అధిగమించడానికి విమర్శ-స్వయం విమర్శ, శిక్షలు విధించడం, ఎడ్యుకేషన్‌తో పాటు గైడ్‌లైన్స్‌ను కూడా రూపొందించుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే బీజేలో జరిగిన తప్పులు, కొనసాగుతున్న బలహీనతల గురించి అక్కడి ప్లీనాలలో నిర్దిష్టంగానే చర్చించారు/సమీక్షించారు. ఈ ప్లీనాలలో పాల్గొన్న వీరు వీటిలో ముందుకు వచ్చిన విషయాలకు అవకాశవాదంతో తప్పుడు వ్యాఖ్యానాలు చేసి దోపిడీ వర్గాలతో గొంతు కలిపారు. ఇది సుధాకర్-మాధవీల నైతిక పతనానికి నిదర్శనం తప్ప మరేమీ కాదు.



స్వీయాత్మకతకు, ఉదారవాదానికీ గురైంది. దీని నుంచి వీరిరువురినీ నెగెటివ్ టీచర్లుగా తీసుకొని పై నుంచి కింది వరకూ పార్టీ నాయకత్వం గుణపాఠం తీసుకోవాలి.

కమ్యూనిస్టు పార్టీ కార్మికవర్గ అగ్రగామి దళం గనుక, పార్టీలో అంతర్గతంగా ఎటువంటి వైరుధ్యాలు, పోరాటం ఉండకూడదనీ, పార్టీ సంపూర్ణంగా శుద్ధమైనదిగా ఉండాలనీ కొంత మంది భావిస్తారు. ఇది అనుభవరాహిత్యంతో కూడిన, భావవాద దృక్పథంతో కూడిన భావన, భౌతికవాద గతితర్కానికి భిన్నమైంది. "వస్తువులలోని వైరుధ్యాల సూత్రమే, అంటే విరుద్ధాంశాల ఐక్యతా సూత్రమే భౌతిక గతితర్కానికి మూలసూత్రం." (మావో, వైరుధ్యాలు). కార్మికవర్గ పార్టీలో శుద్ధత అనేది ప్రధానమైనదీ, సాపేక్షికమైంది, అశుద్ధత అప్రధానమైనదీ, పరమమైనది. ఒక వైరుధ్యంలో రెండు అంశాల మధ్య ఐక్యత ఉంటుంది. అదే సమయంలో అవి పరస్పరం ఘర్షించుకుంటాయి. ఇదే చలనానికీ, వస్తువుల మార్పుకూ చోదకశక్తిగా ఉంటుంది. ఇది సకల అంశాల అభివృద్ధికి సంబంధించిన మౌలిక సూత్రం. ఇది పార్టీ అభివృద్ధికి సంబంధించిన మౌలిక సూత్రం కూడా. మన పార్టీ ఉనికి శూన్యంలో లేదు. ఇందుకు భిన్నంగా జటిల వర్గ పోరాట వాతావరణంలో దాని ఉనికిని కొనసాగిస్తున్నది. విప్లవ క్రమంలో సరైన రాజకీయ, సైద్ధాంతిక పంథా కలిగిన ఒక విప్లవ పార్టీలో నిజమైన విప్లవ శక్తులు ఆధిపత్యంలో ఉన్నప్పటికీ, అనివార్యంగా ఆ నిజమైన శక్తులు, బూటకపు శక్తులు కలగలిసి ఉంటాయి. అలాగే పార్టీలోకి కొంత మంది రహస్య ఏజెంట్లు, రెనగేడ్లు, వర్గ శత్రువులు, ఇతర అవాంఛనీయమైన శక్తులు నెమ్మది నెమ్మదిగా చొచ్చుకు వచ్చే అవకాశం ఉంటుంది. కొంత మంది విప్లవ పార్టీ నాయకులు కూడా సైద్ధాంతికంగా తమను తాము మలుచుకోవడంపై శ్రద్ధ పెట్టకపోవడం వల్ల, కార్మికవర్గ పని విధానాన్ని అలవర్చుకోకపోవడం వల్ల దిగజారిపోతారు. విప్లవ పార్టీ తన మహత్తర లక్ష్యానికి తగినట్లు సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక తర్ఫీదు పట్ల తగినంత శ్రద్ధ పెట్టనప్పుడు పార్టీలో అన్యవర్గ ధోరణులు ప్రబలుతాయి. తత్ఫలితంగా దిగజారుళ్లు పెరుగుతాయి. ఇదే పార్టీలో సైద్ధాంతిక కృషి కొనసాగించడంలో, సమిష్టికి-వ్యక్తికీ, నాయకత్వానికి-సభ్యులకూ మధ్య గల గతితార్కిక సంబంధం. ఈ సైద్ధాంతిక విషయానికి గల ప్రాధాన్యతని మన యావత్తు పార్టీ – నాయకత్వం, సభ్యులు లోతుగా గ్రహించాలి. అందుకు అనుగుణంగా పార్టీనీ, తమను తాము బోల్షీకరించడం ద్వారా దిగజారుళ్లను/ లొంగుబాట్లను గణనీయంగా తగ్గించగలుగుతాం.

అయితే పోరాటం ఎంత జటిలమైనా, ముందు ప్రయాణం ఎంత కఠినంగా ఉన్నా, కార్మికవర్గం, దాని అగ్రగామిగా నిజమైన, విప్లవకరమైన కమ్యూనిస్టు పార్టీ తప్పకుండా మహత్తర విప్లవ కర్తవ్యాన్ని గుర్తెరిగి, తనను తాను కాకలుతీర్చుకొని బోల్షివీకరించుకుంటుంది. పార్టీలో ఎంఎల్ఎంపై అవగాహనను, కార్మికవర్గ సంస్కృతిని సంపద్వంతం చేస్తుంది. విప్లవోద్యమంలో ఆచరణలో ఎదురయ్యే పరీక్షలలో నిజమైన విప్లవకారులు, బూటకపు విప్లవకారులు లేదా

(ప్రతీ గుణమూ) ఏదో ఒక నిర్దిష్ట పరిమాణంలోనే (కొలతలోనే) వ్యక్తమవుతుంది. ఏ కొలతా లేకుండా ఏ గుణమూ (విషయమూ) ఉండబోదు. తప్పు ఒప్పుల మధ్య, సాధించిన కర్తవ్యాలకు, లోటుపాట్లకు మధ్య ఒక స్పష్టమైన వ్యత్యాసాన్ని చూసి ఈ రెండింటిలో ప్రాథమికమైనదేదో నిర్ధారించుకోగలగాలి. “పాజిటివ్, నెగెటివ్ ఉదాహరణలపై ఆధారపడి పదే పదే విద్య గరపడం ద్వారా మాత్రమే, పోలికలు, వ్యత్యాసాలను చూపడం ద్వారా మాత్రమే విప్లవ పార్టీలు, విప్లవ ప్రజలు తమకు తాము రాటుదేలుతారు, పరిపక్వత సాధించి, విజయాన్ని సునిశ్చితం చేయగలుగుతారు” అనేది పూర్తిగా రుజువైన సత్యం (మావో, చెడ్డ విషయాలు మంచి విషయాలుగా మారతాయి).

పై ఎంఎల్ఎం సూత్రాల వెలుగులో సుధాకర్-మాధవీల ఆచరణను పరిశీలించినప్పుడు వాళ్లలోని పాజిటివ్‌లు పార్టీలో అంచెలంచెలుగా వారు ఎదిగేందుకు ఎలా దోహదం చేసాయో, ఎంఎల్ఎం సిద్ధాంతంలో సంశ్లేషించబడిన సామాజిక నియమాలను, జ్ఞాన సిద్ధాంతాన్ని వారు తమ ఆచరణకు సరిగా అన్వయించుకోవడంలో వారిలోని నెగెటివ్‌లు క్లిష్ట పరిస్థితి ఎదురైనప్పుడు తీవ్రంగా ప్రభావితం చేసి వారి పతనాన్ని వేగవంతం చేశాయని స్పష్టమవుతుంది. పార్టీలో తమకు లభించిన ఉన్నత బాధ్యతలను స్వీయాత్మకంగా కేవలం పదవులుగానే వారు అర్థం చేసుకొని, అవి అందించే కర్తవ్యాలను, వాటిని నెరవేర్చేందుకు అధ్యయనం, ఆచరణ ఎలా ఉండాలో అర్థం చేసుకోలేకపోయారు. విషయాల పట్ల గతితార్కిక విశ్లేషణా పద్ధతిని అన్వయించుకోవడంలో అసమర్థులయ్యారు. బీజే ఉద్యమంలో ఉన్న బలమైన, పాజిటివ్ అంశాల నుండి నేర్చుకుంటూ, మెరుగైన ఫలితాలు సాధించడానికి క్లిష్టమైన, కష్టభరితమైన, రాజకీయ-నిర్మాణ కృషికి సిద్ధపడలేదు. తమ అనుభవమే సర్వస్వంగా భావించి, ఆత్మసంతృప్తితో అహంభావానికి గురయ్యారు. ఫలితంగా వాళ్లు తమ విజయాలకు, వైఫల్యాలకు విభజన రేఖలు గీయలేకపోయారు. వీటి స్వభావాన్ని అర్థం చేసుకోవడంలో గందరగోళానికి గురయ్యారు. ఇటువంటి వాళ్ల విషయంలో రాజకీయాలంటే ఏమిటి? అనే ప్రశ్నకు జవాబుగా మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ ఇలా అన్నారు - “ రాజకీయాలు అంటే వర్గాల మధ్య పోరాటం. ఎవరు ఈ కీలకమైన లింకును విస్మరిస్తే, వారు గుడ్డిగా, అర్ధ-పరిపక్వతతో, మట్టిబుర్ర విప్లవకారులుగా తయారవుతారు, సోషలిస్టు దృక్పథం నుంచి విడివడతారు” (పెకింగ్ రివ్యూ, నెంబర్ 1, జనవరి 2, 1976).

సుధాకర్-మాధవిల జంటకు, ప్రత్యేకించి సుధాకర్‌కు ఉన్నత బాధ్యతలు అప్పగిస్తున్న క్రమంలో వాటిని వారు ఎంత వరకూ నిర్వహించగలుగుతారనే విషయాన్ని కేంద్రకమిటీ సరిగా అంచనా వేయలేకపోయింది. సుధాకర్‌లో దృఢత్వం లోపించడం, ఊగిసలాట, వర్గ సంబంధాల కంటే రక్త సంబంధాలను మిన్నగా భావించడం, క్రమశిక్షణారాహిత్యం మొదలైన అంశాలను పసిగట్టడంలో, అవి ఎటు దారితీసే అవకాశం ఉందో గ్రహించడంలో కేంద్రకమిటీ



## సుధాకర్-మాధవీల పతనానికి మూలాలు ఎక్కడ ఉన్నాయి?

పరిస్థితులను తెలుసుకోవడం, కార్మికవర్గ సిద్ధాంతం మీద పట్టు సాధించడం అనేవి రెండు మన పార్టీ - సీపీఐ (మావోయిస్టు) కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీల ప్రాథమిక కర్తవ్యాలు. పరిస్థితులు తెలుసుకోవడం అంటే ప్రపంచ-వివిధ దేశాల, మన దేశ, రాష్ట్రాల, ప్రాంతాల నిర్దిష్ట పరిస్థితులను కూలకంషంగా, క్రమబద్ధంగా పరిశోధించి తెలుసుకోవడం. ఒక్క మాటలో ప్రపంచాన్ని తెలుసుకోవడం. సిద్ధాంతం మీద పట్టు సంపాదించడం అంటే ప్రపంచాన్ని మార్చే లక్ష్యంతో మన చుట్టూ ఉన్న పరిస్థితులను మార్చేందుకు సిద్ధాంతాన్ని అన్వయించడం. నిర్దిష్ట పరిస్థితుల అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయడం, చరిత్ర అధ్యయనాన్ని అంటే ఆర్థిక, రాజకీయ, సైనిక, సాంస్కృతిక చరిత్రల అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయడం. ఎంఎల్ఎం అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయడం వలన వ్యూహాత్మకంగా దృఢంగానూ, ఎత్తుగడలలో వెసులుబాటుతోనూ ఉంటూ పని చేయలేరు, జీవితాంతం కమ్యూనిస్టులుగా మనగల్గి, విప్లవాన్ని అంతిమ విజయం వరకు కొనసాగించలేరు. ఎందుకంటే తాము అలవాటుపడిన అధిభౌతికవాద ఆలోచనా పద్ధతిని ఒదిలించుకోవడం వారికి చాలా కష్టమవుతుంది. సుధాకర్-మాధవిలు ఇటువంటి తప్పుడు కార్యవిధానానికి గురియై విప్లవ కమ్యూనిస్టులుగా మనగలగలేకపోవడమే కాకుండా విప్లవ ద్రోహులుగా మారిపోయారు.

పార్టీ కార్యకర్తలు, పార్టీ కమిటీ సభ్యులు నిర్దిష్టంగా తాము ఏ ప్రాంతంలో పనిచేస్తే ఆ ప్రాంత వాస్తవ పరిస్థితిని ముందుగా తెలుసుకోవాలి. అప్పుడు మాత్రమే వారు సక్రమంగా పని చేయగలుగుతారు. పరిశోధనకు, అధ్యయనానికి అవసరమైన ప్రణాళికను పార్టీ అంతటా రూపొందించుకోవడం అనేది పార్టీ పని విధానంలో మార్పు తీసుకొని రావడానికి మౌలికమైన లంకెగా ఉపయోగపడుతుంది.

ఐక్య పార్టీ సీపీఐ (మావోయిస్టు) ఏర్పడి గతం కంటే సాపేక్షికంగా బలోపేతమయినప్పటికీ ఇంకా భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో, అన్ని ప్రాంతాలలో, అన్ని సామాజిక పీడిత వర్గాల, సెక్షన్లలో పార్టీ సంఘటితం కాలేదు. పార్టీ లక్ష్యసాధనకు బలమైన పార్టీ, బలమైన ప్రజాసైన్యం, బలమైన ఐక్యసంఘటన ఇంకా అభివృద్ధి కావాల్సే ఉంది. మొట్టమొదటి నుంచి పార్టీని నిర్మూలించడానికి భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి మూడు ప్రధాన లక్ష్యాలుగా ఉన్న ప్రజా శత్రువులైన సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం, భూస్వామ్య వర్గం విప్లవ ప్రతీఘాతుక నిర్మూలనా దాడులు ఎడతెరిపి లేకుండా కొనసాగిస్తున్నాయి. శత్రు దాడుల్లో చాలా మంది కామ్రేడ్స్ అమరులు కావడం, అరెస్టులు కావడం, శత్రువుకు లొంగిపోవడం, కొంత మంది కామ్రేడ్స్ అనారోగ్యంతో మరణించడం వల్ల సీసీ నుంచి కింది వరకూ పార్టీ కమిటీలు నిరంతరం అనేక మార్పులకు గురి అవుతున్నాయి. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ సాపేక్షికంగా బలం తగ్గి ఉన్న పరిస్థితుల్లో పార్టీలో పదే పదే ముందుకు వచ్చే ప్రమాదం

బలహీన నాయకత్వాన్ని అందించడం. మన స్వీయాత్మక బలం భౌతిక అవసరాలకు తగినంతగా లేదు. దాంతో విప్లవ పురోగమనానికి అనుకూలమైన అవకాశాలను పోగొట్టుకుంటున్నాం. సాపేక్షికంగా కార్మికవర్గ రాజకీయ పార్టీగా మనం సంఘటితం కాకపోవడంతో అపరిపక్వత, గుణం తగ్గిపోవడం, క్రమశిక్షణా రాహిత్యం, అన్యవర్గ ధోరణులు, విషయాల పట్ల ఆలస్యంగా ప్రతిస్పందించే ధోరణి, నిర్మాణ పనిలో కచ్చితత్వం లోపిస్తున్నాయి. దీని వల్ల పార్టీ విధానాలను, ప్రజాయుద్ధాన్ని అన్ని రకాల రాజకీయ ఉద్యమాల ద్వారా అత్యధిక ప్రజలతో సన్నిహిత సంబంధాలలోకి వెళ్లి, ప్రజాసంఘాలను, పార్టీని పెంపొందించడంలో అనేక కష్టాలను ఎదుర్కొంటున్నది. నిర్మాణ పని రాజకీయపరమైనది. రష్యా బోల్షివిక్కుల అతి గొప్ప లక్షణం నిర్మాణపర పనే. బోల్షివీకరణ కావాలంటే, చిన్న పార్టీ నుంచి బలమైన ప్రజా పార్టీగా మారాలంటే, పార్టీ పంథాను ప్రజల్లోకి తీసుకుపోయే, వివిధ దొంతర్ల పార్టీ నిర్మాణాల మౌలిక పని ద్వారా ప్రజా కార్యాచరణను సంఘటితం చేసే చురుకైన సభ్యులతో కూడిన చక్కని నిర్మాణం ఉండాలి. పార్టీని విప్లవీకరించటానికి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేయటానికి కేంద్ర, రాష్ట్ర కమిటీలు తమ నాయకత్వ పాత్రను ఏ విధంగా పోషించాలో మహోపాధ్యాయులైన స్టాలిన్, డిమిట్రోవ్ ఇలా చెప్పారు. "పార్టీని విప్లవీకరించటానికి (బోల్షివైజ్ చేయటానికి) కామ్రేడ్ స్టాలిన్ పేర్కొన్న 12 షరతులలో తొమ్మిదవదైన, నాయకత్వ కేంద్రం (న్యూక్లియస్) ఏర్పాటుకు సంబంధించిన షరతును మనం అనుసరించాలి. ఈ నాయకత్వ గ్రూపుకు నాలుగు అంశాలతో కూడిన పద్ధతిని కేడర్ల విధానానికి సంబంధించిన తన చర్చలో కామ్రేడ్ డిమిట్రోవ్ పేర్కొన్నాడు. అవి – 1. ఆశయానికి పూర్తిగా నిబద్ధమై ఉండటం, 2. ప్రజా బాహుళ్యంతో సంబంధం కలిగి ఉండటం, 3. పరిస్థితులను అన్ని కోణాల నుండి తనకు తానుగా అవగాహన చేసుకోగల నేర్పు, 4. క్రమశిక్షణకు కట్టుబడి ఉండటం. యుద్ధం, ఉత్పత్తి, విద్య (దిద్దుబాటుతో కలిపి) – ఈ కేంద్ర కర్తవ్యాలను నిర్వర్తించటంలోను, లేక పనిని తనిఖీ చేయటంలోను, కేడర్ల చరిత్రను పరిశీలించడంలోను, ఇతర కార్యకలాపాలలోను సార్వత్రిక పిలుపును నిర్దిష్ట మార్గదర్శకత్వంతో జోడించడంతో పాటు నాయకత్వ గ్రూపును ప్రజా బాహుళ్యంతో జోడించే పద్ధతిని అవలంబించటం చాలా అవసరం." (నాయకత్వ పద్ధతులకు సంబంధించి కొన్ని సమస్యలు, జూన్, 1943, మావో రచనలు, 3వ సంపుటి, 145–146 పేజీలు).

వర్గ సమాజంలో ప్రతి ఒక్కరూ ఒక ప్రత్యేక వర్గంలోని సభ్యులుగానే జీవిస్తారు. ప్రతి ఆలోచనా ధోరణి మీద, ఏ మినహాయింపు లేకుండా, ఒక వర్గం తాలూకు ఖచ్చితమైన ముద్ర ఉంటుంది. కమ్యూనిస్టులు తమ భావాలను వాస్తవమైన బాహిర్ ప్రపంచం తాలూకు నియమాలతో సరిపోయేటట్లుగా అనుసంధానించాలి. అవి అలా సరిపోకపోతే అతడు/ఆమె తన ఆచరణలో విఫలులవుతారు. విఫలులైన తర్వాత, అతడు/ఆమె గుణపాఠాలు తీసుకొని వాస్తవమైన బయటి ప్రపంచం తాలూకు నియమాలతో సరిపోయేటట్లు తమ భావాలను



సరిదిద్దుకుంటారు. ఆ విధంగా వైఫల్యాన్ని విజయంగా మార్చుకోగల్గుతారు. వైఫల్యం విజయానికి తల్లి వంటిది అని మార్క్సిస్టు మహోపాధ్యాయులు పదే పదే బోధించారు.

గతితార్కిక భౌతికవాద జ్ఞాన సిద్ధాంతం మానవ విజ్ఞానం, ఆచరణ నుండి ఏ విధంగానూ విడదీయరానిది. సిద్ధాంతానికి ఆచరణే పునాది. అది తిరిగి ఆచరణకు ఉపయోగపడుతుంది. మార్క్సిస్టు గతితార్కిక భౌతికవాద తత్వశాస్త్రానికి కొట్టొచ్చినట్టు కనబడే రెండు విశిష్ట లక్షణాలున్నాయి. ఒకటి, దాని వర్గ స్వభావం, రెండవది, దాని ఆచరణాత్మకత. దీనిని తిరస్కరించే అసమర్థుల విషయంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు మావో ఇలా చెప్పారు –

"కేవలం సమస్యలను తడమటంతో స్వీయాత్మకం గాను, ఏకపక్షం గాను పై పై తడిమేవారు గాను ఉండేవారు మాత్రమే రంగంలో కాలుపెట్టినదే తడవుగా పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండానే విషయాలను ఆ సాంతంగా (వాటి చరిత్ర మొత్తంగా, వాటి ప్రస్తుత స్థితి) చూడకుండానే విషయాల సారంశంలోకి (వాటి స్వభావం, ఒక దానికి మరొక దానికి మధ్య గల పరస్పర అంతస్సంబంధం) వెళ్లకుండానే సంకుచితంగా అజ్ఞానంతో ఆదేశాలను జారీ చేస్తారు. అటువంటి వారు తప్పనిసరిగా ఎదురుదెబ్బలు తింటారు" (ఆచరణ).

అందుకే వారికి ఒకే మొత్తంగా భౌతిక క్రమాన్ని గురించిన సమగ్రమైన దృక్పథం ఉండదు. స్పష్టమైన మార్గం ఉండదు. దీర్ఘకాల దృక్పథం ఉండదు. అడపాదడపా లభించే విజయాలతో సత్యం తాలూకు చిరుమెరుపులతో తృప్తిపడి అనేక విషయాలను ఉపేక్షిస్తారు. ఇటువంటివారు విప్లవాన్ని నడిపితే దాన్ని గుడ్డిగా ఎటుపడితే అటు తీసుకెళతారు. సరైన నాయకత్వం ఇవ్వడమంటే – నాయకత్వం సాధారణంగా తప్పులు చేయకుండా సత్యాన్ని గ్రహించటం సాధ్యం కాదు. అయితే మంచి నాయకత్వం స్వయంవిమర్శ చేసుకోవడంలో నిజాయితీగా ఉండాలి, తమ బలహీనాంశాలను, లోపాలను అధిగమించేందుకు గాను నిరంతరం కేడర్ల, ప్రజల విమర్శలను వినాలి. ఈ ఆవశ్యకతలకు అనుగుణంగా మనగలిగే నాయకత్వం ఎల్లప్పుడూ తమపై పార్టీ కేడర్ల, ప్రజల పర్యవేక్షణను కోరుకుంటారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కొంత యోగ్యత కలిగి ఉన్నప్పుడు, వారు పార్టీ నిర్మాణం, ప్రజల సహకారంతో తాము చేసిన తప్పులను ఎప్పటికప్పుడు సరి చేసుకునేందుకు వెనుకాడరు.

విప్లవానికీ, ప్రతీఘాతుక విప్లవానికీ మధ్యన; సాధించిన విజయాలకూ, లోటుపాట్లకూ మధ్యన – ఈ రెండు విభజన రేఖలను గీయటం మనం మర్చిపోకూడదు. అలా చేయకుంటే సమస్య స్వభావాన్ని గురించి మనం గందరగోళపడతాం. శ్రద్ధగా అధ్యయనం చేయడం, విశ్లేషణ చేయడం అన్నవి ఈ విభజన రేఖలను చక్కగా గీయటానికి తప్పనిసరిగా అవసరమవుతాయి. ప్రతీ వ్యక్తి పట్లా, ప్రతి విషయం పట్లా మన వైఖరి విశ్లేషణ, అధ్యయనాలతో కూడినదిగా ఉండాలి. ఒక పరిస్థితికి లేక ఒక సమస్యకు చెందిన పరిమాణాత్మక కోణాన్ని కూడా మనం గమనించి, ఒక ప్రాథమికమైన పరిమాణాత్మక విశ్లేషణ చేయాలి. ప్రతీ విషయమూ

కంపెనీలచే నిర్దేశిత విధానాల వల్ల దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు సంక్షోభంలో కూరుకుపోయిన ఫలితంగా భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలో అవకాశాలు లేకపోవడం వల్ల రైతాంగం జీవనోపాధిని కోల్పోయి గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పెద్దెత్తున వలస పోతున్నారు, నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరుకుంది, ఉపాధి కోసం నైపుణ్యం కలిగిన–నైపుణ్యం లేని కార్మికులు, ఉన్నత విద్య ఆర్జించిన యువత విదేశాలకు తరలిపోతున్నారు.

సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి ద్వారా జరిగే పారిశ్రామికీకరణ ప్రజావ్యతిరేకమైనది, దేశద్రోహకరమైనది. ఈ పరిశ్రమలలో ప్రజల జీవనావసర వస్తువులు కాకుండా అత్యధిక లాభాలు అందించే విలాస వస్తువులనే ఉత్పత్తి చేస్తారు. ఈ విదేశీ పెట్టుబడికి సామాజిక దృష్టికోణం ఉండదు. సంపన్నులు, కొంత మంది ఎగువ మధ్యతరగతి వర్గాలవారు మాత్రమే దీని వల్ల ప్రయోజనం పొందుతారు. అది విశాల ప్రజారాశులను మరింత పేదరికంలోకి నెడుతుంది. ధనికులకు, పేదలకు అంతరం తీవ్రంగా పెరుగుతుంది. ఫలితంగా దేశీయ మార్కెట్టు, పారిశ్రామిక వృద్ధి కుంటుపడుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారిపోతుంది.

నిజానికి దేశంలోకి వచ్చే ఎఫ్‌డీఐలో 70 శాతం ఉనికిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల, వ్యాపారాల వాటాలను కొనుగోలు చేయడం కోసం వినియోగిస్తారు. చిన్న మొత్తాన్ని మాత్రమే నూతన సంస్థల స్థాపనకు వెచ్చిస్తారు. మరో మాటలో చెప్పాలంటే, అటువంటి పెట్టుబడి ఉపాధిని సృష్టించదు. వాస్తవానికి ఆధునిక యంత్రాంగంతో పాటే అది దేశంలోకి ప్రవేశిస్తుంది. అది దేశంలోకి ద్రవోల్బణ రేట్లతో దిగుమతి కావడమే కాకుండా, అది పెద్దెత్తున ఉద్యోగాలను నష్టపరుస్తుంది. నిరుద్యోగం ఇంకా తీవ్రతరం అవుతుంది. భారతదేశంలో ఎఫ్‌డీఐ అన్ని రంగాల్లోకీ కోరలు చాస్తున్నది. గత మోదీ ప్రభుత్వం బీమా, బ్యాంకింగ్, గనులు, రక్షణ ఉత్పత్తి, మీడియా, చివరకు చిన్న తరహా రంగం, వ్యవసాయం, చేతి వృత్తులు, రీటైల్ వంటి ప్రధానమైన రంగాలలో ఎఫ్‌డీఐని అనుమతించింది. 100 శాతం ఎఫ్‌డీఐ దాని లక్ష్యంగా ఉన్నది. ఒక పక్క దేశభక్తి గురించి వాగాడంబరాన్ని ప్రదర్శిస్తూనే దేశ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విదేశీ కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ ప్రజా వ్యతిరేక, దేశద్రోహకరమైన విధానాలను అది అమలుపరుస్తుందనేది జగమెరిగిన సత్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకే, కేంద్రంలో బలహీనమైన సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరిచే వైపు కన్నా, బలమైన ఫాసిస్టు ప్రభుత్వాన్ని ఏర్పరిచే వైపే మొగ్గు చూపుతూ సామ్రాజ్యవాద ఎంఎన్‌సీలు, భారత దళారీ నిరంకుశ బూర్జువాలు, భూస్వాములు, మీడియా ఘరానాలు లోక్‌సభ ఎన్నికల్లో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు పార్టీ అయిన బీజేపీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చారు. మోదీ నాయకత్వంలోని బీజేపీ విజయం దేశంలో పెచ్చరిల్లనున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి–పార్లమెంటరీ ఫాసిజానికి సూచిక.



*సీసీ సర్క్యులర్ : 4/2019* *(పార్టీ సభ్యుల వరకు)*

## ఎన్నికల తదనంతర పరిస్థితి–మన కర్తవ్యాలు

*లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నాయకత్వంలోని బీజేపీ విజయం దేశంలో పెచ్చరిల్లనున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి–పార్లమెంటరీ ఫాసిజానికి సూచిక! తీవ్రతరం అవుతున్న సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాల దోపిడీ, పీడన, అణచివేతలను సమరశీలంగా ప్రతిఘటించడానికి పార్టీనీ, పీఎల్‌జీఏనూ, విప్లవ ప్రజా నిర్మాణాలనూ, ప్రజలనూ సన్నద్ధం చేద్దాం!*

'అతి పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ' అని పాలకవర్గాలు బాకాలూదుతున్న భారతదేశంలో 17వ లోక్‌సభకు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలకు ఎన్నికల నాటకం 2019 ఏప్రిల్, మే నెలల్లో ఏడు విడతలుగా పూర్తయ్యింది. ఇందుకోసం 80 లక్షల సిబ్బందిని, పదుల లక్షల సంఖ్యలో ప్రభుత్వ కిరాయి సాయుధ బలగాలను మోహరించారు. ప్రభుత్వం, వివిధ రాజకీయ పార్టీలు కలిసి ఒక లక్ష కోట్ల రూపాయలకు పైబడి ప్రజాధనాన్ని ఖర్చు చేసాయి. బీజేపీ తిరిగి అధికారంలోకి రావడానికి ఎన్నికల కమీషన్‌తో పాటు ప్రభుత్వ యంత్రాంగాన్నంతా తన చిత్తానుసారం వినియోగించింది. "స్వేచ్ఛగా, పారదర్శకంగా, స్వతంత్రంగా" ఎన్నికలను నిర్వహించేందుకే ఇలా చేయాల్సి వచ్చిందని ఎన్నికల కమీషన్ దీనిని సమర్థించుకుంది. నిజానికి ఈ బూటకపు పార్లమెంటరీ ఎన్నికల పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ప్రబలి ఉంది. ప్రత్యేకించి, మన పార్టీ సీపీఐ (మావోయిస్టు)తో పాటు, కశ్మీర్, ఈశాన్య ప్రాంతాల్లోని జాతి విముక్తి పోరాట, ప్రజాస్వామిక సంస్థలు బహిరంగంగానే ఎన్నికల బహిష్కరణకు పిలుపు నిచ్చాయి. ఎన్నికల సీజన్‌లో పాలక ముఠాల/పార్టీల మధ్య వైరుధ్యాలు/ఘర్షణలు మున్నెన్నటికంటే తీవ్రంగా పెచ్చరిల్లాయి. ఈ ప్రజా వ్యతిరేకతను, ఘర్షణలను నియంత్రించడం కోసమే సాయుధ బలగాలను వివిధ ప్రాంతాలలో, ప్రత్యేకించి ప్రజా పోరాట ప్రాంతాలలో పెద్దెత్తున మోహరించి దేశ ప్రజలపై ఒక పెద్ద యుద్ధ క్యాంపెయిన్ లాగానే ఈ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా కశ్మీర్‌లో 90 మంది జాతి విముక్తి పోరాటకారులను, ప్రజలను, మన విప్లవోద్యమ ప్రాంతాలలో 40 మంది విప్లవకారులను, ప్రజలను పొట్టన పెట్టుకున్నారు, వందలాది మందిని అరెస్టు చేసి జైళ్లలో పెట్టారు.

గత 5 యేళ్ల పాలనలో బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక, ప్రజావ్యతిరేక, దేశద్రోహపూరిత పాత్ర నిర్వహిస్తూ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అనుకూల

విధానాలను, దోపిడీ పాలకవర్గాల అనుకూల విధానాలను పెద్దెత్తున అమలు చేసింది. దేశానికి, కార్మిక, కర్షక, మధ్యతరగతి పీడిత ప్రజలకు, పీడిత సామాజిక సెక్షన్లకు (మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలకు), పీడిత జాతులకు (కశ్మీర్, ఈశాన్య జాతులకు) వ్యతిరేకంగా బీజేపీ చేయని నేరమంటూ లేదు. దీని ఫలితంగానే 2018 నవంబర్‌లో జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ఓటమిని చవి చూసింది. ఈ ఓటమి ప్రభావం పడకుండా 17వ లోక్‌సభ ఎన్నికలలో గెలుపు సాధించే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్–బీజేపీలు సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీల, దేశంలోని కార్పొరేట్ కంపెనీల, భూస్వాముల దన్నుతో ధనబలం, కండబలం, అధికార బలం మొదలైన సర్వశక్తులను కేంద్రీకరించి, హిందూ మత భావనలను, పాకిస్తాన్ వ్యతిరేక భావనలను రెచ్చగొట్టే అతి పెద్ద దూకుడు పథకాన్ని రూపొందించాయి. బూత్ మేనేజ్‌మెంటు వాటి ప్రధాన విధానమయ్యింది. ఇందులో భాగంగా ప్రజలలో భ్రమలు రేకెత్తించే సంక్షేమ పథకాలపై ప్రచార హోరును సృష్టించి, పలు బూటకపు వాగ్దానాలతో కూడిన బడ్జెట్‌ను రూపొందించి, పుల్వామా సంఘటనను చూపించి పాకిస్థాన్ వ్యతిరేకతను/ముస్లిం వ్యతిరేకతను, హిందూ మతోన్మాదాన్ని, జాతీయోన్మాదాన్ని, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడంలో అవి విజయం సాధించాయి. పుల్వామా దాడి వెనుక మోదీ–ఆర్ఎస్ఎస్ కుట్రను ఇది స్పష్టం చేస్తున్నది. దీంతో పాటు కుల, మతాభిమానాలను రెచ్చగొట్టడం–వాడుకోవడం, అధికార దుర్వినియోగానికి పాల్పడి సీబీఐ లాంటి కేంద్ర సంస్థలను వినియోగించుకొని ప్రతిపక్షాలను నియంత్రించగలగడం వలనా, చీలదీయడం, లొంగదీయడం వలనా, ప్రతిపక్ష పార్టీలు కూడా దీర్ఘకాలికంగా ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి ఉండడం వలనా, మోదీకి ప్రత్యామ్నాయాన్ని చూపడంలో ఘోరంగా విఫలమయ్యాయి. అందువల్లే ఈ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించగలిగింది. మోదీ నాయకత్వంలో బీజేపీ–ఎన్‌డీఏ కూటమి లోక్‌సభలో మొత్తం 543 సీట్లలో (ఒక సీటుకు ఎన్నిక జరగలేదు) అత్యధిక మెజారిటీతో బీజేపీ 303 సీట్లు, ఎన్‌డీఏ కూటమి 353 సీట్లును సాధించి తిరిగి అధికారాన్ని చేపట్టాయి.

ప్రతిపక్షాలు మోదీని గద్దె దింపుతామని ఎంతగా బీరాలు పలికినా అవి ఐక్యం కాలేకపోయాయి. మోదీ పాలన పట్ల పీడిత వర్గాలు, సెక్షన్లు, జాతులలో వచ్చిన తీవ్ర వ్యతిరేకతను వినియోగించుకునే సామర్థ్యాన్ని కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలన్నీ కోల్పోయాయి. అందువల్లే కాంగ్రెస్ పార్టీ భ్రమలు కల్పించే 'జన్‌హితైషీ' ఎన్నికల ప్రణాళిక, ప్రత్యేకించి 'కనీస ఆదాయ చట్టం' పేరుతో 'ఇప్పుడు జరుగుతుంది న్యాయం', 'పేద కుటుంబం–72,000 రూపాయలు' అంటూ సృష్టించిన ప్రచార హోరు ప్రజలను ఏమాత్రం ప్రభావితం చేయలేకపోయింది. దీంతో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష హోదాను కూడా పొందలేకపోయింది. యుపీలో బీఎస్‌పీ–ఎస్‌పీ–ఆర్ఎల్‌డీల మహా కూటమి, బీహార్, ఝార్ఖండ్,



సామ్రాజ్యవాదుల కోరికలను తీర్చడానికి, వారి ఆదేశాలకు కట్టుబడి వాటిని అమలు చేయడానికి ఎంతకైనా తెగిస్తున్నది. సామ్రాజ్యవాద ప్రాయోజిత ఆర్థిక సరళీకరణ విధానాలను దూకుడుగా అతివేగంగా అమలు చేస్తున్నది. ఈ ఆర్థిక సరళీకరణ విధానాలు దేశీయ పరిశ్రమలను, వ్యాణిజ్యాన్ని మింగివేస్తున్నాయి.

మొదటగా, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భారతదేశం వంటి వెనుకబడిన దేశంలోకి లాభాల వేటలో భాగంగా ప్రవేశిస్తుంది. అది ఆర్జించే లాభాలు న్యూయార్క్, లండన్, టోక్యో, బెర్లిన్ మొదలైన చోట్ల ఉన్న తన మాతృసంస్థకు తరలిపోతాయి. దేశానికి ఎటువంటి లాభమూ ఉండదు.

రెండోది, మన దేశంలో మదుపు పెట్టే సామ్రాజ్యవాద పెట్టుబడిపై వచ్చే లాభాల రేటు తమ మాతృదేశంలో పొందే దానికంటే మూడు, నాలుగు రేట్లు ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి కార్మికులను నిర్దాక్షిణ్యంగా దోపిడీ చేయడం, ముడి పదార్థాలను కారుచౌకగా కొల్లగొట్టడం, నామమాత్రము లేదా శూన్యంగా ఉండే పర్యావరణ ఆంక్షల వల్ల ఇక్కడ పెద్దెత్తున పర్యావరణం విధ్వంసం అవుతుంది. అదే సమయంలో వారికి ఊహించనంత అత్యధిక లాభాలు చేకూరుతాయి.

మూడోది, మౌలిక సౌకర్యాలు, శక్తి వనరులు మొదలైన రంగాలలో మదుపు పెట్టేందుకు దేశంలో దళారీ పాలకులు పెట్టుబడులు లేవంటారు కానీ ఇది ఒక పెద్ద అబద్ధం. సామ్రాజ్యవాదుల లాభాలను నిలిపివేయగలిగితే, భారత దళారీ నిరంకుశ బూర్జువా వర్గం స్విస్ బ్యాంకులలో దాచుకున్న 100 బిలియన్ల డాలర్లను బయటకు తీయగలిగితే, దోపిడీదారుల చేతుల్లో వున్న విస్తారమైన నల్లధన ఆర్థిక వ్యవస్థను స్వాధీనం చేసుకోగలిగితే, దేశీ–విదేశీ కార్పొరేట్ సంస్థలు ఎగవేసిన 12 లక్షల కోట్ల రూపాయల మొండి బకాయిలను జప్తు చేసుకోగలిగితే, మంత్రులు, అధికారులు, ఎంపీలు, ఎంఎల్‌ఏలు, పోలీసు, రక్షణ రంగాలలో పెట్టే భారీ అనుత్పాదక వృథా ఖర్చులను బాగా తగ్గించుకోగలిగితే ఇప్పుడు విదేశాల నుంచి వస్తున్న దానికంటే 10 రెట్ల పెట్టుబడులను దేశంలోనే సృష్టించుకోవచ్చు.

నాలుగోది, దళారీ పాలకులు ఆధునిక సాంకేతికత కోసం విదేశీ సహాయం, మైత్రి అవసరం అంటారు. ఇది కూడా అబద్ధమే. మునుపటి సోవియట్ యూనియన్, చైనా వంటి సోషలిస్టు దేశాలు స్వదేశీ సాంకేతికత మీదనే ఆధారపడి ముందడుగులు సాధించాయని, అవి సాధించిన వృద్ధి ఏ రకంగానూ సామ్రాజ్యవాదుల ఆంక్షల వల్ల ప్రభావితం కాలేదని చరిత్ర రుజువు చేసింది. అంతేకాకుండా మన దేశానికి విశాల వెనుకబడ్డ గ్రామీణ ప్రాంతంలో ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేసేందుకు తగిన సాంకేతికత ఉన్నది. నిజానికి సామ్రాజ్యవాద సంస్థలచే, బహుళజాతి

ప్రియమైన కామ్రేడ్స్,

అంతర్జాతీయంగా సుదీర్ఘకాలంగా ఆర్థిక, ద్రవ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సామ్రాజ్యవాదం దాని నుంచి కోలుకునే అవకాశాలు కనపడడం లేదు. సామ్రాజ్యవాద దేశాల మధ్య ఆర్థిక రంగంలో పోటీ వ్యాణిజ్య యుద్ధాల రూపంలో వ్యక్తం అవుతుండగా ఇది సైనిక రంగంలో మధ్యప్రాచ్యం(పశ్చిమాసియా)లో, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వాటి మధ్య పోటీని తీవ్రతరం చేస్తున్నది. అమెరికా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తాను ఏర్పాటు చేసిన పసిఫిక్ కమాండ్‌ను, 'క్వాడ్' (చతుర్ముఖ భద్రతా ఒప్పందం) కూటమిని బలోపేతం చేసుకుంటున్నది. ఆ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని నిలువరించడానికి భారతదేశాన్ని 'దక్షిణాసియా పోలీసు'గా నిలబెట్టేందుకు, 'సార్క్' సంస్థ స్థానంలో 'బిమ్స్‌టెక్' (బంగాళాఖాతంలో చొరవ-బహుళ ప్రాంతాల టెక్నాలజీ, ఆర్థిక సహకారం. ఇందులో భారతదేశం, మ్యాన్మార్, థాయ్‌ల్యాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్ భాగస్వాములుగా ఉన్నాయి)ను వ్యూహాత్మకంగా ముందుకు తీసుకొచ్చేందుకు పావులు కదుపుతున్నది. వన్ రోడ్ వన్ బెల్ట్ పథకం, 'క్వాడ్' శిఖరాగ్ర సమావేశాలు, డొక్లామ్ పరిణామం, శ్రీలంకలో ఈస్టర్ పేలుళ్లు, ఇటీవల మాల్దీవులకు, శ్రీలంకకు మోదీ పర్యటన, మొదలైనవి ఇండో-ఫసిఫిక్ ప్రాంతంలో సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలను తీవ్రతరం చేస్తూ ఉద్రిక్తతలను పెంచుతున్నాయి.

సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభం ప్రభావంతో నానాటికీ ప్రజల బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. మెరుగైన జీవన పరిస్థితుల కోసం వివిధ డిమాండ్లపై పీడిత జాతుల, ప్రజల ప్రతిఘటనా పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రతరమవుతున్నప్పటికీ, రాజకీయంగా కమ్యూనిస్టు, జాతివిముక్తి పోరాటాలు బలహీనంగా ఉండడంతో సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి దాడి క్రూరమైన ఫాసిజం రూపం తీసుకుంటున్నది. పలు పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద దేశాలలో, వెనుకబడిన దేశాలలో సైతం మితవాద పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. ఫాసిజం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా మూడు మౌలిక వైరుధ్యాలు నానాటికీ పదునెక్కుతున్నాయి.

మన దేశంలో రెండవసారి అధికార పగ్గాలు చేపట్టిన మోదీ ముఠా క్యాబినెట్‌లో, ఎనిమిది క్యాబినెట్ కమిటీలలో అమిత్ షా వంటి వారికి స్థానం కల్పించి ప్రభుత్వ నిరంకుశ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నది. అది వివిధ రంగాలపై, సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తానని చెప్పడం ప్రజల్ని మోసగించేందుకూ, సామ్రాజ్యవాదుల ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదుల, ఎంఎన్‌సీ, టీఎన్‌సీల ప్రపంచీకరణ ఎజెండాను దూకుడుగా అమలు చేసేందుకే తప్ప మరొకందుకు కాదు. రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత మోదీ ప్రభుత్వం అమెరికా



కర్నాటక, మహారాష్ట్రల్లో కాంగ్రెస్ భాగస్వామ్యంతో ఏర్పడిన మహా కూటములు, సీపీఐ, సీపీఐ (ఎం), టీడీపీ, పీడీపీ తదితర పార్టీలు సైతం ప్రజల విశ్వాసాన్ని సంపాదించలేక చతికిలబడిపోయాయి. టీఎంసీ కూడా ఆత్మరక్షణ స్థితిలోకి పోయింది. టీఆర్ఎస్‌కు కూడా గట్టి దెబ్బతగిలింది. ఆప్ పార్టీ అస్తిత్వమే ప్రమాదంలో పడింది. ఈశాన్య ప్రాంతంలోని ప్రాంతీయ పార్లమెంటరీ పార్టీలు బీజేపీకి దళారీ పార్టీలుగా మారిపోవడంతో అక్కడ బీజేపీ బలపడింది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాలలో మోదీ వేవ్ పని చేయలేదు. ఈ విధంగా ఈ పార్లమెంటు ఎన్నికల ద్వారా ఫాసిజం మరింత బలంగా ముందుకు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును వినియోగించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్, సిక్కిం క్రాంతికారీ సంఘటన్‌లు అధికారంలోకి వచ్చాయి. ఒడియా జాతి ఆకాంక్షలను సహితం వినియోగించుకొని నవీన్ పట్నాయక్ నాయకత్వంలోని బిజెడీ 5వ సారి అధికారంలోకి రాగలిగింది. అరుణాచల్ ప్రదేశ్‌లో మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో బీజేపీ తిరిగి స్వీప్ చేసి అధికారంలోకి వచ్చింది.

ఈ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్‌ను సాధించేందుకై మునుపెన్నడూ లేనివిధంగా ఎన్నికల కమీషన్, సామ్రాజ్యవాద ఏజెన్సీలు, భారత కార్పొరేట్ సంస్థలు 2019 జనవరి నుంచే అనేక వినూత్న విన్యాసాలతో ప్రచార హోరును సృష్టించాయి. మన ఉద్యమ ప్రాంతాలలో ఎన్నికల బహిష్కరణ పిలుపును విఫలం చేయడం కోసం ఎన్నికల కమీషన్ ప్రభుత్వ సాయుధ బలగాల కూంబింగ్, గస్తీ, బూటకపు ఎన్‌కౌంటర్ల మద్దతుతో, 'ఆపరేషన్ హిమ్మత్' తదితర పేర్లతో ఓటు వేయాలంటూ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఎన్నికల పార్టీలు కార్పొరేట్ మీడియాను ఉపయోగించుకొని బూటకపు వాగ్దానాలు గుప్పించి పెద్దెత్తున భ్రమలను, ఎన్నికల చుట్టూ ఒక ఉత్కంఠత(టెంపో)ను సృష్టించాయి. పార్లమెంటరీ వ్యవస్థ పట్ల విమర్శనాత్మక వైఖరి చేపట్టిన ప్రాంతాలలోని ప్రజలు కూడా ఓటు వేసేలా ఒత్తిడి తీసుకొని వచ్చాయి. ఎన్నికల పార్టీలు కుల, మత, ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టడం గానీ, అవి ధనబలం, కండబలం, మద్యం, హింస-బెదిరింపులను వినియోగించడం గానీ ఎన్నికల కమీషన్ ప్రజాస్వామిక ప్రక్రియలో భాగంగానే పరిగణించింది. ఇక ఆర్ఎస్ఎస్-బీజేపీలకు అడ్డూఆపూ లేకుండా పోయింది. ఓటర్లను కొనడానికి ఎన్నికల పార్టీలు చట్టవిరుద్ధంగా పెద్దెత్తున పంపిణీ చేసే 8,000 కోట్ల రూపాయల విలువ గల నగదు, బంగారం, వెండి, మద్యం, మాదకద్రవ్యాలను ఎన్నికల కమీషన్ జప్తు చేసుకున్నప్పటికీ, వీటికన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా ఓటర్లకు పంపిణీ చేసిన పదుల వేల కోట్ల రూపాయల ఖర్చును కంట్రోల్ చేయడంలో అది ఘోరంగా విఫలం అయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు ఎన్నడెరుగని రీతిలో పెద్దెత్తున డబ్బు ఖర్చు

చేసాయి. బీజేపీ అన్ని పార్టీలను మించిపోయింది.

ఈ ఎన్నికల్లో యథావిధిగా ఎన్నికల పార్టీలన్నీ తమ అభ్యర్థులుగా చాలా ఎక్కువ మంది స్మాంగ్‌స్టర్స్, గాంగ్‌స్టర్స్, క్రిమినల్స్‌నే మరోసారి ముందుకు తెచ్చాయి. ఎన్నికల్లో ఇటువంటి నేరపూరిత, దోపిడీవర్గ నేపథ్యం ఉన్న అభ్యర్థులే, కోటీశ్వరులే ఎక్కువగా విజయం సాధించారు. ఈ ఎన్నికల సందర్భంగా ఏ ఎన్నికల పార్టీ కూడా విశాల పీడిత ప్రజారాశులు, జాతులు, దేశం ఎదుర్కొంటున్న మౌలిక ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యలను గంభీరంగా లేవనెత్తడం గానీ, ప్రజల ముందుకు తీసుకురావడం గానీ జరగలేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బరిలో ఉన్న పార్టీలు, అభ్యర్థుల పరస్పర ఆరోపణలతో ఎవరెంతటి అవినీతిపరులో, క్రిమినల్సో బట్టబయలు చేసుకోవడంతో పాటు కుళ్లికంపు కొట్టే పార్లమెంటరీ పరిభాషనంతా విచ్చలవిడిగా గుప్పించారు. విస్తృతంగా బాహాటంగా హింసకు దిగారు. కులమతాలను విచ్చలవిడిగా వాడుకున్నారు. ఇది సంపన్నుల విలాసపు ఆటగా మారిపోయింది. ఇవన్నీ ఎన్నికల బరిలో ఉన్న పార్టీల, అభ్యర్థుల ప్రజావ్యతిరేక స్వభావాన్నీ, ఆశ్రిత పక్షపాతాన్నీ, అభివృద్ధినిరోధక-స్వార్థపూరిత విధానాలను, అవినీతి కుంభకోణాలను బహిర్గతపరిచాయి. ఈ వాస్తవాలన్నీ ప్రపంచంలోని 'అతి పెద్ద ప్రజాస్వామిక' దేశపు పార్లమెంటరీ ఎన్నికల బూటకత్వాన్ని వెల్లడి చేస్తున్నాయి.

ఎన్నికల కమీషన్ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినప్పటికీ అధికారిక లెక్కల ప్రకారమే 63 శాతానికి మించి పోలింగ్ జరగలేదు. ఇది గత లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం కంటే 3 శాతం తక్కువ. పెద్దెత్తున ధనబలం, కండబలం, అధికార బలం, ప్రభుత్వ సాయుధ బలగాల డామినేషన్‌తో సాగించిన రిగ్గింగ్ శాతాన్ని తీసివేస్తే నిజమైన పోలింగ్ శాతం ఇంకా పడిపోతుంది. విప్లవ, జాతివిముక్తి ఉద్యమాలు బలంగా ఉన్న ప్రాంతాలలో పోలింగ్ జరిపించడం కష్టమని వందలాది పోలింగ్ బూతులను పోలీసుస్టేషన్లు, పారామిలటరీ బలగాల క్యాంపులు ఉన్న చోటకి తరలించారు. ఇలాంటి బూతులలో పెద్ద మొత్తంలో దొంగ ఓట్లను గుద్దుకున్నారు. అయినా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలలోని మన బలమైన ఉద్యమ ప్రాంతాలలో ఓటింగ్ శాతం 5-30కి మించదు. తుపాకీ బలంతో ఓట్లు వేయించడాన్ని నిరోధించడంలో భాగంగా, పోలీసు దాడుల నుంచి ఆత్మరక్షణ చేసుకోవడంలో భాగంగా మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ పోరాటయోధులు సంఘటిత ప్రజల మద్దతుతో దండకారణ్యం, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతం, తెలంగాణ రాష్ట్రాలలో శత్రు బలగాలపై అనేక వీరోచిత దాడులు నిర్వహించి 35 మంది సాయుధ పోలీసులను నిర్మూలించి, 76 మందిని



గాయపరిచారు. కశ్మీర్‌లో పెద్దెత్తున భయావహ వాతావరణం సృష్టించినప్పటికీ కొన్ని ప్రాంతాలలో 10 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. 'కశ్మీర్‌కు స్వాతంత్ర్యం కావాలి' అనే నినాదం అక్కడ మరోసారి మారుమోగింది. ఈశాన్య ప్రాంతాలలో కూడా ప్రజలు పలు చోట్ల ఎన్నికల్ని బహిష్కరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం కూడా ప్రజలు దేశంలో 165 చోట్ల ఎన్నికల్ని బహిష్కరించారు. ఓటు వేయకపోతే ఉగ్రవాది గానో, మావోయిస్టు గానో ముద్ర పడుతుందని, సొసైటీ బియ్యం ఇవ్వము, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు కారనే దోపిడీ పాలకవర్గ రాజకీయ పార్టీల, ప్రభుత్వ సాయుధ బలగాల బెదిరింపులతోనూ, మరో నిజమైన ప్రత్యామ్నాయం లేని పరిస్థితుల్లోనూ ఓటర్లు పెద్దెత్తున 'నోటా' బటన్‌ను నొక్కారు. ఈ రకంగా ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు, అణచివేతకు వ్యతిరేకంగా విప్లవోద్యమ, జాతి విముక్తి పోరాట ప్రాంతాలలోనూ, ప్రజాస్వామిక, విస్థాపన వ్యతిరేక ఉద్యమాల పిలుపు మేరకూ పీడిత ప్రజలు, పీడిత జాతులు, సెక్షన్లు గణనీయమైన సంఖ్యలో ఎన్నికల్ని బహిష్కరించారు.

ఒక ప్రహసనంగా జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి పెద్ద మెజారిటీతో విజయం సాధించిందని చెబుతున్నప్పటికీ నిజానికి దానికి లభించిన ఓట్లు మొత్తం ఓటర్ల సంఖ్యలో 1/3వ వంతు మాత్రమే. అన్ని సెక్షన్ల ఓట్లను పొందామనీ, మత, కుల, ప్రాంత, లింగ అస్తిత్వాలకు అతీతంగా తనకు ఓట్లు పడ్డాయనీ బీజేపీ చెప్పుకోవడం ఎంత బూటకమో దీని ద్వారా స్పష్టమవుతున్నది. ఇది 'అతి పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ' దివాలాకోరుతునాన్ని సూచిస్తున్నది.

మోదీ తన విజయం తర్వాత 'విజయ్ భారత్' (భారత్ గెలిచింది) అనీ, 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' సాధించాననీ, తనకు ఓట్లు వేయని సామాజిక సెక్షన్ల వారిని కూడా కలుపుకొని పని చేస్తాననీ, రానున్న ఐదు సంవత్సరాల్లో తప్పుడు లక్ష్యం కోసం ఎలాంటి చర్యలకూ పూనుకోననీ, ఇది నా సంకల్పమా, అంకితభావమా, నిబద్ధతా ఏదైనా అనండి అంటూ ప్రజలకు ఇచ్చిన సందేశం మోసపూరితంగా, ఫాసిస్టు శైలిలో ఉంది. సామ్రాజ్యవాద అనుకూల, భూస్వామ్య అనుకూల, ఫెడరల్ వ్యతిరేక, విస్తరణవాద విధానాలను కలిగి ఉన్న మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మెజారిటీని వినియోగించుకొని తన ఫాసిస్టు నగ్న రూపాన్ని గతం కంటే మరింత క్రూరంగా ప్రదర్శించుకోవడానికి ఎంతో సమయం పట్టదు. మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం లోక్‌సభలో అత్యధిక మెజారిటీని సంపాదించుకోవడం, బలమైన పార్లమెంటరీ ప్రతిపక్షం లేకపోవడం, అంతకంటే ప్రధానమైనది దేశంలో తీవ్రతరం అవుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభం, తీవ్రతరం కానున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడినీ, 'నయా భారత్' నిర్మాణం పేరుతో అన్ని రంగాల్లో ప్రజలపై జరిగే పెనుదాడి ముప్పును సూచిస్తున్నాయి.

# చైనా విప్లవ 70వ వార్షికోత్సవాలకు జేజేలు!

# మన పార్టీ 50వ వార్షికోత్సవాలకు జేజేలు!

"సోషలిస్టు భావజాలాన్ని ఏ రకంగానైనా తక్కువ చేసి చూడడం, దాని నుంచి అత్యంత స్వల్పంగానైనా పక్కకు తొలగడం అంటే బూర్జువా భావజాలాన్ని బలపరచడమే అవుతుంది." – మావో

"మనం ప్రజల మీద నమ్మకం ఉంచాలి, పార్టీ మీద నమ్మకం ఉంచాలి. ఈ రెండూ ముఖ్యమైన సూత్రాలు. ఈ రెండు సూత్రాలనూ సందేహిస్తే మనం ఏమీ సాధించలేం." – మావో

"విప్లవ సిద్ధాంతం, చరిత్ర గురించిన జ్ఞానం, ఆచరణాత్మక ఉద్యమం గురించిన లోతైన అవగాహనా లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా ఒక మహా విప్లవోద్యమాన్ని నడిపించలేదు." – మావో

పారిశ్రామిక, వ్యవసాయక సంక్షోభం కారణంగా భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో చిక్కుకొని ఉంది. దాని వాణిజ్య లోటు పెరిగిపోతున్నది. జీడీపీ వృద్ధి రేటు గత ఐదు సంవత్సరాల్లో అత్యంత తక్కువ స్థాయికి చేరుకుంది. భారత ఎన్ఎస్ఎస్ గణాంకాల ప్రకారమే నిరుద్యోగం పట్టణ ప్రాంతంలో 7.8 శాతానికి, గ్రామీణ ప్రాంతంలో 5.3 శాతానికి పెరిగింది. అయితే సామ్రాజ్యవాద ఎంఎన్సీల ప్రయోజనాలను, దేశంలోని దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలను ఈడేర్చడమూ, దేశంలో 'బ్రాహ్మణీయ హిందూ రాజ్యాన్ని' స్థాపించడమే మోదీ ప్రభుత్వ ప్రధాన ఎజెండా. కనుక, అది దేశవ్యాప్తంగా యావత్తు పీడిత వర్గాలను (కార్మికులు, రైతులు, మధ్యతరగతి, దేశీయ బూర్జువా వర్గం), పీడిత సామాజిక సెక్షన్లను (మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలు), పీడిత జాతులను (కశ్మీర్, ఈశాన్య జాతుల) మరింత తీవ్రమైన దోపిడీ పీడనలకు గురిచేస్తుంది, మరింత తీవ్రమైన అత్యాచారాలకు, ఫాసిస్టు దాడులకు దిగుతుంది. ఈ ఫాసిస్టు శక్తులు గత ఐదు సంవత్సరాలుగా 'గో సంరక్షణ', 'ఘర్ వాపసీ', 'లవ్ జిహాద్' పేరుతో, 'మోబ్ లించింగ్' పద్ధతిలో దాడులు చేసాయి. అవి ఇప్పుడు ఈ పాత రూపాలతో పాటు మరింత క్రూరమైన రూపాలను తీసుకుంటాయి. మోదీ ఉగ్రవాదమే తన ప్రధాన టార్గెట్టు అనీ, ఉగ్రవాదంపై ప్రపంచవ్యాప్త మహాసభ జరపాలనీ అంటున్నాడు. బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడడమే దేశభక్తి అని చాటుతూ రాజ్యాంగానికి సవరణ చేసి '370 ఆర్టికల్'ను, '35ఏ ఆర్టికల్'ను రద్దు చేస్తామనీ, నక్సలిజాన్ని సమూలంగా రూపుమాపుతామనీ, దేశవ్యాప్తంగా ఎన్ఆర్సీ (జాతీయ పౌరసత్వ సవరణ బిల్లు)ని అమలు చేసి పొరుగుదేశాల నుంచి శరణార్థులుగా వచ్చిన ముస్లిము ప్రజలను దేశం నుంచి తరిమివేస్తామనీ, హిందూ, బౌద్ధ మతాల ప్రజలకు ఆశ్రయమిస్తామని ప్రకటించి తన బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు రాజ్య ఎజెండాను బాహాటంగా ముందుకు తెచ్చింది. అంటే ప్రత్యేకించి మన పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమంపై, కశ్మీర్, ఈశాన్య ప్రాంతాలలో కొనసాగుతున్న జాతి విముక్తి పోరాటాలపై దాడి తీవ్రమవుతుంది. ఈ పేరుతో దేశంలో ప్రజాస్వామిక ఉద్యమాలపై, విద్యార్థి, మేధావులపై, మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలపై అత్యాచారాలు, మహిళలపై లైంగిక అత్యాచారాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం, ఊచకోతలు తీవ్రతరమవుతాయి. దేశంలో అంతర్యుద్ధ పరిస్థితి నెలకొంటుంది. ఈ ఫాసిస్టు దాడి ఫలితంగా దేశవ్యాప్తంగా పీడిత ప్రజల జీవన పరిస్థితులు మరింత దిగజారిపోతాయి. ఎన్నికల్లో 'భారీ విజయం'తో మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రతిపక్ష పార్టీలతో పాటు, తన ఎన్డీఏ కూటమిలోని సహా పార్టీలను కూడా మింగివేస్తుండడంతో దోపిడీ పాలకవర్గాల మధ్య వైరుధ్యాలు మరింత తీవ్రతరమవుతాయి. ఫలితంగా దేశంలో నాలుగు మౌలిక వైరుధ్యాలు రోజు రోజుకూ పదునెక్కుతూ పీడిత వర్గాలు,

సెక్షన్ల, జాతుల పోరాటాలు విస్తృతమవుతూ విప్లవానికి మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలలో జరుగుతున్న కార్మికవర్గ పోరాటాల, వెనుకబడిన దేశాలలో జరుగుతున్న విప్లవ ప్రజాస్వామిక పోరాటాల పురోగమనాన్ని ఫాసిజం అడ్డుకోలేదు. ఇందుకు భిన్నంగా ఈ పోరాటాల పురోగమనమే కాగితపు పులి అయిన సామ్రాజ్యవాదాన్ని, ఫాసిజాన్ని ధ్వంసం చేయగలుగుతుంది. ఇది చారిత్రక సత్యం.

మొత్తంగా చూసినప్పుడు ఇప్పుడు మరోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మరింతగా దూకుడుగా సామ్రాజ్యవాద అనుకూల విధానాల్ని కొనసాగించే, కోట్లాది శ్రమజీవుల్ని మరింత తీవ్రంగా దోచుకుని, మరింత నిర్దాక్షిణ్యంగా విప్లవ, ప్రజాస్వామిక ఉద్యమాల్ని అణచివేసే స్థితిలో ఉంటుందనేది చెప్పవచ్చు. సంఘటిత ఉద్యమాలను, కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజల ఉద్యమాలను అణచివేయడం కోసం మరిన్ని క్రూర చట్టాల్ని రూపొందించడానికీ, మరిన్ని ఫాసిస్టు చర్యల్ని అమలుపరచడానికీ ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఈ ఎన్నికల ఫలితాలు మరింత అవకాశం ఇచ్చాయనేది దృష్టిలో ఉంచుకోవాలి. అయితే ఈ సందర్భంగా దళారీ పాలకవర్గ పార్టీలు ఏవైనప్పటికీ, వారి సామ్రాజ్యవాద ప్రభువులు ఎవరైనప్పటికీ తమ ప్రయోజనాల కోసం ఎన్నడైనా, ఎక్కడైనా కమ్యూనిస్టు విప్లవాలను అణచివేసినవారేననీ, ఇందుకు విరుద్ధంగా వ్యవహరించరని మనం గుర్తుంచుకోవాలి. ఇది పారిస్ కమ్యూన్ నుండి అనుభవంలో ఉంది. ఎల్‌సాల్వడార్, శ్రీలంకలో అనుభవాలు కూడా మన కళ్ల ముందే ఉన్నాయి. పాలక పార్టీల పట్ల ప్రజలలో ఏర్పడే ఎటువంటి భ్రమలనైనా మనం తొలగించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'సమాధాన్' లేదా మరో పేరుతో కొనసాగించే నూతన వ్యూహాత్మక బహుముఖ దాడిని ఓడించడానికి, మన ప్రజాయుద్ధం సాధించిన విజయాల్ని కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా ప్రజా బాహుళ్యాన్ని మేల్కొల్పి విశాలమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కనుక, బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని, అన్ని రకాల అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు, విప్లవ ప్రతీఘాతుక శక్తులను కూకటివేళ్లతో పెకిలించి నిజమైన ప్రజాస్వామిక ఫెడరల్ రిపబ్లిక్‌ను స్థాపించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఈ కింది కార్యక్రమంతో ప్రజా పోరాటాలను, ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయాలి :

☆ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను రాజకీయంగా కదిలించడానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. ఇందుకు తీవ్రతరం అవుతున్న సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాల దోపిడీ, పీడన, అణచివేతలను సమరశీలంగా ప్రతిఘటించడానికి విశాల ప్రజారాశులను కూడగట్టడం మన విధానంగా ఉండాలి.

విశాల ప్రజలచే తమ శత్రువుగా గుర్తుంచబడుతోందనే విషయం మరువవద్దు. ఇలాంటి స్థితిలో ఎటువంటి నిరాశా-నిస్పృహలకు గురికాకుండా, అనుకూల పరిస్థితిని వినియోగించుకొని విస్తృతంగా ప్రజలను రాజకీయంగా సమీకరించి సంఘటితపరిచేలా, దృఢంగా వర్గకసితో మరింత శక్తిని కూడదీసుకొని పోరాడేలా మన శక్తులను ప్రేరేపించాలి.

**ప్రియమైన కామ్రేడ్స్!**

'నయా భారత్' పేరుతో దేశంలో 2022 నాటికి 'హిందూ ఫాసిస్టు రాజ్యాన్ని' స్థాపించేందుకు ప్రతీఘాతుక పథకాన్ని అమలు చేయాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది. అంటే దేశంలో మోదీ నాయకత్వంలో ఫాసిస్టు శక్తులు ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో తమ లక్ష్యాన్ని సాధించడానికి పని చేస్తాయనీ తమ వ్యతిరేక శక్తులపై దాడిని కొనసాగిస్తాయనేది స్పష్టం. ఈ ప్రతీఘాతుక ప్రణాళిక, ఈ ఫాసిస్టు దాడి అనివార్యంగా ప్రజా ప్రతిఘటనకే, దాని ఓటమికే దారితీస్తుంది. బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా, వేరు వేరు రూపాలలో దేశవ్యాప్తంగా వివిధ స్థాయిల్లో కార్మికులు, రైతులు, విద్యార్థి, మేధావులు, మహిళలు, దళితులు, ఆదివాసులు, మతమైనారిటీలు, కశ్మీర్, ఈశాన్య జాతుల ప్రజలు పోరాడుతున్నారు. మన ఉద్యమ ప్రాంతాలలో ఐదున్నర లక్షలకు పైగా పోలీసు, పారామిలటరీ బలగాలను మోహరించినప్పటికీ మన పార్టీ నాయకత్వంలో ప్రజలు ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. ఉద్యమాలపై ఎంతటి ఫాసిస్టు నిర్బంధాన్ని అయినా ధిక్కరిస్తూ ప్రజలు పోరాటబాటలో ముందుకు సాగుతున్నారు. అంతర్జాతీయంగా కూడా ఇదే ధోరణి కనపడుతున్నది. విప్లవానికి అనుకూల పరిస్థితులు నానాటికీ విస్తృతమవుతున్నాయి. ఈ అనుకూల పరిస్థితిని వినియోగించుకొని మనం పీడిత ప్రజలతో విస్తృతంగా బలంగా మమేకం అవుతూ వారిని సంఘటితం చేయాలి. 'హిందూ ఫాసిస్టు రాజ్యాన్ని' స్థాపించే లక్ష్యంతో దేశంలో పెచ్చరిల్లుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్నీ ఎదుర్కోవడం మన అర్ధవలస, అర్ధభూస్వామ్య భారతదేశంలోని విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు, ప్రజలకు ఒక సవాల్. అదే సమయంలో వాటి ఐక్యతకూ, సమైక్య పోరాటానికీ ఒక గొప్ప అవకాశం కూడా. ఇటువంటి పరిస్థితిలో పైన పేర్కొన్న కార్యక్రమాన్ని చొరవగా, క్రియాశీలంగా అమలు చేస్తూ దేశవ్యాప్తంగా దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం! నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా సోషలిజాన్ని-కమ్యూనిజాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో మరో అడుగు ముందుకు వేద్దాం!

విప్లవాభినందనలతో

**కేంద్రకమిటీ**

తేదీ : 11-06-2019 **సీపీఐ (మావోయిస్టు)**



☆ మనం అనవసర నష్టాల్ని నివారించడం ద్వారా నాయకత్వాన్ని, కార్యకర్తలను, ప్రజలను కాపాడుకోవాలి. నూతన సభ్యులను చేర్చుకోవడం ద్వారా పార్టీని విస్తరించాలి. అన్ని స్థాయిల్లోని కామ్రేడ్స్‌కీ శిక్షణనిచ్చి నూతన నాయకత్వాన్ని తయారు చేసుకోవాలి. బోల్షివీకరణ క్యాంపెయిన్ అనుభవాలతో పార్టీని గ్రామ స్థాయి నుంచి పై వరకు సంఘటితీకరించాలి.

☆ శత్రు ఫాసిస్టు దాడిని ఎదుర్కోవడానికి పార్టీనీ, పీఎల్‌జీఏనూ, విప్లవ ప్రజా నిర్మాణాలనూ, ప్రజలనూ రాజకీయంగా సన్నద్ధం చేయాలి. శత్రు ఫాసిస్టు దాడి తీవ్రత, దాడి స్థాయి, దాని క్రూర స్వభావం గురించీ, దానిని తిప్పికొట్టే క్రమంలో ఇతోధికంగా త్యాగాలు చేయాల్సిన అవసరం గురించీ చైతన్యవంతం చేయాలి. ప్రతి సమస్యపై సాధ్యమైన అన్ని స్థాయిల్లోనూ విశాలమైన బలమైన ఐక్యసంఘటల్ని నిర్మించడానికి, ఇతర పోరాట సంస్థలతో, శక్తులతో ఐక్యం కావడానికి చొరవ చేయాలి. విశాల ప్రాతిపదికన ప్రజలను సమైక్యం చేసి ప్రజా పోరాటాలను తీవ్రతరం చేయాలి. దేశంలోని వేరు వేరు ప్రాంతాల్లో మన బలగాలు నిర్వహిస్తున్న సాహసోపేతమైన గెరిల్లా చర్యలతో ప్రజలను ఉత్సాహపరచాలి. ప్రజాయుద్ధంలో ప్రజల క్రియాశీల పాత్ర పెంపొందేలా వారిని సన్నద్ధం చేయాలి. ఇందులో పార్టీ నాయకత్వ పాత్ర క్రియాశీలంగా ఉండాలి.

☆ మనం ప్రజల దైనందిన, మౌలిక సమస్యల్ని, దినదినం తీవ్రతరమవుతున్న పర్యావరణ సమస్యల్ని చేపట్టి వారిని సమరశీల పోరాటాల్లోకి సమీకరించాలి. క్రూర చట్టాలకు వ్యతిరేకంగా, మన ఉద్యమ ప్రాంతాలలో పోలీసు, కేంద్ర పారామిలటరీ బలగాల మోహరింపుకు, కార్పొరేట్ సెక్యూరిటీ విస్తరణకు, ఆ ప్రాంతాల సైనికీకరణకు వ్యతిరేకంగా, మన ఉద్యమ ప్రాంతాలలో అరెస్టులు, చిత్రహింసలు, ఆస్తుల-పంటల-గ్రామాల విధ్వంసం, మహిళలపై అత్యాచారాలు, బూటకపు ఎన్‌కౌంటర్లు, ప్రజలపై ఊచకోతలు మొదలైన రూపాల్లో కొనసాగించే రాజ్య బీభత్సాన్నీ, రాజ్య ప్రాయోజిత హంతక ముఠాలను ఎండగడ్తూ విస్తృతమైన ప్రచారాన్ని చేపట్టి రాజ్య పాశవిక దాడిని వ్యతిరేకించే అన్ని శక్తులతో విశాలమైన ఐక్యసంఘటల్ని నిర్మించి ప్రజా ప్రతిఘటనా పోరాటాల్ని చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో కొనసాగిస్తున్న ప్రజలపై యుద్ధం-'సమాధాన్' లేదా మరో నూతన దాడిని ఓడించే లక్ష్యంతో శక్తి మేరకు గెరిల్లా యుద్ధాన్ని చొరవగా, చురుగ్గా కొనసాగించాలి. ప్రజా ప్రతిఘటనను, గెరిల్లా యుద్ధాన్ని సమన్వయంతో నడపాలి.

☆ 'దున్నేవారికి భూమి' ప్రాతిపదికన భూస్వాముల భూములు భూమిలేని-పేద రైతులకు

పంపిణీ చేయాలనే డిమాండ్‌ను కేంద్రంగా చేసుకొని, రైతుల తక్షణ డిమాండ్లపై వారిని సమీకరించాలి. వ్యవసాయ విప్లవ వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో అఖిల భారత స్థాయిలో రైతాంగాన్ని విశాల ప్రాతిపదకన సమీకరించి బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలి. మనం వారు కొనసాగిస్తున్న ఆందోళనలలో భాగం కావాలి, వారి పోరాటాలకు నాయకత్వం వహించాలి. రైతుల ఆందోళనలకు మద్దత్తుగా యావత్తు ప్రజాస్వామిక, ప్రజాపక్షం వహించే శక్తులను సమీకరించాలి, వారితో కలిసి ఐక్య పోరాటాలు నిర్మించాలి, వాటిని తీవ్రతరం చేయాలి.

☆ కార్మికవర్గంలో బలపడుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు ముఠాలకు వ్యతిరేకంగా, ప్రైవేటీకరణ, ఆధునీకరణ పేరుతో చేస్తున్న రెట్రించ్‌మెంట్‌కు వ్యతిరేకంగా, కార్మిక చట్టాలలో అభివృద్ధినిరోధక సంస్కరణలకు వ్యతిరేకంగా, వారిపై విచ్చలవిడిగా ప్రయోగిస్తున్న క్రూర చట్టాలకు వ్యతిరేకంగా, పని పరిస్థితుల మెరుగుదల, వేతనాల పెంపు తదితర కార్మికుల జీవన్మరణ సమస్యలపై కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించాలి.

☆ విద్య, సంస్కృతి, చరిత్రల కాషాయీకరణకూ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, విద్యా పరిరక్షణ/శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థి యువజనులను, మేధావులను సంఘటితం చేయాలి. దేశంలో రోజు రోజుకూ పెనుభూతంగా మారుతున్న నిరుద్యోగ సమస్యపై విశాల ప్రాతిపదికన నిరుద్యోగ యువతను సమీకరించే కార్యక్రమాన్ని చేపట్టాలి.

☆ మహిళలపై తీవ్రమవుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడికి, పితృస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా, లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా, వికృతమైన భూస్వామ్య–సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా మహిళా ఉద్యమాలను విశాల ప్రాతిపదికన సంఘటితం చేయాలి. దేశవ్యాప్తంగా బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించాలి.

☆ దేశవ్యాప్తంగా దళితులపై పెచ్చరిల్లుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా విశాల ప్రాతిపదికన బలమైన ఉద్యమాన్ని నిర్మించాలి. ఇందులో ఇతర కులాలలోని పురోగామి శక్తులను సమీకరించేందుకు కృషి చేయాలి.

☆ దేశవ్యాప్తంగా తీవ్రంగా ఉన్న విస్థాపన సమస్యపై ఆదివాసులను, రైతాంగాన్ని, పట్టణ పేదలను సంఘటితం చేసి దేశ–విదేశీ (సామ్రాజ్యవాద) కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలు నిర్మించాలి. అఖిల భారత స్థాయిలో వీటిని అన్ని రాష్ట్రాలకూ విస్తరింపజేయాలి. 'దున్నేవారికి భూమి' ప్రాతిపదికన సాగే వ్యవసాయ



విప్లవ పోరాటంతో వీటిని జోడించాలి. ఆదివాసీ ప్రాంతాలలో 5వ షెడ్యూల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యావత్తు ఆదివాసీ ప్రజా సముదాయాలను సమీకరించి విస్తృత ప్రజా పోరాటాలు నిర్మించాలి.

☆ మత మైనారిటీలలో ప్రత్యేకించి ముస్లిం ప్రజలలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా బద్దలవుతున్న ఆక్రోశాన్ని సంఘటితం చేసేందుకు చొరవ చేయాలి. వారిని మిగతా పీడిత సెక్షన్లతో పాటుగా సంఘటితం చేసి బలమైన ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమాన్ని విశాల ప్రాతిపదికన నిర్మించాలి.

☆ విడిపోయే హక్కుతో సహా స్వయంనిర్ణయాధికారం కోసం పోరాడుతున్న కశ్మీర్, ఈశాన్య ప్రాంతాల జాతుల విముక్తి ఉద్యమాలకు, గోర్ఖాల్యాండ్ తదితర ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలకు మద్దతుగా సంఘీభావ ఉద్యమాలను నిర్మించాలి. కశ్మీర్‌లో 370 ఆర్టికల్, 35ఏ ఆర్టికల్‌ను రద్దు చేయడం, ఈశాన్య రాష్ట్రాలలో జాతీయ పౌరసత్వ సవరణ బిల్లును అమలు చేయడం కోసం బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుల కుట్రలకు వ్యతిరేకంగా పెద్దెత్తున ప్రజా పోరాటాలు చేపట్టాలి.

☆ మన పార్టీ రాజకీయ పంథాకు దృఢంగా కట్టుబడి ఉంటూనే పాలకవర్గాల మధ్య వైరుధ్యాలను వినియోగించడంలో మనం చొరవ తీసుకోవాలి, చాలా చాకచక్యంగా ఉండాలి. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూనే, ఐక్యసంఘటనా కార్యకలాపాలపై మన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పాలక పార్టీల ప్రభావంలో ఉన్న పీడిత వర్గాల, సెక్షన్ల ప్రజలు, జాతులు సమైక్యమయ్యే విధంగా, ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యే విధంగా ప్రజా పోరాటాలను చేపట్టాలి. ఇందుకోసం పార్టీ శ్రేణుల సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ స్థాయిని పెంచాలి. కమ్యూనిస్టు శైలితో పనిచేస్తూ మన కాళ్ల మీద మనం నిలబడి మన శక్తిని పెంచుకోవాలి, ఉమ్మడి శత్రువును ఎదుర్కోవాలి. ప్రపంచ విప్లవోద్యమాల, మన దేశంలో విప్లవోద్యమాల అనుభవం నుంచి నేర్చుకోవాలి.

☆ ఎన్నికల్లో బ్రాహ్మణవాద హిందూ ఫాసిజం గెలుపుతో అన్ని రంగాల్లో విప్లవ, ప్రజాస్వామిక ఉద్యమాలపై ప్రభుత్వ దాడి తీవ్రత పెరుగుతుందనే అభిప్రాయం పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజా నిర్మాణాలలో, ప్రజల్లో వ్యక్తమవుతుందని పార్టీ నాయకత్వం దృష్టిలో ఉంచుకోవాలి. ప్రభుత్వ సాయుధ బలగాలతో పాటు ఆర్ఎస్ఎస్–బీజేపీ శక్తులు ఫాసిస్టు దాడికి దిగుతాయనడంలో సందేహం లేదు. మొట్టమొదటి నుండి కమ్యూనిస్టులను నిర్మూలించడం అనేది ఆర్ఎస్ఎస్ ప్రధాన కర్తవ్యంగా ఉంటూ వచ్చింది. అందువల్ల మోడీ ప్రభుత్వాన్ని ఎత్తుగడల రీత్యా నిజమైన పులిగానే భావించాలి. అయితే అది వ్యూహాత్మకంగా 90 శాతం ప్రజలకు వ్యతిరేకి అనేది, అది దినదినం మరింత విస్తృతంగా